Issued on 4-1-62

Volume. IV

No. 2

14th March, 1961
(Tuesday)
23rd Phalguna 1882 S.E.

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II — Proceedings other than Questions and Answers

CONTENTS

	Pages
Calling attention to matters of urgent Public Importance: ... re: Drought conditions in Andole taluk	129
Messages from the Council: ... re: The Andhra Pradesh Essential Articles Control and Requisitioning (Temporary Powers) (Amendment) Bill, 1961; re: The Andhra Pradesh Primary Education Bill, 1961; re: The Madras Entertainmen Tax (Andhra Pradesh Amendment) Bill, 1961	130
Point of information: ... re: Opinion of the Advocate-General in connection with certain Judgment of the High Court	131–144
Business of the House ...	144–145
Annual Financial Statement (Budget) for 1961–62: Voting of Demands for Grants: Demand No. XX—Agriculture Rs. 3,79,48,900; Demand No. XLI—Capital Outlay on Schemes of Agricultural Improvement and Research —Rs. 44,38,000 (Passed)	145–199
Business of the House ...	200
Annual Financial Statement (Budget) for 1961-62 Voting of Demands for Grants: Demand No. XXVI—Welfare of Scheduled Tribes, Castes, etc.—Rs. 2,71,39,800 ... (Not concluded)	201–282
Appendix—Demand No. XXVI 1961–62	283–298

NOTE *at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A.P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

[Part II - Proceedings other than Questions and Answers

OFFICIAL REPORT

Twenty-ninth day of the Eleventh Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 14th March, 1961

The House met at Half Past Eight of the Clock

[Mr. Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : Drought conditions in Andhole Taluk.

*శ్రీ బసవమానయ్య (ఆంథోల్) : అధ్యక్షా, మెదక్ జిల్లాలో యీ సంవత్సరం సమయములో వర్షముపడకపోవడము వలన, రైతాంగం ఎన్నో కష్టనష్టముల నెదుర్కొనవలసివచ్చింది. చెరువులు, బావులుకూడ నీళ్ళులేకుండా ఎండిపోయినవి. ప్రభుత్వమునకు యీ విషయము తెలియునుకూడ. కాని అక్కడ యింతవరకు రెమిషన్ సౌకర్యం కల్పించలేదు. అయితే పెటిషన్స్ ఇచ్చినవారికి మాత్రం రెమిషన్ ఇవ్వడం జరిగింది. పెటిషన్ ఇవ్వనివారికి ఇవ్వలేదు. కొంతమందికి పెటిషన్స్ సమయములో రాలేదని యివ్వలేదు. జిల్లా అధికార్లుకూడ మెదక్ జిల్లా వానలులేక నష్టపడినదని, అక్కడ రైతులందరికి రెమిషన్ ఇవ్వవలయునని చెప్పడంకూడ జరిగింది. అక్కడ ఫతేనగర్ కాల్వ ఉంది. ఆ కాల్వ క్రింద మెదక్ ప్రాంతానికి సంబంధించిన గ్రామాలకు తాబీక్రింద నీళ్లు ఇస్తారు. అయితే ఆంథోల్ తాలూకాకు సంబంధించిన గ్రామాలకు మాత్రం ఆ విధంగా తాబీలో ఇవ్వడం జరుగుటలేదు. మెదక్ ప్రాంతమునకు సంబంధించిన గ్రామములకు మాత్రం ఇస్తున్నారు. ఎల్లాపురం కాజ్వే ప్రారంభమునకు సంబంధించి మంత్రిగారు అక్కడకు వచ్చినప్పుడు ప్రజలు మంత్రిగారికి మెమొరాండం సమర్పించుకొనడంకూడ జరిగింది. మెదక్ ప్రాంత

మునకు యే సౌకర్యములనయితే కలుగజేయుచున్నారో, ఆ సౌకర్యములే ఆంథోల్ తాలూకాకుకూడ కలుగచేయవలసిందిగా నేను మరొకసారి యీ సమయములో ప్రభుత్వమును కోరుతున్నాను.

నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖమంత్రి (శ్రీ ఎ. సత్యనారాయణరాజు): అధ్యక్షా, ఫతేనగర్ ప్రాజెక్టు క్రింద తాబీసాగుబడి అసలులేదు. తాబీ తరుణంలో మాత్రం యీ ప్రాజెక్టుక్రింద నీరు సరఫరా చేయబడుతుంది. తాబీ సాగుబడి కాలమునకు ముందు ఆ ప్రదేశములలో చెరువులు నింపబడుచున్నవి. ఈ కాల్వ క్రింద తాబీసాగుబడికి నీరుగనుక ఇస్తే మహబూబ్‌నగర్ పోచారం చెరువుక్రింద తాబీసాగుబడికి చాలా నష్టం ఏర్పడుతుంది.

MESSAGES FROM THE COUNCIL

Mr. Speaker : I have to announce to the House that I have received the following messages from the hon. Chairman, Legislative Council.

The Andhra Pradesh Essential Articles Control and Requisitioning (Temporary Powers) (Amendment) Bill, 1961

"In accordance with rule 152 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Essential Articles Control and Requisitioning (Temporary Powers) (Amendment) Bill, 1961 (L. C. Bill No. 1 of 1961) as passed by the Legislative Council on the 11th March, 1961 and signed by me for the concurrence of the Assembly."

The Andhra Pradesh Primary Education, Bill 1961.

"In accordance with rule 174 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Primary Education Bill, 1961 (L. A. Bill No. 20 of 1960) as passed and agreed to by the Legislative Council on the 11th March 1961 without any amendment and signed by me."

The Madras Entertainment Tax (Andhra Pradesh Amendment) Bill, 1961.

"In accordance with rule 174 of the Rules of Procedure and Conduct of Business in the Andhra

Pradesh Legislative Council, I return herewith a copy of the Madras Entertainment Tax (Andhra Pradesh Amendment) Bill, 1961 (L. A. Bill No. 2 of 1961) which was passed by the Legislative Assembly at its sitting held on the 23rd February 1961 and transmitted to the Legislative Council for its recommendations, duly signed by me and state that this House has no recommendations to make to the Legislative Assembly in regard to the said Bill".

POINT OF INFORMATION

re: Opinion of the Advocate - General in connection with certain judgement of the High Court.

మిస్టర్ స్పీకర్ : కో-ఆపరేటివ్ మంత్రిగారు అడ్వొకేట్ జనరల్‌గారి ఒపీనియన్ యొక్క కాపీ యిచ్చారు. దానిని సుందరయ్యగారికి యిచ్చాను. వారు చూడవచ్చు. జడ్జిమెంటు అన్నారు—కాని, వారు జడ్జిమెంటు చదువ లేదు. అందుకు నేనేమిచెయ్యను ? వారు జడ్జిమెంటు చదవలేదు. ఇందులో వున్నదేమంటే—

"మిస్టర్ చైర్మన్—మంత్రిగారు చదవింది అథరైజ్డు జడ్జిమెంటు యొక్క ఎక్‌స్ట్రాక్టా ?

మంత్రి—అడ్వొకేట్ జనరల్‌గారి అథరైజ్డు ఎక్‌స్ట్రాక్టు అని మొదటనే మనవిచేశాను."

ఇక్కడ కాస్త కన్‌ఫ్యూజన్ ఉంది. నాకల్ల ఏమి చదివారన్నదే నాకు ముఖ్యం. రూలు 244 ప్రకారం—ఎనీ డెస్‌పాచ్, ఆర్ స్టేట్ పేపర్—దేనిలో నుండి చదివారో అది అంతా బల్లమీద పెట్టవలసినదని నేను అడగడానికి అవ కాశమున్నది; అధికారమున్నది. అంతకంటే నేను ఏమిచేయగలను ? ఇందులో పబ్లిక్ ఇంటరెస్ట్ ప్రొటెక్షన్ అనే విషయంవుందా ? లేదా ? అంటే ఈవిషయం కూడ నేను డిసైడ్‌చేయాలి. చదవకుండా ఊరికే దేనిలోనుండో జస్టు చదివితే ఆకాగితం తెమ్మనడానికి కూడా అధికారంలేదు. సరే—ఏదో చదివారు. చదివి నందుకు, ఆ కాపీ తీసుకువచ్చి ఇచ్చారు. ఇంక దానిసంగతి అంతే. ఇక, జడ్జి మెంటు చదవనప్పుడు నేను జడ్జిమెంటును తెమ్మనమని అడగడానికి లేదు. అయితే వారు జడ్జిమెంటుకాపీపెడితే నాకేమీ ఆక్షేపణలేదు. కాని, జడ్జిమెంటు

కాపీ యివ్వమని చెప్పడానికి నాకు అధికారం లేదు. అది వారియిష్టం. పెడితే నాకు అభ్యంతరం లేదు. వారు చదివింది యివ్వమన్నాను—యిచ్చారు. రూలు ప్రకారం అది సరిపోయింది. అంతకంటే నేను చేయగలిగిందిలేదు.

*శ్రీ పి. సుందరయ్య (గన్నవరం): అధ్యక్షా, శాసనసభలో మంత్రిగారు చెప్పిన సమాధానమును ఆధారము చేసుకుని మేము అడగగలము. వారు అడ్వొకేట్ జనరల్‌గారు తమకు పంపించిన ఒపీనియన్ అని—దాంట్లోనుంచి చదువుతున్నానని చెప్పకుండా అడ్వొకేట్ జనరల్‌గారు తమకు సర్క్యులేట్ చేసిన హైకోర్టు జడ్జిమెంటుయొక్క ఆథరైజ్డు ఎక్‌స్ట్రాక్టులోనుండి చదువుతున్నామంటే—సాధారణంగా వారివద్ద ఒకటి ఉంచుకుని, మరొకటి చదువుతున్నారని ఊహించుకోలేకపోయాం. నా పాయింట్ ఇంకొకటి ఉన్నది. మంత్రిగారు అది చదవటంలో ఆయన effort ఏమంటే ప్రభుత్వంమీద గాని, తనమీద గాని హైకోర్టు ఏమీ చేయలేదని చెప్పారు. Advocate-General యిచ్చినదానిలో మంత్రిగారు చదివిన భాగం "There is no basis for the charge" అని. మంత్రిగారు చెప్పినది జడ్జిమెంటు కాపీ తనవద్ద లేదని, రెండు మూడు సార్లు అప్లై చేశామని, ఇంకా రాలేదని, personal matter కాబట్టి దీనిలోనుంచి చదువుతాను, దానిలోనుంచి కొంతమంది కాపీలు చేస్తున్నారు కాబట్టి తను ఈ విషయం చెబుతున్నానని—

"There is no basis for the charge that the Government dictated to the Registrar and the Registrar appointed the nominees of the Government. The State Government is not directly concerned with the nominations."

అని వారు చదివారు. తరువాత "on a point of order" అని నేను లేచి "మంత్రిగారు దేనినుంచి చదువుతున్నారు? authorised judgement రాలేదంటున్నారు, Registrar మీద ఏమి strictures pass చేసిందీ తెలియదు అంటున్నారు" అన్నాను. Authorised Judgement మీకు ఇచ్చాను. నేను relevant గా తెచ్చే పాయింట్ ఒకటి ఉన్నది. ఈ House ను మంత్రిగారు ఏ రకంగా mislead చేయటానికి పూనుకొన్నారో ఈ డాక్యుమెంట్సువల్ల తేలుతుంది. ఎందుకంటే మీకు ఇచ్చిన జడ్జిమెంటు కాపీలో ఆ భాగం పూర్తిగా ఉన్నది. ఆ కాపీ మీరు నాకు పంపిస్తే చదువుతాను. Advocate-General ఇచ్చినదానిలో చదివినప్పటికి కూడ, వారు చదివినదానిలో relevant భాగం ఉన్నది.

"Though there is some room for suspicion"—these are the actual words from the letter of the Advocate-General—"there is no basis for the charge that the Government dictated to the Registrar and the Registrar appointed the nominees of the Government........The nomination is also bad because some of the persons nominated do not possess the qualifications........"

కాని వారు మధ్యన Advocate-General వ్రాసిన జాబులోనుంచి వాక్యం చదవినప్పుడు, "Though there is some room for suspicion there is no basis for the charge" అని Advocate-General వ్రాస్తే, వీరు చదివినది ఏమంటే "though there is some room for suspicion" అనే పదాలు చదవకుండ "there is no basis for the charge."

మిస్టర్ స్పీకర్ : ఆ జడ్జిమెంటు మీ వద్దకు వచ్చిందికదా.

శ్రీ పి. సుందరయ్య : మినిష్టరు చదివినది చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : వారికి తోచినది వారు చదువుతారు. మినిస్టరు గాని, ఎవరైనా గాని ఏవైనా కాగితాలు చదివేటప్పుడు వారికి అనుకూలమైన మాటలు వారు చదువుతారు. పూర్తి కాపీలు అన్నీ మనకు వచ్చినప్పుడు మనం అంతా చూస్తాము.

శ్రీ పి. సుందరయ్య : అవన్నీ వచ్చినతరువాత మనం చూస్తామనుకోండి. ఇప్పుడు మీ దృష్టికి తెచ్చేది మంత్రిగారు పొరపాటు చేశారని. ఇక్కడ discussion జరుగుతున్నప్పుడు Advocate-General వ్రాసిన జాబులో ఒక వాక్యం ఉంటే అది మొత్తం అంతా చదవకపోవటమే కాదు, ఆ వాక్యంలో గవర్నమెంటు మీద చేసిన రిమార్కుకు సంబంధించిన పదాలు తీసివేసి మధ్య నుంచి చదవటం భావ్యమా ?

మిస్టర్ స్పీకర్ : లాయర్సు కోర్టులో అట్లాగే చదువుతారు. ఆ కాపీలు కోర్టువారు తెమ్మన్నప్పుడు అన్నీ కనబడతాయి. ఎవరి తిప్పలు వారు పడతారు. ఇది పెద్ద బ్రహ్మాండమైన విషయం కాదు, రోజూ మామూలుగా జరుగుతూ ఉంటుంది.

శ్రీ పి. సుందరయ్య : మీయొక్క రాజకీయ అనుభవం, జీవితానుభవంతో చల్లనిమాటలతో మంత్రిగారికి చెప్పవలసినరీతిగా, సమాధానం చెప్పారు. సంతోషిస్తున్నాను. ఐనా నేను ఇంకొకటి అడుగుతున్నాను-నా పాయింట్ ఏమంటే-

Advocate General తనవద్ద carbon copy version కూడా లేకుండ, stenographer's copy కూడా లేకుండ, judgement మీద వ్యాఖ్యానం చేసి గవర్నమెంటుకు ఉత్తరం వ్రాస్తున్నారు. అందులో "Though there is some room for suspicion"—అనేది వీరిమాటలు. కాని actual judgement లో much more stronger words ఉన్నాయి—

మిస్టర్ స్పీకర్ : ఇందులో ఉన్నది ఇది :

"Though there are circumstances which create a suspicion that the Government might have influenced the Registrar for reasons of party politics to pass the order, we are not satisified that there is sufficient material on record to warrant the finding that the order dated 16-7-1960 passed by the Registrar nominating the new Board of Directors was as per the direction of the Government and that the said nominations were made in consultation with the Government for the purpose of securing votes in the elections to the Parliamentary Board as urged by the Council for the petitioners."

వారు అవతల చెప్పారు. కొంత సందేహం ఉండవచ్చునుగాని, ఋజువు చేయుటకు తగినంత material లేదని ఇందులో ఉన్నది. అదే మేము ఎరగమని వారన్నారు. ఉండవచ్చును గాని ఋజువు కాలేదన్నారు.

'It is not proved. There is no record. There is not sufficient evidence.'

అని అన్నతరువాత మనం ఏమి చేస్తాము ?

శ్రీ పి. సుందరయ్య : House కు protection ఇచ్చుటకు నేను మీ దృష్టికి ఒక విషయం తెస్తున్నాను—Advocate General's letter ఇక్కడ పెట్టినప్పుడు Advocate General వద్ద authorised copy గాని, carbon copy గాని, stenographor's copy లేకుండ దానిని గురించిన వ్యాఖ్యానం, జడ్జిమెంటును summarise చేయటంగాని, జడ్జిమెంటు మీద తన opinion ప్రభుత్వానికి పంపించటంగాని లేక ఏమి steps తీసుకోవాలో పంపించేదానికి ముందు, ఆయనవద్ద authorised version ఉండాలని presume చేస్తాము. అటువంటప్పుడు ఉన్నది ఉన్నట్లుగా quote చేసి దానియొక్క అర్థము ఇది అని వ్రాయుట సవ్యముగా ఉండేది. అట్లా కాకుండ "Though there is some room for suspicion, there is no basis for the charge..."

దాని conclusions వ్రాయటం, వాక్యంలో సగం భాగం యిక్కడ పోను ముందు మంత్రిగారు చదవటం, ఇవన్నీ మంత్రిగారు మన శాసనసభను mislead చేయుటకు యీ రకంగా చదివారని నా పాయింట్. మంత్రిగారు శాసన సభలో జడ్జిమెంటు కాపీనుంచి చదువుతానని చెప్పి, తరువాత ఇంకొక దానిలో నుంచి చదివానని చెప్పటం, ఇది ఏ రకంగా సమర్థనీయము? శాసన సభను serious గా తీసుకున్నారా? చదివే వాక్యంలో సగంభాగం చదవటం ఇది definite గా House ను mislead చేయుటతప్ప యింకొకటికాదు.

మిస్టర్ స్పీకర్ : అందుచేతనే మనం మొత్తం కాపీఅంతా తెప్పించు కొన్నాము. ఆభాగం నేను చదివి వినిపించాను. ఏదో కొంత suspicion ఉన్న మాట నిజమేగాని అది ఋజువుకాలేదు. దానిమీద finding యివ్వటానికి లేదు. అన్నారు. That is the only point.

*శ్రీ పి. సుందరయ్య : వారు వ్రాసినదానిలో రిజిస్ట్రారు గారిమీద ఏమైన strictures pass చేశారా అంటే జడ్జిమెంటు వచ్చేవరకు ఆగండి అన్నారు. మాకు జడ్జిమెంటు కార్బన్ కాపీ వచ్చినప్పుడు గవర్నమెంటుకుకూడ వచ్చియుండాలి. ఈ జడ్జిమెంటులో "We are inclined to agree with the contention that this alleged confidential report dated 14-7-1960 is a subsequent interpolation." దానికి argument చేస్తున్నారు. ఈవిధంగా strongest strictures, రిజిస్ట్రారుమీద హైకోర్టు పెట్టినప్పుడు గవర్నమెంటును కంప్లీట్ గా absolve చేయలేదు.

"Though there are circumstances which create a suspicion that the Government might have influenced the Registrar for reasons of party politics to pass the order dated 16-7-1960, we are not satisfied..."

అని చెబుతున్నారు. Suspicion కు కావలసిన అవకాశాలు యీ circumstances వల్ల ఉన్నవి. ఋజువు చేయుటకు Evidence Act ప్రకారం కావలసిన material లేదు కాబట్టి చేయుటలేదు. But they have not absolved the Government. ఈరకంగా ఉన్నప్పుడు మీరు ఏమి చేయా లంటే మంత్రిగారు చేసిన పొరపాట్లకు, House ను mislead చేయుటకు పూనుకున్నందుకు వారు రాజీనామా పెట్టుట మంచిది. లేకపోతే కనీసం క్షమాపణ అయినా House ముందు చెప్పుకొనుట న్యాయం. వారికి majority ఉంది కాబట్టి వారు ఏమిచేసినా మెజారిటీలో నెగ్గుతారు అనుకుంటే....

మిస్టర్ స్పీకర్ : అందులో మళ్ళా మెజారిటీ వారంతా ఏకమైనారు కూడ (నవ్వు) అది యింకా పెద్దమెజారిటీ.

*శ్రీ పి. సుందరయ్య : వారంతా ఏకమైతే మాకేమీ అభ్యంతరంలేదు. ఏకమైతే కొన్ని పొరపాట్లు చేయకుండా ఉండాలి. అది మీరు చూడాలి.

*శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) : ఏకమైతే మాత్రం జడ్జిమెంట్సు ఎక్కడికి పోతాయి ?

సహకార దేవాదాయ ధర్మాదాయశాఖల మంత్రి (శ్రీ కె. చంద్రమౌళి) : అక్కడక్కడ చదువుతున్నప్పుడు—ఒక పోర్షన్ చదువుతారుగాని అంతా చదవరు. హౌస్‌ను మిస్ లీడ్ చేయాలని నా ఉద్దేశము కాదు. మీరు ఎట్లా ఆదేశిస్తే అట్లా చేస్తాను.

Mr. Speaker : If there is anything wrong with the Registrar according to the decision of the High Court, the Government has to consider and see all that.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, జడ్జిమెంట్ చదివారు. జడ్జిమెంట్‌లో నుండి కొన్ని ఎక్స్‌ట్రాక్ట్స్ చదివారు. ఆ జడ్జిమెంట్ కాపీ సభ్యులందరికీ అందజేస్తారా ?

మిస్టర్ స్పీకర్ : లేదు. అది జడ్జిమెంట్ అసలు కాపీ కాదు. జడ్జిమెంట్ అసలు కాపీ రాలేదు. అది ఇక్కడ లేదు.

శ్రీ ఆర్. లక్ష్మీనరసింహందొర (టెక్కలి) : అధ్యక్షా, నేను ఒక చిన్న విషయం మనవిచేయదలచుకొన్నాను.

There seems to be some misapprehension about the interpretation of the whole thing. These things may come up very often and therefore a well-considered interpretation is necessary because I feel that the rule has not been correctly interpreted. We are now concerned with Rule 244, which says:

> "If a Minister quotes in the Assembly, a despatch or other State Paper which has not been presented to the Assembly, he shall lay the relevant paper on the Table"

There are three things here. The Minister should quote, and the paper from which he quotes should be

a despatch or other State paper. The hon. Leader of the Opposition seems to be under the impression that whatever has been referred to by the Minister should be placed on the Table of the House. It is not so. It should be either a despatch or a State Paper and it should be quoted as an authority for the statement the Minister makes here. Sometimes a Minister may not carry all the facts in his memory and he may carry a number of documents to which he may refer and in all such cases the question does not arise whether he should place the paper on the Table. It is only in the case of a despatch or a State Paper that it should be placed on the Table. That is why these two documents are particularly mentioned in the Rule. A judgment is not a State Paper or Despatch. A State paper is one which is exclusively in the possession of the State. A judgment is a public document. If I want a judgment I can apply for it and obtain it. There is so much fuss here about not placing the judgment on the Table and I am afraid neither side has understood its significance. So, I want to make it clear that only despatches and State papers can be demanded to be placed on the Table in case they are quoted and not if they are referred to.

There are two other clauses with which it is circumscribed, viz. where it is a document which, in the opinion of the Minister, should not be disclosed in public interests, or where a Minister chooses to give a summary of it - in this case he has chosen to give a summary - he need not place them on the Table. So, this is a case in which you Mr. Speaker, have for all time to give an authoritative ruling and set matters at rest.

*శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, శ్రీ రొక్కం లక్ష్మీనరసింహందొరగారు చాలా కొత్తవిషయాలు చెప్పారు. వారు ఆవిధంగా చెబుతారని నేను ఆశించలేదు, ఊహించలేదు. ఈ జడ్జిమెంట్ స్టేట్ పేపరా కాదా—అనే పాయింట్ వారు రైజ్ చేశారు. కాదని వారు అనుకోవచ్చును. అవునని నేను అనుకోవచ్చును. వారు ఒక లాయరు కావచ్చును. ఒకలాయర్ చెప్పినంత మాత్రము చేత దానిని ఎవరూ అంగీకరించరు. పబ్లిక్ కాపీ ఎట్లాగూ వస్తుంది అంటున్నారు. గవర్నమెంట్‌కు కూడ రానటువంటి పబ్లిక్ కాపీ అపోజిషన్‌కు

వస్తుంది అని ఊహించటం కష్టము. "ఆథరైజ్డ్ జడ్జిమెంట్ వచ్చింది; దాంట్లోంచి ఎక్స్‌ట్రాక్ట్స్ చదువుతున్నాను" అని చెప్పి, మంత్రిగారు చదివినపుడు—అది స్టేట్ పేపర్ కాకుండా, పబ్లిక్ డాక్యుమెంట్ కానేకాదు. "హైకోర్టు జడ్జిమెంట్ వచ్చింది; దాంట్లో మామీద ఏమీలేదు" అని వారు ఉపన్యాసం చెబితే, ఎవరికీ ఏమీలేదు. దాంట్లోంచి ఒక భాగం చదువుతున్నాను అని చెప్పి, చదివారు. ఎడ్వకేట్ జనరల్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీకి వ్రాసిన లెటర్ నుండి చదువుతున్నానని చెప్పి చదివారు. దాంట్లో ఒక వాక్యం ఉన్నది ఉన్నట్లుగానే చదివారు. అవతల ఒక స్వంతవాక్యం కలిపారు. "చదువుతున్నానని" చెప్పి, స్వంతవాక్యం కలిపారు. అందువల్ల దొరగారు చెప్పిన రెండు పాయింట్స్ కూడ సరైనవికావని మనవిచేస్తున్నాను. ఇది స్టేట్ పేపర్, డిస్‌పేచ్ కోట్ చేయటం—ఈ మూడు కూడ జరిగినవి. తర్వాత రెండు సబ్-క్లాజెస్ చదివారు. అవి ఏమిటంటే—

"If a Minister quotes in the Assembly, a despatch or other State paper which has not been presented to the Assembly, he shall lay the relevant paper on the Table:

Provided that this rule shall not apply to any documents which are stated by the Minister to be of such nature that their production would be inconsistent with public interest:

Provided further that where a Minister gives in his own words a summary or gist of such despatch or other State paper it shall not be necessary to lay the relevant papers on the Table."

మంత్రిగారు ఒక డాక్యుమెంట్‌లో నుండి చదువుతున్నానని చెప్పి, ఒక భాగం చదివిన తర్వాత—he has given up the plea that it is a secret paper. "దాని యొక్క ఇంటర్‌ప్రిటేషన్ అదిగాని, నాకు అనుకూలమైన వాక్యం మాత్రమే చదువుతాను, మిగిలిన భాగం నేను బయటపెట్టను, అది సీక్రెట్ పేపర్" అని చెప్పటం సరైనది కాదు. డాక్యుమెంట్‌లోని ఒక భాగం చదివిన తర్వాత, అది ఇక సీక్రెట్ పేపరే కాదు. It is no more a secret paper. That paper is a public paper and the House is entitled to it under Rule 242. మంత్రిగారు డాక్యుమెంట్ రిఫర్ చేసి "ఆ డాక్యుమెంట్‌లో మామీద ఆరోపణలేదని, మమ్మల్ని బలపర్చిందని" అంటున్నప్పుడు—ఆ డాక్యుమెంట్ టేబుల్ మీద పెట్టమని అడిగేదానికి సభ్యులకు

హక్కు ఉన్నది. ప్రతి మంత్రి ఏదో ఒక డాక్యుమెంట్‌నుండి తనకు కావలసిన ఒక వాక్యమో, అరవాక్యమో చదివి మిగిలింది సీక్రెసీ అని చెప్పే పరిస్థితి వచ్చినపుడు, యీ రూలు యొక్క అర్థం లేకుండా పోతుంది. మంత్రి ఆ డాక్యుమెంట్ మొదలుపెట్టిన తర్వాత—it automatically means that he has given up the plea of secrecy of that document. It is presumed that the Minister has given up the plea that it is a State Paper which is a Secret or not in public interests to disclose. దొరగారియొక్క కొత్త ఇంటర్‌ప్రిటేషన్ మాలాంటివారికి ఊహాతీతంగా ఉన్నది కాబట్టి తమరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. లక్ష్మీనరసింహదొర : ఆ క్లాజులో "...he shall lay the relevant paper on the Table" అని ఉన్నది. "The same shall be placed" అని అనలేదు.

Sri P. Sundarayya : What is the same paper?

Sri R. Lakshminarasimham Dora : That, from which he quotes.

మిస్టర్ స్పీకర్ : ఇరుపక్షములకు సంబంధించిన గౌరవసభ్యుల వాదనలు విన్నతర్వాత నేను ఒక కన్‌క్లూజన్‌కు వచ్చాను. అది ఏమిటంటే—జడ్జిమెంట్ కాపీ పబ్లిక్ ఇంటరెస్ట్‌కు వ్యతిరేకము అంటూ దాచుకోటానికి వీలులేదు. జడ్జిమెంట్ కాపీ ఆర్డనరీ డాక్యుమెంటు. పెద్ద కాన్‌ఫిడెన్షియల్ మేటర్స్ ఉంటే (మీకు సెంట్రల్ గవర్నమెంట్‌కు మధ్య జరిగిన కరస్పాండెన్స్‌కు సంబంధించిన రహస్యాలు, స్టేట్ రహస్యాలు ఉంటే) అవి పబ్లిక్ ఇంటరెస్ట్‌కు వ్యతిరేకం అంటూ దాచుకోటానికి అవకాశము ఉన్నదిగాని; జడ్జిమెంట్ కాపీ పబ్లిక్ ఇంటరెస్ట్‌కు వ్యతిరేకం అంటూ దాచుకోటానికి వీలులేదు. ఇది ఆర్డినరి పేపరే. ఆ కాపీ టేబుల్‌మీద ఎందుకు పెట్టరు? అని పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు అడిగారు. ఇఫ్ ఎ మినిస్టర్ కోట్స్ (ఇతరులు కోట్ చేసినా టేబుల్‌మీద పెట్టమనటానికి లేదు).

మంత్రిగారు చదివారు కనుక table మీద పెట్టమని అవతలివారు అడగాలి. ఏదైన సరే side నే చదవడం, పెట్టడం ఉండదు. ఈ rule లో ఉన్నది ఇదే—"If a Minister quotes in the Assembly a despatch or other State paper." ఇది other state paper అనుకుందాము. Opinion of the Advocate-General చదివారు. వారు ఏమి చెప్పారు,

వీరు ఏమి చెప్పారు అనికాదు. Question of fact is what he has read? I find that he has read from the opinion of the Advocate-General. Therefore I cannot go behind. అందులో నుంచి చదువుతున్నారా, ఇందులోనుంచి చదువుతున్నారా అనేటటువంటివన్నీ misconsceptions.

I am not going to take notice of them. He has read a despatch from the Advocate General or a State paper or which forms part of the State paper because the Advocate General has given an opinion.

అందులోనుంచి చదివారు. దానిని పెట్టవలసిందని అడగడానికి హక్కు ఉన్నది. పెట్టమన్నారు. పెట్టారు. దానితో ఆ విషయము అయిపోయింది. Minister quote చేస్తే opposition వాళ్ళు అడగాలి. మేమే చదువుతాము, మేమే బల్లమీద పెడతాము అనడానికి వీలులేదు.

Any member can ask Minister's quoting to be placed. The Minister has got the opinion from the Advocate-General. It is a despatch of the State paper. On the whole I set at rest this controversy by giving my ruling that the Hon. Minister has done the necessary thing by giving a copy of the Advocate-General's opinion. Let us go to the next subject.

శ్రీ పి. సుందరయ్య : రెండో సంగతి ఏమి చేశారు ? గుంటూరు marketing federation గురించి.

మిస్టర్ స్పీకర్ : ఆమె ఏమి చెప్పారు.

శ్రీ పి. సుందరయ్య : వేయిస్తాను. Extracts ఇప్పిస్తాను అని.

మిస్టర్ స్పీకర్ : Extract సరే. ఆమె ఏమని ruling ఇచ్చినారు ?

శ్రీ పి. సుందరయ్య : ఆమె ruling 'వేయిస్తాను' అని. అంటే Table మీద వేయిస్తాను—ఆ extracts చదువుతాను వినండి :

> "శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : ఇది Table మీద పెట్టించి ఎప్పుడు Table మీద పెడితే అప్పుడు దానిపై supplementaries వేయడానికి అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను.
>
> మేడమ్ డిప్యూటీ స్పీకర్ : Next question.

శ్రీ జి. ఎల్లమందా రెడ్డి : అధ్యక్షా, తమరు వేయిస్తామంటే యిప్పుడు ఊరుకుంటాము లేకపోతే యిప్పుడే supplementaries వేస్తాము. తమ నిర్ణయం యివ్వాలి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : నేను ఆలోచించి వేయిస్తాను.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి : అట్లా అయితే......

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ; 'వేయిస్తాను' అనేది స్పష్టంగా final గా ఇచ్చిన Ruling. వాళ్ళు చదువుతున్న report ను Table మీద వేయిస్తాను అని దాని అర్థం. అది వేయించిన తరువాత supplementaries వస్తాయి. Clear గా ఉన్నది. దానిమీద శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు "It is not the record of enquiry but the conclusions arrived at by the Government can be made now. You may kindly consider that and give a Ruling later. మంత్రిగారు ఏమి చదివారో చెప్పమన్నట్లయితే అది summary కాదు, gist కాదు వారు ఇస్తున్నది. లేకపోతే ప్రభుత్వం యొక్క conclusion కాదు ఇస్తున్నది."

మిస్టర్ స్పీకర్ : Deputy Speaker గారు చెప్పినది "నేను వారితో ఆలోచించి వేయిస్తాను" అని.

శ్రీ పి. సుందరయ్య : అట్లా అయితే "మేము ఇప్పుడే supplementaries వేస్తాము అంటే"—

మిస్టర్ స్పీకర్ : "అట్లా అయితే వేయిస్తాను".

శ్రీ పి. సుందరయ్య : ...అని clear గా చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : బ్రహ్మానందరెడ్డిగారు "is not the record of enquiry a confidential document but the conclusions arrived at by the Government can be made" అన్నారు. దానికి ruling ఏమి యిచ్చినట్లు లేదు.

*శ్రీ పి. సుందరయ్య : ఆకాగితము మాకు యివ్వలేదు. Supply చేయాలి, 'వేయిస్తాను'. అన్న తరువాత,

The Minister for Finance (Sri K. Brahmananda Reddy) : What I pointed out Sir, does not relate to this matter. It relates to some other matter.

మిస్టర్ స్పీకర్ : నాకు తెలుసు. మార్కెటింగ్ సొసైటీ మొదలైనవి గవర్నమెంటుకు సంబంధించినవి కావు. Irregularities in a Marketing Society తప్ప మిగతాది గవర్నమెంటుకు సంబంధంలేదు. I have understood the case. ఆ enquiry report Table మీద పెట్టడమా, లేదా అనేది యిప్పుడున్న సమస్య. ఎవరో తప్పుచేశారు. ఎవరినో point చేస్తూ వ్రాశారు. అది ఎంతతప్పో, ఎంత ఒప్పో అదంతా వేరేవిషయం. Tomorrow we shall see about it. That is all the point.

*శ్రీ జి. ఎల్లమందారెడ్డి : మొత్తం report కాకుండా నేను మంత్రి గారిని ప్రశ్నవేయగానే recommendations వరుసగా చదివారు. చదవగానే Deputy Speaker ను అడిగాను. Long Statementగా ఉన్నది. ఇప్పటికిప్పుడే supplementaries వేయడం కష్టంగాఉంటుంది కాబట్టి Table మీద పెట్టించి రేపు మాకు supplementaries కు అవకాశంయివ్వండి లేకపోతే యిప్పుడైన యివ్వండి అని అన్నాము. రేపుయిస్తాము అన్నమీదటే వదలుకోవడం జరిగింది. నిన్న supplementaries జరగలేదు. అందుచేత Table మీద పెట్టించాలి. supplementaries జరగాలి.

మిస్టర్ స్పీకర్ : రేపు చూద్దాము.

శ్రీ కె. చంద్రమౌళి : Deputy Speaker గారు నన్ను అడిగారు, ఆ substance కొంచెం House కు ఇవ్వవలసింది అని. Substance యిచ్చాను. నన్ను consult చేసి చేస్తాను అని చెప్పారు.

శ్రీ పి. సుందరయ్య : అసలు సమస్య ఎలా వచ్చినదో ఇక్కడ ఉన్నది. అక్కడి రిజిస్ట్రారు ద్వారా డిప్యూటీ రిజిస్ట్రారు వెళ్ళారు అని మంత్రిగారు చెప్పారు. అప్పుడు నేను లేచి చెప్పాను. "సమాధానాలు గనుక దీర్ఘంగా ఉంటే మామూలుగా పార్లమెంటులో కూడ practice ఏమంటే—Table పై పెడతారు, అవి ముందుగానే table పై పెడితే అందరూ చదువుకోనవచ్చును. దానిపై supplementaries వేయవచ్చును. 7, 8 పేజీలు వచ్చినప్పుడు table మీద పెట్టడం, concerned సభ్యు లందరికీ supply చేస్తారు. కాని యిక్కడ ఆ విధంగా ముందుగా సభ్యులకు supply చేయడంలేదు అనుకోండి. పొడుగాటి సమాధానాలు వచ్చినప్పుడు అవి Table మీద పెట్టడం ప్రాక్టీసు. ఇక్కడకు వచ్చిన తరువాత, మేము అడిగిన తరువాత పెట్టేకంటే ముందుగానే supply చేస్తే మన పని తేలిగ్గా ఉంటుంది." దానిమీదట 'ఆలోచిస్తాము' అని అక్కడ

నుంచి వచ్చినది. Gist కాదు, వారు చదువుతున్న దంతా పెట్టమని మా పాయింటు. అసలు అడిగింది యిది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Registrar of Co-operetive Societies enquiry చేసి report submit చేశారా ?

శ్రీ కె. చంద్రమౌళి : మాకు వచ్చినదానిలో కొన్ని extracts యివ్వ డానికి నాకు అభ్యంతరం లేదు. చదవమంటే చదువుతాను.

"డిప్యూటీ స్పీకర్ : చాల ఉన్నదా? ఎన్ని నిమిషాలు పడుతుంది?

శ్రీ కె. చంద్రమౌళి : రెండుమూడు పేజీలు ఉన్నది.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ముఖ్యమైన విషయాల గురించి జిస్టు కొంచెం చెప్పండి.

శ్రీ కె. చంద్రమౌళి : Distribution of fertilizers President గారు యిచ్చిన చిట్స్‌మీద ఆధారపడి జరుగుతున్నదనే allegation. తరువాత వారి followers కు మాత్రం యిచ్చారని. ఇది gist. కాని దాని తరువాత report లో నుంచి Enquiry Officer యిచ్చిన conclusion చదివారు.

(2) There has been a general opinion that the distribution was done on partisan lines......

(3) Charge

(4) Charge అని 5, 6 చదివారు. అప్పుడు పి. ఎస్. అప్పారావుగారు లేచి "అధ్యక్షా, ఇట్లా అన్ని questions ను చదవమంటే చాల time తీసుకుంటుంది" అన్నారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : అధ్యక్షా, ఆ report copy Table పై పెట్టించండి.

డిప్యూటీ స్పీకర్ : మీరు యింతకుముందే చదువుకొని వుంటే జిస్టు చెప్పండి.

శ్రీ కె. చంద్రమౌళి : Allegations ఉన్నాయి కదండి. దానికి remarks చెబుతున్నాను. లేకపోతే ఎట్లా ? అక్కడొకమాట యిక్కడ ఒకమాట చదివితే బాగుండదు. Gist చెప్పమని Deputy Speaker

చెప్పిన తరువాత కూడ అది సాధ్యంకాదు. regular గానే చదువుతాను అని అన్న తరువాత అది Table మీద పెట్టించమని మేము అడుగు తున్నప్పుడు, gist యిస్తామని చెప్పేదానికి అవకాశం లేదు."

శ్రీ కె. చంద్రమౌళి : నేను చదివినది కూడ జిస్టేగాని verbatim గా నేను ఎప్పుడూ చదవలేదు. దానిలో యిచ్చినది కూడ జిస్టే. కొంత confusion వచ్చిన తరువాత డిప్యూటీ స్పీకర్ గారు వాటిని ఆలోచించి చేస్తాము అన్నారు. మీరు ఏదైన కొంచెం gist యివ్వండి, నేను Table మీద పెడతాను అంటే నేను gist యిచ్చాను. మీ ఆదేశం ప్రకారం ఏదైన చేయడానికి నాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, శాసనసభ ముందు మంత్రిగారు ఈరకంగా మాట్లాడుతూ ఉంటే యింక ఏమి చేయాలనో మాకేమీ అర్థంకాలేదు.

మిస్టర్ స్పీకర్ : స్పీకర్ గారు పెట్టమంటే పెడతాను లేకపోతే లేదు అంటున్నారు. అంతకంటె ఏమి ఉన్నది ? I shall also consult the Deputy Speaker. రేపు చూద్దాం. తొందరేమి వచ్చినది.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : Every thing is on record. చిట్ట చివరికి కూడ డిప్యూటీ స్పీకరు వేయిస్తాను అని చెప్పారు. అట్లాంటప్పుడు ఇంకా substance ఎక్కడనుంచి వస్తుంది ?

Mr. Speaker : I shall consider and we shall discuss to-morrow.

BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ : తరువాత "Scheduled Tribes and Castes" కు సంబంధించిన పద్దు తీసుకొని ఈవేళ సాయంత్రం, రేపు చర్చ జరుపుకొందాము. రేపటితో close చేయాలి. మధ్యాహ్నం 3 గంటలనుంచి 7 గంటల వరకు అసెంబ్లీ కూర్చొంటుంది.

*శ్రీమతి పి. వాణి రమణరావు (భద్రాచలం - రిజర్వుడ్) : అధ్యక్షా, ఒక point of information. జరిగినటువంటి demands మీద ఇంగ్లీషులోను, తెలుగులోను నోట్సు ఇచ్చినారు. కాని ఇప్పుడు Social Welfare Demand కు ఒక్క ఇంగ్లీషులోనే ఇచ్చినారు. దీనికి సంబంధించిన హరిజనులు, గిరిజనులు వీరంతా double graduates అని మంత్రిగారు భావించారా ?

మిస్టర్ స్పీకర్ : చూస్తాము. తర్జుమా చేయించి రేపు అది అందరికి ఇప్పించవలెనని మంత్రిగారిని కోరుతున్నాను.

The Minister for Social Welfare (Smt. Masooma Begum) : I will try to get it. I have already asked my department to give it in Telugu.

Mr. Speaker : If so, please get it by this afternoon, before we discuss this Demand.

Smt. Masooma Begum : I will try, Sir,

Mr. Speaker : Now, we shall continue yesterday's discussion.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1961–62–VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No. XX—Agriculture, Rs. 3,79,48,900.

DEMAND No. XLI—Capital outly on schemes of Agricultural Improvement and Research, Rs. 44,38,000.

*శ్రీ జి. రామస్వామిరెడ్డి: అధ్యక్షా, వ్యవసాయ శాఖామాత్యులు ప్రవేశ పెట్టినటువంటి ఈ డిమాండును బలపరుస్తూ ఈ సందర్భంలో మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి కొన్ని విషయాలు తీసుకొని రాదలచుకొన్నాను. దేశంలో ముఖ్యంగా ఆంధ్రదేశము వ్యవసాయకంగా ప్రధానమైనటువంటి దేశం అనేది అందరికి తెలుసును. ఆంధ్రకు అఖిలభారతములో కీర్తి ప్రతిష్ట వచ్చిందంటే, భారత దేశములో ఆంధ్రరాష్ట్రము వ్యవసాయ రంగంలో ప్రథమ స్థానము, అగ్రతాంబూలము సంపాదించుకొన్న కారణముననే అని చెప్పక తప్పదు. అందువలన వ్యవసాయ రంగములో మన ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధవహించ వలసి యున్నది. ఈనాడు ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు 48 ఉన్నాయి. కాని ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ భూములు జిల్లాజిల్లా కొక తీరుగా గ్రామగ్రామాని కొక విధంగా ఉన్నాయి. వీటన్నింటిని research చేయాలంటే ప్రత్యేకశ్రద్ధ ఈనాడు వహించాలి. ముఖ్యంగా, మెట్టప్రాంతాల గురించి యీనాడు చాల తక్కువగా పరిశోధన జరుగుతున్నది. ఈనాడు ప్రయోగాలన్నీ చాలావరకు మాగాణి ప్రాంతాలలోనే చేస్తున్నాము. మెట్ట ప్రాంతాలలో చేయడం చాల తక్కువ. కాని, ఆంధ్రప్రదేశ్ లో సాగుకు లాయకు అయ్యేటటువంటి భూములు, అనగా మాగాణి ప్రాంతాలు అయిదు వంతులలో ఒక వంతు మాత్రమే ఉన్నవి. మిగతా నాలుగు వంతులు మెట్ట వ్యవసాయం అనేది గుర్తుంచుకోవాలి. మెట్టప్రాంతాలలో, నల్లభూములు వున్నాయి, రేగడభూములు ఉన్నాయి, గరుగు భూములు ఉన్నాయి, ఇసుక

భూములు వున్నాయి. ఈరకంగా అనేకరకాలు వున్నాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని సమగ్రమైన పరిశోధనలు చేస్తేనే మెట్టప్రాంతాలు అధికంగా వున్న ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరుగుతుందనేది ముఖ్యమైన విషయం. ఈనాడు Agricultural College బాపట్లలో ఉన్నది. అక్కడ గుంటూరుజిల్లాలో పరిశోధనలు జరుగుతున్న విషయం నేను చెప్పుతున్నాను. Sandy soil లో, ఇసుకపట్టులలో ఎరువులువేసి నీరుకట్టి చేసే పరిశోధనలు ఏమాత్రం మెట్ట ప్రాంతాలకు అనుకూలించవు. దానివల్ల లాభంఉండదు అనేవిషయం దృష్టిలో పెట్టుకొని మెట్టప్రాంతాల విషయంలో ప్రత్యేక కృషి చేయవలసియున్నదనేది నేను పదేపదే మీదృష్టికి తీసుకొనివస్తున్నాను. మూడవ ప్రణాళికలో 24లక్షల టన్నుల ఆహార ధాన్యాలను అధికంగా ఉత్పత్తి చేసుకోవాలని మన రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించుకొంటే, Planning Commission వారు ఇంకా అధికంగా చేయాలనే అభిప్రాయంతో ఉన్నారు. అది సంతోషమే. వీటన్నింటిని మనం సాధించుకోవాలంటే, మనం ప్రత్యేకమైన కృషి చేయాలి. ఈ కృషి చేయాలంటే, రైతాంగానికి మనం చేదోడువాదోడుగా ఉండవలసియుంటుంది. అప్పుడే ఇది సాధ్యమవుతుంది. కేవలం ఒక్కరైతు తన స్వయంకృషివల్లనే సాధించేది చాల కష్టము. మన ప్రభుత్వము రైతులకు చేయవలసిన సహాయం చాల ఉన్నది. ముఖ్యంగా ఒకవిషయం వ్యవసాయశాఖా మంత్రిగారికికూడా తెలుసును. మనం ఈనాడు సకాలంలో రైతులకు ఎరువులను అందించలేక పోతున్నాము. దేశంలో ఎరువులకొరత ఉండవచ్చు. అయితే ఉన్నంతవరకు అయినాసరే, దానిని రైతాంగానికి సకాలంలో అందించి సహాయంచేసే ప్రయత్నం చేయాలి. ఇది ప్రధానమైనటువంటి విషయం. తరువాత ముఖ్యంగా ఎందుకోగాని, అది ప్రకృతిలోవచ్చిన మార్పు అయితేనేమి, ఇతర కారణాలవల్ల నైతేనేమి, తెగుళ్లులేనిపంటలేదు. ఉదాహరణకు వేరుశనగతీసుకొందాం. దేశంలో దానివిత్తనమేలేకుండా నాశనంఅయ్యే పరిస్థితివచ్చింది. ఎకరానికిసాధారణంగా 60, 70 మణుగులు పండేటటువంటిది, ఈనాడు మన అభివృద్ధి అనండి లేక నూతన పద్ధతులు అనండి, ఏ విధంగా నైనా కృషిచేసి పండిస్తా మనుకొన్నా కూడా, విత్తనాలు లేని పరిస్థితులు రాష్ట్రములో ఆ పంటయొక్క రూపురేఖలు లేనటువంటి పరిస్థితులు ఏర్పడినాయి. ఈ విషయంలో, పరిశోధన చేసేవారు ఏమి చేస్తున్నారు ? వ్యవసాయ డిపార్టుమెంటువారు ఏమి చేస్తున్నారు ? వారు ఈ విషయంలో తగిన సలహాలు ఇవ్వడం చాల అవసర మనేది మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ప్యాకేజ్ విధానము ఎక్కడో గోదావరిజిల్లాలోనో, గుంటూరుజిల్లాలోనో, మాగాణి ప్రాంతాలలో పెడుతున్నారు. ఈ ప్యాకేజ్ విధానం బొంబాయిరాష్ట్రములో మెట్టప్రాంతాలలో పెట్టినట్లుగా నాకు తెలు

స్తున్నది. ఆ విధంగానే మన రాష్ట్రములో కూడా ఈ ప్యాకేజ్ విధానాన్ని మెట్టప్రాంతాంలో కూడా ప్రయోగించి, దానిని అమలులో పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. తరువాత Rural University మనము పెట్టుకొనవలెనని last year Budget లో కూడా మనము అనుకొన్నాము. ఈ సంవత్సరము బడ్జెట్‌లో కూడా మనం అనుకొంటున్నాము. ఇది ఈనాటికి ఒక కార్యరూపము దాల్చింది అనేది సంతోషము. ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని మనం స్థాపించే ముందు, దీని విషయంలో నిపుణులయొక్క, డిపార్టుమెంటులో ఉన్న మంచి అనుభవజ్ఞులయొక్క సలహాలుకూడ తీసుకొని దాని syllabus ను నిర్ణయిస్తే బాగుంటుందని నేను చెప్పుతున్నాను. తరువాత ఈ crop insurance విషయం ప్రతి ఒక్కరు చెప్పుతున్నారు. ఈనాడు crop insurance మాగాణి ప్రాంతాలలో బహుశః పెడుతూ ఉండవచ్చు. కాని, ఈ పంటల భీమా పద్ధతి అన్ని ప్రాంతాలలోను, అన్ని పంటలకు పెట్టేటటువంటి పద్ధతిని సాధ్యమైనంత త్వరలో అమలు పెట్టడానికి ప్రయత్నము చేయాలని కోరుతున్నాను. మనం చేయలేకపోతే, భారతదేశంలో ఇంకెవరు చేసే అవకాశం లేదు కాబట్టి, ప్రప్రథమంగా మన రాష్ట్రములో మెట్టప్రాంతాలకు కూడా ఈ పంటల భీమా పథకాన్ని ప్రయోగించి దానిని అమలు పెట్టేటట్లు చూడాలని కోరుతున్నాను. మద్రాసు గవర్నమెంటు యొక్క Economic Adviser, నటరాజన్‌గారు కూడ ఈ సలహా ఇచ్చారు. వాటన్నింటిని కాకపోయినా, కొన్నిటినైనా అమలులో పెట్టి సక్రమమైన పద్ధతులు మనం అవలంబించాలని నేను అనుకొంటున్నాను.

(*Smt. T. Lakshmikantamma in the Chair*)

దేశంలో యీనాడు రైతాంగం యొక్క పరిస్థితి అనేకవిధాలుగా అవకతవకలుగా ఉంది. వారు పండించే ధాన్యాలకు సరియైన ధర లేకపోవడం, రైతాంగానికి చెందకుండా మధ్య దళారులకు పోవడం జరుగుతోంది. ప్రభుత్వం మార్కెటింగ్ సొసైటీలు పెట్టి, కొంత ప్రయత్నం చేసింది. అయినప్పటికీ యీనాడు రైతాంగం అనేక విధాలుగా తరతరాలుగా ఉండే అప్పులవల్ల వడ్డీవ్యాపారస్తుల చేతులలో పడినందువల్ల వారు ఉత్పత్తి కార్యక్రమంలో ముందుకుపోయే అవకాశంలేదు. ఈనాడు మన రాష్ట్రంలో రైతాంగం యొక్క అప్పుల సర్వే చేస్తే దాదాపు మన బడ్జెటు కంటె ఎక్కువగా తేలే అవకాశముంది. రైతాంగం యొక్క అప్పులను సమగ్రంగా సర్వే చేయించి అప్పుల బాధనుండి రక్షించడానికి ఏదయినా ఆలోచన చేయవలసి ఉంటుంది. కేవలం మారటోరియం బిల్లు పెట్టకపోయినప్పటికీ ఏదో మధ్యస్థ మార్గం

ఆలోచించి అప్పులబాధను నివారణచేయడానికి ప్రభుత్వం కొంత శ్రద్ధ వహించాల్సినదని చెబుతున్నాను. మనకు వ్యవసాయం ప్రధానంగా ఉంది. వ్యవసాయం అభివృద్ధిచెందాలంటే నీటివనరులు, విద్యుచ్ఛక్తి కావాలి. రాష్ట్రవిధానంలో వ్యవసాయానికి వ్యవసాయం, ఇరిగేషన్‌కి ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీకి ఎలక్ట్రిసిటీ వేరువేరు డిపార్టుమెంటులు ఉన్నాయి. ప్రాజెక్టులు P. W. D. కట్టినప్పటికీ నీటివనరులు దేనికి ముందు యివ్వాలనే విషయంలో వ్యవసాయశాఖవారికి భాగం ఉంటేనే సక్రమంగా రూపొందించడానికి వీలుంటుంది. గ్రామాలలో వ్యవసాయానికి ఎలక్ట్రిసిటీ యిచ్చే సందర్భంలో వ్యవసాయ డిపార్టుమెంటు యొక్క hand కూడ ఉండాలి. ప్రభుత్వము దీనిని ఆలోచించాలని చెబుతూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెబుతున్నాను.

*శ్రీ యల్. లక్ష్మణదాసు (పాతపట్నం - జనరల్): అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వం సాగిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో వ్యవసాయానికి ప్రత్యేకమైన శ్రద్ధ చూపవలసిన అవసరం ఎంతయినా ఉంది. వ్యవసాయంలో స్వయంసమృద్ధి పొందాలంటే అయిదు ప్రధాన సూత్రాలను అంగీకరించక తప్పదు. ఇరిగేషను, క్రెడిట్, మార్కెటింగ్ ఫెసిలిటీ, మినిమమ్ ప్రైస్, క్రాప్ ఇన్స్యూరెన్సు ఈ అయిదింటినీ ఏనాడైతే సమకూర్చుకుని ఆచరణలో పెడతామో ఆనాడు వ్యవసాయరంగంలో యూరపు దేశంలోకంటే గాని, జపానుదేశములోకంటే గాని ఎక్కువ అభివృద్ధి పొందడానికి అవకాశము ఉంటుంది. అయిదింటిలో ఏ ఒక్కటి కొరత వచ్చినప్పటికీ వ్యవసాయం లాభదాయకం కాదని యివ్వాళ ఋజువైనది. ఇరిగేషన్ విషయంలో అభివృద్ధి కార్యక్రమాలు చాలవరకు చేసుకుని వస్తున్నాం. దేశంలో వ్యవసాయానికి సరిపోయినంతవరకు ముందుకు వెళ్ళుతున్నాం. మెట్టప్రదేశాలలో బావులు త్రవ్వుకోడానికి రైతుకు 750 రూపాయలు యిస్తామంటున్నారు. కాని ఆ డబ్బుతో రైతు బావులను త్రవ్వించుకోలేని పరిస్థితు లున్నాయి. అవి రైతాంగాన్ని పీడించి, పిప్పిచేస్తున్నవి. మంత్రిగారు ఇచ్చిన మెమోరాండంలోనే కో-ఆపరేషన్ ద్వారా 3%, 4% ఫెసిలిటీస్ కల్పిస్తామని చెప్పారు. అయినప్పటికీ ప్రయివేటు మనీ లెండర్సు దగ్గర తీసుకొన్న అప్పుమీద వడ్డీ దినదినానికీ పెరిగి పంటలో మూడవ వంతునుండి సగ భాగము వరకు వడ్డీ రూపములో చెల్లిస్తున్నారు. దానివల్ల రైతాంగం బాగుపడలేదనేది అర్థమవుతోంది. రైతులు చాలవరకు ముందుకు పోతున్నారంటే పెద్దపెద్ద భూస్వాములు వారి మిల్లులలోను ఫ్యాక్టరీలలోను బ్యాంకులలోను ధనము ఉన్నవారిని రైతాంగంక్రింద చేర్చి కమ్యూనిస్టు సోదరులు రైతులు బలిసిపోతున్నారు అంటున్నారు. వారుచెప్పే రైతాంగానికి ఈనాడు

మనం నిర్వచనంలోకిపోతే కేవలం వ్యవసాయంపైననే ఆధార పడినవారినే ప్రభుత్వం రైతులుగా గుర్తించాలి. సరదాకు వ్యవసాయం చేస్తున్నాం అని చెప్పి 10 ఎకరములలో ఎకరానికి 70 బస్తాలు పండిస్తున్నాం అంటే వారు ఎవరూ రైతులుకారని ఖచ్చితంగా చెబుతున్నాను. కో-ఆపరేటివ్స్ ద్వారా వచ్చేది తప్ప యితరత్రా యిచ్చే 500 రూపాయలు, 300 రూపాయలలో ఎంతో leakage ఉందని గమనించవలసిన అవసరముంది. రైతుకుయివ్వవలసిన అప్పు ఒకే చానల్‌ద్వారా కో-ఆపరేషన్‌ద్వారాయిస్తే రైతు చాలాముందుకు పోవడానికి అవకాశముంది. ప్రభుత్వం క్రెడిట్ ఫెసిలిటీవిషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించి ఇంతకుముందు నేను ప్రవేశపెట్టినతీర్మానంలో ఉదాహరించినట్లు ప్రయివేటు పెండింగును రద్దుచేస్తే ఆ ధనాన్ని బ్యాంకుద్వారా ఇవ్వడానికి అవకాశం వుంటుంది. మార్కెటింగు ఫెసిలిటీస్ విషయంలో ప్రభుత్వం కొన్ని చేస్తోంది. అవి చాలవు. ఇంకా ఎక్కువ మార్కెటింగ్ ఫెసిలిటీస్ కల్పించాలి. ఇక మినిమమ్ ప్రైస్ గురించిచెప్పాలి.నిదర్శనంగా చెరుకుపంటతీసుకుంటేరైతాంగంచూపిస్తున్న ప్రత్యేకశ్రద్ధకు కారణం దానికి మినిమమ్ ప్రైస్ ఉండడమే. పంట వెంటనే మార్కెట్టులో చెల్లుబడి అవుతుందనే ఉద్దేశ్యముతో 15 టన్నులు పండించ వలసిన దగ్గర తమ శక్తిసామర్థ్యాలు వినియోగించి 100 టన్నులు పండిస్తున్నారు. దానికి మినిమమ్ ప్రైస్ ఫిక్సు చేశారు కాబట్టి చాల అభి ౧౦ అవుతోంది. అదేవిధముగా పంటకు యింతకంటె ధర తగ్గదని నిర్ణయంచేసుకుంటే రైతు పంటను అభివృద్ధిచేసుకోడానికి అవకాశం ఉంది. తరువాత క్రాప్ ఇన్స్యూరెన్సు. క్రాప్ ఇన్సూరెన్సు లేకపోవడంవల్ల ఒక సంవత్సరం పూర్తిగా నాశనము అయినప్పుడు, రెమిషన్ యిచ్చినప్పటికీ రైతాంగం అయిదేళ్ళవరకు ముందుకు రావడానికి వీలులేని పరిస్థితులున్నాయి. క్రాప్ ఇన్సూరెన్సుని ఎక్స్‌పెరిమెంట్ చేసి కంపల్సరీగా అమలుజరిపితే రైతు తాను పొలంలో పండించే పంటకు యింత yield వస్తుందనే నమ్మకం కలుగుతుంది. ఈ అయిదు సిద్ధాంతాలను ఆచరణలో పెడితే వ్యవసాయం దానంతట అదే అభివృద్ధి అవుతుంది. దానికి చైనా సిద్ధాంతం అక్కరలేదు. జపాను సిద్ధాంతం అక్కరలేదు. తాను మదుపుపెట్టే స్థితిలో ఉంటే హెచ్చు పండించాలనే కుతూహలం రైతుకు ఉంటుంది. వ్యవసాయరంగంలో హెచ్చుగా శ్రద్ధ తీసుకొంటున్నందుకు వ్యవసాయశాఖ మంత్రిగారికి ప్రభుత్వానికి ప్రత్యేకమైన అభినందనలు అర్పించవలసి ఉంది. క్రిందటి సమావేశంలో కేవలం వ్యవసాయదారుల గురించి బడ్జెటు తయారుచేశారని తక్కినవారిని చూడడంలేదని అన్నారు. మన అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగాలంటే యితర రంగాలను అశ్రద్ధచేయాలని కాదుగాని వెనుకబడి ఉండిస్తున్న, సర్వనాశనం అవుతున్న

వ్యవసాయాన్ని ముందుకు తీసుకుపోవడానికి కృషిచేయాలి. నేను ఒక రహస్యాన్ని బయటపెడుతున్నాను. భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఈ మాత్రమైనా నిలబెట్టుకుంటున్నామంటే దానికి ప్రధానమైన కారకులు వ్యవసాయదారులు అనే విషయం అందరికీ తెలుసును. అందుకే అప్పుడప్పుడు కమ్యూనిస్టు సోదరులు లేస్తూంటారు. కేవలం వ్యవసాయదారులను ఒక దెబ్బకొడితే వారికి నిరుత్సాహం కలిగితే ప్రభుత్వంపైన వారికి అసంతృప్తి కలిగి వారి ఆటలు సాగుతాయని ప్రయత్నం చేస్తున్నారు. మన కాంగ్రెసు ప్రభుత్వానికి ఒకటే మనవిచేస్తున్నాను—తక్కిన రంగాలలో అభివృద్ధి చేసుకుందాం కాని.........

శ్రీ యం. నాగిరెడ్డి (మాచర్ల) : ఇందులో వారు బయటపెట్టిన రహస్యం యేమిటో తెలియలేదు.

శ్రీ ఎస్. లక్ష్మణదాసు : ఆ రహస్యం తెలుసులెండి, రష్యాలో జరిగిన రహస్యమే ఇక్కడ జరిగింది. మీకూ తెలుసు రహస్యం కాదని. మా వాళ్ళు మీ కబుర్లు విని అప్పుడప్పుడు రైతాంగంపట్ల అశ్రద్ధ చూపిస్తున్నారు. ప్రజాస్వామ్యం గురించి మాత్రమే కాకుండా, ఈరోజున దేశం అభివృద్ధిపొంది ప్రణాళికలు జయప్రదం కావాలంటే రైతాంగ సమస్యను పూర్తిగా పరిశీలన చేయాలని నేను చెప్పాను. ఈ అయిదు సిద్ధాంతాలను అమలులో పెట్టడానికి కావలసిన ధనం గురించి కాని రైతాంగం కష్టాలను గురించి తెలుసుకోడానికి కాని వెంటనే ఒక కమిటీని వేసి రైతాంగం పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయి, వారి ఋణం ఎంత ఉన్నది, నిజంగా ధరలు పెరుగుతున్నాయా, రైతులు కోనే వస్తువుల ధర ఎట్లా ఉంటున్నది, వాటిని కంట్రోలు చేయడానికి మనం ఏమైనా మార్గాలు అవలంబిస్తున్నామా, పట్టణాలలో కావలసినంత ఇనుము లభ్యం అవుతున్నదికదా, రైతునకు నాగలికి కావలసిన నట్ కూడా దొరకకుండా ఉంటున్నదే — ఇటువవంటి విషయాలన్నీ ఆ కమిటీ పరిశీలనచేసి పరిష్కరించే ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖామాత్యుల వారిని కోరుతున్నాను. Manure distribution విషయంలో, దురదృష్టావశాత్తు దేశంలో అందరికి కార్డు సిస్టమ్ మీద ఇవ్వాలని అంటున్నారు. మా జిల్లాలో రెండు తాలూకాలలో — ఇచ్ఛాపురం, సోంపేట తాలూకాలలో, 5% manure అలాట్ చేస్తే క్రిందటి సంవత్సరం sale కాకపోతే ఈ సంవత్సరం equal distribution card system పెట్టడంవల్ల కావలసిన వారికి manure దొరకకపోవడం, అవసరంలేని వారివద్దనుంచి బ్లాక్ మార్కెటుకు పోవడం జరుగుతోంది. ఫెర్టిలైజర్లు అందరూ ఉపయోగించేవికాదు. వాటికి అలవాటు పడ్డవారు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు. అగ్రికల్చర్ డిపార్టుమెంటు

వారి సలహాలుపొంది ఏ ఏ ప్రాంతాలలో హెచ్చుగా ఉపయోగించుకుంటున్నారో గమనించకుండా దేశంలో అన్నీ సరిసమానంగా పంచాలంటే సాధ్యమయ్యే విషయంకాదు. కొద్దిమంది మాత్రమే manures ఉపయోగించే వారవడంవల్ల బ్లాక్ మార్కెటుకు పోయేది హెచ్చుగా ఉంది. వ్యవసాయ శాఖామాత్యులు ప్రత్యేకమైన శ్రద్ధవహించి రైతాంగం సమస్యల పరిశీలనకు ప్రత్యేకమయిన కమిటీని నియమించి పరిశీలన చేయించాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ జె. ఆనందరావు : అధ్యక్షా, వ్యవసాయ డిమాండుపై నిన్నటినుంచి చర్చ జరిగింది. వ్యవసాయానికి సంబంధించిన కనీస అవసరాలు ఏ రకంగా ఉండాలో గౌరవనీయులైన లక్ష్మణదాసుగారు ఇప్పుడే సెలవిచ్చారు. వారు అన్నీ సమంజసమైనవే సూచించారు. అవి అన్నీ ఉన్ననాడే రైతు బాగు పడతాడు. అందులో ఏమీ అనుమానం లేదు. అయితే ఏదో అవకాశాన్ని తీసుకుని ఆయన పబ్లిక్ ప్లాట్‌ఫారం అనుకుని రష్యా అని, చైనా అని చెబుతూండడం జరుగుతూంటుంది. ఆయనకు జవాబు చెప్పడానికి నేను చెప్పడం లేదు. వారు ఎంత చెప్పినా, ఏమి చెప్పినా కాలప్రవాహం అటువైపే పోతున్నది. సోషలిజం అంటే హేళన చేసినవారే, ఆ కాంగ్రెసువారే యిపుడు సోషలిస్టుతరహా సమాజమని మొదట అని, ఇపుడు సోషలిజమే తమ ఆశయమని అంటున్నారు. అభివృద్ధినిరోధకంగా కొంతమంది సోషలిజం కూడదంటున్నా సోషలిజానికి కట్టుబడి ఉన్నామని చెబుతూనే ఉన్నారు. కాని రైతుల నిర్వచనం వచ్చేసరికి తాము భూస్వాములకు ప్రాతినిధ్యం వహించికూడా రైతులంటూ కూలీల గురించి మాట్లాడుతున్నారని ఎగతాళి చేస్తున్నారు. ఒకప్రక్క మరల కో-ఆపరేటివ్ ఫార్మింగ్ కావాలని తీర్మానాలు చేస్తున్నారు. ఇది మంచిది కాదని మనస్సులో ఉన్నా కాలప్రవాహానికి ఎదురీదలేక ఆ మాట చెబితేనే సాధ్యమవుతుంది, ఈ ప్రపంచంలో మన గలుగుతాము అనే ధోరణిలో అదే చెబుతున్నారు. కొంతవరకు చేయవలసి వస్తోంది ; చేస్తున్నారు కూడా.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు : సోషలిస్టు పాటరన్ ఆఫ్ సొసైటీ గురించి నే నేమీ చెప్పలేదు. Mill-owners రైతులని చెబుతున్నారు ; వ్యవసాయం మీద ఆధారపడే రైతాంగం కష్టాలు తీర్చాలని అన్నాము కాని సోషలిజం గురించి కాని, సోషలిస్టుతరహా సమాజం గురించికాని నే నేమీ అనలేదు. సోషలిజాన్ని అమలు చేయడానికి సిద్ధంగానే ఉన్నాము. రష్యాలో రైతాంగాన్ని దెబ్బగొట్టి నియంతృత్వాన్ని స్థాపించారు ; అటువంటి సిద్ధాంతం మాకు అక్కరలేదు అన్నాను. వ్యవసాయం చేసుకునే రైతుకు సరియైన ప్రోత్సాహం

కలిగించాలనే కాని సోషలిజం సిద్ధాంతానికి వ్యతిరేకం ఏమీ కాదు. దానికి మేము ఎప్పుడూ కట్టుబడే ఉన్నాము. నేను చెప్పిన మాటలు తప్పుగా చెబుతున్నారు... కాబట్టి

శ్రీ జె. ఆనందరావు : ఇప్పుడూ ఆ పదమే వాడుతున్నారు. నిర్వచనం...

*వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి) : వ్యవసాయం డిమాండుమీద మాట్లాడితే బాగుంటుంది. There is no question of replying tohis speech.

శ్రీ జె. ఆనందరావు : వారే నన్ను divert చేసి మరొకవైపునకు తీసుకు వెళ్ళారు. మంత్రిగారు తమ నివేదికలో ఉత్పత్తి ఏవిధంగా పెరిగిందో, పరిశోధనావిషయంలోను ఎరువులవిషయంలో పరపతిసౌకర్యాల విషయంలోను కష్టనిష్ఠూరాలు ఎలా ఉన్నాయో సవివరంగా చెప్పారు. వరిపంట విషయంలో జపాన్‌పద్ధతివల్ల కొంతలాభం చేకూరుతుందని భావిస్తున్నాను. చైనాపద్ధతిలో పరిశోధనలు fail అయిపోతున్నాయని అన్నారు. ఆ విషయమై మరొకసారి అజమాయిషీ చేసి cheap గా ప్రవేశపెట్టడానికి వీలయితే దానిని ప్రవేశపెడితే బాగుంటుంది. ఎరువులు మనం అందరికి అందించలేమని వారు ఒప్పుకున్నారు. వాస్తవమే; అందించలేము. అమోనియమ్ సల్ఫేటు మొదలైనవి పొందాలంటే రైతులు హైదరాబాదు వచ్చి బ్లాక్ మార్కెటులో కొనుక్కోవలసి వస్తున్నది. దానిని నిరోధించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటే ఎక్కువమందికి సప్లయ్ చేయగలుగుతాము. వరి, జొన్న మొదలైన పంటలకు వచ్చే చీడ, తెగుళ్లు అరికట్టడానికి మందులు సక్రమంగా సకాలంలో సప్లయ్ కావడంలేదు. సీజన్ దాటిన తరువాత అవి వస్తున్నాయి. Quantity ఎక్కువ చేస్తేనేకాని ఉపయోగం ఉండదు. ప్రభుత్వపక్షాన మంచి విత్తనాలు అభివృద్ధి చేయాలని seed farms నడిపిస్తున్నాము. మాజిల్లాలో అనుభవం ఏమిటంటే—ప్రభుత్వపక్షాన ఎంతో పెట్టుబడిపెట్టడం, లాభం ఎంతో తక్కువగా రావడం, కూలీలకు అంత ఇచ్చినాము, ఇంత ఇచ్చినాము అని వ్రాయడం, ఖర్చుఎక్కువై ఫలితం తక్కువకావడం, లాభం తక్కువకావడం. ఇదంతాచూస్తే మాకు ఏమి అనిపిస్తున్నదంటే—కొంతమంది రైతులకే ఎరువుల సౌకర్యంఇచ్చి, ప్రోత్సాహం కలిగించినట్లయితే, వారినుంచే విత్తనాలు సేకరించి వాటినే మనం distribute చేసినట్లయితే ఎక్కువ లాభం ఉంటుంది. ఆవిధంగా రైతులను ప్రోత్సహించినవారము అవుతాము. దీనినికూడా వారు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. Seed farms ను close చేయాలని నా ఉద్దేశంకాదు. దీనితోబాటు రైతులను encourage చేసి 'మీవిత్తనాలు

మేము తీసుకుంటాము,' అని ఎరువుల రూపంగానో పరపతి సౌకర్యం రూపం గానో స్పెషల్ గాఇచ్చి ప్రోత్సహిస్తే బాగుంటుందని మా అభిప్రాయం. గత నాలుగైదు సంవత్సరాలనుండి తెలంగాణా జిల్లాలలో మెట్టపంటలు మొత్తం fail అయినట్లు భావించవలసి ఉంది. జొన్న, సజ్జ, రాగి సరిగా పండడంలేదు. అధిక వర్షాలవల్లకాని అనావృష్టివల్లకాని నష్టం కలిగింది. ఏమైనా పండితే వరి పండిందేమో కాని గత నాలుగైదు సంవత్సరాలనుంచి మెట్ట పంటలన్నీ దెబ్బ తిన్నాయి. ఈ పంటలను పండించడమా, లేదా అనే పరిస్థితికి రైతులు వచ్చారు. పొగాకు, మిరప వంటివి కష్టపడి పండించినా సరియైన ధర దొరక్క పోవడంవల్ల ఏమీ ప్రయోజనం లేకుండా ఉంటున్నది. ఒక పంట ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి ఎన్నోరకాల పరిశోధనలు చేయాలని క్రొత్త పద్ధతులను ప్రవేశపెట్టాలని తగిన ట్రయినింగ్ ఇచ్చి తగిన మార్పులను తెచ్చి ఉత్పత్తిని అభివృద్ధి చేయాలని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. అంతేకాకుండా ఆహార ధాన్యాల ఉత్పత్తి విషయంలో పండ్లతోటల అభివృద్ధి కొంతవరకు substitute చేస్తుందని నా నమ్మకం. వన మహోత్సవాలు చేస్తూ ప్రచారం చేస్తు న్నాము. కాని అది చాలదు. హైదరాబాదు, విశాఖపట్నం మొదలైన పెద్ద పట్టణాలలో పండ్ల పరిశోధనా కేంద్రాలు పెట్టాము. పెద్ద పట్టణాలలో పండ్లతోటల అభివృద్ధికి మొక్కలను సప్లయి చేస్తున్నాము. ప్రతి జిల్లాలోను పండ్ల పరిశోధనా కేంద్రం స్థాపించాలని నా మనవి.

తోటలు పెంచడానికి తగిన ప్రోత్సాహము ప్రభుత్వము ఇవ్వాలి. మామిడి చెట్లుగాని, apples గాని, అంగూరు గాని వీటన్నిటిని అభివృద్ధి చేయాలంటే ప్రతిజిల్లాలో సలహాదారులు వుండాలి. ఈ పట్టణానికి వచ్చి సలహాలు తీసుకొనే దానికి అవకాశం వుండదు. జిల్లాలెవెల్‌లో వుంటే ఏ గ్రామస్థులయినా వచ్చి సలహాలు తీసుకోడానికి అవకాశము వుంటుంది. ఫలానా భూమిలో ఫలానా మొక్కలు పెరుగుతాయి; ఈ సమయములో ఎరువులు ఈరకముగా వేయవలసి వుంటుంది. ఇటువంటి సలహాలు ఇవ్వడానికి వీలుగా ప్రతి జిల్లాలోను సలహాదారులను ఏర్పాటు చేయాలని మనవి చేస్తు న్నాను. పండ్లచెట్లను బాగా అభివృద్ధి చేసినట్లయితే మన జాతీయాదాయం పెరుగుతుంది. ఈ విషయాన్ని ఆలోచించాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీమతి జయలక్ష్మీదేవమ్మ : Point of Information Sir, Press Gallery లో ఎవరుపడితేవారు పోయికూర్చోవచ్చునా ? Press వారే కూర్చోవాలా ?

టెంపొరరీ చైర్మన్ (శ్రీమతి లక్ష్మీకాంతమ్మ): Press వారు తప్ప వేరేవారెవ్వరు కూర్చోకూడదు.

శ్రీమతి జయలక్ష్మీదేవమ్మ: చెంగల్రాయ నాయుడుగారు ఎన్ని రోజులనుంచి Press notice తీసుకొంటున్నారు.

టెంపొరరీ చైర్మన్: Press Gallery లో Press వారు తప్ప ఇంక ఎవ్వరూ కూర్చోకూడదు. ఎవరయినా వుంటే బయటకు వెళ్ళిపోండి.

*శ్రీ రాజా వి. వి. కృష్ణంరాజా బహద్దూర్ (తుని): అధ్యక్షా, మంత్రి రామచంద్రారెడ్డిగారు వ్యవసాయానికి సంబంధించిన డిమాండును ప్రతిపాదించారు. గత సంవత్సరాలలో ఇలాంటి బడ్జెటు మన ఆంధ్రదేశములో ప్రతిపాదించడం జరగలేదు. ఇటువంటి మంచిబడ్జెటు డిమాండును ప్రవేశపెట్టినందుకు నేనేకాదు యావత్తు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం వారిని అభినందిస్తున్నారు.

*శ్రీ యన్. పి. చెంగల్రాయనాయుడు (పలమనేరు): Sir, Point of order. ఏదయినా information కావాలంటే Press gallery లోకి పోయి అడిగి తెచ్చుకొనేహక్కు నాకు వుంది.

టెంపొరరీ చైర్మన్: అలా అడగకూడదు. అడగకూడదని రూలింగు ఇచ్చాను. మీరు కూర్చోండి.

శ్రీ యన్. పి. చెంగల్రాయనాయుడు: మీరు ఆలోచించి రూలింగు ఇవ్వండి. మీరిచ్చిన రూలింగు పెర్మనెంటా? లేక స్పీకరుగారు వచ్చిఇచ్చిన రూలింగు పెర్మనెంటా!

టెంపొరరీ చైర్మన్: ప్రస్తుతము నేను ఇచ్చిన రూలింగు పెర్మనెంటే. కావాలంటే మళ్ళీ స్పీకరుగారు వచ్చినతరువాత రూలింగు తీసుకోండి. దయచేసి కూర్చోండి.

శ్రీ ఆర్. వి. వి. కృష్ణంరాజా బహద్దూర్: 1961-62 బడ్జెటు అంచనాలలో ఈ పద్దుక్రింద రు 3,79,45,000 ఏర్పాటు చేసినందుకు వారిని ప్రశంసిస్తున్నాను. మనకు స్వరాజ్యము వచ్చినతరువాత ఆహార ధాన్యాలకొరత వల్ల చాల అల్లకల్లోలమయిన సంగతి అందరికి తెలిసినదే. మన రైతాంగకృషి ఫలితముగా మొదటిప్రణాళిక పూర్తి అయ్యేనాటికి మనము ఒకలక్ష 30 వేల టన్నుల ధాన్యము పండించడం జరిగింది. రెండవ ప్రణాళికలోకూడ అదే స్థాయిలో కృషిచేయడం జరిగింది. యావత్తు భారతదేశానికి ఆంధ్రప్రదేశ్

రాష్ట్రము ధాన్యాగారమని చెప్పకతప్పదు. ఎక్కువగా ప్రాజెక్టులు కట్టడం ద్వారా హెచ్చుభూమిని సాగుచేయడం జరుగుతోంది. ఎరువులు మనరాష్ట్రానికి వచ్చేకోటాలో సగముమాత్రమే రావడంచేత రైతాంగము ఎక్కువ ఉత్సాహకరముగా తమకృషిని సాగించడానికి అవకాశం లేకపోయిందని మనవిచేస్తున్నాను. వర్జీనియా పొగాకు నూటికి 90 పాళ్లు మన దేశములోనే పండిస్తున్నాము. ఆముదాలు 70% మనదే. తద్వారా అన్ని రంగాలలోను అభివృద్ధిని సాధిస్తున్నాము. Sugarcane industry ప్రపంచములోని అన్ని దేశాలకంటె ముందుగా భారతదేశములోనే పుట్టిందని వేదకాలములోనే చెప్పబడింది. అది మనకు గర్వకారణమని చెప్పక తప్పదు. మన దేశమునుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసేవారము కాని, ఇప్పుడు ఇతర దేశాలలో మనకంటే హెచ్చుగా పండిస్తున్నారు. ఆ ప్రభుత్వాలు చేస్తున్న సహకార సంపత్తుల మీదనే అక్కడి రైతులు పండిస్తున్నారు. Sugarcane industry పుట్టిన దేశములోనే అది యివాళ అడుగునకు పోయినదని చెప్పవలసి వస్తున్నందుకు చాల విచారిస్తున్నాను. పటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ 1934 లో కో-ఆపరేటివ్ బేసిస్ మీద స్థాపించడం జరిగింది. ఆ ఫ్యాక్టరీలో 2878 మెంబర్లు ఉన్నారు. తునిలో ఇంకొక ఫ్యాక్టరీ కో-ఆపరేటివ్ బేసిస్ మీద స్థాపించడం జరిగింది. అందులో 1797 మంది మెంబర్లు ఉన్నారు. కాని కొప్పాక ఫ్యాక్టరీలోని షేర్ హోల్డర్సు షుగర్ కేన్ వేసేవారికి ఎకరం ఒక్కింటికి రు. 300 లు పెట్టుబడి పెడుతూ వచ్చారు. ఈ రు. 300 లోనూ రు. 200 లు cash రూపముగానూ రు. 100 లు fertilisers క్రింద యిస్తూవున్నారు. రైతులకు ఫ్యాక్టరీ ద్వారా పెట్టుబడి పెట్టడంచేత cutting కు వచ్చిన తరువాత వారే ఆర్డర్లు ఇస్తున్నారు. దీనివల్ల షుగర్ కేన్ యొక్క ఉత్పత్తి హెచ్చు అవడం ఫ్యాక్టరీకి సప్లై అవడం జరుగుతోంది కాని ఈనాడు ఎరువుల పంపకం పరిషత్తుల ద్వారాను ఏర్పాటు చేయడం జరిగింది. ఒక గ్రామములో ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలను ఒక్కొక్క ఎకరానికి యింత పంచిపెట్టమని పంచాయితీ ప్రెసిడెంట్లకు ఆర్డరులు యిస్తున్నారు. అవసరం వున్నా, లేకపోయినా అందరికి ఇవ్వాలని చెపుతున్నారు. ఒక ఎకరం sugarcane కు 90 పౌనుల నైట్రోజన్, 2 బస్తాల అమ్మోనియా, 4 బస్తాలు oilcake వేసిననాడే 40 లేక 50 టన్నులు మన దేశములో పండుతుంది. ఈ సమితుల ద్వారా పంచడంవలన మెట్టప్రాంతాలలోని రైతులు అమ్మోనియాను అమ్ముకొనడం జరుగుతోంది. Sugar factories లో వచ్చే మొలాసిస్‌ను ఈ అమ్మోనియా సల్ఫేటును కలిపి illicit liquor ను తయారు చేస్తున్నారు. కాబట్టి ఇదివరకు ఏ విధముగా factories ద్వారా సప్లై చేశారో ఆ విధముగా సప్లై చేస్తేనే sugarcane industry మన రాష్ట్రములో అభివృద్ధి చెంది అగ్ర

స్థానము వహిస్తుంది. Sugarcane Growers Associationద్వారా గాని, District Marketing Society ల ద్వారా గాని సప్లై చేస్తేతప్ప ఈ sugar industry మన దేశములో అభివృద్ధి చెందదు. ఇంతకంటె వెనుకకు పోవడానికి అవకాశ ముంటుందని మనవిచేస్తున్నాను. కాబట్టి ఈ విషయంలో మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

ప్రత్యేకంగా sugar cane industry కి ఆ సొసైటీలద్వారా, ఫ్యాక్టరీల ద్వారా ఇచ్చే ఏర్పాటు చేస్తే సక్రమంగా జరుగుతుంది. ఈనాడు ఏర్పాటు చేసిన పంచాయతి సమితులద్వారా చేయిస్తే దేశానికి అనర్థదాయకమని మనవి చేస్తున్నాను. దీనిగురించి కొప్పాక sugar factory వారు, అనకాపల్లి sugar factory వారు డిప్యుటేషన్‌ద్వారా ప్రభుత్వానికి మనవిచేసుకొన్నారు. కాబట్టి ప్రభుత్వం మేము మనవిచేసినవాటిని దృష్టిలో వుంచుకోవాలని కోరు తున్నాను. ప్రపంచంలోకల్లా ఈనాడు sugar industry పెద్దది. అందువల్ల దానివిషయంలో చాల జాగ్రత్త తీసికోవాలి. ఇప్పుడిప్పుడే ప్లాన్ టేషన్ జరుగు తున్నది. కనుక వాటిని ప్రత్యేక కోటా ఇచ్చి అత్యవసరంగా సప్లయిచేయాలి. ఎరువులను సకాలంలో సప్లయి చేయటంలేదు. పని అయినతరువాతనో కలుపు తీసిన తరువాతనో రావటం జర్గుతున్నది. సెంట్రల్ గోడౌన్సు నున్నదానిని సమితిలోని మెంబర్స్ డిసైడ్ చేసి పంచాయితీ బోర్డు ప్రెసిడెంటుకు ఇస్తే వారు పంచటంలో చాలా జాప్యం జరుగుతున్నది. ఆంధ్రదేశం ధాన్యాగా రంగా పొందిన ఈ రామరాజ్యంలో వ్యవసాయమంత్రిగారి పేరుకూడ రామ చంద్రారెడ్డిగారే కనుక వారు రామరాజ్యాన్ని బలిష్టంగా స్థాపించటానికి ప్రయత్నిస్తారని, వారి చేతుల్లోనే agricultural sector అగ్రస్థానం వహిస్తుం దని ఆశిస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

*శ్రీ యన్. కె. రామిరెడ్డి (యెఱ్ఱగొండపాలెం): అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్నివిషయాలను చెప్పదలచుకొన్నాను. ఈనాడు పంటను ఎలా ఎక్కువ పండించాలనే విషయానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలలో పంటలను అభివృద్ధిచేయటానికి ఎలాటి సౌకర్యము కలుగచేయలేదని మనవిచేస్తున్నాను. రైతుకు కావలసిన ఎరువులు, పనిముట్లు యింకా ఇతరవసతులు కలుగచేస్తేనే రైతు అధికంగా పండించ గల్గుతారు. వెనుకబడిన ప్రాంతాలలోని రైతులకు ఆసౌకర్యాలు కల్గించటం లేదు. మార్కాపురం తాలూకాలో 5, 6 సంవత్సరాలనుండి ప్రతిసంవత్సరం కరువు వస్తున్నది. వర్షాలు సరిగాలేక పంటలు దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం త్రాగటానికి మంచినీరుకూడా లేదు. చెఱువులలో నీరులేదు. వెనుకబడిన

ప్రాంతాలలో బావులను లోతు చేయటానికి డ్రిల్లింగ్ మిషన్స్ సప్లయి చేయాలి. ఆ ఏరియాలో 3, 4 వేల బావులు వున్నాయి. వాటిని లోతుచేయించి విద్యుచ్ఛక్తిద్వారా నీరు తోడుకోటానికి అవకాశాలు కల్పిస్తే ఎక్కువ పండించటానికి వీలుంటుంది. అప్పుడే కరువునుండి శాశ్వతంగా తప్పించటానికి అవకాశం వుంటుంది. కరువుకాలంలో ఏవో కొన్నిలక్షలు కేటాయించి 2, 3 మాసాలు పని చూపిస్తున్నా అంతమాత్రంచేత రైతులు కష్టాలనుండి తప్పించుకోవటం సాధ్యంకాదు. రైతులకు కావలసిన loans సకాలంలో అందటంలేదు. ముఖ్యంగా మెట్టతాలూకాలోని రైతులకు ఎక్కువ సౌకర్యాలు కలుగచేయాలి. మాప్రాంతంలో ఎర్రభూములు వున్నాయి. వాటిలో ఏపంటలు పండుతాయో పరిశోధన చేయించాలి. చెఱువులు, కుంటలు, 80 వరకూ మాప్రాంతంలో వున్నాయి. అవి చాలావరకు పూడిపోయాయి. వాటిని బాగుచేయిస్తే కొంత పండించటానికి వీలుంటుంది. వర్షం తక్కువఅయినా ఏపంటలు పండుతాయో పరిశోధన కేంద్రాలలో పరిశోధన చేయించి వాటిని పండించటానికి పూనుకోవాలి. ఆ విత్తనాలను సప్లయి చేయించాలి. ఎర్రభూములు పండ్లతోటలకు అనుకూలంగా వుంటాయి. ఆ area లో పండ్ల పరిశోధనా కేంద్రాలను ఏర్పాటుచేసి ఆభూములకు సరిపోయే వృక్షాలను నాటి ప్రచారంలోనికి తీసుకురావాలి. ఎరువుల సప్లయి విషయంలో యూరియా కావలసిన ప్రదేశాలకు అమ్మోనియం సల్ఫేట్, అమ్మోనియం సల్ఫేట్ కావలసిన ప్రదేశాలకు యూరియాను సప్లయి చేస్తున్నారు. చవిటి భూములలో, రేగడి భూములలో యూరియావేస్తే పంట అధికంగా పండుతుంది. ఈ సంవత్సరం అమ్మోనియం సల్ఫేటు కావలసినవారికి దొరకటంలేదు. బస్తా 80, 90 రూపాయలు వుంది. అందువల్ల ఆ areas కు కావలసిన ఎరువులను సకాలంలో సప్లయి చేయించాలి.

ఈ సంవత్సరం మిర్చికి తెగుళ్లువచ్చాయి; వేరుశేనగకు తెగుళ్లు వచ్చాయి; సకాలంలో వాటికి మందులు అడిగితే, మందులు supply చేయలేదు. కాబట్టి ఈ సంవత్సరం ఈ రెండు పంటలు పూర్తినాశనం అయిపోయినాయి. పండిన పంటకూడా చాలా తక్కువ. పండిన పంటకు కూడా శాశ్వతంగా ఒక ధర నిర్ణయిస్తే బాగుంటుంది. ఎప్పటికికూడాను, శాశ్వతంగా ధాన్యానికి ఈ ధర అని నిర్ణయించినట్లయితే బాగుంటుంది. ఆ పంటకాలములో రైతులు ధాన్యాన్ని అమ్మవలెను అంటే తక్కువ రేటుకు అడుగుతారు. అది మార్కెటుకు పోయిన తరువాత, దానికి ఎక్కువ ధర వస్తుంది. దానివల్ల రైతులు చాలా నష్టపడుతున్నారు. ఈ సంవత్సరం వాణిజ్య పంటలు దాదాపు నూరు రూపాయలు, 90 రూపాయలకు అమ్మబడినాయి. అదే రైతు అమ్మాలంటే, 70 రూపాయలు

60 రూపాయలు, 50 రూపాయలకు కూడా అడుగుతారు. 50 రూపాయలకు కూడా ఇచ్చినవాళ్లుకూడా వున్నారు. కనుక ప్రతి పంచాయితీ area లో ఒక marketing society యేర్పాటుచేసి యీ ధాన్యం విక్రయం చేసేదానికి అవకాశం కలుగజేస్తే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఆ area లో బండి పట్టాలు ఇప్పటికి దాదాపు 10, 12 సంవత్సరాలనుంచి కూడా supply చేయడంలేదు. పోయిన అసెంబ్లీలోకూడ కర్నూలు జిల్లాకు ఇంత quota allot చేస్తామని అన్నారు. కాని, ఇదివరకుకూడ మా తాలూకాకు ఒకజత బండిపట్టాలుకూడా రాలేదు. ఈనాడు మార్కెటులో 90 రూపాయలు, 80 రూపాయలు పెట్టి కొనవలసి యుంటుంది. కనుక, ముఖ్యంగా ఈ బండి పట్టాలుకూడా supply చేయాలని నేను కోరుతున్నాను. మా తాలూకాలో హెచ్చుతగ్గులు భూములు ఉన్నాయి. కనుక ముఖ్యంగా అటువంటి చోట్ల, కొండప్రాంతాలలో కాంటూర్ బండింగ్సు ఏర్పాటు చేసినట్లయితే ఏదో వర్షాలు వచ్చినప్పుడయినా కొంత నీరు నిలవవుంచి పంటవస్తుంది. కనుక ఆ ప్రాంతములో కాంటూర్ బండింగ్సుకును, బండిపట్టాల supply చేయుటకును డిపార్టుమెంటుద్వారా పూర్తి సహాయం ఇవ్వవలెనని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యంగా బావులకు విద్యుచ్ఛక్తి supply చేస్తే ఆ area లో ఎక్కువ నీటి పారుదల చేసుకోనేదానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఈనాడు త్రాగే దానికికూడా కొన్ని గ్రామాలలో నీళ్ళులేవు. పైర్లకు నీళ్లులేకుండా పైర్లు ఎండిపోయినాయి. కనుక ముఖ్యంగా మా తాలూకాకు ఒక power drill supply చేస్తే కొంతవరకు బావులు లోతుచేసుకోనేదానికి అవకాశంవుంటుంది.

*శ్రీ టి. రామచంద్రారెడ్డి (పుట్లూర్) : అధ్యక్షా, ఎన్. రామచంద్రారెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి ఈ వ్యవసాయ పద్దును నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని సూచనలు మాత్రం మీద్వారా మంత్రిగారికి దృష్టికి తీసు కొని వస్తున్నాను. మన ఆంధ్ర రాష్ట్రము వ్యవసాయ రాష్ట్రం అయినప్పటికినీ, రైతాంగానికి వ్యవసాయానికి తగిన ప్రోత్సాహం ఇవ్వడంలేదు అనేది మాత్రం మీద్వారా వారికి తెలియజేస్తున్నాను. అందులో ముఖ్యంగా మన ఆంధ్ర రాష్ట్రము వ్యవసాయం మీద ఆధారపడినప్పటికినీ, మనది పెద్ద రాష్ట్రము అయినప్పటికినీ, ఈనాడు రెండు వ్యవసాయ కళాశాలలు మాత్రమే (బాపట్లలో ఒకటి, హైదరాబాదులో ఒకటి) ఉన్నాయి. అంటే మనం వ్యవసాయానికి ఎంత ప్రోత్సాహం ఇస్తున్నామో తెలుస్తున్నది. ఈ సంవత్సరం బాపట్ల కళా శాలలో 144 మందికి, హైదరాబాదు కళాశాలలో 93 మందికి మాత్రమే ప్రవేశం ఉన్నది. మనం మూడవ ప్రణాళికలో 15 కోట్లకు plan వేసి పెట్టి

నప్పుడు, మనకు ఎక్కువమంది Agricultural graduates కావాలి. ఇప్పుడు training ఇవ్వబడుతున్న కొద్దిమంది ఏమాత్రం చాలరు. కనుక మూడవ ప్రణాళికకు కావలసినంత మందిని పరీతిగా నేకరిస్తారో అది మాకు అగమ్య గోచరంగా ఉన్నది. ఈ మూడవ ప్రణాళికను తయారుచేసే మునుపు మనకు ఎంతమంది Agricultural Demonstrators కావాలి, అని దానిని ఒక planned గా పోయి ఉంటే మాత్రం చాలా బాగుండేది. అందులో ముఖ్యంగా మూడవ వ్యవసాయ కళాశాల నంద్యాలలో ఏర్పాటు చేయాలని 4,5 సంవత్సరాలుగా అంటున్నారు. కాని ఈనాటికి కూడా అది కన్నుచూపు మేరలో కూడా లేదు. కాని తిరుపతిలో ఒకటి స్థాపించాలని ఇటీవల వింటున్నాము. అదైనా త్వరలో ఏర్పాటుచేస్తే మంచిది. ఈనాడు Medical Colleges మాత్రం విపరీతంగా మనం ఏర్పాటు చేశాముగాని, Agricultural Colleges చాలా తక్కువ. దానికి ప్రభుత్వము ఎందుకు ప్రోత్సాహం ఇవ్వడం లేదో తెలియడంలేదు. అది మాత్రం నాకు చాలా విచారంగా ఉన్నది. తరువాత Agricultural schools అత్యవసరమని 4, 5 సంవత్సరాలనుంచి పదేపదే ఈ వేదికపైన చెప్పుతూ వచ్చాను. కాని ఈనాటికి కూడా అక్కడక్కడ ఏదో ఏర్పాటు చేశామని అంటున్నారుగాని, అవి ఎంతమాత్రం పని చేస్తున్నాయి అనేది చాలా అనుమానాస్పదంగా ఉన్నది. Agricultural schools మనం ఏర్పాటు చేసి గ్రామాలలో ఉన్నటువంటి రైతాంగము బిడ్డలకు కొంత విద్య నేర్పించినప్పుడే వ్యవసాయం నవీనపద్ధతులలో కొంత వరకు అలవాటుపడేదానికి అవకాశం ఉంటుందని నేను మనవిచేస్తున్నాను. మరొక ముఖ్యమైన విషయం ఉన్నది. 15,20 సంవత్సరముల క్రితం, High schools లో Agriculture optional గా ఉండేది. ఇపుడు అది లేదు. Agriculture అనేది గనుక ఈనాడు ప్రతివారు ఒక optional గా తీసుకొని తీరాలి అని విశ్వవిద్యాలయాలలోని విద్యార్థులకు నిర్బంధనచేస్తే కొంతవరకైనా వాళ్ళకు దాని విషయం బోధపడేదానికి అవకాశం ఉంటుందని నేను మీద్వారా మంత్రిగారికి విన్నవించుకొంటున్నాను. ఇక రైతుల విషయము చూస్తాము. వీరిమీద విపరీతమైన పన్నులు మాత్రం వేయడమేగాని వారికి ఏవిధమైన సదుపాయములు కల్పించడంలేదు. రైతులకు అది చేస్తాము, ఇది చేస్తామని మంత్రులు, M. L. A. లు విపరీతమైన ఉపన్యాసాలు యిచ్చి వారిని తాత్కాలికంగా తృప్తిపరుస్తున్నామే గాని, ఈనాటికికూడా వారికి ఏమి సదుపాయములు కల్పించలేదు. విపరీతమైన taxes, betterment tax అని, agriculture tax అని, water cess అని అనేక విధాలుగా పన్నులు వేస్తామేగాని, కనీసం వారికి బండిపట్టాలు కూడా ఇవ్వలేని దుర్భర పరిస్థితు

లలో ఉన్నామంటే, అంతకంటె సిగ్గుపడవలసిన పరిస్థితి వేరే లేదు. అందులో ముఖ్యంగా మన రాష్ట్రానికి 21 వేల టన్నులు iron quota ఇచ్చినప్పటికినీ. 2 వేల టన్నులు మనకు ఈనాడు లభ్యమైందంటే, కేంద్రముయొక్క దృష్టిలో మన ఆంధ్రరాష్ట్రము లేదనా ? సక్రమమైన పద్ధతులలో మనము ప్రయత్నం చేయడం లేదనా ? మనకు ఈ విధంగా అన్యాయం జరుగుతున్నప్పుడు మన మెందుకు కేంద్రప్రభుత్వంతో గట్టిగా పోరాడి మా quota మాకు ఇవ్వాలని అడగకూడదు ! కనుక యిటువంటి విషయాలలో మనము రైతాంగానికి చాలా అన్యాయము చేస్తున్నాము. ఇక నవీన పద్ధతులలో కొత్త పనిముట్లు ఈనాడు గ్రామాలలో ఏర్పాటు చేస్తున్నాము. కాని ఈ కొత్త పరికరాలకు, spare parts వారికి అందుబాటులో ఉన్నవా అనే విషయం మనం మరచి పోతున్నాము. నేనుకూడా రైతునే. మన రాష్ట్రంలో వాటికి spare parts లేకపోతే బొంబాయినుంచి, పూనానుంచి తీసుకురావలసిన దుర్భరస్థితి నాకే ఏర్పడింది. కనుక యిట్లాంటి పరికరాలు ప్రోత్సాహం చేసేటప్పుడు, ప్రతి పరికరానికి కొంతవరకు spare parts supply చేసే స్థితిలో లేకపోతే, ఈ నవీన పద్ధతులలో గ్రామాలలో వ్యవసాయం చేయకుంటే మాత్రం ఉపయోగం ఉండదు. మనం ఏదైనా చేయదలచుకొంటే సంపూర్ణంగా చేయాలి. తరువాత bulldozers, tractors జిల్లా centres లో ఉన్నాయని అంటున్నారు గాని. అవి సరియైన conditions లో ఉంటా యనేది నాకూ అనుమానమే. నాకు తెలుసును, నా నియోజకవర్గములో ఈ tractors, bulldozers నాలుగు రోజుల కొకసారి sick అంటారు. అంటే వాటికి spare parts లేవు. మేము ఎక్కడో మద్రాసుకో, ఢిల్లీకో వ్రాశాం ఇంకా రాలేదు అంటారు. పైకేమో గ్రామాలలో పనిచేసేదానికోసం bulldozers. tractors ఏర్పాటు చేస్తున్నామని ఉపన్యాసాలు చేస్తాము. కాని కార్యాచరణలో వారికేమీ సదుపాయాలు లేకుండా పోతున్నాయి. ఇదిమాత్రము చాలా అన్యాయమని మీ ద్వారా మంత్రిగారికి విన్నవించుకొంటున్నాను. ఇక ఎరువుల supply విషయంలో కూడా చాలా అన్యాయము జరుగుతున్నదని మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను. అసలు కేంద్రము మనకు ఏర్పాటు చేసినటువంటి quota ఎంత ? మనకు వస్తున్నటువంటి quota ఎంత ? ముఖ్యంగా వ్యవసాయంమీద ఆధార పడినటువంటి మన ఆంధ్రరాష్ట్రానికి ఎక్కువ quota రావాలికదా. ఆ quota లో మనకు 30 percent కూడా యివ్వలేదే ! ఎందుకు యింత అన్యాయం మనకు జరుగుతున్నది ? అధికోత్పత్తి కావాలని ఎంతో ఖర్చుపెట్టి ప్రాజెక్టులు కట్టుచున్నప్పుడు, రైతాంగానికి సకాలంలో ఎరువుల సప్లైకూడా చేయలేకపోతే ఎందుకు మనము ఇంత హాహాకారిగా ప్రపంచాన్నంతా ఈ దినమే ఉద్ధరిస్తా

మని ఉపన్యాసాలు చేయడము? వాస్తవంగా యివన్నీ గ్రామాలలో తిరిగేవారికి మాకు తెలుసు. మా జిల్లాలో ఎరువులకు నాట్ల టైములో అప్లికేషన్ యిస్తే కోతల సమయములో ఎరువులు యిస్తారు. అంటే తరువాత వచ్చేసంవత్సరానికి వేసుకోవచ్చుననే అభిప్రాయంతో యిస్తున్నారా ? ఎరువుల పంపిణీ సక్రమమైన పద్ధతిలో జరిగే ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

విత్తనాల సరఫరాగురించి ఉన్నది. నేనుకూడ రైతును కాబట్టి ఈ విషయంలోని సాధకబాధకాలు నాకు తెలుసు. అగ్రికల్చరల్ ఆఫీసువారిని మూడునెలల రాగిపంట విత్తనాలు యివ్వమని అడిగితే నాలుగునెలలపంట రాగి యిచ్చినారు. నాలుగునెలలు రాగి యివ్వమంటే మూడునెలల రాగి యిచ్చి నారు. కాని వారికే ఆవిత్తనం మూడునెలలదో నాలుగునెలలదో తెలియదు.

Procurement of seed విషయంలోకూడ బహు జాగ్రత్తగాఉండాలి. విత్తనాలకొరకు బాగా ఎండగట్టి యిస్తేనేగాని సరిగా germination రాదు. విత్తనాల procurement శ్రద్ధగా చేయుటకు ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని నియమించి ఎండిన విత్తనాలనే procure చేయుట న్యాయం.

ఈనాడు కేంద్రప్రభుత్వం గ్రామాలలో విరివిగా subsidy wells యిస్తున్నారు. బావులు త్రవ్వుతున్నారు. ఇది రైతాంగానికి చాల తోడ్పడు తోంది. దీనికితోడుగా మన ప్రభుత్వంవారు electric motors యిచ్చి current supply చేయుటకు శ్రద్ధవహిస్తే రైతులు కొంతవరకు సుఖపడతారని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఈ అవకాశం నాకు యిచ్చి నందుకు అధ్యక్షులవారికి ధన్యవాదములు.

*శ్రీ పి. రాజగోపాల నాయుడు (వేపంజేరి) : అధ్యక్షా, మొగల్ రాజుల కాలములో వ్యవసాయ ఉత్పత్తులు ఎంతగా ఉండెనో, ఈనాడు అందులో సగముకంటే సగము ఉత్పత్తి కావటం లేదని ప్రముఖ వ్యవసాయ అర్థిక శాస్త్రజ్ఞుడు శ్రీ యస్. ఐ. కృష్ణస్వామిగారు వారి గ్రంథములో వ్రాసినారు. అంటే అర్థము ఏమిటి ? పురాతనకాలంలో ఈనాడున్న వసతులు, రసాయనిక ఎరువులు, ఏమిలేవు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఏమీలేని ఆ మొగలాయీ కాలములో జరిగిన ఉత్పత్తిలో యీనాడు yield సగంకంటె సగం పండించ లేకుండ ఉన్నాము అంటే అది మనకు ఎంతో అవమానకరం. ఈదినం ఉదయం మంత్రిగారు ఇచ్చిన లెక్కలనుబట్టి ప్రభుత్వ పరిశోధనా కేంద్రాలలో ఎకరానికి 4849 పౌనులు కంటే ఎక్కువ ఉత్పత్తి చేయలేకపోయినట్లు తెలిపోయింది. ఎక్కువపంట పండించినవారికి బహుమతులు ఇస్తున్నారు. ఆ రైతులు పండించిన పంటచూస్తే 7 వేలు, 8 వేలు, 9 వేల పౌన్లు పండించినట్లు అర్థము అవుతోంది.

సర్కారు జిల్లాలలో రైతులు హెచ్చు పండిస్తున్నారు. సర్కారు, రాయలసీమ జిల్లాలలో ఏ పంటలయితే పండిస్తున్నారో, ఆ పంటలు తెలంగాణాలో చూస్తే సగానికి సగంకూడ పండించుటలేదు. ఎందువల్ల తక్కువ ఉత్పత్తి జరుగుతోందో పరిశీలించాలి, దీనికి సంబంధించి సర్వే జరగాలి. Agricultural-Techno-survey జరిగితే తప్ప కారణాలు తెలియవు. లేకపోతే మనకు ఉన్న resources ననుసరించిగాని, భూమి సత్తువ ననుసరించిగాని, పనిముట్ల ననుసరించిగాని, డబ్బు ననుసరించిగాని ఉత్పత్తిని ఎక్కువ చేయుటకు ఎలా వీలుంటుందో ఆలోచన చేయలేము. కనుక దీనికి ఒక High Power Committee ని వేసి, వ్యవసాయ శాస్త్రజ్ఞులతో, నిపుణులతో, పరిశీలన చేయించేందుకు మంత్రిగారు వెంటనే పూనుకొనవలెనని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

వ్యవసాయాభివృద్ధికి ముఖ్యంగా ఎరువులు కావాలని చెబుతున్నారు. ఈ ఎరువులు రెండు భాగములు : (1) సహజమైన ఎరువులు; (2) రసాయనిక ఎరువులు. సహజమైన ఎరువులు అభివృద్ధిచేయుటకు ప్రభుత్వం ఏమి ప్రయత్నం చేస్తోంది. Blocks లో ఎక్కువగా అభివృద్ధి చేస్తున్నారని, ప్రత్యేకంగా కంపోస్ట్ ఎరువులను ఎక్కువ చేయుటకు ప్రయత్నం జరుగుతోందని ప్రభుత్వంవారు చెబుతున్నారు. లెక్కలు యిస్తున్నారు. మంత్రిగారికి, వ్యవసాయశాఖోద్యోగులకు తెలుసు. Block Development వారికి తెలుసు. అందరికీ తెలిసిన రహస్యమే. Evaluation Committee వారి 7th Report లో వ్రాశారు. ఈ లెక్కలు తప్పు అని వ్రాశారు. Blocks లో targets పూర్తి చేయాలనే నిర్బంధంవల్ల compost ఎరువుల గుంతలు ఎక్కువగా కొట్టామని లెక్కలలో చూపినారు. నేనుకూడ నాలుగయిదు బ్లాకుల్లో చూచాను. ఎక్కడాకూడ నాల్గవ భాగము ఈ compost గుంతలు త్రవ్వినట్లు కనపడదు. కాని వారి లెక్కలు చూస్తే ఈ భారతదేశంలో ఉన్న వ్యవసాయ ప్రాంతం, పట్టణాలు, పల్లెలు, మొత్తం అంతటా పరిచినా ఆ గుంతలకు ఇంకా స్థలం కావలసి వచ్చేట్లున్నది. ఎరువుల గురించి మనం తప్పుడు అంచనాలు వేస్తున్నాము - లెక్కలు సరిగా తయారు చేయించాలి.

రసాయనిక ఎరువుల సంగతి చూస్తే కేంద్రం మనకు రావలసిన వాటా ఇవ్వటంలేదు అని మంత్రిగారు చెప్పారు. ఈ సంవత్సరంకూడ ఇస్తారనే నమ్మకం లేదు. మనకు రావలసిన వాటా కేంద్రం ఎందుకు ఇచ్చుటలేదో, మంత్రిగారు ఎందుకు వత్తిడి తీసుకురాలేదో సమాధానం చెప్పాలి. మొదటి ప్రణాళికనుంచి ఇప్పటివరకు సక్రమమైన పద్ధతిలో ప్లాన్ జరగకపోవుటవల్ల మన వ్యవసాయం కుంటుపడిపోయింది. సింద్రి ఎరువుల ఫాక్టరీ పెట్టాలన్నప్పుడు పార్లమెంటులో

కొందరు పెద్దలు ఆ ఫాక్టరీని ఎందుకు పెట్టాలని, ఎరువులు కొంటారా అని, 25 కోట్లు అనవసరము అనే విమర్శ చేశారు. వారు రైతుల మనస్తత్వం, రైతుల ప్రజ్ఞావిశేషం గాని, చొరవగాని అర్థము చేసుకొన్నట్లు కనపడదు. ప్లానింగ్ కమీషన్‌వారు కూడ రైతులమీద విశ్వాసం లేకుండ మొట్టమొదట నుంచి ఎరువుల ఫాక్టరీ పెట్టలేదు. ఇతర దేశాలనుంచి అయినా గుణపాఠాలు నేర్చుకోలేదు. నేను లెక్కలు చూపుతాను. పంత్‌గారి కుమార్డు ఒక పుస్తకం వ్రాస్తూ ఇతరదేశాలలో ఎరువులు ఎట్లా ఉపయోగిస్తారో చెప్పారు. జపానులో ఎకరానికి 400 పౌనులు, ఫ్రాన్సులో 250 పౌన్లు, అమెరికాలో 350 పౌనులు, ఇండియాలో 1 పౌను అని చెప్పారు. మనం ఎకరానికి 1 పౌను ఉపయోగిస్తే జపాన్‌తో పోటీ పడాలంటే ఎట్లా ? సమానత్వం, కాంగ్రెసు ప్రతి రంగంలోను ప్రవేశ పెట్టాలని ప్రయత్నిస్తోంది. ఇది faddism. ఈ faddism కాంగ్రెసు ప్రభుత్వానికి వదలనంతవరకు వ్యవసాయ ఉత్పత్తి పెరగదు. ఇక్కడ యిచ్చిన రిపోర్టులో ఎరువులు సమాన పంపిణీ, సక్రమ పంపిణీ అన్నారు. సమాన పంపిణీ అనేది ఎట్లా జరుగుతుంది. ప్రతివారికి 2, 3, 4 పౌనులకంటే ఎక్కువ దొరకని పరిస్థితి ఏర్పడింది. సగటున చూస్తే ఇండియాలో ఒక పౌను చొప్పున రావాలి. ఈ ఒక్క పౌను పొలములో వేసి ఎట్లా పండించగలడు? ఈ ఎరువుల పంపిణీ పంచాయితీ సమితులకు ఇవ్వవద్దని ఇదివరకు చెప్పాను. అందువల్ల ఆలస్యం అవుతుంది. రైతులు వ్యవసాయం చేయుట మాని వారందరి చుట్టూ తిరగాలి. V. L. W. చుట్టూ, B. D. O. చుట్టూ, పంచాయితీసమితి చుట్టూ తిరుగుతూ ఉంటే వ్యవసాయం ఎట్లా చేయగలడు ?

ఇదివరకు పేదరైతులు కూడ కోమటిశెట్టి దగ్గరకుపోయి ఒక బస్తానో రెండు బస్తాలో ఎరువులు తెచ్చుకొనేదానికి అవకాశం ఉండినది. ఇప్పుడు బస్తా 70, 80 రు: లు పెట్టి నల్లబజారులో నాలుగు పౌనులు ఐదు పౌనులు కొనుక్కోవలసిన దురవస్థ యీ ప్రభుత్వం రైతులకు కలుగజేస్తున్నారు. ప్రభుత్వం యీ విషయంలో హెచ్చు శ్రద్ధ వహించి, రైతులు స్వేచ్ఛగా ఎక్కడపడితే అక్కడినుండి ఎరువులు తెచ్చుకొనే వీలు కలుగజేస్తే బాగుంటుంది. అప్పుడే వారు ఎక్కువ పంట పండించే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రాజెక్టులక్రింద ఆయకట్టు అభివృద్ధి కావటంలేదు. భారత ప్రభుత్వ ఎకనమిక్స్ అండ్ స్టేటస్టిక్స్ ఎడ్వయిజర్‌గారు ప్రాజెక్టుల క్రింద నీరు వినియోగించుకొనే విధానం గురించి రైతులకు ట్రయినింగ్ ఇవ్వాలని వ్రాశారు. అది చదివి నవ్వాలో ఏడవాలో తెలియదు. ఈ ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించేటప్పుడు, దానికెంత ఖర్చు అవు

తుందో పి. డబ్ల్యు. డి. వారిని లెక్కలు వేయమన్నారు. దానిక్రింద ఎంత ఆదాయం వస్తుందో, రెవిన్యూ డిపార్టుమెంటును లెక్కలు వేయమన్నారు. అంతేగాని, ఎగ్రికల్చర్ డైరెక్టరు ఒకరు ఉన్నారు అనిగాని, ఎగ్రికల్చర్ డిపార్టుమెంటు ఒకటి ఉన్నదనిగాని, సాయిల్ కమీషనర్సు ఉన్నారనిగాని యీ ప్రభుత్వం గుర్తించి, వారి సలహాలు తీసుకోటానికి ప్రయత్నించలేదు. దానివల్ల ప్రభుత్వానికి ఎంత నష్టం కలుగుతోందో ఆలోచన చేశారా ? తెలంగాణా ప్రాంతంలో కట్టిన ఒక ప్రాజెక్టు క్రింద 40 వేల ఎకరాలు సెలయిన్ సాయిల్ ఉండి అక్కడ పంట పండకుండాపోయింది. అక్కడ ఆ సాయిల్ రిక్లయిమ్ చేసేదానికి ఒక ఎక్స్పెరిమెంటల్ స్టేషన్ పెట్టినారు. అసలు డ్రయి కల్టివేషన్ చేయవలసినదానికి వెట్ కల్టివేషన్ పెడితే, ఇంకా ఎక్కువగా చవుడు పొంగి అసలు పంట పండటంలేదు. మరల దానిని డ్రయి ఇరిగేటెడ్‌గా మార్చవలసివచ్చినది. ఎగ్రికల్చర్ డిపార్టుమెంటుతో కన్‌సల్‌ట్ చేసి ఆ ప్రాజెక్టు నిర్మించటానికి పూనుకొంటే, ఆ నష్టం ఏర్పడి ఉండేదికాదు. కాబట్టి నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద భూములకు నీరు ఇచ్చే సందర్భంలో సాయిల్ కమీషనర్స్‌ను, ఎగ్రికల్చర్ డిపార్టుమెంటును సంప్రతించి చేయాలని మనవిచేస్తున్నాను. ఒక ప్రాజెక్టు నిర్మించాలని నిర్ణయించినపుడు, ఆ ప్రాజెక్టు క్రింద ఆయకట్టును అభివృద్ధిచేయటానికై, అక్కడి భూములను చదునుచేసి సాగుకు అనుకూలమగునట్లు చేయుటకై రైతులకు ఋణములు ఇచ్చు ఏర్పాట్లు చేసి, ఆ ఖర్చునుకూడ ప్రాజెక్టు ఎస్టిమేట్‌లో కలిపి, అంచనాలు తయారు చేయటము చాలా అవసరము. అప్పుడే ఆ ప్రాజెక్టు క్రింద త్వరగా ఆయకట్టు అభివృద్ధిచెందేదానికి వీలుంటుంది. కొందరు స్పెషలిస్టులను వేస్తున్నారు. సుగర్ కేన్ స్పెషలిస్టు, పేడీ స్పెషలిస్టు అంటున్నారు. నేను వారు చాలా గొప్ప స్పెషలిస్టులని అనుకొన్నాను. కాని అవి గొప్ప పోస్టులు మాత్రమే. ఆ పోస్టులలో వేసిన వారిని స్పెషలిస్టులని అంటున్నారు. వారికి స్పెషలిస్టులని పేరు పెట్టారు. జొన్నను స్పెషలైజ్ చేయటానికి ఒక స్పెషలిస్టునువేసి, ఒక ఆరు నెలలు అయినతర్వాత, అతనిని రాగులను స్పెషలైజ్ చేయమని పంపిస్తారు. అక్కడ అతనిని ఆరు నెలలు ఉంచి, తిరిగి అతడిని పండ్ల తోటలు స్పెషలైజ్ చేయమని పంపిస్తారు. ఆవిధంగా స్పెషలైజేషన్ ఆరునెలలలో, ఒక సంవత్సరంలో వస్తుందా అని అడుగుతున్నాను. చెరుకు స్పెషలైజేషన్‌కు ఆరేడు సంవత్సరాలు-పది సంవత్సరాలు కూడ- పట్టవచ్చును. పది సంవత్సరాలు ఉంటేతప్ప, అక్కడ చెరకు స్ట్రెయిన్స్ కనిపెట్టటానికి వీల్లేని పరిస్థితిలో స్పెషలైజేషన్ పేరుతో వారిని ఆరు నెలలకు ఒక్కొక్క ప్రాంతానికి పంట స్పెషలైజేషన్‌కు పంపినందువల్ల ఏమి ఫలితాలు కనిపెట్టటం సాధ్యమవుతుందో

నాకు అర్థంకాదు. ఆ పద్ధతిని సరిదిద్దాలని కోరుతున్నాను. స్పెషలైజేషన్‌కు గ్రంథాలయాలు పెద్దగా కావాలి. నేను ఒక ప్రశ్నవేస్తే, రాజేంద్రనగర్‌లోను, బాపట్ల కాలేజీలోను ఉన్నవి, అవి సరిపోతాయి అని చెప్పారు. ఏ ఏ దేశంలో పైరులు ఎట్లా పెడుతున్నారు? అక్కడ ఉన్న పద్ధతులు ఏమిటి? అక్కడ ఉన్న సాయిల్ క్లయిమాటిక్ కండిషన్స్ ఏమిటి? అక్కడున్న ఇరిగేషన్ సౌకర్యాలు ఏమిటి? అక్కడ ఎడాప్ట్ చేస్తున్న మెథడ్స్ ఏమిటి?— మొదలైన అంశాలు పరిశోధన చేయాలంటే, అందుకు తగిన గ్రంథాలయాలు మనకు లేవు. మనదేశంలో పండే పంటను ఇతర దేశాలతో పోల్చి కంపారిటివ్ స్టడీ చేయటానికి స్పెషలిస్టులకు ఇక్కడ అవకాశం ఉన్నదా, అని అడుగుతున్నాను. అందుకు అవసరమైన గ్రంథాలయాలు విరివిగా ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి. చిత్తూరు చెరకు పరిశోధనాకేంద్రం స్థాపిస్తామని గోపాలరెడ్డిగారి కాలంనుండి చెబుతున్నారు. గోపాలరెడ్డిగారు వెళ్ళినారు, ఓబులరెడ్డి గారు వెళ్ళినారు, తిమ్మారెడ్డి గారు వెళ్ళినారు, రామచంద్రారెడ్డిగారు వచ్చినారు. నలుగురు మంత్రులు మారినారు. కాని ఆ పరిశోధనాకేంద్రాన్ని ఇంతవరకు ఎందువల్ల మొదలుపెట్టలేదు అని అడుగుతున్నాను. భూమి దొరకలేదన్నారు. బంగారుపాలెందగ్గర భూమి ఇస్తామని చెబితే, అక్కడ పనికిరాదన్నారు. అక్కడ వీలుకాదు, తిరుపతిలో పెడతామని ఒకరు, చంద్రగిరిదగ్గర ఉండాలని ఒకరు, మరొకరు మరొకచోట ఉండాలని చెబుతున్నారేగాని, ఇంతవరకు ఆ కేంద్రాన్ని ప్రారంభించినదిలేదు. ఆ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించవలసిందిగా యీ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సస్య సంరక్షణకు సంబంధించిన చర్యలనుగురించి మనవిచేస్తాను. రైతులు మందులు చల్లకపోతే, ప్రభుత్వం వారికి ఫైన్ వేస్తుంది, జైలుశిక్ష విధిస్తుంది అని మన మంత్రిగారు ఇదివరకు ఒక శాసనం చేసినారు. కాని రైతులు మందులు అడిగితే మందులు లేవని చెబుతున్నారు. మందులు సప్లయిచేయకపోతే ఎవరిని జైలులో పెట్టాలని అడుగుతున్నాను. మందులు సప్లయ చేయకపోతే ప్రభుత్వాన్ని శిక్షించవలసిన అవసరంలేదా అని అడుగుతున్నాను. ఆ శాసనంప్రకారం మందు సప్లయి చేయకపోతే ప్రభుత్వాన్ని శిక్షించవలసిన న్యాయంలేదా అని అడుగుతున్నాను. తెగుళ్ళవల్ల క్రిములవల్ల పంటలు నష్టమవుతున్నవి. చిత్తూరుజిల్లాలో అగ్గితెగులువచ్చి పంట విపరీతంగా నష్టమయినది. సర్కార్ జిల్లాలలో తెల్లవెన్నువచ్చి హెచ్చుగా పంట నష్టమయినది. దీనిని వెంటనే సంహరించకపోతే రైతులకు చాలా నష్టంవస్తుంది. ప్రభుత్వంవార్ బేసిస్‌పైన దీనిని ఎదుర్కోవాలని చెబుతున్నాను. ఒకచోట అగ్నిప్రమాదం ఏర్పడితే, ప్రక్కనఉన్న ఇళ్లుకూడ తగులబడిపోయే అవకాశం ఉన్నది. ఆ అగ్నిని చల్లార్చటానికి ఎట్లాగైతే ప్రభుత్వం ఫైర్ స్టేషన్స్ ఏర్పాటుచేశారో,—యీ పంటలకు తెగుళ్లువచ్చి ప్రక్కనఉన్న

పంటలకుకూడ వ్యాపించే అవకాశంఉన్నది కాబట్టి, అది వ్యాప్తిచెందకుండా— అదేవిధంగా తగుశ్రద్ధ తీసుకొని, పేన్స్‌పెట్టి, హెవీ స్ప్రెయర్స్‌పెట్టి ఆ రోగాలను వెనువెంటనే ఆపగలగాలి. ఈనాడు మన కాన్‌సెన్‌ట్రేషన్ వెట్ కల్టివేషన్‌మీదనే ఉన్నది. మెట్ట వ్యవసాయంమీద పూర్తిగా దృష్టిని కేంద్రీకరించటంలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి మొత్తము వ్యవసాయము భూమిలో ఒకభాగము మాగాణిగాఉంటే, ఐదుభాగాలు మెట్టగా ఉన్నది. ఈదేశం వ్యవసాయకంగా అభివృద్ధి చెందాలంటే, మెట్టవ్యవసాయాన్నికూడ హెచ్చుగా అభివృద్ధి చేసేదానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఎగ్రికల్చరల్ ఇంజనీర్స్ గ్రామప్రాంతాలలో భూగర్భజలాలను పైకి తీసుకురావటానికి ప్రయత్నం చేయాలి. వారికిచ్చిన యంత్రాలు గుల్లగుల్లగా ఉన్నవి అని మంత్రిగారే ఒప్పుకొన్నారు. ఒక్కొక్కబ్లాకుకు ఒక్కొక్క బోరింగ్ సెట్ ఇస్తే సులభంగాఉంటుంది అని మంత్రిగారు చెప్పారు. అయితే యీనాడు ప్రభుత్వం ఒక్కొక్కలక్ష రూపాయలు ఖర్చుపెట్టి ఒక్కొక్క హెవీ బోరింగ్ సెట్ తీసుకురావటానికి ప్రయత్నం చేస్తున్నారు. మంచిదే. కాని దానికి ఫారెన్ ఎక్స్‌చేంజ్ వారు ఏవిధంగా తీసుకురాబోతున్నారో తెలియజేయాలని నేను కోరుతున్నాను.

ముందు **exploration** జరగాలి. కాళహస్తి బేసిన్‌ను **exploration scheme** క్రింద చేర్చినారని విన్నాను. అలాగే మెదక్ జిల్లాను కూడ చేర్చినారని విన్నాను. చిత్తూరుజిల్లాను కూడ ఈ **scheme** క్రింద చేర్చాలి. పాలారు బేసిన్‌లో కూడ షుమారు 200 అడుగుల లోతులోనే నీరు రాగలదని ఈమధ్య చేసిన ప్రయోగాలవల్ల తెలుస్తున్నది. కాబట్టి చిత్తూరుజిల్లా మొత్తం ఈ **scheme** క్రిందకు వచ్చే ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. వ్యవసాయ పనిముట్లు చాల కొరతగా ఉన్నవి. మన రాష్ట్రంలో దానికి సంబంధించి ఒక ఫాక్టరీని ఏర్పాటు చేయాలి. అలాగే మందులకోసం కూడ ఒక ఫాక్టరీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : అధ్యక్షా, వ్యవసాయ డిమాండు మీద చర్చ జరుగుతున్నది. ఆంధ్రదేశం ధాన్యాగారం అనేది అందరకు తెలిసిన విషయమే. ధాన్యాన్ని పండించే ప్రాంతాలు పల్లెసీమలు. పల్లెసీమలలో మార్పు తీసుకుని రావడానికి ప్రభుత్వము చేసిన ప్రయత్నాలు చాల తక్కువ అని, అసలు ఆ ప్రయత్నానికే పూనుకోవడం లేదని స్పష్టంగా అర్థం అవుతున్నది. మూడవ పంచవర్షప్రణాళికలో చాల స్పష్టంగా చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సహకార విధానాలకు అనుగుణంగా పునర్నిర్మించడం, పరపతి విక్రయ సౌకర్యాలు తయారీ, పంపిణీ, వివిధ వృత్తులకు సంబంధించిన ఉత్పత్తి

వ్యాప్తి విషయాలకు సహకార విధానాన్ని వర్తింప చేయాలని చెప్పారు. ఈ విధంగా చేసినప్పుడే గ్రామాలలో సమిష్టి విధానాన్ని అవలంబించడానికి అవకాశము ఉంటుంది అని, ఉత్పత్తిని ఎన్నో రెట్లు పెంచడానికి అవకాశం ఉంటుం దని తెలుసు. మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభంనాటికంటే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అంతానికి రెట్టింపు పండించడానికి అవకాశము ఉన్నదని మంత్రిగారు చెప్పారు. 94.68 లక్షల టన్నుల ఆహారపదార్థాలను మూడవ పంచవర్ష ప్రణాళిక అంతానికి పండించాలని, దీనిని 1950 తో పోల్చి చూస్తే రెట్టింపు పైగా పండించబోతున్నామని చెప్పారు. మంత్రిగారు కొన్ని అంకెలు ఇస్తూవుంటారు. డబ్బుకు సంబంధించిన అంకెలు చూసినప్పుడు డబ్బు ఖర్చు అవడము మాత్రమే చూస్తూ ఉంటాము. యదార్థముగా గ్రామాలలో ఉన్న పరిస్థితులను సాకల్యముగా ఆలోచించినప్పుడు పంట తగ్గి పోతోంది అంటే ఆశ్చర్యపడాల్సిన అవసరము లేదు. నేనుకూడ గ్రామసీమలనుంచి వచ్చాను. ప్రత్యేకించి కృష్ణాజిల్లాలో నేను పుట్టి పెరిగిన ప్రాంతాలన్నీ బాగా పంట పండే ప్రాంతాలు. అక్కడ పంట తగ్గిందని నా వ్యక్తిగత అభిప్రాయము. వరిపంట తగ్గిందని, వేరుశెనగ పంట, మిర్చిపంట తగ్గింది అని జిల్లాపరిషత్‌కు అందజేసిన కృష్ణాజిల్లా statistical report లో కూడా యిచ్చారు. నిన్ననే crop and seasonal report ఒకటి యిచ్చారు. 50-51 తో పోల్చి పంటపెరిగింది అని మంత్రిగారు చెపుతున్నారు. Crop and seasonal report లో 58 వ సంవత్సరానికి పోల్చి లెక్కలు చెప్పినప్పుడు మన దేశంలో పంట పెరుగుతోందా తగ్గుతోందా, అదే విధంగా పంట పండించే ప్రాంతాలు పెరుగుతున్నాయా తగ్గుతున్నాయా అనేది చూస్తే చాలా ఆశ్చర్యపడాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఒక్క గోధుమలు తప్ప మిగతా ఆహార పదార్థాల ధరలు తగ్గినాయని Economic and statistical report లో, నిన్ననే circulate చేసినదానిలో, ఉన్నది. April to January 1960 వరకు report ఇచ్చారు. ఈ report లోని 2వ పేజీలో చాలా స్పష్టంగా చెప్పారు. ఇంత percent తగ్గిందని కాకుండా పంటలన్నీ తగ్గిపోయినాయని చెప్పారు. ధాన్యం విషయంలో గోధుమ మినహా మిగిలిన ధాన్యాలు జొన్నా, బాజరా తగ్గినట్లుగా చూపించారు. అదేవిధంగా oil seeds లో ఆముదపు గింజలు బాగా తగ్గినాయి. 2.1, 3.6 వరకు కూడ తగ్గినాయి. అదేవిధంగా ప్రత్తి, jute తగ్గినాయి. ఒక ప్రక్క తగ్గుతూవుంటే మంత్రిగారి లెక్కలలో మాత్రం పెరగడం జరుగు తుంది. నా స్వానుభవం పంటలు తగ్గుతున్నాయని. గవర్నమెంటువారి తరఫున వచ్చే statistical report లో యీవిధంగా వున్నప్పుడు యదార్థాలను మనం స్పష్టంగా తెలుసుకోవలసిన అవసరం

(Sri P. Rajagopal Naidu in the Chair.)

ఉంటుంది. Seasonal and crop report లో కూడ సాగయ్యే భూమి "wet area so decreased from 42.2% to 43.3%" అని 57-58 report లో యిచ్చారు. ఒక ప్రక్క పంట పండించే ప్రాంతాలు ఆనాటికి ఆనాడు తగ్గుతున్నాయని, రెండో ప్రక్క పంటకూడ తగ్గుతున్నదని స్పష్టంగా అర్థం అవుతున్నది. మొత్తంమీగ పెరగడం లేదా అని అనవచ్చు. పంట తగ్గడానికికూడ కారణాలు ఉన్నాయి. రెండవ ప్రణాళిక అంతానికి 8.04 లక్షల ఎకరాలు సాగులోకి తేవాలని అంచనా వేస్తే రెండవ ప్రణాళిక 4 వ సంవత్సరం అంతానికి 4.78 లక్షల ఎకరాలకు మాత్రమే actual గా నీటి సౌకర్యాలు కలుగజేయగలిగాము అని report లో చెప్పడంజరిగింది. దీనివల్ల పంటపండించే ప్రాంతాలు పెరగడం జరుగుతోందిగాని అతివృష్టి, అనావృష్టి, తెగుళ్లు మొదలైన వాటన్నింటిని సమిష్టిగా ఎదుర్కొనే ప్రయత్నాలు ప్రభుత్వం చేయకపోవడంచేత పంటలన్నీ తగ్గుతున్నాయని ప్రభుత్వదృష్టికి తీసుకునిరాక తప్పడంలేదు. మూడవ ప్రణాళికలో గ్రామీణవ్యవస్థను మార్చాలనే ఆశయానికి తగినట్లుగా రైతులకు సౌకర్యాలు కలుగజేయడంగాని, విత్తనాలు తయారుచేయడంగాని ఒక్కటికూడ సక్రమంగా జరగడంలేదు. మంచివిత్తనాలు ఉంటే మంచిపంట వస్తుందనే విషయం అందరికీ తెలిసినదే. విత్తనాలు తయారు చేసేందుకు షుమారు 37 లక్షల రూపాయలవరకు ఖర్చు పెడుతున్నట్లు లెక్కలలో చెప్పారు. ఈసంవత్సరం యింకా 2 లక్షలు అదనంగా, 37 లక్షలవరకు, ఖర్చు పెట్టాలని, యిదిగాక ప్రభుత్వ ఫారమ్స్‌క్రింద 3½ లక్షలుపైగా ఖర్చు పెట్టాలనికూడ చెప్పడం జరిగింది. ఇన్నిలక్షల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ ప్రభుత్వం మంచి విత్తనాలు సేకరించ గలుగుతోందా అనేది ప్రశ్న. ఒకవేళ సేకరించినప్పటికీ సకాలంలో రైతాంగానికి అందుతున్నాయా అనేది రెండో ప్రశ్న. ఈ రెండుప్రశ్నలువేసి చూసినప్పుడు ప్రభుత్వం ఖర్చుపెడుతున్న డబ్బుకు తగిన ప్రతిఫలం పొందడంలేదు అని, ప్రభుత్వంద్వారా ప్రజలు కూడ ప్రతిఫలం పొందడంలేదని చెప్పకతప్పదు. దీనిని మంత్రిగారుకూడ అంగీకరించారు. చిన్న చిన్న ఫారమ్స్‌లో తయారుచేసే విత్తనాలవల్ల సరైనఫలితాలు రావడంలేదని, నష్టాలే వస్తున్నాయని large-sized seed farms పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లుగా, అందుకు 2,526 ఎకరాలు సేకరించినట్లు కూడ చెప్పారు. ఇలా ప్రభుత్వ ఫారమ్స్‌లో ఇన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి, విత్తనాలు పెట్టి ఈ విత్తనాలను తయారు చేయడానికి ప్రయత్నిస్తున్నప్పుడు multiplication విధానంలో ప్రతి సమితిలో రైతులతో సంప్రదించి, వారియొక్క భూములు select చేసి, వారియొక్క సహాకారం తీసుకుని చేయడం ప్రారం

ఖిస్తే ఇప్పుడు పెట్టిన ఖర్చులో 4 వ వంతు ఖర్చుపెట్టినా కూడ యింతకన్న ఎక్కువ విత్తనాలను తయారు చేయడానికి అవకాశం ఉంటుంది. రైతులకు subsidy ఇచ్చి ఇతరత్రా ప్రోత్సాహం ఇచ్చి వ్యవసాయశాఖ సిబ్బంది ద్వారా సలహాలు ఇచ్చినట్లయితే ఎక్కువ విత్తనాలు తయారు చేయించడానికి అవకాశము ఉంటుంది. దానివల్ల రైతులకు కూడ ప్రోత్సాహంగా వుంటుంది. అది experimental farm గా కూడ ఉపయోగపడి రైతులను కూడ encourage చేసి ఎక్కువ పంట పండించడానికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రభుత్వ seed farms లో రైతులయొక్క భూములకన్న చాల తక్కువ పంట పండుతుందని, సరైన పద్ధతిలో ఉండడం లేదని సకాలంలో డబ్బు రావడంలేదు కాబట్టి కలుపులు తీయించడంలో కూడ లోటు జరుగుతోంది అని స్వయంగా చూసిన farms గురించి ఒక సందర్భంలో మంత్రిగారి దృష్టికి నేను తీసుకు వచ్చాను.

అందువలన, ఇన్ని లక్షల రూపాయిలు దీనికొరకు ఖర్చుపెట్టకుండా, రైతులతో సంప్రదించి ప్రతి బ్లాకులో అక్కడి పరిస్థితులను బట్టి ఒకటి గాని, రెండు గాని ఏర్పాటు చేయవలయునని, వ్యవసాయశాఖ సిబ్బందిని ఎక్కువభాగం యీ విషయమై కేంద్రీకరించినట్లయితే ఇందులో ఎక్కువ అభివృద్ధిని సాధించడానికి అవకాశ ముంటుందని నేను మనవిచేస్తున్నాను. రిసర్చి విషయములో కూడ ఎక్కువ శ్రద్ధతీసుకున్నట్లయితే చాలా ఉపయోగ ముంటుందని నేను మనవిజేస్తున్నాను. ఈ సంవత్సరం తెనాలిలో కూడ ఒక కేంద్రమును నెలకొల్పుటకు నిశ్చయించినట్లు తెలిపారు. అయితే యీ కృషి చాలదని మనవి జేస్తున్నాను. ఈ రిసెర్చి చేయడంలో రెండు విషయాలు ముఖ్యంగా సాధించబడాలి. మొదటిది—తెగుళ్ళను నిలుపగలిగే విత్తనాలను అభివృద్ధిచేయాలి; తెగుళ్ళను నివారించడానికి తగిన పద్ధతులను ఆలోచించాలి. ఈ పరిశోధనకు సంబంధించి ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ అని మూడు ప్రాంతాలుగా విభజించడం సరిపోదు. వివిధ ప్రాంతాలలో గమనించవలసిన వ్యత్యాసాలు యింకా చాలా ఉన్నాయి. వర్షపాతం ముఖ్యమైన సమస్య. ఇతరత్రా ట్రాపికల్ కండిషన్స్ కూడ గమనించి సీడ్ ఫారమ్స్ నెలకొల్పవలసిన అవసరమున్నది. ఈ విషయంలో మనం ఎంతో శ్రద్ధతీసుకొనవలసియున్నది. ఎందుకనగా—మంచి పంటకు ప్రధానమైనది మంచి విత్తనం.

శ్రీ బి. అప్పారావు (అనకాపల్లి): అధ్యక్షా, కోరం లేదు.

(కోరం బెల్ మ్రోగింపబడినది)

శ్రీ వి. విశ్వేశ్వరరావు: విత్తనం గూర్చి మనం శ్రద్ధ తీసుకోకపోయినట్లయితే మనం ఉత్పత్తిలో కూడ అభివృద్ధిని సాధించలేము. రైతులకు వీటిని

సరఫరా చేసే విషయంలో కూడ ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన విషయాలు గమనించవలసియున్నది. తరుణంలో యివి అందడం లేదు. అందువలన చిన్న చిన్న రైతులు వాటిని ఆహారపదార్థాలుగా వాడడం కూడ జరుగుచున్నది. ఎందుకంటే— వారు వాటిని దాచుకునే స్థితిలో లేరు. తరువాత, జాయింట్ పట్టాలు గల రైతులకు అప్పు రావడం చాలా కష్టమవుతున్నది. ఈ సమస్యను పరిష్కరించాలి. జాయింట్ పట్టాలకు కూడ వెంటనే అప్పుల నిమ్మని ఆర్డర్సు జారీచేయడం ద్వారా గాని, వాటిని విడగొట్టడం ద్వారా గాని యీ సమస్యను త్వరగా పరిష్కరించాలి. అంతే గాని, కొన్ని కోట్ల రూపాయలు మేము అప్పులుగా యిస్తున్నామని చెప్పడంవలన ప్రయోజనం ఏమాత్రం లేదు. అది వారికి అందడం లేదు. తక్కావీ అప్పుల విషయంలోకూడ ప్రభుత్వం శ్రద్ధతీసుకొనవలసి యున్నది.

ఇక ప్రధానమైన విషయం ఫెర్టిలైజర్ కు సంబంధించి ఉన్నది. మనకు కేంద్రంనుండి వస్తున్న కోటా చాలా తక్కువగా ఉన్నది. మూడు లక్షల టన్నులు యిస్తామని మొదట చెప్పినది. తీరా అందులో మూడవ వంతు కూడ యివ్వని పరిస్థితి ఏర్పడినది. ఆ విషయం మంత్రిగారే తమ ఉపన్యాసంలో చెప్పారు. అది కూడ తరుణంలో రావడం లేదు. అందుకు మంత్రిగారు వాగన్స్ లేకపోవడంవలన ఆలస్యమయినదని కారణం చెప్పారు. కాని, యీ ఎరువులు సక్రమంగా అందడంలేదనేది అందరికీ తెలిసిన విషయం. ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చాను కూడ. ఒక పర్యాయం కాదు, ఎన్నో పర్యాయాలు శాసనసభలో చెప్పడం కూడ జరిగింది. ఇందులో ముఖ్యంగా అమోనియం సల్ఫేట్ మనకు చాలా అవసరమైనది. గతసంవత్సరం కృష్ణా జిల్లా బోర్డులో మాగాణి ఎకరంకు 80 పౌన్లుగా యివ్వవలయునని అనుకొనడం జరిగింది. కాని తీరా పంపిణీకి వచ్చేప్పటికి మాత్రం మూడు పౌన్లు కంటే ఎక్కువ యివ్వడానికి అవకాశం లేక పోయింది. నెలలవారీగా యివ్వడంవలన మన రైతు దాచుకునే స్థితిలో లేడు. అటువంటి ఆర్థిక స్తోమతు వారికి లేదు. కనుక, ప్రభుత్వమే వాటిని నిలువవుంచి, వ్యవసాయ తరుణంలో అందజేయడానికి ప్రయత్నించాలి. పంపిణీ విధానమును కూడ సంస్కరింపవలసిన అవసర ముందని నేను ప్రభుత్వమునకు మనవి జేస్తున్నాను. సహకార సంఘాల ద్వారా మనం ఎరువుల వ్యాపారం చేయ వచ్చునని ఇదివరకు ఆశించాం. ఆంధ్ర ప్రాంతమునకు సంబంధించినంతవరకు ఆ విధంగా చేయవచ్చునని నియమం వున్నప్పటికి, పెట్టుబడికొరకు సెంట్రల్ బాంక్ దయమీద ఆధారపడవలసి వస్తున్నది. ఇదంతా లేకుండా ఎక్కడ ఏ సొసైటీ ముందుకు వస్తే వారు చేసుకునే అవకాశం యివ్వాలి. అటువంటివి లేనిచో

పంచాయితీలు చేయడానికి అవకాశం కల్పించవచ్చు. అందుకు సేల్సు టాక్సు యితర యిబ్బందులేమీ లేకుండా ప్రభుత్వం చేయాలి. అప్పుడు బ్లాకుమార్కెట్ అరికట్టబడి, కొంతవరకు రైతుకు అందుబాటులోకి రావడానికి అవకాశ ముంటుందని నేను మీ ద్వారా ప్రభుత్వమునకు మనవిజేస్తున్నాను.

ఇక్కడే ఫర్టిలైజర్సు మిక్స్చర్ కంపెనీలుకూడా ఉన్నాయి. వీటిని తొలగించాలని ఎమ్. టి. రాజుగారు తమ రిపోర్టులో అన్నారు. ఈ మిక్స్చర్ ఫరమ్స్ మిక్స్చర్సును సప్లై చేయడంలేదని అమోనియాను బ్లాక్‌మార్కెటు చేయడానికి ఉపయోగిస్తున్నారని అందులో దళారీలకు లాభం దొరుకుతుందని ఈ విషయాలన్నీ ప్రభుత్వానికి తెలుసు. వాటిని తగ్గించి కేంద్ర సహకార సంఘాలకు జిల్లా కో-ఆపరేటివ్ సంఘాలకు ఈ బాధ్యతను ఇస్తే ప్రయివేట్ వ్యాపారం అరికట్టడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఆవిధంగా చేయాలి. ఫర్టిలైజరు కంట్రోలు అర్డరు చాలా ineffective గా ఉంది. కొన్ని చోట్ల ఫలానా సహకారసంఘం అని చెప్పి ఎరువులతోసహా particulars అన్నీ చెప్పినా సహకారశాఖకాని ప్రభుత్వంకాని వాటిపై ఎట్టిచర్య తీసుకునే అవ కాశం లేకుండా పోతున్నది. ఇది సరియైనపద్ధతి కాదని చెప్పాలి. బంటుమిల్లి రూరల్ బాంకులో అక్కడనుంచి అమోనియాను ఎవరో గుడివాడప్రాంతానికి ఎగుమతి చేస్తుంటే అక్కడి ప్రజలు తమకు అందచేయాలని బ్యాంకుకు సంబం ధించిన అమోనియా గుడివాడకు వెడుతోందని పట్టుకుంటే డి. ఏ. వో. అగ్రి కల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు దృష్టికి తెచ్చినా ఏమీ చర్య తీసుకోలేదు. రెండు బస్తాలు వారికి అప్పగించాలని తీర్పుఇచ్చారు. ఇటువంటి పరిస్థితులలో దొంగ మార్కెటును పట్టుకోడానికి రైతాంగం ఎంతవరకు సిద్ధపడతారనేది అనుమా నించవలసి ఉంటుంది. నేను అనేక ఉదాహరణలను ఇవ్వగలను. ఫెర్టిలైజర్ కంట్రోలు ఆర్డరు చాలా ineffective గా ఉందని మరొకసారి చెప్పవలసిఉంది. దానిని సవరించాలని రైతులకు సరియైన ధరలలో ఎరువులు దొరికేటట్లు చూడాలని నేను కోరుతున్నాను. ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ విషయంలో అందరూ చెప్పారు. మన రాష్ట్రానికి పరిశ్రమలు లేవని అందరికి తెలిసినదే. పరిశ్రమలు లేవని వ్యవసాయంమీదనే అభివృద్ధి చెందాలని చెబుతున్నారు. వ్యవసాయానికి పరిశ్రమలకు రెంటికి సమన్వయపరచామా, అపుడే ఆర్థికజీవితం, గ్రామ జీవితం క్రమబద్ధం అవుతుంది. ఇది అందరు అంగీకరించిన విషయం. వ్యవసా యానికి అవసరమైన ఎరువుల విషయంలోకూడా సరియైన సహకారం రావడం లేదు. ఆంధ్రదేశంలో ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ కావాలని దానిని ప్రభుత్వరంగంలో పెట్టాలని అనుకుంటూ వచ్చాము. క్రిందటిసారి బడ్జెటులో token grants ఇచ్చామని అన్నారు. ఒక స్పెషల్ ఆఫీసరును వేసారన్నారే కాని ఎట్టి

చర్యలు తీసుకోలేదు. దానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో అర్థంకాని పరిస్థితులు వస్తున్నాయి. నలుగురు మంత్రులు వారినప్పటికి ఆరు సంవత్సరాలు గడచినా రిసెర్చిఫారమ్ పెట్టడానికి పూనుకోలేదు. సంవత్సరాలు గడచి పోయినా వాగ్దానాలతోనే గడచి పోతోందని అనుమానించవలసి వస్తోంది. విశాఖపట్నం, క్రొత్తగూడెం - రెండుచోట్ల ఫాక్టరీలను నిర్మించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. ఇక pesticides గురించి కొంత చెప్పవలసి ఉంది. ఎక్కువ పంటలకు తెగుళ్లు వస్తున్నాయి. వాటిని నివారించవలసి ఉంది. ప్రతి పంచాయితీ సమితి ఏరియాలోను ప్రతి పంచాయతీకి ప్రతి సహకార సంఘానికి dusters, sprayers ఇవ్వాలని గతంలో నిర్ణయించారు. అదే సరిపోదని నా అభిప్రాయం, grants in aid scheme క్రింద కాని ఏదో ఒక రూపంలో గ్రాంట్లు ఇస్తామని ప్రోత్సహించి sprayers, dusters ఇవ్వాలని నా మొదటి సూచన. ప్రతి పంచాయతీ ఏరియాలోను పంచాయతీ సమితి ఏరియాలోను power sprayers తప్పకుండా ఉండాలని దానికి ప్రొవిజన్ కలుగ జేయాలని కోరుతున్నాను. పంచాయతీ సమితి accounts తీసి చూస్తే వాటిని ఇవ్వరని తెలుస్తోంది. Dusters, sprayers ప్రతి V. L. W. దగ్గర ఉన్నప్పటికి పంచాయతీ సమితికి power sprayers కొన్ని ఉండాలి. ఈ విషయంలో grants in aid స్కీలు క్రింద ప్రతి సమితి తప్పకుండా ఉంచుకోవాలని నా అభిప్రాయం. V. L. Ws. కు 101 jobs ఉన్నాయి. అన్నీ చేస్తున్నారా అనేది వదలండి. వారు వ్యవసాయంమీద కేంద్రీకరించాలని బెంగుళూరులో జరిగిన సమావేశంలో charts పెట్టాలని నిర్ణయించారని చెబుతున్నారు. ఏ charts పెట్టినా వ్యవసాయంమీద కేంద్రీకరణ జరగడంలేదు. గ్రామీణ జీవితం ఒక స్థాయిలో జరగాలంటే హైస్కూలు నుంచి మన విద్యార్థులు అగ్రికల్చరు గురించి నేర్చుకునే అవకాశం ఉండాలి. గ్రామాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థులకు కూడా హైస్కూల్సులో వ్యవసాయం గురించి ప్రత్యేకమైన సబ్జెక్టులేదు. మల్టిపర్పస్ హైస్కూల్సును ఇపుడు పెడుతూన్నట్లే, వ్యవసాయంపై కూడా హైస్కూల్సులో ఎక్కువ కేంద్రీకరణ జరగాలి. అప్పుడే B. Sc. లో ఎక్కువ ప్రోత్సాహం కలగడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. ఇదే సందర్భంలో ఇంజనీరింగ్ డిపార్టుమెంటు గురించి ఒక మాట చెప్పాలి. బుల్‌డోజర్లు ఉన్నాయని అంటున్నారు. అవన్నీ మూలపడి ఉన్నాయని తెలుస్తోంది. ముప్పై బుల్‌డోజర్లకు ఆర్డర్లు ఇచ్చామని చెప్పారు. ఇపుడున్న 124 బుల్‌డోజర్లలో ఏ 90 మాత్రమే పనిచేస్తున్నాయని మంత్రిగారు అన్నారు. వాటిని మరమ్మతు చేయడానికి స్పేర్ పార్టులు లభించే టట్లు చేస్తే బాగుపడతాయి. స్పేర్ పార్టులు విషయమై కేంద్రీకరించాలని కోరు

తున్నాను. Hire purchase system క్రింద బుల్ డోజర్లను ఇస్తామని అన్నారు. అదేవిధంగా ఎలక్ట్రిక్ మోటార్లు, పంప్ సెట్లు ఇస్తున్నారు. అయితే రాష్ట్రం మొత్తానికి 256 ఆయిల్ ఇంజన్లు, 167 ఎలక్ట్రిక్ మోటార్లు ఇస్తే ఏ విధంగా సరిపోతాయో అర్థము కావడము లేదు. బుల్ డోజర్లను మానివేసి ఎలక్ట్రిక్ మోటార్లను ఎక్కువ చేయాలని కోరుతున్నాను. బుల్ డోజర్లు లక్ష్మణదాసు గారు మాట్లాడిన రైతాంగానికి ఎక్కువగా ఉపయోగపడతాయి కాని సామాన్య రైతాంగానికి అంతగా ఉపయోగపడవు. ఒక్కొక్కటి 16 వేల రూపాయిల వరకు అవుతుంది. ఆ ఖర్చుతో 16 మందికి ఎలక్ట్రిక్ మోటార్లు ఇవ్వడానికి వీలు అవుతుంది. ఆయిల్ ఇంజన్ల సప్లైకూడా ఎక్కువ చేయాలని కోరుతున్నాను. Fruit Research Centre అనేది ప్రధానమైనది. దానినిగురించి కూడ చూడ వలసి ఉంది. మన రాష్ట్రంలో పండ్లు పండే ప్రాంతము ఎక్కువగా ఉందని మంత్రిగారు కూడా అంగీకరించారు. కాని ఎగుమతి చేయడానికి సౌకర్యాలు లేవు. పండే మామిడికాయలు ఎక్కువగా ఇతరప్రాంతాలకు ఎగుమతి అవుతు న్నాయి. ఎగుమతికి తగినసౌకర్యాలులేక లక్షలకొలది పండ్లు కుళ్ళిపోతున్నాయి. మార్కెటు సౌకర్యాలు కలిగించడానికి cold storage వాగెన్లు సప్లయి చేస్తే బాగుంటుంది. అపుడే రైతులు ఇంకా ఎక్కువ ఉత్సాహంతో పండ్లతోటలను వృద్ధిచేయడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెరుకుకు సంబంధించి పన్నులు రూపంలోకాక సెస్సురూపంలోనే 105 లక్షల రూపాయిలు వస్తున్న దని నిన్న మాటల సందర్భంలో చెప్పారు. ఆ డబ్బును చెరుకుపండించే ప్రాంతం లోని రోడ్లకొరకు, చెరుకుకు వచ్చే తెగుళ్ళపై పరిశోధన చేయడానికి వినియోగిస్తా మని అన్నారు. కాని ఆచరణలో చూస్తే ఆ ప్రాంతములో చాలా తక్కువ మొత్తమే వినియోగిస్తున్నారు. రిసెర్చికి వినియోగించే డబ్బుకూడా చాలా తక్కువే, ఈ పద్ధతిని మార్చి రిసెర్చిపైన రోడ్లపైన ఎక్కువమొత్తం వినియో గించాలని బిల్లులో చెప్పినట్లు ఆ మొత్తాన్ని ఆ ప్రాంతం అభివృద్ధికే వినియోగిం చాలని కోరుతున్నాను.

ఇదే సందర్భంలో చెరకు రైతులకి న్యాయమైనధర నిర్ణయించి అమలు జరుపబడింది. దానితో బోనస్ యిప్పిస్తామని ప్రభుత్వం చెప్పింది. కేంద్రప్రభుత్వం చెప్పి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ కూడా రైతులకు బోనస్ యిప్పించే చర్య తీసుకోలేదు. అనేక పర్యాయములు మిల్లు యజమానులు తీసుకువచ్చిన ఒత్తిడి ననుసరించి యిప్పిస్తామని చెబుతూ యివ్వలేదు. దానిని గురించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ధరలసమస్య చాల ప్రధానమైనది. అనేక పర్యా యములు శాసనసభలో వచ్చింది. ధరవరలు నిలకడగా ఉండడంలేదు. ఆర్థిక

మంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పారు. ఆహారపదార్థాల కళ్ళు పైకి వెళుతున్నాయని. నిలకడ కలిగిన పాలసీ లేనందువల్ల ఆహార పదార్థాల ధరలు మార్పుచెందాయి. అనేకచోట్ల నూర్పిళ్ళ సమయంలో ధరలు తగ్గించడం వారికి న్యాయమైన ధర లేకపోవడం మధ్య దళారీలు నిలువచేసి హెచ్చుధరలకు అమ్మడం జరిగింది. కళ్ళం రోజులలో ధరలు నిర్ణయించి ప్రభుత్వమే సేకరించి రైతులకు రక్షణ కలిగించాలి. ఆ విధముగా ప్రభుత్వం ఆహార పదార్థాల ధరలు కంట్రోలు చేయడానికి అవకాశం ఉంటుందని అనేక పర్యాయములు చెప్పడం జరిగింది. కాని ప్రభుత్వం ధరలు పెంచినప్పుడల్లా అతివృష్టి అనావృష్టి కారణాలు చెబుతోంది. ప్రభుత్వం ఆహార పదార్థాలను సేకరించడానికి పూను కున్నప్పుడు రైతులకు రక్షణ కలుగుతుంది. అటువంటి వైఖరి అవలంబించి నప్పుడే న్యాయమైన విధానం రూపొంది అమ్మకానికి, కొనడానికి రెండింటినీ సమన్వయ పరచడానికి అవకాశం ఉంటుంది కనుక దానికి పూనుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇవన్నీ చేయాలంటే ప్రణాళికలోనే చెప్పారు. గ్రామాలలో దాదాపు నూటికి 80 మంది ఉంటున్నారు. వారి విషయంలో ప్రభుత్వం ఏమీ శ్రద్ధ తీసుకోలేదు. మొదటి ప్రణాళికలో, రెండవ ప్రణా ళికలో స్పష్టంగా చెప్పారు. ఆహారపదార్థాల పంట పెంచాలంటే దేశంలో సాగుకు లాయకీ అయిన బంజర్లు వ్యవసాయ కూలీలకు పంచాలి. ఆవిధంగా చేసినప్పుడే పంటపండే భూమి విస్తీర్ణం పెంచడానికి అవకాశం ఉంది. భూసంస్కరణల బిల్లును ప్రవేశపెట్టడం, పరిమితి నిర్ణయించడం, పరిమితిపైన ఉండే భూమి పంచిపెడతాం అనడం జరిగింది. ఆ బిల్లును అమలులోకి తీసుకు రావడానికి యింతవరకు ప్రయత్నం చేయలేదు. బిల్లు పాసైనది. ప్రెసిడెంటు ఆమోదం వచ్చింది. అయినప్పటికీ దానిని యింతవరకు అమలుజరిపే నోటిఫికేషన్ యివ్వలేదు. దానిని సక్రమంగా అమలు జరపడానికి పూనుకొన్నప్పుడే గ్రామాలలో ఉన్న జనాభాయొక్క ప్రజాశక్తి ఎక్కువ వినియోగంలోకి రావడానికి అవకాశం ఉంటుంది. సాంకేతికమైన మార్పులు తెచ్చి గ్రామీణ ప్రజల సహాకారం తీసుకోడానికి పూనుకొన్నప్పుడే మూడవ ప్రణాళికలో నిర్ణయించుకొన్న ధ్యేయం సాధించగలం. కృష్ణాజిల్లాలో యీనాడు రెండో పంట పండించడానికి అవకాశం కలుగజేస్తే 1,50,000 ఎకరాల భూమికి నీరు యిస్తారని ప్రకటించారు. కాని సక్రమంగా నీరు అందజేయడంలేదు. కృష్ణా జిల్లాలో బందరుతాలూకా, కైకలూరు తాలూకాలలో రైతాంగం అనేక కష్టనష్టాలకు ఓర్చి దాళవాపంట పండించాలని ఉత్సాహం చూపిస్తే ఊడ్చితే, సక్రమంగా నీరు అందించకపోవడంవల్ల చెడిపోయి నష్టపడే పరిస్థితులు ఏర్పడు తున్నాయి. వీటికి సత్వరంగా చర్యలు తీసుకొని నీరు అందించాలి. అవసరంవస్తే

P. W. D. శాఖ మంత్రిగారిని సంప్రదించి అయినాసరే ఎక్కువనీరు అందించితే 150 వేల ఎకరాలలో కొన్నిలక్షల టన్నుల ఆహారపదార్థాలు ఉత్పత్తి అవు తాయని దృష్టికి తెస్తూ శలవు తీసుకుంటున్నాను.

*వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి): అధ్యక్షమహాశయా, వ్యవసాయ డిమాండుకు సంబంధించినంతవరకు అధికోత్పత్తి చేయడానికి గాని మన రాష్ట్రాన్ని యిదివరకే స్వయం సమృద్ధంగా ఉన్నప్పటికి కొరత రాష్ట్రా లకు ధాన్యాన్ని సప్లయి చేయడానికి ప్రథమ ద్వితీయ ప్రణాళికలలో కూడ తగు చర్యలు తీసుకొనబడ్డాయి. దాని ఫలితాలుకూడా సక్రమంగా మనము చూశాము. మనం ఇప్పుడు తృతీయ ప్రణాళికలో ప్రవేశం అవుతున్నాము.

(*Sri P. Narasinga Rao in the Chair*)

ప్రథమ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలలో సాధించిన విజయాలు చూసిన మనం మూడవ ప్రణాళికలో అదే విధముగా ముందంజ వేయాలని కృతనిశ్చ యంతో ఏ తీరుగా ఎకరానికి యింకా ఎక్కువగా పండించడానికి అవకాశం ఉందనిఏర్పాటుచేసుకున్న targets ను సాధించడానికి యేవిధముగా ప్రయత్నం చేయాలనే విషయం ఇంగ్లీషులోను, తెలుగులోనూ గౌరవసభ్యులకు యిదివరకే సమర్పించినదానిలో వివరాలు చెప్పాను. మూడవ ప్రణాళికలో యే విధముగా కార్యక్రమాన్ని కొనసాగించబోతున్నామో విపులముగా మనవిచేశాను. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయం ప్రధానం అని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. దానికొరకే ప్రథమ ద్వితీయ ప్రణాళికలలో ప్రాముఖ్యత యిచ్చాము. మూడవ ప్రణాళికలో కూడ ప్రాముఖ్యత యిచ్చినందుకు గౌరవ సభ్యులు అభినందనలు తెలిపారు. అందుకు కృతజ్ఞత తెలుపుతున్నాను. బాదాపు పదకొండు మంది గౌరవ సభ్యులు యిచ్చిన నిర్మాణాత్మకమైన సూచనలు విమర్శలు బాగా విన్నాను. వారు చేసిన సూచనలను దృష్టిలో ఉంచుకొని మూడవ ప్రణాళికలో ఎక్కడైనా కొరత ఉంటే సరిచేయడానికి ప్రయత్నాలు చేయడంలో అభ్యంతరం లేదు అని తమ ద్వారా వారికి మనవిచేస్తున్నాను. ఈ విధముగా విస్తృతకార్యక్రమాన్ని సాంద్ర వ్యవసాయ పద్ధతి ప్రకారం పంటను హెచ్చుచేయడానికి రకరకాల కార్యక్రమం వేసుకోబడింది. కొంతమంది మిత్రులు యిప్పుడే సెలవిచ్చారు పంట తగ్గిపోతోందని. పంట యేతీరుగా తగ్గిపోతుందో నాకు అర్థంకాలేదు. ఒక పంట తీసుకుని హెచ్చుగా పండిందా, లేదా అని చూడడంలో ప్రకృతి చేసిన నష్టాలున్నాయి. పరిశోధన కేంద్రాలు పెట్టుకుని అక్కడ జరిగిన పరిశోధనల ఫలితాల్ని అందజేయడానికి అతివృష్టి అనావృష్టి బాధలను ఎదుర్కొనడానికి కీటకాలను నాశనం చేయడానికి ప్రయత్నంచేస్తూనే

ఉన్నారు. ఇంకొక విమర్శ వచ్చింది, రైతులకు సకాలంలో పనిముట్లు రసాయనిక ఎరువులు సప్లయి కావండలేదని చెప్పారు. వారితో పూర్తిగా ఏకీభవించనప్పటికీ కొంతవరకు వాస్తవమని మనవిచేస్తున్నాను. దీనికి ఉన్న యిబ్బందులను గురించి ఆలోచనచేయవలసిన అవసరం ఉంది. రసాయనిక ఎరువులు తదితర పనిముట్లు రైతులకు సప్లయిచేయవలసిన అవసరం తప్పకుండా ఉంది. రైతులు హెచ్చుగా పంట పండించాలని మనం చెబుతున్న మాట వాస్తవమే. పరికరాలను సరఫరాచేయడంలో కేవలం మన రాష్ట్రంలో తయారయే సామగ్రి కాక యితర రాష్ట్రాల నుంచి ఉత్పత్తి అయే సామగ్రి కొంత ఉంది. కేంద్రప్రభుత్వ కేటాయింపు కొంత ఉంది. వీటిలో కొంత లోపం జరుగుతున్న మాట వాస్తవం.

ఎరువుల సరఫరావిషయము ప్రత్యేకముగా మనవి చేస్తున్నాను. కేంద్ర ఆహార వ్యవసాయశాఖామాత్యులు ఇక్కడకు వచ్చినపుడు పదేపదే చెప్పాము. జాబులు వ్రాశాము. టెలిగ్రాములు ఇచ్చాము. ఈ రాష్ట్రానికి అన్యాయము జరుగుతోందని చెప్పడములో వెనుకంజ వేయలేదు. మా రాష్ట్రానికి కావలసినంత ఎరువులు మాకు supply చేయడంలేదు. మొత్తము భారతదేశములో consume అయ్యే సూపర్ ఫాస్ఫేటు నిష్పత్తికనుక చూస్తే 22% ఇక్కడే ఉపయోగము చేస్తున్నాము కాని అమ్మోనియా సల్ఫేటు మాకు 17% లేక 15% మాత్రమే ఇస్తున్నారు. ఇది న్యాయముకాదు. కంట్రోలురాక పూర్వము రసాయనిక ఎరువులవాడకం ఏ రాష్ట్రంలో ఏ తీరుగావుందో ఆ తీరుగా పంపిణీ జరగాలి కాని జనాభాప్రకారం పంపిణీ చేస్తే న్యాయంకాదు లేకుంటే ఎకరాల ప్రకారము పంపిణీ చేస్తే న్యాయముకాదని గట్టిగా చెప్పాము. ఇతర రాష్ట్రాలనుంచి black market ద్వారా మనరాష్ట్రానికి ఎరువులు వస్తున్నాయని చూస్తున్నాము. "కేటాయింపులు సరిగా జరగడంలేదు. దానివల్ల ఇతర రాష్ట్రాలనుంచి వేరే మార్గాల ద్వారా వస్తున్నవి. ఇది న్యాయం కాదు" అని గట్టిగా వారికి చెప్పాము. శ్రీ యస్. కె. పాటిల్ దానికి సమాధానమిచ్చారు: "ఈ సంవత్సరము కొన్ని లోపాలవల్ల సింద్రీ ఫ్యాక్టరీ ఉత్పత్తి సక్రమముగా జరగలేదు. 2, 3 మాసాలు ఆగిపోవలసిన పరిస్థితి ఏర్పడింది. రవాణా సౌకర్యములు సక్రమముగా లేకుండెను. ఈ ఇబ్బందులవల్ల ఈసంవత్సరం కొంత అన్యాయం జరిగింది. వచ్చే సంవత్సరం మీ డిమాండు ప్రకారం 80%, 90% కు తక్కువగా ఇవ్వము" అని సుస్పష్టముగా వాగ్దానము చేశారు. కనుక తప్పకుండా మనకు 80% కేటాయింపులు వస్తాయనే నమ్మకము వుంది. అయినప్పటికి ఇంకా కొంత కొరతవుంటుంది. మన రాష్ట్రరైతులలో ఒకవిధమైన జాగృతి ఏర్పడింది. ఈ రసాయనిక ఎరువుల వాడకంవల్ల వచ్చే ఫలితాలు మన రైతులు గ్రహించి,

నవీన పద్ధతులలో వ్యవసాయము చేయాలనే అభిలాష, జాగృతి వారిలోవున్న విషయము మనకందరకు తెలుసు. అది శుభసూచకమని మనవిచేస్తున్నాను. ఈ కొరత 2, 3 సంవత్సరాలలో పోతుంది. మన రాష్ట్రములోనే ఎరువుల ఫ్యాక్టరీలను నిర్మాణం చేయాలని ప్రయత్నము చేస్తున్నాము. 3 వ ప్రణాళిక మధ్యభాగములోనే ఉత్పత్తిలోకి వస్తాయనే ఆశతో ఆ విధముగా చర్యలు తీసుకొంటున్నాము. రవాణా సౌకర్యము సరిగా లేనందువల్ల సరఫరా సక్రమముగా జరగడం లేదని చెప్పాము. ఈ సంవత్సరం ఢిల్లీలో జరిగిన జాతీయ కౌన్సిల్ మీటింగుకు నేను, ముఖ్యమంత్రిగారు వెళ్ళాము. ఈ విషయము ప్రధానమంత్రి దృష్టిలోకి తీసుకొని రావడం జరిగింది. ఆంధ్రరాష్ట్రము బాగా పంటలు పండిస్తున్నది. కాబట్టి వారికి ఎరువులు ఎక్కువగా సరఫరా చేయండి అని ప్రధానమంత్రి చెప్పారు. ఇనుము సరఫరా మనకు సక్రమముగా జరగలేదు. 25 వేల టన్నులు కావాలంటే 12 వేల టన్నులు కేటాయింపుచేసి ఏ 8 వేల టన్నులో ఇస్తే రైతులు ఏ విధముగా వ్యవసాయముచేసి ఎక్కువపంట పండించ గలుగుతాడు అనే విషయముకూడ వారి దృష్టికి తెచ్చాము. వచ్చే 2 సంవత్సరాలలో 4, 5 ఫ్యాక్టరీలు ఉత్పత్తిలోకి వస్తున్నవి కనుక ఆ కొరత చాలవరకు తీరుతుంది. ఏ ప్రాంతములో ఏ రకమైన పట్టాలు, పరికరాలు వాడుతారో అవి పంపించినట్లయితే వాటిని పంపిస్తాము. ఈ విధముగా ఈ సమస్య పరిష్కారమవుతుంది అని వారు చెప్పారు. పంట తగ్గిపోతోందని రాజగోపాలనాయుడుగారు చెప్పారు. ధాన్యానికి సంబంధించినంతవరకు ఇదివరకు సగటున 941 పౌనులు పండుతూవుంటే ఇప్పుడు 1116 పౌనుల వరకు పెరిగింది. ఈ సంవత్సరం అనావృష్టి పరిస్థితులవల్ల కొంతపంట తగ్గినమాట వాస్తవమే. **Standards** పడిపోయినవి. పంటలు సక్రమముగా పండడములేదు అని చెప్పి దానికి దీనికి ముడిపెట్టడం న్యాయముకాదు. అటువంటి పరిస్థితులను ఎదుర్కొన్న విషయం కూడ తమకు తెలుసు. కేంద్రప్రభుత్వము నుంచి ఒక కోటి రూపాయలు కేటాయింపు చేయించుకొని కరువు ఏ ప్రాంతాలలో సంభవించినదో ఆ ప్రాంతాలలో **subsidy** షాపుల ద్వారా అయితేనేమి, ఇతర విధాలనయితేనేమి ఎదుర్కొన్న విషయము సభ్యులందరికి తెలుసు. రెండవ ప్రణాళిక అంతానికి 70.64 లక్షల టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తి చేయాలని ఆశించాము. దానిని సాధించడానికి ప్రయత్నము ' చేయడం జరిగింది. రెండవ ప్రణాళికలోని మొదటి 4 సంవత్సరాలలో 10.84 టన్నులు మాత్రమే పండించగలిగాము. 5 వ సంవత్సరములో కొంత లోపము జరగడంవల్ల మనము అనుకొన్న ప్రకారం సాధించలేకపోయాము. దానిలో ఎన్నో చిక్కులు వచ్చినవి. 6 వ సంవత్సరములో ఎంత సాధించామో చెప్పడానికి నా దగ్గర ఆ భోగట్టాలేదు. **Forecast reports**

చూసి actual గా ఎంత సాధించామో చూసుకోవలసిన అవసరం వుంటుంది అని మనవిచేస్తున్నాను. మిడుతలదండు మన రాష్ట్రానికి రావడమువల్ల కొంత నష్టము సంభవించినది. 3వ ప్రణాళికలో 34 లక్షల టన్నులు ఉత్పత్తిచేయాలని targets పెట్టుకొన్నాము. ఇంకొక 4 లక్షలు హెచ్చుగా సాధించాలని కేంద్ర ప్రభుత్వమువారు చెప్పారు. దానికిగాను మనకు కేటాయించిన 200 కోట్లు కాకుండా ఇంకొక 9 కోట్లు అదనముగా కేటాయింపు చేస్తామని, 28 లక్షల టన్నులకు పెంచుకోవాలని చెప్పారు. మనము ఏదయితే ప్రయత్నము చేస్తున్నామో ఆ target కు reach కాగలుగుతామని మనవి చేస్తున్నాను. అలాగే చెరుకు, ప్రత్తి, నూనె గింజల ఉత్పత్తిలో కూడ మనము ఏర్పాటుచేసుకొన్న target ను సాధించగలుగుతామని మనవి చేస్తున్నాను. రెండవ ప్రణాళిక కేటాయింపులను మూడవ ప్రణాళిక కేటాయింపులతో పోల్చిచూస్తే దాదాపు రెట్టింపు ఏర్పాట్లు మనము చేసుకొన్నామని తెలుస్తుంది. మనము 3వ ప్రణాళికలో కేటాయింపు చేసుకొన్న 15.17 కోట్లలోను 1961–62 సంవత్సరానికి దానిలో ఆరవభాగము ఏర్పాటు చేసుకొన్నాము. దానితో మన కార్యక్రమాలను పూర్తిచేయడానికి ప్రయత్నము జరుగుతోంది. వ్యవసాయానికి సంబంధించినంతవరకు పరిశోధనా కేంద్రాలు, విద్యకు సంబంధించి, విస్తరణ, ఇంజనీరింగు, marketing మొదలైన విభాగాలకు సంబంధించి ఏవయితే కార్యక్రమాలువున్నవో అవన్నీ జరుగుతాయని మనవిచేస్తున్నాను. పరిశోధనా కేంద్రాలలో వచ్చే ఫలితాలను మన రైతాంగానికి అందచేయాలని, దానిద్వారా అధికాహారోత్పత్తి చేయడానికి ఉపయోగపడాలని ప్రయత్నము చేస్తున్నాము. రెండవ ప్రణాళికలో 43 పరిశోధనా కేంద్రాలు వున్నవి. వాటిని upgrade చేయడానికి కొంత provision ఏర్పాటుచేయడం జరిగింది. నూతనముగా కూడ పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేసుకొన్నాము. వరిధాన్యాలకు సంబంధించినంతవరకు దాదాపు 80 మేలు రకాలయిన stains ఇంతవరకు release అయినవి. Soils కు అనుగుణముగా, climatic conditions కు అనుగుణముగా ఏ విధముగా నవీనపద్ధతులలో stains ను evolve చేయాలో ఆ తీరుగా పరిశోధనా కేంద్రాలలో ప్రయత్నము జరుగుతోందని మనవి చేస్తున్నాను.

ఆ కేంద్రాలలో వచ్చిన ఫలితాలను రైతులకు ఏవిధంగా అందజేయాలి? ఆ కేంద్రాలలో వచ్చే ఫలితాలను ఏవిధంగా సమన్వయం చేయాలనే విషయాన్ని ఆలోచించటం జరుగుతున్నది. ఒక పరిశోధనా కేంద్రాన్ని తెనాలి తాలూకాలో ఏర్పాటుచేయటం జరుగుతున్నది. వచ్చే రోగాలను , అరికట్టటానికి పరిశోధనలు

విస్తృతంచేయటానికి సామర్లకోట, రాజేంద్రనగర్, రుద్రూరులలో ప్రయత్నం జరుగుతున్నది. రాజేంద్రనగర్‌లో ఒక పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటుచేయాలనే ఆలోచన వుంది.

కొందరు మిత్రులు కేవలం paddy కల్టివేషన్‌కే, వెట్‌లాండ్ కల్టివేషన్‌కే ప్రాముఖ్యత ఇస్తున్నారు కాని dry lands లో పండే జొన్న, కొర్ర మొదలైన వాటికి హెచ్చు ప్రాముఖ్యత ఇవ్వటంలేదని చెప్పారు. ప్రత్యేకంగా ఏదో ఒక దానికే చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. వరి పంట వేస్తే హెచ్చు పంట వస్తుంది. రానురాను dry lands ను wet lands గా convert చేయాలనే ప్రయత్నం వుంది. అలా convert చేస్తే హెచ్చు ఫలితాన్ని పొందటానికి అవకాశం వుంటుంది, కనుక మాగాణికి సంబంధించి ఒక పరిశోధనా కేంద్రానికి హెచ్చు ప్రాముఖ్యత ఇవ్వటంలో దోషం లేదని మనవిచేస్తున్నాను. మెట్టభూములను neglect చేయాలనే అభిప్రాయం మాకు లేదు. దానికి కూడా పరిశోధన కేంద్రా లున్నాయి. నంద్యాల, విజయనగరం, పెద్దాపురం, ఒంగోలు, కర్నూలు, అనంతపురంలలో ఈ కేంద్రాలు వున్నాయి. వాటిని యింకా తీవ్రతరం చేయాలనే ఉద్దేశం కూడా వుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : మెట్టప్రాంతాలలోని పంటలకు పరిశోధనచేయిస్తామంటున్నారు. ప్రత్తి, మిర్చి మొదలైనవాటిని మాగాణిలో కూడా పండిస్తున్నారు. వాటికి అవసరమైన పరిశోధనా కేంద్రాలను ఏర్పాటుచేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : తుంగభద్ర ప్రాంతంలో ఒక station ను ఏర్పాటుచేస్తే అక్కడి నీటి సరఫరాతో పొగాకు, ప్రత్తి హెచ్చుగా పండించటానికి అవకాశాలు వుంటాయని లేమాన్‌కూడా చెపుతాడు. అక్కడ పరిశోధన చేయించి ఆ పరిశోధనా ఫలితాలను రైతులకు అందచేసేందుకు ప్రయత్నించటానికి అభ్యంతరం లేదని మనవిచేస్తున్నాను. మొక్కజొన్నకు సంబంధించి 1961-62 లో 1,52,000 రూపాయలు కేటాయించటం జరిగింది. దానిలో high seeds ను produce చేయటానికి అంబర్‌పేటలో ఒక కేంద్రం వుంది. అది సక్రమంగా పనిచేస్తున్నది. విదేశీయులు చూచి చాలా సంతోషించారు. దానితో కరీంనగర్ జిల్లాలో హెచ్చుగా పండిస్తున్నారు. చెఱకుకు సంబంధించి సంతవరకు అనకాపల్లి, రుద్రూరులలో పరిశోధనా కేంద్రాలు పనిచేస్తున్నాయి. వాటిని యింకా శ్రద్ధతో పనిచేయంచటానికి ఏర్పాట్లు చేయబడుతున్నాయని మనవిచేస్తున్నాను. చిత్తూరు జిల్లాలో ఒక పరిశోధనా కేంద్రాన్ని నాల్గు సంవత్సరాలనుండి చెబుతున్నారు. మంత్రులు మారినా అది రాలేదు అని రాజగోపాల నాయుడుగారు చెప్పారు. దానిలో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే.

దానికి ప్రభుత్వంకు కొంతవరకు బాధ్యత వుండవచ్చు కాని దానికి ఆ జిల్లా శాసన సభ్యుల బాధ్యతే చాలా వుంది. అసలు స్థలము దొరకటమే కష్టం. ఏదైనా దొరికితే అక్కడ సాయిల్ టెస్టింగ్ మొదలైనవి చూచిన తరువాత అక్కడి శాసనసభ్యులు అక్కడ పెట్టవద్దు, పెడితే రైతులభూములు పోతాయి అని ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావటం జరుగుతున్నది. ముఖ్యంగా ఆ జిల్లాకు సంబంధించిన నాదమునిరెడ్డిగారు, చెంగల్రాయనాయుడుగారు, రాజగోపాల నాయుడుగారు రిప్రజెంటేషన్స్ తీసుకువస్తున్నారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : అలా చేయలేదు. బంగారుపాలెంలో ఇస్తామని చెప్పారు. కాని అక్కడ పెట్టలేదు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : వారు బంగారుపాలెంలో పెడితే బాగుంటుందని సూచించారు. నిపుణులు పరిశీలించిన పిదప, అక్కడి సాయిల్‌ను పరిశోధించినపిదప అక్కడ ఏర్పాటుచేయటం మంచిదని వారు చెబితే నాకు వ్యక్తిగతంగా ఎలాంటి అభ్యంతరమూ లేదు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : షుగర్ కేన్ స్పెషలిస్ట్ పూర్తిగా పరిశీలన చేసి ఏ నిర్ణయం చేసినా మేము ఒప్పుకొంటాము.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : వారేకాదు, నేనూ ఒప్పుకొంటాను. బొబ్బిలి ప్రాంతంలోకూడ ఒక కేంద్రాన్ని ఏర్పాటుచేయాలనే విషయం ఆలోచనలో వుంది. ఈ మధ్యన నిన్నగాక మొన్న బొబ్బిలి రాజాగారు వచ్చారు. ఆ ప్రాంతానికి సంబంధించిన శాసనసభ్యులు వచ్చారు. వారందరనూ పిలచి స్థలంచూపమని కోరగా బొబ్బిలి రాజాగారు ఒక ప్రదేశం చూపారు. అక్కడ పరిశోధనలు జరిపినతరువాత త్వరితగతిని నిర్మాణం చేయటానికి ప్రయత్నాలు జరుగుతాయని మనవిచేస్తున్నాను.

పండ్ల పరిశోధనా కేంద్రం కోడూరులో పనిచేస్తున్నది. అది బాగా పని చేస్తున్నదని కేంద్ర ప్రభుత్వంవారు కూడ గమనించి దాని స్థాయిని పెంచాలనుకొని దక్షిణ భారతదేశంలో ఈ కేంద్రాన్ని కేంద్రస్థాయికి హెచ్చించారు. అక్కడ జరిపిన పరిశోధనలవల్ల కల్గే ఫలితాలను దక్షిణ భారతదేశమంతటకు పంపే అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను. 25 సంవత్సరాల క్రితం ఏర్పాటైన ఈ కేంద్రం ఈ సంవత్సరం రజతోత్సవం జరుపుకోటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదేగాక 1961-62 సంవత్సరంలో ప్రాంతీయ ఫల ఉపకేంద్రాలను ఏర్పాటుచేయాలనే ఆలోచన వుంది. అరటి, మామిడి మొదలైన వాటికికూడ ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. వికారా

బాద్‌లో కొన్ని పరిశోధనలు జరిపాము. తిరుపతిలో ఒక centre ను ప్రారంభించటం జరిగింది. దానికి కావలసిన భూమిని తీసికోవటం, లెవెలింగ్ చేయటం, మొదలైన కార్యక్రమాలు జరుగుతున్నాయని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు కొందరు చెప్పినట్లు మేలురకం పత్తిని పండించేందుకుగాను ఒక పరిశోధనా కేంద్రాన్ని తుంగభద్ర ఏరియాలో ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకోబడుతున్నాయని మనవిచేస్తున్నాను.

నువ్వులకు సంబంధించిన పరిశోధనా కేంద్రాన్ని ఎలమంచిలిలో ఏర్పాటు చేసే కార్యక్రమం జరుగుతున్నది. పొగాకుకు సంబంధించినంతవరకు ఎక్స్‌ప్లొరేటరీ స్టేషన్‌ను, పరిశోధనా కేంద్రాన్ని బూర్గుంపాడులోని దానిని అప్‌గ్రేడ్ చేయాలనే ప్రయత్నం జరుగుతున్నది. రుద్రూరు, కాళహస్తిలలో కొబ్బరి నర్సరీలను ఏర్పాటుచేయాలనే ప్రయత్నం జరుగుతున్నది. అన్నిటికంటే ముఖ్యమైనది ఒక పరిశోధనా పరిషత్తును ఏర్పాటుచేయాలనే ఆలోచన వుంది. అనుభవం గల ఒక ఉద్యోగిని ఏర్పాటుచేస్తే అతడు పూర్తిగా తన కాలాన్ని దానికే వెచ్చించి research కు సంబంధించిన విషయాలను క్షుణ్ణంగా చర్చించటానికి జిల్లాలలోవున్న అనుభవజ్ఞులనుకూడ రప్పించి ఒక నిర్ణయానికి రావచ్చు. అందుకుగాను దానికి అవసరమైన ఒక ఉన్నతమైన ఉద్యోగిని ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుందని మనవిచేస్తున్నాను.

ఇదేగాక, education కి సంబంధించినంతవరకు గౌరవసభ్యులు చాలామంది తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ముఖ్యంగా రామచంద్రారెడ్డిగారు ఒక విషయము చెప్పారు. రెండు Agricultural Colleges మాత్రమే ఉన్నాయి, అవి మనకు సరిపోవడంలేదని వారు చెప్పారు. మనము మూడవ ప్రణాళికను దృష్టిలో పెట్టుకొన్నట్లయితే, మనకు కావలసినంతమంది పట్టభద్రులును provide చేయలేదని, ఇప్పుడు ఉన్నవారు సరిపోవడము లేదని అన్నారు. కాని మరొక Agricultural College రాయలసీమలో ఏర్పాటు చేయవలెనని నిర్ణయం గైకొనబడింది. దానిమీద సక్రమమైన చర్యలు గైకొనబడతాయి. అది ఏ ప్రాంతములో ఏర్పాటు చేయవలెననే దాన్నిగురించి ఒక నిపుణుల సంఘము ఏర్పాటుచేయబడింది. వారు నిర్ణయంచేసిన తరువాత, ఇంకాకూడా కొంత కొరత ఉంటుందన్నమాట వాస్తవమే. దానికొరకు మనము మరల ఆలోచించుకోవచ్చు. తరువాత వారు ఏదో Medical Colleges కే ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తున్నారు. Agricultural Colleges కు ఇవ్వడంలేదని అన్నారు. మనకు ఈ వ్యవసాయరంగములో సిబ్బంది ఎంత అయితే అవసరమో, దానికి తగినట్లు ఏర్పాట్లు చేయబడుతాయని మనవి

చేస్తున్నాను. ఇదిగాక, బాపట్లలో M. Sc. ప్రారంభించబడింది. దానికి తగిన సదుపాయాలు కూడా చేయబడినాయి. There is one more thing. There is a proposal to integrate pre-professinal course with B.Sc. Agriculture Course in Bapatla in 1961-62. దానికొరకు ప్రత్యేకంగా ఒక రెండులక్షలు ఏర్పాటు చేయవలెనని ఆ విధంగా ఒక కార్యక్రమం దొరుకుతున్నదని మనవిచేస్తున్నాను. తరువాత రామచంద్రారెడ్డిగారు ఈవేళ రైతుబిడ్డలకు కావలసిన శిక్షణ ఏమీ ఏర్పాటు చేయడంలేదని వారు చెప్పారు, అది వాస్తవంకాదని నేను మనవిచేస్తున్నాను. దాంట్లో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. కొన్ని summer schools కూడా open చేయవలెనని అయ్యప రెడ్డిగారు అన్నారు. కాని summer schools కంటె, crops ఉన్నప్పుడు వారికి ప్రత్యక్షంగా చూపుతూ demonstrate చేసి చూపెట్టితే, బాగుంటుంది. దానివల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందనే అభిప్రాయంతో ఇదివరకు కూడా కొన్ని schools పనిచేస్తున్నాయి, Oil engines, pump sets, tractors మొదలైనవి ఉపయోగించడం, వీటి విషయంలో training ఇచ్చే నిమిత్తం, వారికి stipends వగైరా ఇచ్చి, రాజేంద్రనగర్‌లో ఒక Training Centre ఏర్పాటు చేసినప్పటికిన్నీ అక్కడ రైతులు తమ పిల్లలను పంపించడం లేదు. తరువాత Agriculture అనేదానిని Optional subject గా High Schools లో introduce చేస్తే బాగుంటుందని చెప్పారు. ఆ ఏర్పాటు ఇదివరకే కొన్నిపాఠశాలలలో ఉన్నదని వారితో మనవి చేస్తున్నాను.

వ్యవసాయం అంటే ఏమిటో నాకు అర్థం కావడంలేదు అన్నారు. వాళ్లు బాగా 24 గంటలు దాంట్లో ఉండి ఆ పనిలో నిమగ్నులై ఉంటేనే అది అర్థం అవుతుంది. దానియొక్క అనుభవం కలుగుతుంది. ఇప్పుడు వారు వకాల్తా practice చేసుకొంటూ దాంట్లోనే నిమగ్నులై యున్నప్పుడు వ్యవసాయం అర్థం కమ్మంటె ఎట్లు అర్థం అవుతుంది. వ్యవసాయ క్షేత్రంలో రాదలచుకొన్నట్లయితే, పూర్తిగా దానికొరకే సమయాన్ని వినియోగించి దాంట్లోనే పాల్గొనవలెనని వారికి సలహా ఇస్తున్నాను. ఇదిగాక, యెమ్మిగనూరులో గత సంవత్సరం మనం ఒక వ్యవసాయక్షేత్రం ఏర్పాటు చేసుకొన్నాము. అక్కడ నీటిపారుదల గురించి, తరువాత ఏ రీతిగా పంటలు పండించవలెను అనే విషయాలలో training ఇవ్వడం జరుగుతున్నది. అందుకొరకు ప్రత్యేకంగా మన రాష్ట్రములో ఈ విధంగా schools లేవనికాదు. ఉన్న schools నే బాగుపరచాలి. వాటిని ఉపయోగం చేసుకోవాలి. ఇంకా హెచ్చుగా కొత్తది వచ్చినట్లయితే, ఎక్కువ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నది. ముఖ్యంగా, ఇప్పుడు మనం

చూస్తున్న విషయమే. చదువుకొన్నవాళ్ళు వ్యవసాయానికి పోయి దాంట్లో ఎక్కువ శ్రద్ధ చూపెట్టే మనస్తత్వంలో లేరు. చదువుకొన్నవాళ్ళు ఏదో 40, 50 రూపాయలు సంపాదించుకొంటే సరిపోతుందిలే అనే భావన కలిగి ఉన్నట్లయితే, వారు వ్యవసాయంలో ఏ రీతిగా నిమగ్నులవుతారు అనే విషయంకూడా చూడాలి. Agriculture లో నేను interest తీసుకుంటాను, బాగా వ్యవసాయం చేసి నా గ్రామాన్ని బాగుచేసుకొంటాను అనేటటువంటి మనస్తత్వం గలిగిన వారికి తప్పకుండా ప్రోత్సాహం ఇవ్వబడుతుందని నేను మనవిచేస్తున్నాను. ఇంతేగాక ఈ వేళ మన రాష్ట్రములో ఒక Rural University ఏర్పాటు చేయవలెననే ఆలోచన ఉన్నదనేది అందరికి తెలిసిన విషయమే. దాదాపు మూడు సంవత్సరముల నుంచి దీనికొరకు ప్రయత్నం జరుగుతున్నది. దీనికితగిన భోగట్టా సేకరించడం జరుగుతున్నది. Research, Education, Extension ఈ మూడింటిని సమన్వయం చేయాలని ఆలోచన జరుగుతున్నది. దానికి ఒక draft legislation కూడా తయారుచేసుకొన్నాము. అది పరిశీలనలో ఉన్నది. దానికొరకు జాప్యం ఎందుకు జరుగుతుందని సభ్యులు కొందరు చెప్పారు. కాని మావద్ద ఏమీ జాప్యం జరగడంలేదు. ప్రత్యేకంగా ఒక Special Officer ను ఇదివరకే ఏర్పాటుచేసి, preliminaries ఏవైతే కావాలన్నారో, అవన్నీ చేయడం జరుగుతున్నది. ఇప్పుడు కేంద్రములో జాప్యం జరుగుతున్నది. కేంద్రానికి దాదాపు 10, 12 సార్లు జాబులు వ్రాయడం జరిగింది. ఒకసారి నేను ప్రత్యేకంగా S. K. పాటిల్‌గారిని కలిసి ఈ విషయం గురించి గట్టిగా చెప్పడం జరిగింది. ఈవిధంగా మా రాష్ట్రం వ్యవసాయరాష్ట్రము, గనుక ఇక్కడ Rural University తప్పక అవసరం, దానిని రాజేంద్రనగరంలో నిర్మాణం చేయడానికి చాలావరకు మేము ఏర్పాట్లు చేసుకొన్నాము. కనుక మాకు అది తప్పకుండా ఇవ్వాలని మనవిచేశాము. వారు రెండునెలల క్రితము వ్రాశారు. భారత దేశములో మనము నాలుగు యూనివర్సిటీలు ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకొన్నాము. వాటిని ఏర్పాటు చేసేటప్పుడు, మీ రాష్ట్రము విషయం కూడా సానుభూతితో పరిశీలన చేస్తాము, దానికొరకు 4 కోట్ల రూపాయలు మేము కేటాయింపు చేశామని వారు ఆవిధంగా వ్రాశారు. ఒక American expert ను,Dr. Cunning ను ఇక్కడికి పంపించారు. వారి కమిటీ ఇక్కడికి వచ్చింది. మొత్తానికి బాపట్లఅయితేనేమి, నెల్లూరు అయితేనేమి, రాజేంద్రనగర్ Institute అయితేనేమి వారు ఆ యా ప్రాంతాలకు వెళ్ళి అదంతా కూడా పరిశీలనచేశారు. వాళ్ళు American pattern ను ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని వారు సూచనలు చేశారు. దానిని మన రాష్ట్రప్రభుత్వంవారు ఇక్కడ పరిశీలనచేసి ఎంతవరకు ఆ pattern ను మనము అనువర్తించగలము,

ఎంతవరకు దానిని మన రాష్ట్రానికి వర్తింపజేయడానికి' అవకాశము ఉన్నది అనే విషయం కూడా బాగా ఆలోచించి, కేంద్రంనుంచి కేటాయింపు రాగానే దానిని క్రమేణ పరిస్థితులకు అనుగుణంగా ప్రవేశపెట్టడానికి అభ్యంతరం లేదు. దానికొరకు 3 కోట్ల 67 లక్షలతో అయిదు సంవత్సరముల ప్రణాళిక ఏర్పాటు చేసుకొన్నాము. దానికి recurring and non-recurring expenditure 2 : 1 ratio లో ఉన్నది. అది కేంద్రం నుంచి రాగానే, దానిని అమలుపెట్టడానికి ప్రయత్నం జరుగుతుందని నేను మీతో మనవిచేస్తున్నాను. తరువాత, వ్యవసాయశాఖకు సంబంధించిన సిబ్బంది వ్యవసాయానికి direct గా సంబంధించిన కార్యక్రమాలలో పాల్గొనక వేరే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని గౌరవసభ్యులు ఒకరు మనవిచేశారు. ఇదివరకే నేను చెప్పాను. వ్యవసాయానికి సంబంధించిన కార్యక్రమాలలో ప్రత్యక్షంగా రైతులతోటి పరస్పర సంబంధం పెట్టుకొని వాళ్ళకు కావలసిన అవసరాలను తీర్చడానికి, వాళ్ళకు నిపుణుల సలహాలు ఇచ్చి, ఆ విధంగా తోడ్పడాలని. కేవలం ఏదో ఎరువుల పంపిణీ చేసినంత మాత్రాన ఈ కార్యక్రమం పూర్తికాదు. ఎరువుల పంపిణీ lay man కూడా చేయడానికి అవకాశంఉన్నది. ఏ విధంగా ఉత్పత్తి పెంచాలి, ప్రకృతిలో వచ్చే అనర్థకాలు ఏ విధంగా ఎదుర్కొనాలి, ఈ విషయాలలో వారికి తగిన సలహాలు ఇచ్చి పూర్తిగా తోడ్పడాలని ఈ Department కు సంబంధించిన ఉద్యోగులకు చెప్పడం జరిగింది. ఆ విధంగా కార్యక్రమం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఈ Agricultural University విషయం ఏ stage లో ఉన్నదండి ? మనకేమైనా ఇది వస్తుందని మంత్రిగారు భావించగలరా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : వివరంగా మనవిచేశామగదా. అది వస్తుందనే ఆశ ఉన్నది. పటేల్‌గారు జాబు వ్రాశారు. నాలుగు యూనివర్సిటీలకొరకు నాలుగుకోట్ల రూపాయలు కేటాయింపు చేశాము. Plan లో అది లేదు. ఆ నాలుగింటిని ఏర్పాటుచేసినప్పుడు, ఈ రాష్ట్రానికి ఎక్కువ ప్రాముఖ్యతను ఇచ్చి, ఆ విధంగా సానుభూతితో దీనిని పరిశీలనచేసి ఏర్పాటుచేస్తానని వారు వ్రాశారని కూడా నేను చెప్పాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : దీంట్లో ఒక ప్రధానమైన సమస్య కన్పిస్తున్నది. Southern Zone కు ఒకటి ఇస్తామని అన్నప్పుడు, అందులో ఆంధ్రకే వస్తుందని ఏమి నమ్మకం ఉన్నది ? రెండవది, Regional Council వారు చెప్పినటువంటిది మేము పత్రికలలో చూచాము. ఆంధ్రప్రదేశ్ సరిగ్గా

నటువంటి కృషి చేయలేదని, Agriculture Department దానికి చాలా వ్యతిరేకంగా ఉన్నదని, Universities అన్ని పట్టు పట్టనట్లు ఉన్నాయని, ఈ మొత్తం కారణాల ఫలితంగా అసలు ఈ proposal drop చేసే పరిస్థితి ఉన్నదని, వీటిఫలితంగా Southern Zone కు వస్తే, మనకు రాకుండా పోయే దానికి అవకాశం ఉన్నదని వింటున్నాము.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అది Southern India లో ఏర్పాటు చేస్తా మంటే, మనము Southern India లో ఉన్నాము. గనుక ఆ విధంగా భావించడానికి వీలులేదు. అంతేకాకుండా southern zone లో మనమే అన్ని రాష్ట్రాలకంటె ముందుగా చర్య తీసుకొన్నాము. మనమే draft legislation తయారు చేసుకొన్నాము. మనమే ఇక్కడ దానికొరకు Special Officer ను appoint చేసినాము. మనదే ముఖ్యంగా వ్యవసాయరాష్ట్రము. ఇవన్నీ కాదని ఇంకొక రాష్ట్రానికి ఏ రీతిగా ఇస్తారో నాకు అర్థం కావడంలేదు. రెండవది, Agriculture Department ఏదో దీనికి వ్యతిరేకమని అన్నారు. అది వాస్తవం కాదు. ఆ కన్నింగ్సు కమిటి వచ్చినప్పుడు, వ్యవసాయ డిపార్టుమెంటుకు సంబంధించిన ఉద్యోగస్థులను, సెక్రటరీ గారిని, డైరెక్టరు గారిని, జాయింట్ డైరెక్టరుగారిని, మొదలగు వారినంతా పిలిచి సమావేశ పరచినాము. కనుక దాంట్లో ఏలాటి అపోహలు పెట్టుకొనవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను. తరువాత వాళ్ళు ఏదైతే patten సూచించారో, అది in toto ఒకేసారి అమలులోకి రావాలని వారు చెప్పకొంటూవచ్చారు. కాని, మీ పరిస్థితులు వేరుగా ఉన్నాయి. మా పరిస్థితులు వేరుగా ఉన్నాయి. మా పరిస్థితులకు అనుగుణముగా దానిని ఏ విధముగా ఏర్పాటుచేయాలో ఆ విధముగా చేస్తాము. దానిని in principle ఒప్పుకొంటున్నాము. దానిని క్రమేణ ప్రవేశపెట్టడానికి మాకేమీ అభ్యంతరం లేదు అని స్పష్టంచేయడం జరిగింది. దాంట్లో భేదాభిప్రాయాలు వచ్చిన సందర్భాలు ఏమీలేవు. ఎందుకంటే, ఏది మనము ఏర్పాటు చేసుకొన్నప్పటికినీ, మన పరిస్థితులదృష్ట్యా ఏర్పాటుచేయాలి. ఇన్ని సంవత్సరములనుంచి దాని కొరకు ప్రాధేయ పడుచున్నామంటే, అది రాకుండా తరిమివేస్తామన్న అభిప్రాయము కాదు. అటువంటి అభిప్రాయము లేదు. ఎవరికిగాని, ఈ డిపార్టు మెంటుకు గాని, ఉద్యోగులకు గాని, దానిని త్వరితగతిగా తీసుకురావలెననే ప్రయత్నం జరుగుతున్నది. తప్పకుండా వస్తుందనేనమ్మకం నాకు పూర్తిగా ఉన్నది. నేను స్వయంగా వెళ్లి పాటిల్ గారితో కలవడమేగాక, ముఖ్యమంత్రిగారుకూడా S. K. పాటిల్ గారికి గట్టిగా జాబు వ్రాశారు. మా రాష్ట్రములో దీనికొరకు 4 సంవత్సరములనుంచి ప్రయత్నం జరుగుచున్నది, మీరు తప్పకుండా అది మాకు ఇవ్వాలని వ్రాశారు,

శ్రీ కె. యల్. నరసింహారావు : అధ్యక్షా, ఇప్పుడు ఈ Rural University విషయంలో, ఇప్పుడు దానికి అవసరమైన Act ఉంటేనే తప్ప, అట్లాంటి యూనివర్సిటీ మన State లో పెట్టడానికి వీలులేదు. దానికి ఒక draft Bill కొన్ని States లో వచ్చేసింది. దానిని adopt చేయడం కూడా జరిగింది. దానిని మన State లో చేసుకొని adopt చేయడానికి ఆలస్యం జరుగుతూఉంది. ఎక్కడ ఆ Act పూర్తిచేసుకొన్నారు, ఎక్కడ దీనికొరకు స్థలం నిర్ణయించబడినది, ఈ విషయాలు చూచి ఆ యూనివర్సిటీ ఇవ్వడం అనేది ఒక ఆచారంగా వస్తున్నది. కనుక ఆ బిల్లును తీసుకొనివచ్చి వెంటనే దానిని Act చేయించడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అన్ని రాష్ట్రాలలో కంటె, ఎక్కువ ప్రయత్నాలు మన రాష్ట్రంలోనే జరిగినాయి. ఇతర రాష్ట్రాలలో ఆ legislation జరగలేదు. ఒక U. P. లోనే ఒక సంవత్సరం క్రితం అటువంటి ఏర్పాటు జరిగింది. మిగతా రాష్ట్రాలలో ఎక్కడా అటువంటి legislation తయారు కాలేదు. అది pass కాలేదు. మనమే దానికొరకు ముందుగా ప్రయత్నము చేసినాము. కనుక మనకే అది వస్తుంది అనే నమ్మకం ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : యూనివర్సిటీస్‌ను, ఈవేళ disaffiliate చేసుకోండి మీ colleges ను అని అడిగితే, మీరు ఏ pattern పెడతారో చెప్పకుండా ఉంటే, మేము ఇది కాస్తా disaffiliate చేసుకొంటే నష్టం వస్తుంది గనుక మేము చేయము అని శ్రీ వెంకటేశ్వర, ఆంధ్ర యూనివర్శిటీలు ఆ విధంగా తీర్మానాలు చేశారని తెలుస్తున్నది. ఉస్మానియా యూనివర్శిటీ విషయం నాకు తెలియదు. కనుక యూనివర్శిటీల వైఖరికూడా దానికి ప్రతిబంధకంగా ఉన్నది. అందువల్ల అక్కడ కాకుండా ఇక్కడనే కొత్త colleges పెట్టేటటువంటి ప్రయత్నము ఈ స్కీములో ఉన్నదా లేకపోతే, ఆ colleges ను దింట్లో తీసుకొని వచ్చి ఊరికే affiliated గా మాత్రమే చేయడానికి ఉద్దేశం ఉన్నదా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఉన్న చిక్కే అక్కడ. ఆ యూనివర్శిటీ ఏర్పాటు చేసుకొంటే, దానికి campus ఎంతవరకు ఉండా అనేది చూడవలసి యుంటుంది. మొత్తం Research Stations 48 ఉన్నాయి. అవన్నీ ఒకేసారి దీంట్లోకి తీసుకురావాలంటే, యూనివర్శిటీస్‌కు autonomous bodies, Syndicate, Senate ఉన్నాయి. కనుక వాళ్ల సలహాలుకూడ తీసుకోవలసి ఉంటుంది. ఇది వాళ్ళ ఒప్పందం లేకుండా ఇక్కడ ఏదో నిర్ణయం తీసుకొన్నంతమాత్రాన

కొనసాగేది కాదు. ఈ విషయంలో కొన్ని కొన్ని జవాబులు ఇచ్చారు. కొన్ని ఇవ్వలేదు. అదికూడా ఆలోచనచేసి దీనిని ఏ విధంగా సాధించాలో, ఆ విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుందని నేను మనవిచేస్తున్నాను. ఇదేగాక, పంట హెచ్చుగా పండించాలంటే, మేలురకపు విత్తనాలు రైతులకు సరఫరా చేయాలి అనేది అన్నిటికంటె ముఖ్యము. దానివిషయం గౌరవసభ్యులు చాలామంది చెప్పారు, ఈ seed farms వగైరా, ఇవి సక్రమంగా పనిచేయడంలేదని, దాంట్లో నష్టంకూడా వస్తూందని. ఇటువంటి విమర్శ అప్పుడప్పుడు వస్తున్న మాట వాస్తవమే. ఆంధ్రప్రాంతమునకు సంబంధించినంతవరకు నష్టంరావడం లేదు. తెలంగాణా ప్రాంతమునకు సంబంధించినంతవరకూ dry lands లో కొంతనష్టం వస్తున్నమాట వాస్తవమే. అది ఆలోచించారు. వచ్చే సంవత్సరం ఆ నష్టంరాకుండా ఏ రీతిగా ప్రయత్నంచేయాలి అనే విషయంలో చర్యలు గైకొనబడుతాయి. దానికి ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని ఏర్పాటుచేయాలని Finance Minister గారికి వ్రాసి పంపించడం జరిగింది. ఆ విధముగా ప్రత్యేకంగా ఒక ఉద్యోగి అవసరం. ఎందుకంటే తెలంగాణాలో ముఖ్యంగా మన Government farms లేవు. చాలావరకు lease lands తీసుకొంటున్నారు. dry lands లో పంటలు పండడంలేదు. కాబట్టి దానినుంచి నష్టం వస్తున్నమాట వాస్తవమే. దానిని ఏ రీతిగా సరిదిద్దాలి. ఏయే జిల్లాల్లో ఏయే పంటలు పండిస్తున్నారు, దానికి ఎన్ని ఎకరాలక్షేత్రాలు మనము ఏర్పాటు చేసుకోవాలి, దాంట్లో ఉత్పత్తిఅయ్యే విధానాలు ఏవైతే ఉన్నాయో అవి అవలంబించి రైతులకు ఏ విధంగా సర్దుబాటు చేయగలుగుతాము అనే విషయాలుగురించి లెక్కలు తీసుకోవడం జరిగింది. దానిని అనుసరించి, Forest Department నుంచిగాని, లేక ఇతరులనుంచిగాని తగినంత భూమిని acquire చేసి పెద్ద పెద్ద farms ఏర్పాటు చేస్తేనే ఈ నష్టము లేకుండా పోతుంది. ఆ విధముగా ప్రయత్నము జరుగుతున్నది. ఆ విధముగా ఏర్పాటుచేసి ఈ ఖర్చులు ఆ తీరుగా తగ్గింపుచేసి నష్టము రాకుండా చేయాలనే సంకల్పము ఆ తీరుగా ఉన్నది. కాని ఏదో నష్టం వస్తుంది గనుక మొత్తం abolish చేయాలని ఎవరో ఒకరు, సభ్యులు చెప్పారు. విత్తనాలు సరఫరా చేయడం అనేది ఏదైతే పునాదిగా ఉన్నదో, ఆ విత్తనాలే అక్కరలేదు. నష్టం వస్తుందని చెప్పడం న్యాయంకాదు. నష్టంవచ్చింది అంటే, ఈ సంవత్సరం ఒక సంవత్సరమే కాదు. గత సంవత్సరం కూడా వచ్చింది. కనుక దానిని ఈ తీరుగా re-organise చేసి నష్టంరాకుండా ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఒక్కొక్క జిల్లాలో, ఎకరాల ప్రకారంగా ఏ ఏ పంట ఏ తీరుగా ఏర్పాటు చేయాలో ఆ విధంగా చేయడం జరుగుతుంది. తరువాత. seed multiplication ఏదైతే ఉండెనో దాంట్లోకూడా కొన్ని

లోపాలు అక్కడక్కడ కన్పడుతున్నాయి. రైతు తన స్వంత భూమిలో పండించిన తరువాత దానిని మిగతా రైతులందరికీ అందించడానికి ఏద్దైతే scheme పెట్టినామో, దాంట్లో అక్కడక్కడ కొన్ని చిక్కులు వచ్చినాయి. దాంట్లోకూడా కొన్ని కల్తీలు కలవడం, దానివల్ల కొన్ని complaints రావడం జరిగింది. అయితే, ఇప్పుడు మొత్తం ఈ seed farms ఏర్పాటు జరిగిన తరువాత, direct గా మనం పండించిన విత్తనాలను రైతులకు అందించి నట్లయితే, ఈ complaints ఉండవు అనే విధంగా ఆలోచన జరుగుతున్నదని మీతో నేను మనవిచేస్తున్నాను. మొత్తం 8,115 ఎకరాల సేకరించాలని ఏర్పాటు ఉన్నది. మనకు ఇదివరకు 2,526 ఎకరాల క్షేత్రం ఉన్నది. మిగతా భూమి సేకరించడానికి ప్రయత్నం జరుగుతున్నది. దానికొరకు 91 లక్షల రూపాయలు కేటాయింపు చేసుకొన్నాము. అప్పుడు ఈ seed farms స్వయం పోషకంగా ఉండడానికి అవకాశం ఉన్నది. అది మూడవ ప్రణాళికలో సాధించ బడుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, ఈ seed farms కన్నా, రైతులకే ఎక్కువ ప్రోత్సాహం కలుగజేసి ఆ విధంగా వీటిని ఎక్కువ చేయడానికి అవకాశం ఉంటుందేమో ఏమైనా ఆలోచిస్తారా ? ఇప్పుడు ఈ seed multiplication అనేది సక్రమంగా జరగడంలేదు. అనేక complaints వస్తు న్నాయి. మీరుకూడా అది అంగీకరిస్తున్నారు. ఆర్థిక పరిస్థితులను గురించి నేను మాట్లాడడంలేదు, కాని కొంత నష్టంకూడా వస్తున్నది. కనుక ఇన్ని లక్షల రూపాయలు దీనికొరకు ఖర్చుపెట్టేదానికన్నా, తక్కువ ఖర్చుతో కొంత subsidy రైతులకు ఇచ్చి, వారిని ప్రోత్సాహపరచి, ఆ staff supervision ద్వారా ఎక్కువ seeds ను develop చేయడానికి అవకాశం ఉంటుంది. దాన్ని గురించి ఏమైనా ఆలోచన చేస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : అది ఆలోచిస్తున్నాము, దానిలోను కొన్ని చిక్కులు వచ్చినాయి. ఇదివరకే చెప్పానుకదా, multiply చేసే stage లోనే చిక్కులు వచ్చినాయి. అందుకొరకే ఇక్కడ వేరే ప్రత్యేకంగా godowns పెట్టి, దాంట్లో కల్తీలు జరగకుండా pure seeds తయారు చేయడానికి care తీసుకొంటేనే అప్పుడప్పుడు కొంత complaints వచ్చినాయి. అటువంటప్పుడు subsidy ఇచ్చి పూర్తిగా రైతులమీద వదలివేస్తే, ఏ తీరుగా వస్తుందో నాకు నమ్మకం లేదు. కాని ఈ seed farms ఏర్పాట్లు చేసుకొని, వీటిలోని లోపాలు సవరించుకొన్నట్లయితే తప్పకుండా మనకు మంచి ఫలితాలు వస్తాయి. ఆ విధ ముగా రైతులకు మేలురకమైన విత్తనాలు అందించడానికి అవకాశం ఉన్నదని

నేను మనవిచేస్తున్నాను. తరువాత ఒక గౌరవసభ్యులు, బహుశః అచ్యుతరెడ్డి గారు అనుకొంటాను, గిడ్డంగుల విషయం చెప్పారు. ఈ గిడ్డంగులు సిమెంటుతో కట్టినందువలన, ఆ విత్తనాలు అందులో పోయడంవలన అవి ఉష్ణంతోటి, శీతలం తోటి చెడిపోవడం జరుగుతుంది అనే అనుమానం వారు వెలిబుచ్చారు కాని, దానిని ఏ తీరుగా store చేయాలి అనే విషయం ప్రభుత్వానికి ఏమి చెప్పలేదు. కాని, ఏదో వాటిని తీసుకుపోయి ఆ గోడలలో పోస్తారని కాదు. బస్తాలలో సక్రమంగా పెట్టి, ఆ గోడలకు తగలకుండా చుట్టూ కొంతస్థలం విడిచి, క్రింద గడ్డి వేసి ఆ విధంగా జాగ్రత్తపరచుటకు చర్యలు తీసుకొంటే, అవి చెడిపోవ డానికి అవకాశం ఎక్కడకూడా కన్పించడం లేదు. ఆ విధంగా జాగ్రత్తగా చర్యలు తీసుకోవలసిందని department వారికి ఇదివరకే instructions ఇవ్వబడినాయి.

ఎరువుల పంపిణీగురించి చాలమంది చెప్పారు. మనకు 1960-61 లో ఒకలక్షా, 55 వేల 800 అమోనియమ్ సల్ఫేటు, 26 వేల టన్నుల యూరియా, 85 వేల టన్నుల అమోనియమ్ సల్ఫేట్ నైట్రేట్ కావాలి అని కేంద్రప్రభు త్వానికి వ్రాసి పంపించాము. అందులో మనకు 45 పర్సెంట్ మాత్రమే కేటా యించారు. ఇంతవరకు 35 పర్సెంట్ మాత్రమే వచ్చింది. దానికిఉన్న ఇబ్బంది మనవిచేశాను. ఈసంవత్సరం అటువంటిఇబ్బంది ఉండదని కేంద్రప్రభుత్వం హామీ ఇచ్చింది. పంచాయితీ సమితులద్వారా ఎరువులు పంపిణీచేయాలన్న నిర్ణయంపై కొన్ని కంప్లయింట్స్ వచ్చినవి. ఎరువులకొరత ఉన్నప్పుడు కొద్దో, గొప్పో కంప్లయింట్స్ వస్తూనే ఉంటాయి. ఆకొరత తీర్చటానికి మనదేశంలో ఎరువుల ఫ్యాక్టరీలను అధికంగా ఏర్పాటుచేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. రెండవ ప్రణాళిక కాలంలోనే హెచ్చుగా ఆఫ్యాక్టరీలు ఏర్పాటు చేయటానికి ప్రాధాన్యత ఇచ్చివుంటే, యీకొరత ఉండేదికాదు. పచ్చిఎరువులకు, కంపోస్టు ఎరువులకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రప్రభుత్వం చెబుతున్నది. పచ్చి ఎరువులకన్నా, రసాయనిక ఎరువులే రైతాంగంలో ప్రాబల్యములోకి వచ్చినవి. పచ్చిఎరువులు కంపోస్టు ఎరువులు ఇంకా హెచ్చుగా అమలులోకి రాలేదు. మూడవ ప్రణాళికలో రెండు ఫ్యాక్టరీలు మన రాష్ట్రములోనే వస్తున్నవి. అప్పుడు యీ ఎరువులకొరత ఉండదు. అప్పుడు ప్రయివేట్ ఏజంట్స్‌ను ఏర్పాటుచేసుకొని, కమీషన్ఇచ్చే ఏర్పాటుకూడ చేసుకోవలసిన పరిస్థితి వస్తుందేమోనని అనుమానం నాకు ఉన్నది. ఇతర రాష్ట్రాలలోకూడ కొన్ని ఎరువుల ఫ్యాక్టరీలు రాబోతున్నవి. మూడవ ప్రణాళికలో 23 లక్షల 73 వేల 560 టన్నుల అమోనియంసల్ఫేటు మనరాష్ట్రానికి కావాలనిచెప్పాము.

61-62 వ సంవత్సరంలో 3 లక్షల 23 వేల 500 టన్నులు అమోనియంసల్ఫేటు మన రాష్ట్రానికి అవసరంఉన్నదని కేంద్రప్రభుత్వానికి వ్రాశాము. అందులో 80 పర్సెంటు మనకు వస్తుందని పాటిల్‌గారు హామీఇచ్చారు. సూపర్ ఫాస్ఫేట్ మనరాష్ట్రంలో బెల్లంపల్లి, తాడేపల్లి, కొవ్వూరులో ఉత్పత్తి అవుతున్నది. అమోనియం సల్ఫేట్‌మీద చూపుతున్నంత ప్రీతి రైతులు సూపర్ ఫాస్ఫేట్‌మీద చూపటంలేదు. అదికూడ ఎక్కువ వినియోగంలోకి త్వరలోనే తీసుకువచ్చే అవకాశం ఉన్నది. గ్రీన్ మెన్యూర్స్ ఏతీరుగా విస్తృతంచేసి అమలు జరపాలనే విషయం పరిశోధన జరుగుతున్నది. ఫారెస్టు డిపార్టుమెంటుద్వారా అది చౌకగా సప్లయి చేయబడటానికి ప్రయత్నం జరుగుతున్నది. పేకేజ్ స్కీమును పశ్చిమ గోదావరిజిల్లాలో ఏర్పాటు చేసుకొన్నాము. అది చాలా ముఖ్యమైనస్కీము, మొత్తము భారతదేశములో ఏడురాష్ట్రాలలో ఫోర్డుఫౌండేషన్‌వారి సలహాసహకారాలలో ఏర్పాటు చేయటానికి కేంద్రప్రభుత్వమువారు నిర్ణయించారు. దానికి అవసరమైన అన్ని హంగులు పశ్చిమగోదావరిజిల్లాలో ఉన్నవి. అనే ఉద్దేశంతో అక్కడ ఏర్పాటు చేసుకొన్నాము. అక్కడి రైతులకు అన్నిసౌకర్యాలు కలిగించినట్లయితే, యీ ఐదుసంవత్సరాలస్కీము ఫలితాలు సక్రమంగా వస్తాయనే నమ్మకం నాకుఉన్నది. మనరాష్ట్రానికి ఫోర్డుఫౌండేషన్‌కు సంబంధించినవారు కొంతమందివచ్చి మనంచేసిన ప్రిలిమనరీ ఏర్పాట్లుచూసి సంతృప్తిచెందారు. మనం ఆస్కీముకు సంబంధించి ఉన్నతఉద్యోగులను ఏర్పాటు చేసుకొన్నాము. ఇతర రాష్ట్రాల్లోకంటె మనరాష్ట్రంలో యీ కార్యక్రమం సక్రమంగా వ్రాసి పంపించారు. ఈ పేకేజ్‌స్కీము—మొదటిసంవత్సరం 20 పర్సెంట్—ఆజిల్లాకు సంబంధించినంతవరకు చెఱకు, అరటి, వరిధాన్యం, మెరపపంట—యీనాలుగు పంటలకు సంబంధించి ఒక విస్తృత కార్యక్రమము సాంద్ర వ్యవసాయపద్ధతి ప్రకారం చేయాలి. రైతులకు కావలసినఅప్పులు, ఎరువులు, పరికరాలు, సకాలంలో సక్రమంగాఇస్తే ఎంతవరకు పంట పండిస్తారో చూసి, దానిఫలితం సంతృప్తికరంగా ఉంటే, ప్రతిజిల్లాలో ఒక పేకేజ్ స్కీము విస్తరింపజేయటానికి వీలుఉన్నది, ప్రతిజిల్లాలో ఒక పేకేజ్ స్కీము మనం ఏర్పాటుచేసుకొన్నాము. ప్రతిజిల్లాలోను 500 ఎకరాల నీటివనరులుఉన్న గ్రామాన్ని తీసుకున్నాము. శ్రీకాకుళంజిల్లాలో నందిగామ అనే గ్రామాన్ని తీసుకొన్నాము. నేను అక్కడకు ప్రత్యేకంగావెళ్ళి చూసివచ్చాను. అక్కడ 15 బస్తాలు పండించేరైతు యీ సంవత్సరం 28, 30 బస్తాలు పండిస్తున్నాడు. వారికి సకాలంలో ఎరువులు, అప్పులు, పరికరాలు వగైరాలు సప్లయి చేయటం జరుగుతున్నది. అక్కడ వచ్చిన ఫలితాలు ఆశాజనకంగా ఉన్నవి. అయితే మొత్తంరాష్ట్రంలో ఉన్న రైతులందరికీ ఒక్కుమ్మడిగా అప్పులు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు

సకాలంలో సప్లయి చేయమంటే—అది మన చేతులలో ఉన్న కార్యక్రమం కాదు. అది మనకు అసాధ్యమైన విషయము. కేంద్రప్రభుత్వము అందుకు మనకు సహాయం చేయవలసి ఉంటుంది. రేపు ఎరువుల ఫ్యాక్టరీలు, ఐరన్ అండ్ స్టీల్ ఫ్యాక్టరీలు విరివిగా ఏర్పాటు అయినప్పుడు, మనకు ఇనుము, ఎరువుల కొరత ఉండదు. అప్పుడు ఆహారకొరత మన దేశంలో ఉండదు. ఇతర దేశాల నుండి ఆహారపదార్థాలను దిగుమతి చేసుకోవలసిన దౌర్భాగ్యము అప్పుడు మనకిక ఉండదని మనవిచేస్తున్నాను. మనం రెండవప్రణాళికలో ఆరులక్షల టన్నుల ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతిచేస్తూ ఉన్నాము. మూడవప్రణాళికలో యీ కార్యక్రమాలన్నీ సక్రమంగా కొనసాగితే, దక్షిణ మండలాలకే గాక, బొంబాయి మొదలైన రాష్ట్రాలలోని ఆహారకొరత తీర్చడానికి మనం ధాన్యం పంపే ప్రయత్నం జరుగుతుందని మనవిచేస్తున్నాను. అధికార వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి ఏర్పాటుచేసుకొన్న జిల్లాపరిషత్‌లు, పంచాయితీ సమితులద్వారా అనేక కార్యక్రమాలు అమలు జరుపుకొంటున్నాము. ఎరువుల పంపిణీ పంచాయితీ సమితులద్వారా జరిపించాలని అనుకొన్నాము. అయితే చాలాచోట్లనుండి కంప్లయింట్స్ చేయబడినవి. ఆ కంప్లయింట్స్‌ను పరిశీలించటానికి ఒక సబ్-కమిటీని వేసినట్లు ప్రణాళికాశాఖా మంత్రిగారు సెలవిచ్చారు. రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్, డైరెక్టర్ ఆఫ్ ఎగ్రికల్చర్ సలహాలు తీసుకొని, ఎం. టి. రాజుగారు సమర్పించిన రిపోర్టును దృష్టిలో పెట్టుకొని యీ ఎరువుల పంపిణీవిషయంలో వచ్చిన కంప్లెయింట్స్ గురించి నిర్ణయం తీసుకోవటం జరుగుతుంది. అక్కడి కలెక్టర్స్‌నుండి కూడ రిపోర్ట్స్ తెప్పించి, ఆ లోపాలు నివారణ చేయటానికి ప్రయత్నం జరుగుతుంది అని మనవిచెస్తున్నాను.

తెగుళ్ళు వగైరా అరికట్టడానికి రాష్ట్రప్రభుత్వం తగిన ప్రయత్నం చేస్తూనే ఉన్నది. వేరుశెనగ మొదలైన పంటలకు తగిలే చీడను అరికట్టడానికి కూడ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఈ సంవత్సరం మిడతల దండ్లు వచ్చినప్పుడు మనుష్యుల దండ్లుకూడ ఆ తీరుగానే తయారై యీ శాఖవారేగాక మిగతావారందరుకూడ శ్రద్ధతీసుకుని వాటిని తరిమివేయడానికి ప్రయత్నం చేయడం జరిగింది. Aerial spraying వగైరా చేయాలనే ప్రయత్నంకూడ జరిగింది. మన దేశంలో ఒకటి, రెండు విమానాలే ఉన్నాయి. అవి సకాలంలో రాలేకపోయినాయి. వాటికొరకు ప్రయత్నంచేశాము. మన రాష్ట్రంలో మనుష్యులు తరిమివేస్తేనే బైటికి వెళ్ళిపోయినాయి. హెచ్చుగా నష్టం కలుగలేదు అని మనవిచేస్తున్నాను. ఈమధ్యనే వారం రోజులు కర్నూలు జిల్లాలో Aerial

spraying company వారు అక్కడికి రావడం జరిగింది. Aerial spraying చేశారు. Director of Agriculture అక్కడికి వెళ్ళివచ్చారు. దానినుంచి ఫలితాలు సక్రమంగానే ఉన్నాయని వారు report కూడ యిచ్చారు. చీడలకు విమానాలు దాదాపు 6 feet, 3 feet పైన పైనపైననే తీసుకువెళ్ళి spraying వగైరా చేయడం జరిగింది. దాని నుంచి సక్రమమైన ఫలితాలు వచ్చినాయి. మధ్య చెట్లు వగైరా అడ్డం వచ్చినప్పుడు pilots అనుభవజ్ఞులు ఆ తీరుగా చేశారని చెపితే నాకు ఆశ్చర్యం కలిగింది. అంత క్రింది నుంచి ఏ తీరుగా చేయ గలరనే అనుమానంకూడ నాకు యిదివరకు ఉండేది. కాని రిపోర్టులో మనకు అది ఉపయోగంగా ఉన్నది. ఎకరం 1కి 7 రూపాయలే ఖర్చు అవుతుందని చెప్పడం జరిగింది. వచ్చే సంవత్సరం దానిని విస్తృతంచేసి ఇతర జిల్లాలలో కూడ aerial sprayirg వగైరా చేయడానికి ఏర్పాటు జరుగుతుంది. దానికి ఖర్చుకూడ హెచ్చుగా లేదు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి : Aerial survey గురించి మంత్రిగారు చెబుతున్నారు. అది జిల్లా పరిషత్ ఆధ్వర్యాన జరిగింది. Agricultural Director గారు కూడ వచ్చారు. దాని effcets బాగుండవచ్చునన్నారు. మొన్న జరిగిన ప్రదర్శనదృష్ట్యా కొన్ని planes మన ప్రభుత్వంకొని అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఆలోచన చేస్తుందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఆలోచన చేయడానికి ఏమి అభ్యంతరం లేదు. డబ్బు సమస్య ఉన్నది.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి : డబ్బువిషయం Director గారికి చెప్పాం. విమానం 75,000 రూపాయలు అవుతుంది. జిల్లా పరిషత్ కొనడానికి అభ్యం రంలేదు. కాని pilots కు కావలసిన recurring expenditure ప్రభుత్వం యిస్తే మేము కొనడానికి తయారుగా ఉన్నామని director గారికి చెప్పాం. దానిని ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : తప్పకుండా సానుభూతితో ఆలోచిస్తాము. జిల్లా పరిషత్‌వారు ఈ కార్యక్రమం చేస్తున్నందుకు ధన్యవాదాలు. హైదరాబాద్ పట్టణంలో అనాబిషాయ్ grapes పండిస్తారు. మేలురకమైన మంచి రుచిగల తియ్యని grapes పండిస్తారనే ప్రతీతి ఉన్నది. విదేశాలనుండి ఎవరు వచ్చినా యిక్కడనుంచి పంపించాము. ఐసెన్‌హోవర్ వచ్చినప్పుడు, కృశ్చేవ్ వచ్చినప్పుడు, రష్యా అగ్రికల్చర్ మినిష్టర్ వచ్చినప్పుడు యిక్కడ నుంచి పంపించడం జరిగింది. చాల రుచిగల ఫలం యిక్కడ ఉన్నది. దీనిని

యింకా విస్తృతం చేయాలని వారు సలహా యిచ్చారు. బైట నుంచి ఏ dignataries వచ్చినా మనకు పండిట్ జీ వ్రాస్తూనే ఉన్నారు. మనం యిక్కడ నుంచి పంపిస్తూనే ఉన్నాము. ముఖ్యంగా మన రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంలో డాక్టర్ రామకోటేశ్వరరావుగారు శ్రద్ధతీసుకొని ఒక garden పెట్టారు. దానినుంచి మంచి ఫలితాలు తేలుతున్నాయి. హైదరాబాద్ లోనే గాక రాయలసీమ ప్రాంతంలోకూడ యివి చాలవరకు విస్తృతం అవుతున్నాయి. ఈ మధ్య ప్రధానమంత్రి వచ్చినప్పుడు దీనిని బ్లాక్సుకూడ విస్తృతం చేయండి చాల చక్కగా ఉన్నాయని వారు సలహాయిచ్చారు. జిల్లాపరిషత్ అధ్యక్షులు ఈ సభలో చాలమంది ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలోని soil దీనికి ఉపయోగపడుతుంది కనుక ఈ కార్యక్రమమందు వారు శ్రద్ధతీసుకుని తోడ్పడాలని మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారావు : ఊరికే వేసినాముగాని దానికి సరైన వాళ్ళు department లో లేరు. దానికై పిల్లవాళ్ళను పంపించి special training యిచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : వ్రాసి పంపించండి. వాళ్ళకు తప్పకుండా training యిస్తాము. ఇక్కడ నుంచి పంపించి జిల్లాలలోనే ఏర్పాటు చేయ మంటే ఆ తీరుగా చేయిస్తాము.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి : ద్రాక్షకు సంబంధించి popularise చేయ డానికి ఫలానా officer ను మాకు ప్రత్యేకంగా ఇవ్వండి అని కర్నూలుజిల్లా పరిషత్ నుండి వ్రాసాము. కాని ఇంతవరకు రాలేదు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఫలానా ఆఫీసర్ అంటే కష్టం. ఏదో ఒక officer ను అనుభవము కలిగిన వాళ్ళను పంపించడానికి అభ్యంతరం లేదు. Bulldozers, తదితర పరికరాలు, tractors చాల కొరత ఉన్నదని దానిలో కొన్ని కుంటుపడి ఉన్నాయని చెప్పారు. కుంటుపడి ఉన్నమాట నిజమే. మూడు సంవత్సరాల కృషి ఫలితంగా ఈ సంవత్సరం మనకు కొంత foreign exchange దొరికింది. 30 బుల్ డోజర్లు, 3 graders తెప్పించడానికి ప్రయత్నం జరుగుతున్నది. అవి బహుశః 10, 15 రోజులలో వస్తాయని ఆశిస్తున్నాను. Spare parts కూడ కొంతవరకు వచ్చినాయి. ఇంకా కొంతవరకు రావలసి ఉన్నది. Parts వచ్చిన తరువాత కుంటుపడిపోయిన 30 మిషన్లను బాగు చేయించి క్రొత్తవి, పాతవికలిపి ఏ make కు ఆ make విడిగా తీసి జిల్లా అవస రాలను తీర్చడానికి ప్రతి జిల్లా కేంద్రంలోను కొన్ని ఏర్పాట్లు చేయడం జరుగు

తుంది. Oil Engines, Pump sets మొదలైన వాటికి అప్పులు వగైరా మన ఆర్థిక స్థోమతునుబట్టి ఏర్పాటు చేసుకున్నాము. పండ్లతోటలు ఎక్కువగా పెంచ డము కొరకుకూడ అప్పులు వగైరా యివ్వడం జరుగుతున్నది. ఇవన్నీ కేటా యింపుల ప్రకారముగానే జరుగుతున్నవి అని మనవి చేస్తున్నాను. అన్నిటి కంటె ముఖ్యమైనది భూసార సంరక్షణ. భూమిలో ఉండే సారమును సంర క్షించుకోడానికి ప్రత్యేకముగా శ్రద్ధ తీసుకోవలసిన అవసరము ఉన్నది. contour bunding వగైరా చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆ కార్య క్రమాన్ని 61-62 సంవత్సరంలో దాదాపు 37,500 ఎకరాలలో విస్తృతము చేయాలి. వర్షం వచ్చినప్పుడు గాని, గాలికి గాని, పశువులు హెచ్చుగా మేసి నందువల్లగాని soil పైదైతే erode అవుతున్నదో దానిని అరికట్టడానికి కట్టలు వగైరా కట్టుకున్నట్లయితే రైతులు హెచ్చుగా పంటలు పండించడానికి అవకాశం ఉన్నది. దీనికొరకు రాయచోటి, శ్రీకాకుళం, నెల్లూరు ప్రాంతా లలో కొన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనికొరకు కొంత డబ్బుకూడ కేటా యించుకున్నాం అని మనవిచేస్తున్నాను. ఇంతవరకు 15 గొట్టపు బావులకొరకు ప్రయత్నం చేస్తే అందులో 11 succesful అయినాయి. అది ముఖ్యంగా తేమ భూములలో జరగడానికి అవకాశము ఉన్నది. East Godavari, West Godavari, Krishna జిల్లాలలో అవి సక్రమంగా పనిచేస్తున్నాయని మనవి చేస్తున్నాను. ఇంక రెండింటికి electric pump sets fix చేయవలసిన అవసరం ఉన్నది. దానికి ఆయకట్టు వగైరా ఏర్పాటు చేస్తే అవి production లోకి వస్తాయని మనవిచేస్తున్నాను. 60-61 సంవత్సరంలో కరువు వచ్చినందున New Well Subsidy Scheme అమలులో పెట్టాము. కేంద్ర ఉపమంత్రిగారు మన రాష్ట్రంలో పర్యటనచేసినందువల్ల వారు ప్రత్యేకంగా శ్రద్ధతీసుకొని కేటాయిం పులు చేశారు. దానితో చాలవరకు బావులు త్రవ్వించడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. మార్కెటింగ్ విషయం క్లుప్తంగా మనవిచేస్తున్నాను. Regulated markets ఏర్పాటు చేయాలని ప్రయత్నం జరుగుతున్నది. ఇదివరకే తెలంగాణా ప్రాంతంలో regulated markets ఉన్నాయి. ఆంధ్రప్రాంతంలోకూడ ఈమధ్యనే ఏర్పాటుచేయడం జరిగింది. రెండు acts సమన్వయం చేసి ఒకటే సక్రమమైన పద్ధతిని ఏర్పాటుచేయాలని ఉన్నది. రైతు కష్టపడి పండించిన తరువాత అతని కష్టానికి తగిన ఫలితం దొరకకుండా ఉన్నట్లయితే హెచ్చుపంట పండించడానికి అవకాశం ఉండదు. ఋణాలలో ఉండిపోతాడు. సక్రమమైన ధర రావడానికి regulated markets తప్పకుండా అవసరం. దానికొరకు ప్రత్యేకంగా కేటా యింపులు చేసి Market Committee లకు అప్పుయిచ్చి, ఆ విధంగా ధరలను స్థిరీకరణ చేయడానికి ప్రయత్నం జరుగుతోంది అని మనవిచేస్తున్నాను.

మన రాష్ట్రంలో కాఫీ ప్లాన్ టేషన్ తీసుకురావలయుననే ప్రపోజల్ ఒకటి కేంద్ర ప్రభుత్వమునకు పంపించాము. అది దాదాపు 30 వేల ఎకరాలు, పదికోట్ల రూపాయిలతో ఆ స్కీము రూపొందించబడింది. అది ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో నున్నదని మనవిజేస్తున్నాను.

టొబాకో గ్రోవర్స్‌కు యీ సంవత్సరం అప్పులు యిప్పించవలయునని బొంబాయి వెళ్ళి అక్కడ రిజర్వు బ్యాంకు గవర్నరుగారితోను, డెప్యూటీ గవర్నరుగారితోను చర్చలు జరపడమైనది. అవి ఏ విధముగా యివ్వాలి; రికవరీస్ ఏ విధంగా ఏ పద్ధతిపై జరగాలి ; ఇందుకు సిబ్బందిని నియమించాలా ? అనే విషయాలు ఆ చర్చలలో వచ్చాయి. బహుశా ఆ కమిటీకూడ ఒక వారం రోజులలో యిక్కడికి వస్తుంది. ముఖ్యముగా ఒంగోల్ తాలూకాలో ఎకరానికి రెండువందల రూపాయిలు యిచ్చినట్లయితే పొగాకు పండించే రైతులకు కొంతవరకు సహకారిగా వుంటుందని, అతను పంట ఎక్కువగా పండించడానికి అవకాశముంటుందని భావించబడుతున్నది. ఆవిధంగా మంచిరకమైన పొగాకు కూడా పండించడానికి అవకాశముంటుంది ఫారెన్ ఎక్స్ఛేంజ్‌కు కూడా యీ పంట దోహదకారిగా ఉంటుంది గనుక యీ విషయము తీవ్రముగా ఆలోచించ బడుతున్నది. ఆ కమిటీ జిల్లా అంతా పర్యటించిన తరువాత, కో-ఆపరేటివ్ డిపార్టుమెంటుతో చర్చించి నిర్ణయాలు గైకొన్న తరువాత యీ సంవత్సరము ఒంగోలు తాలూకాలో అక్కడ విస్తీర్ణం ఎక్కువగా ఉంది కాబట్టి—యివ్వడానికి ఆలోచింపబడుతున్నది

ఇంకా గౌరవసభ్యులు చెప్పిన విషయాలనేకమున్నాయి. సూచనలున్నాయి. వాటన్నింటిని విడివిడిగా జవాబులు చెప్పడానికి చాలాకాలము పడుతుంద. వ్యవధిలేదని అధ్యక్షులు అంటున్నారు. నిర్మాణాత్మకమైన సూచనలు చేసిన సభ్యులకు ప్రత్యేకంగా సమాధానాలు వ్రాసి పంపిస్తానని, మనవి చేస్తున్నాను. విలువైన సూచనలు చేసిన గౌరవసభ్యులకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ వ్యవసాయ డిమాండును గౌరవసభ్యులు కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకొని, ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

For introducing co-operative farming.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

For not finding out medicines to eradicate some kind of 'Peleruchettu' in the uplands of Chittoor and other districts.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

For not developing blast resistance varieties in paddy.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

For not starting sugar-cane research station at Chittoor district.

The motions were negatived.

Temporary Chairman: The question is:

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

For not providing a power boring set at each Block in famine affected areas so as to enable the peasants to deepen their irrigation wells.

The motion was negatived.

Temporary Chairman: The question is:

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

To criticise the failure of the Govt. for not keeping most of the tractors and the bulldozers in the State in order.

The motion was negatived.

Temporary Chairman: The question is:

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

రాష్ట్రములో ఎరువులు తగినంత సప్లయి లేకపోవటము, కేంద్రము మనకు ఇస్తానన్న కోటా సక్రమంగా రాబట్టలేక పోయినందుకు, సప్లయి అయినంతవరకు కూడా సక్రమంగా పంపకము జరుగనందుకుగాను.

The motion was negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

రాష్ట్రములో పేద రైతాంగమునకు, వివిధ పద్దుల క్రింద ఇచ్చు అప్పు సౌకర్యములు సక్రమంగా అందనందుకు.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

బావులకిచ్చు సబ్సిడీలు కేవలం ధనికులకే లభించుటకు గాను పక్షపాతముగా కృషి జరుగుచున్నందుకు, ఇందువలన పేద రైతులకు న్యాయము జరుగనందుకు.

Thé motions were negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agiculture by Rs. 100

రాష్ట్రంలో ప్రభుత్వము అవసరమైన ఎరువులను సప్లయి చేయలేకపోయినందుకు, సప్లయిచేసిన మేరకు పంపకం సరిగా లేనందుకు, జాప్యమైనందుకు,

The motion was negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

గ్రామాలలోని వ్యవసాయదారులకు ఎరువులు సప్లయి చేయుటలో ప్రభుత్వ ఉద్యోగుల పక్షపాతవైఖరి అవలంబించి డబ్బున్నవారికే ఎక్కువ బస్తాలు ఖరీదుకుగాని లేక తక్కావి అప్పుగాని యిచ్చి వారు అట్టి బస్తాలను చీకటి బజారులో అమ్ముతున్నా నిరోధించనందుకు.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

సూర్యాపేటలో అమోనియం బస్తాల దొంగవ్యాపారం చేయుటకు తీసుకెళ్ళే లారీలను పట్టుకొని వ్యవసాయ శాఖాధికారికి చూపించినా దానిపై ఏలాంటిచర్య తీసుకోనందున.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

మూసీప్రాజెక్టు ఏరియాలోని రైతులకు 1950 లో నీరు అందిస్తామని చెప్పిన మేరకైనా అందించని కారణాన నదులు ఎండిపోయి పంటలు పండక బాధపడుచున్న రైతులకు అప్పులు యిచ్చుటలో వ్యవసాయశాఖ జాప్యము చేస్తున్నందున.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

మూసీప్రాజెక్టు ప్రాంతములో మెట్ట భూములను తరి భూములుగా మార్చుటకు ఎత్తువల్లాలను చదును చేయుటకు ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు చౌక రేట్లతో బీదరైతులకు అందనందున రైతులు యిబ్బందిపడుచున్నారు కాబట్టి.

The motions were negatived

Temporary Chairman : The question is:

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

To impress upon the Govt. to start the Rural University atonce.

The motion was negatived.

Temporary Chairman : The question is:

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

నల్లగొండజిల్లాలో వ్యవసాయకోత్పత్తి సగానికి సగం పడిపోయి తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడుతున్నప్పటికీ ఇంకను కరువు నివారణ కార్యక్రమం ప్రభుత్వం పెద్దఎత్తున ప్రారంభించనందుకు—

The motion was negatived.

Temporary Chairman : The question is:

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

మన రాష్ట్రములో ప్రయివేటు పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన యే చర్యను తీసుకోనందుకు.

The motion was negatived

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

సూర్యాపేటలో వ్యవసాయ స్కూలు తెరచుటకై ప్రజలనుండి దొరికిన వ్యవసాయమును సద్వినియోగపరచ లేకుండా పోయినందులకు చర్చించుటకుగాను.

The motion was negatived.

Temporary Chairman: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 3,79,48,900 under Demand No. XX—Agriculture."

The motion was adopted and the grant made.

Temporary Chairman: The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 44,38,000 under Demand No. XLI — Capital Outlay on Schemes of Agricultural Improvement and Research".

The motion was adopted and the grant made.

DEMAND No. XXVI—Welfare of Scheduled Tribes, Castes Etc.—Rs. 2,71,39,800

The Minister for Social Welfare (Srimathi Masuma Begum) : "Sir, on the recommendation of the Governor, I beg to move:

That the Government be granted a sum not exceeding Rs. 2,71,39,800 under Demand No. XXVI-Welfare of Scheduled Tribes, Castes etc."

Temporary Chairman: Motion moved.

శ్రీ కె. యల్. నరసింహారావు (ఇల్లందు-జనరల్): మంత్రిగారు తమ డిమాండును మధ్యాహ్నం మూవ్ చేస్తారని కొంతమంది వెళ్లిపొయ్యారు; కనుక కట్ మోషన్సు మధ్యాహ్నం యివ్వడానికి అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

టెంపొరరీ చైర్మన్ : అలాగే. తిరిగి ఇవాళ మధ్యాహ్నం 3.00 గంటలకు మనం సమావేశమవుదాము.

(The House then adjourned at 1.30 p. m. to meet at 3.00 p.m.).

(The House reassembled at Three of the Clock)

(The Deputy Speaker in the Chair)

BUSINESS OF THE HOUSE

The Deputy Speaker : I have to announce to the House the following programme of sittings as decided by the Business Advisory Committee.

"14-3-61	Morning	Agriculture Minister will reply.
	3 to 7 p.m.	Social Welfare Department.
15-3-61	Morning upto 2.00 p.m.	Social Welfare Minister will reply.
16-3-61	Morning upto 1.30 p.m.	Labour Minister will reply.

(17th, 18th and 19th March, 1961 Holidays)

20-3-61	Morning	Medical Minister's reply.
	4 to 7.30 p.m.	Fisheries, Animal Husbandry & Forests Minister will reply.
21-3-61	Morning upto 1 p.m. & Evening 4 to 7 p.m.	Industries.
22-3-61	Morning	Minister's reply.
23-3-61	As originally proposed	Afternoon—Govt. Bills.
24-3-61	As originally proposed	Afternoon—Govt. Bills (if any)
25-3-61	As originally proposed and Evening 'Distribution of Banjar Lands'.	
27-3-61 28-3-61 29-3-61	As originally proposed.	

NOTE: There will be no question hour on 22-3-61.

The discussion and voting on the Supplementary estimates was decided to be held on 24-3-1961.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1961-62 VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No. XXVI—Welfare of Scheduled Tribes Castes etc. — Rs. 2,71,39,800

The Deputy Speaker : Now, cut motions will be moved.

DEMAND No. XXVI—Welfare of Scheduled Tribes, Castes Etc.—Rs. 271,39,800

Sri P. Rajagopal Naidu : Madam, I beg to move :

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To criticise the Government for not granting enough of sums for the housing of the Harijans, backward communities, tribes etc.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(For not giving technical education to the poor harijans, tribesmen and backward communities so as to enable them to seek self employment and maintain themselves by their earnings without depending upon the Government afterwards.)

The Deputy Speaker : Motions moved.

Sri G. Yellamanda Reddy : Madam, I beg to move :

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(రాష్ట్రములో హరిజన గిరిజన వెనుకబడిన తరగతుల ప్రజలకు కావలసిన ఇండ్ల వసతులు, మంచినీటి సౌకర్యమును కల్గించుటలో ఆలస్యము చేయుచున్నందులకు.)

The Deputy Speaker : Motion moved.

Sri S. Vemayya : Madam, I beg to move :

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా సార్తుయోపూరు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా కోవూరు గ్రామ మజరాకొత్తూరు హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా కొత్త వంగలూరు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పెదపుత్తేరు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా వంటి గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా యిండ్లంపూరు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా మానెగుంటపాడు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పాడపల్లి గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పెదపుత్తేరు మజరా ఉప్పలపాడు హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా• పోతురెడ్డిపాలెము గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes, etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పోతురెడ్డిపాలెం హరిజనులకు మంచినీళ్ళబావి త్రవ్వించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా వెంకనపురము గ్రామ హరిజనులకు మంచినీళ్ళ బావి త్రవ్వించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,17,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా బుచ్చిరెడ్డిపాలెం హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూగు తాలూకా బసవాయపాలెం హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా ఊటుకూరు గ్రామ హరిజను గిరి జనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యం జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పురిణి గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా వెంగారెడ్డిపాలెము గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా మర్రిపాడు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా, నెల్లూరు తాలూకా సర్వేపల్లి గ్రామ హరిజనులకు మంచినీళ్ళబావి త్రవ్వించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా, నెల్లూరు తాలూకా నిడుముపల్లి గ్రామ హరిజనులకు మంచినీళ్ళబావి త్రవ్వించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా, నెల్లూరు తాలూకా విలుకానిపల్లి హరిజనులకు యిండ్ల స్థలము మంజూరు చేయమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc,, by Rs. 100

(నెల్లూరుజిల్లా, నెల్లూరు తాలూకా గుడుముపల్లి హరిజనులకు యిండ్ల స్థలము మంజూరు చేయమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా నెల్లూరు తాలూకా పల్లిపాడు హరిజనులకు యిండ్లు స్థలములు మంజూరు చేయమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా వేగూరు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(హరిజనులకు ఉద్యోగము లిచ్చుటలోను, ప్రమోషనులను యిచ్చుటలోను అన్నిరకముల వుద్యోగములలో వారికి రావలసిన ప్రాతినిధ్యమును అమలు పరచుటలో విఫలమౌతున్న ప్రభుత్వ విధానమును చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(ఈ సంవత్సరము బడ్జెట్టులో హరిజనులకు స్మశానములకు, దార్లకు యేమాత్రమూ సొమ్ము కేటాయించని ప్రభుత్వ విధానమును చర్చించుటకు,)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా నెల్లూరు తాలూకా మనుబోలు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిచ్చుటలో తీరని జాప్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(హరిజనులకు యిండ్లస్థలములు యిచ్చుటలోను మంచినీళ్ల బావులు త్రవ్వించుటలోను స్కాలర్ షిప్పులు, బోర్డింగు గ్రాంట్లు, మంజూరు చేయుట లోను జాప్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(ఈ సంవత్సరము స్కాలర్ షిప్పులకుగాను 20 లక్షలు సొమ్ము తక్షణము కేటాయించమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(అంటరానితనమును పోగొట్టుటలో ప్రభుత్వము విఫలమగుచున్నందుకు వారి ఆర్థిక వసతులు పెంపొందించుటలో తోడుపడే కార్యములు చేపట్టనందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా అల్లూరు గ్రామ హరిజనులకు యిండ్ల వసతి ఏర్పాట్లు చేయమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా నెల్లూరు తాలూకా పేడూరుగ్రామ హరిజనులకు యిండ్ల స్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(సాంఘిక సంక్షేమ శాఖలోని పాఠశాలలో మధ్యాహ్నము భోజనము పెట్టుచున్నవారికి బిల్లులు ప్యాస్ చేసి యిచ్చుటలో సంవత్సరములుగా జాప్యం జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(కార్మికులకు నష్టపరిహారములు చెల్లించుటలో తీరని జాప్యము జరుగుతుంటే ప్రభుత్వము నిర్దిష్టమైన విధానమును చేపట్టనందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా తోటపల్లి గూడూరుమజరా, ఇస్కపాలెం సర్వే నెం. 4811 హరిజనులకు ఇండ్లస్థలములకై యిప్పించుటకుగాను.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా బండగుంట అరుంధతీయులకు ఇండ్ల స్థలము యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందున.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా నెల్లూరు తాలూకా పెదచెరుకూరు గ్రామ అరుంధతీయులకు ఇండ్లస్థలము యిప్పించుటలో జాప్యము జరుగుతున్నందుకు)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా దామరమడుగు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటకు జాప్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(For the failure of the Government to provide funds for the provision of burial grounds and pathways etc.,)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(రాష్ట్రములోని షెడ్యూల్డుజాతులు షెడ్యూల్డు తరగతుల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు మంజూరు చేయుటకు తగినంత సొమ్ము కేటాయించమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా కుదితిపాలెం హరిజనులకు యిండ్ల స్థలములు యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పడమటిపాలెం హరిజనులకు, గిరి జనులకు వెనుకబడిన జాతులైన పల్లెవారికి యిండ్లస్థలము యిప్పించుటలో జాప్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా వెంగారెడ్డిపాలెం హరిజనులకు యిండ్లస్థలములు యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా నెల్లూరు తాలూకా లేటూరు గ్రామ హరిజనులకు యిండ్ల స్థలము యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా సిద్దిపూరు హరిజనులకు యిండ్లస్థలము యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందులకు.)

The Deputy Speaker : Motions moved.

Sri J. T. Fernandez : Madam, I beg to move.

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To draw the attention of the Government on the need for extending the facilities to Indian Christians to bring them on par with the scheduled castes in respect of all concessions).

The Deputy Speaker : Motion moved.

Sri S. Vemayya : Madam, I beg to move :

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(రాష్ట్రంలో సాంఘిక సంక్షేమానికి తక్కువ మొత్తాన్ని కేటాయించినందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(Education Department letter No. 954-J. 1/60-2 dated 21-3-1960 ప్రకారం గుంటూరుజిల్లా రేపల్లెతాలూకా సింగుపాలెం గ్రామ హరిజనులకు యింతవరకు యిండ్లస్థలాలు మంజూరు చేయనందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(గుంటూరుజిల్లా చినకాకాని గ్రామ హరిజనులకు గత 4, 5 సం. లలో యిండ్లస్థలాలు మంజూరుకొరకై దరఖాస్తులు పంపుకుంటున్నప్పటికి యింత వరకు మంజూరు చేయనందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(గుంటూరుజిల్లా సంతగుడిపాడు గ్రామ హరిజనులు గత 4, 5 సం. లుగా యిండ్లస్థలాలు మంజూరుకొరకై దరఖాస్తులు పంపుకుంటున్నప్పటికి యింతవరకు మంజూరు చేయనందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(రెవిన్యూ డిపార్టుమెంటువారి మెమోరాండం నెం. 68907-ఎ-56-1 ది. 20-7-56 దాఖలా గుంటూరుజిల్లా గోరంట్ల హరిజనులకు యింతవరకు భూమిని మంజూరు చేయనందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(Social Welfare and Labour Department letter No. 587193/57-5, dated 31—1—1958 ననుసరించి గుంటూరు జిల్లా నర్సారావుపేట తాలూకా కాణిదెనశివారు గంగపాలెం హరిజనులకు యింతవరకు యిండ్లస్థలాలు మంజూరు కానందులకు.)

The Deputy Speaker : Motions moved.

Sri Md. Tahseel: Madam, I beg to move:

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(ఖమ్మంజిల్లా వెంకటాపురం తాలూకాలోని ప్రగపల్లి గ్రామంలోని మంచినీటిబావిని రిపేరు చేస్తామని యింతవరకు చేయక అచ్చటి గిరిజనులకు మంచినీళ్ళుఅయినా యివ్వలేని ప్రభుత్వ విధానమును చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(ఖమ్మంజిల్లా వెంకటాపురం తాలూకా పెదగొల్లగూడెం గ్రామస్థులు శ్రమదానంద్వారా మంచినీటిబావికి గొయ్యి త్రవ్వకొనుచుండగా డబ్బులేదు అనే కారణముతో బ్లాకు అధికారులు బావి త్రవ్వకం ఆపుచేసి వారికి మంచి నీళ్ళకు యిబ్బంది పెట్టుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(ఖమ్మంజిల్లా భద్రాచలం తాలూకా చొప్పిల్లిపాడు గ్రామస్థులు మంచినీటి బావినిమిత్తం రెండుసంవత్సరముల క్రితం బావి త్రవ్వకొని దానికి రాతికట్టబడి గురించి ప్రభుత్వానికి ఎన్ని అర్జీలు పెట్టుకున్న వారిమొర ఆలకించని ప్రభుత్వ విధానమునకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(ఖమ్మంజిల్లా భద్రాచలం తాలూకా కుమ్మూర్రు గ్రామ గిరిజనులకు మంచినీటికొరత తీర్చేందుకు ఆ గ్రామములో మంచినీటిబావి త్రవ్వించనందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(ఖమ్మంజిల్లా భద్రాచలం వెంకటాపురం తాలూకాలోని గిరిజనుల వ్యవసాయాభివృద్ధికి చిన్నచిన్న చెరువులు నిర్మించకపోతున్నందులకు)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(ఖమ్మంజిల్లా భద్రాచలం తాలూకా గిరిదేవిపేట శివారు, పందువారి గూడెంవద్ద, బోదినికుంటలకు రేసి కట్టచెరువుకు రెండుగండ్లు పసనూవాటికి రిపేరు చేయకుండా 150 ఎకరాల భూమిని సేద్యంలోకి రానీయక గిరిజనుల వ్యవసాయమును కుంటుపరుస్తున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(భద్రాచలం తాలూకా తోటపల్లి వాగుకు కొత్తూరు అను అచ్యుతాపురం వద్ద రిజర్వాయరు 15 గిరిజనుల గ్రామాలకు వుపయోగపడేట్లు కట్టక గిరిజనులకు అన్యాయం చేస్తున్నందుకు.)

The Deputy Speaker : Motions moved.

Sri S. Vemayya : Madam, I beg to move:

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా గూడూరుతాలూకా పూరిటిపాలెం గ్రామ హరిజనులు 50 కుటుంబాలవారు యిండ్లస్థలం కొరకు అర్జీలు పెట్టుకొని చాలకాలమైనా యింతవరకు ప్రభుత్వం యిండ్లస్థలాలు గ్రాంటు చేయనందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(హరిజన యిండ్లస్థలాలు కావలసివచ్చిన అర్జీలను వెల్ ఫేర్ డిపార్టుమెంటు పరిశీలన చేయుటలో జరుగుచున్న ఆలస్యాన్ని అరికట్టనందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(హరిజనులకు యిండ్లస్థలాలు మంజూరు చేయుటలో హెల్తు డిపార్టుమెంటువారు జరుపుతున్న అనవసర అత్యధిక ఆలస్యాన్ని అరికట్టుటకు ప్రభుత్వం యెట్టిచర్యలు తీసుకోనందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(హరిజనుల యిండ్లస్థలాలకొరకు అక్విజిషన్ కార్యక్రమాన్ని రెవిన్యూ డిపార్టుమెంటువారు సత్వరంగా చేయునట్లు ప్రభుత్వం శ్రద్ధ తీసుకోనందులకు.)

The Deputy Speaker : Motions moved.

Sri S. V. K. Prasad : Madam, I beg to move:

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to carryout the programme of Multipurpose project, Narasumpet, Warangal District.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of Government in taking necessary steps for cooperative marketing for the products of tribal people in Mulgu taluk, Warangal District.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of Government to take steps for restoring or creating irrigation sources and thus rehabilitating the tribal population.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of Government to expedite roads in Agency areas of Telangana especially Warangal District.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of Government in implementing the scheme Eturnagaram, Burgampad Road in the Warangal, Khammam agency areas.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, castes etc., by Rs. 100

(To discuss the failure of Government in enforcing the Tribal Regulation in Telengana Agency area.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of Government to provide elementary medical facilities to Tribal people.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of Government allotting necessary land to Tribal people in Warangal district by drawing the forest lines wherever necessary.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the delay caused in sanctioning the Ramanujapuram Mixed Colony, Mulug taluk, Warangal district.)

The Deputy Speaker: Motions moved.

శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ (చెన్నూరు): అధ్యక్షా, సోషల్ వెల్ఫేరు డిమాండును ప్రతిపాదిస్తూ ఒక నోట్‌ను మన ముందు పెట్టారు. దానిలో అనేక భాగా లున్నాయి. మొదటిది షెడ్యూల్డు ట్రైబ్సు, షెడ్యూల్డు కాస్ట్స్, విముక్త జాతులు జనరల్ సోషల్ వెల్ఫేర్ వీటికి సంబంధించిన డిమాండు గురించి డబ్బు కోరుతూ పెట్టారు. దానితోపాటు వారు యిచ్చిన నోట్‌లో ప్రభుత్వం గత సంవత్సరం, అంతేకాకుండా దాదాపు యీ రెండు పంచవర్ష ప్రణాళికలలోకూడా తమ సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు ద్వారా సాధిస్తున్న కార్యక్రమాల ఫలితాలను గురించి కూడా కొంత చెప్పారు. వాటినిబట్టి షెడ్యూల్డ్ ట్రైబ్సు, కాస్ట్స్ ప్రధానంగా హరిజనుల జీవిత విధానంలో మార్పు తీసుకురావడంలో కొంత కుంటుపడ్డదని ముందుప్రణాళికలో సవరించడానికి ప్రయత్నం చేస్తున్నాం అని చెప్పడం జరిగింది. కాని వాస్తవ పరిస్థితి చూస్తే రెండు ప్లానులు అయిపోయి, మూడవ ప్రణాళిక ప్రారంభించనున్న ఈ దశలో వారు చెప్పిన విషయాలు యదార్థానికి చాలా దూరంగా ఉన్నాయని చెప్పడానికి విచారిస్తున్నాను. ఎందుకంటే ఇది అపోజిషన్‌వారు చెబుతున్నదే కాదు. సెంట్రల్ గవర్నమెంటువారు హరిజనులు అంటే వ్యవసాయ కూలీలకు చెందిన హరిజనులకు సంబంధించి ఒక రిపోర్టు యీ మధ్యనే ప్రచురించారు, 1956 వరకు ఉన్న పరిస్థితి. తరువాత రెండవ పంచవర్షప్రణాళికలో వచ్చిన ప్రధానమైన మార్పు సర్వే జరుగుతోందట. దానినిబట్టి తెలుసుకోవచ్చు. ఆ రిపోర్టులో తెలిసిన విషయాలు చూస్తే సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు ద్వారా జరుగుతున్న వివిధ ప్రణాళికలవల్ల వస్తున్న మార్పు ప్రజలపైన ప్రధానంగా లేదనే చెప్పవలసి వస్తోంది. దానినిగురించి జనరల్ డిబేటులో కొంత మంది చెప్పారు. ఈ సందర్భంలో కొన్ని విషయాలు మళ్ళీ చెప్పాలనుకుంటున్నాను. రిపోర్టులో ఇచ్చిన ఫిగర్సునుబట్టి ఏవరేజి ఇన్‌కం 1950 లో 440 రూ. లుంటే, 1956 లో 437 రూపాయలకు పడిపోయింది. Per capita income 1950 లో 104 రూపాయ లుంటే, 1956 లో 99.4 రూపాయలకు పడిపోయింది. అదే విధముగా మగ కూలీలు నిరుద్యోగులుగా ఉండే దినాలు 1950-51 లో 90 దినా లుంటే, 1956-57 లో 128 వరకు పెరిగింది. ఏవరేజి డెయిలీ వేజ్

1950 లో 109 నయాపైసలుంటే, 1956 లో 98 నయాపైసలకు పడిపోయింది. Average household debt 47 రూపాయలనుంచి 88 రూపాయలకు పెరిగింది. అట్లానే చాల సంఖ్యలు ఇచ్చారనుకోండి. వీటన్నిటినిబట్టి మన హిందూపత్రిక లాంటి పత్రికకూడా తమ సంపాదకీయంలో యిలా వ్రాశారు.

"The total picture presented by the Survey is highly depressing. What has been done in the first and second plans seems to have made hardly any difference to the bulk of agricultural labourers who continue to eke out precarious livelihood from cultivation or from other casual labour if and when it is available."

అని హిందూపత్రిక సంపాదకీయంలో యీ రిపోర్టు పైన వ్రాసింది. ఇది వ్యవసాయ కూలీలకు సంబంధించిన సర్వేనుంచివచ్చిన రిపోర్టు. గిరిజన కొండ జాతులప్రజలు మనరాష్ట్రంలో 11 లక్షలపైన ఉన్నారు. వారికి సంబంధించిన ప్లాన్సు అమలుగురించి అఖిలభారత స్కేలుపైన సర్వే జరిగినట్లు చూడలేదు. షెడ్యూల్డు క్యాస్టుస కమీషనుయొక్క రిపోర్ట్సువారు చేస్తున్న ప్రకటనచూస్తే, యీమధ్య దేభర్ కమీషన్ మనరాష్ట్రం వచ్చింది, టూర్ చేసినది. వారిచ్చిన రిపోర్టు సారాంశం యేమంటే యీరెండు ప్లాన్సుయొక్క ప్రభావము కొండ జాతులపైన లేదని అందుకు విరుద్ధముగా అక్కడఉండే చాలమంది కొండ జాతులు తమభూములను పోగొట్టుకున్నారనీ, లోపల లోపల అడవులలోకి తరిమి వేయబడ్డారనీ అక్కడ రోడ్లులేక, వైద్యసౌకర్యాలు లేకుండా యిది వరకుకంటె నికృష్ట పరిస్థితిలో జీవితం గడుపుతున్నారనీ తమ రిపోర్టులో చెప్పారు. అందుకని మొత్తంమీద రెండుప్లానుల పరిస్థితి అంచనా వేసుకోవలసిన అవసరం గట్టిగాఉంది. మన రాష్ట్రప్రభుత్వం మనరాష్ట్రంలో రెండు ప్లానుల ఫలితం యేమిటి, హరిజనులు, వ్యవసాయకూలీలు, కొండజాతులు పేద ప్రజలమీద వాటిప్రభావం యేమని అంచనా వేసుకోవాలి. నిన్న ప్లానింగు మినిష్టరుగారు చెప్పారు. మేము లోకల్ అడ్మినిస్ట్రేషన్పైన పంచాయతీల గురించి Evaluation Team వేస్తున్నామన్నారు. అదేవిధముగా పేద ప్రజలకు సంబంధించిన చాలకోట్లు డబ్బు ఖర్చుపెడుతున్నాం. దానిఫలితం యేమి అనేటటువంటి విషయం స్పష్టంగా తేల్చవలసిన అవసరముంటుందని మనవి చేస్తున్నాను. ఇటువంటిపరిస్థితులు ఉండడానికి ప్రధానకారణం ఉంది. ప్రభుత్వ ప్లాన్సులోనే ప్రధానలోపం కనిపిస్తోంది. ఇదివరకే ప్రతిసంవత్సరం యీ సమస్యను సభ్యులు ప్రభుత్వదృష్టికి తీసుకువస్తూనే ఉన్నారు. హరిజనులకుగాని

కొండజాతి ప్రజలకుకాని వారి ఆర్థికసమస్యను పరిష్కారంచేయడంలో ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోవడంలేదు. వారికి భూములను యివ్వడం అనేది ప్రధాన సమస్య. మనరాష్ట్రంలోనే 40 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములున్నాయని చెప్పారు. అదేవిధముగా యితర భూములుకూడా కొన్ని ఉన్నాయి. భూములు పంచడంలో ప్రభుత్వం గట్టిచర్య తీసుకొని యిదివరకు ఖబ్జా ఉన్నవారికి పట్టాలు చేయడం, పంచకుండా ఉన్నభూమిని పంచడం అనే సమస్యపైన ఆంధ్ర రాష్ట్రంలో మన ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వం హైదరాబాదు రాష్ట్రంలో అసంతృప్తి ప్రారంభమైనది. అక్కడ కాంగ్రెసుప్రభుత్వం ఉంది, ఇక్కడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇన్ని సంవత్సరాలైనది, ఈ సమస్య యింతవరకు పరిష్కారం కాలేదు. ఇప్పటికికూడా సమస్య అదేవిధముగా ఉంది అనేటటు వంటిది యీ సందర్భములో ప్రభుత్వదృష్టికి తీసుకురావలసిన అవసరముంది. ఈ సమస్య పరిష్కారం కొంతవరకు, కనీసం వారికి దున్నుకోవడంకోసం దానిద్వారా జీవితావసరం గింజలు పండించుకోడానికి అవసరమైన భూమిని ఉన్నదానిని పంచడానికి ప్రభుత్వం పూనుకోనంతకాలం ఆర్థికపరిస్థితి బాగుపడ దని నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను. రాజకీయబాధితులసమస్యవస్తే ప్రభుత్వము సత్వర emergency measures తీసుకుని రాజకీయదృష్టితో స్వపక్షీయులను కొంతమందిని బలపర్చుకోవాలనే ఉద్దేశ్యంతో emergency పద్ధతులలో భూములను కొన్నిపంచారు. అటువంటి emergency ఈసందర్భంలో ఎందుకు తీసుకోకూడదు. ప్రభుత్వం చేయలేకనా? ఒకటి రెండు సంవత్సరాలైతే అర్థం చేసుకోవచ్చు. తెలంగాణాలో 56 నుంచి చూస్తున్నాం అని కళా వెంకట రావుగారు ఆ సంవత్సరం Assignment year పెట్టి చేస్తామన్నారు. ఈ సంవత్సరం రంగారెడ్డిగారు చేస్తాం అన్నారు. Census రావడంవల్ల సాధ్యంకాదంటున్నారు. ప్రభుత్వ విధానంలోనే దానిని గట్టిగా అమలు జరుపాలనేకోరిక లేక పోవడంతప్ప వేరేకారణం లేదని అనుకోడానికి ఆస్కారం ఉంది. అదే విధముగా కొండజాతి ప్రజల పరిస్థితి ఉంది. వారి ఆర్థిక పరిస్థితి ఏమిటి? ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టులు షెడ్యూల్డు కాస్టుస షెడ్యూల్డు ట్రైబ్సుకోసం మల్టీపర్పస్ ప్రాజెక్టులు స్థాపించారన్నారు. తెలంగాణాలో రెండు ప్రాజెక్టులున్నాయి. ఆదిలాబాదు జిల్లాలో ఒకటి ఉంది. దానినిగురించి నాకు వ్యక్తిగతంగా చాలా తెలుసును. ఆంధ్రప్రాంతములో చాల ప్రాజెక్టులున్నాయి. మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. దానిలో ప్రధానమైన బలహీనత, నరసంపేట బ్లాకు వారు యిచ్చిన భోగట్టానుబట్టి చూస్తే 27 లక్షల రూపాయలు డబ్బు కేటాయించి అదికూడా సరిగా ఖర్చుచేయబడలేదు. కొండజాతిప్రజల పరిస్థితి సరిగా అభివృద్ధి చేయలేకపోతున్నాం. దానికి కారణం యేమిటి? వారి

సమస్య ప్రధానంగా భూమిసమస్య, నీటి పారుదల సమస్య. అక్కడ నీటిపారుదల వసతులు సరిగా లేవు. దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం తీసుకోలేకపోతున్నది. చెరువులను కొండలను బాగుచేయాలి. ఫారెస్టు డిపార్టుమెంటునుంచి భూములను తీయాలి.

Forest lines క్రొత్తగా draw చేయాలి. దానికి forest department ఒప్పుకోవడంలేదు. ప్రభుత్వము తగిన శ్రద్ధ తీసుకోవడంలేదు. అక్కడున్న కుష్కి, మెట్టభూములపైన కాస్తుచేసినా, పంటలు పండవుకనుక ఎండాకాలము వచ్చేటప్పటికి అక్కడున్న కొండజాతి ప్రజలు దుంపలు తిని బ్రతకవలసివస్తోందని Multipurpose Project వారిచ్చిన రిపోర్టులోనే వుంది. కొండజాతివారికి సంబంధించి ఆదిలాబాద్ మల్టీపర్పస్ ప్రాజక్టువారు అమలుజరిపిన వివరాలు, నర్సంపేట ప్రాజక్టువారు అమలుజరిపిన వివరాలు నా దగ్గర వున్నవి. చెరువులు బాగుచేయడం కోసం ప్రభుత్వము ఇచ్చిన డబ్బులో సగం కూడ ఖర్చుకాలేదంటే ఆశ్చర్యముగా వుంటుంది. Irrigation and reclamation అనే పద్దు క్రింద ఆదిలాబాద్‌లో వుండే ప్రాజక్టుకు 4 లక్షలు కేటాయిస్తే, దాదాపు 2 లక్షలు మిగిలిపోయింది. అదేవిధముగా నర్సంపేట ప్రాజక్టుకు 4 లక్షలు కేటాయిస్తే 2 లక్షలపైన మిగిలిపోయింది. అక్కడ తీసుకొన్న చెరువులు కాని, కుంటలు గాని complete చేయలేదు. P. W. D. వారు తీసుకొనడంలేదు. Contractors దొరకడంలేదు అని చెపుతున్నారు. ఆంధ్రప్రాంతములో వున్న కొండజాతి ప్రజలకు, ఇక్కడున్న కొండజాతి ప్రజలకు కొంత భేదం వుంది. అక్కడ చాలమంది గుట్టలపైన, చాల ఎత్తయిన ప్రదేశాలలో వున్నారు. ఇక్కడ సమతలమైన భూమిపైన వుంటున్నారు. ఇక్కడ నీటివనరులు చాల వున్నవి. అరణ్యాలలో వున్న కుంటల యొక్క గండ్లు పూడ్చడము ప్రధాన సమస్య. ఆ ప్రాజెక్టు ప్రాంతాలలో కూలీలు దొరకరు కనుక machines అయినా ఇవ్వమని వారు కోరారు. Contractors ఆ ప్రాంతాలకు వచ్చి, take up చేయడానికి ప్రభుత్వము శ్రద్ధతీసుకోవడంలేదు. అక్కడ చెరువులు బాగుచేయాలంటే ఆ భూములను Forest Department నుంచి తీయాలి. కొండజాతిప్రజలు అంతా ఒకచోట చేరడంచేత కాలనీలు ఏర్పడతాయి. ఇదివరకే అనేకవేల ఎకరాలలో పోడుకల్టివేషన్ వుంది. ఆ భూమినిఅంతా ఈ కొండజాతివారు వదిలేసి వస్తారు. దాన్నిఅంతా forest లో కలుపుకోవచ్చు. Forest పెంపుదలకు అభ్యంతరం రాదు. ప్రభుత్వము తగినచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. Multipurpose schemes ప్రారంభించి 5 సంవత్సరాలయింది. ఇంకొక సంవత్సరం extension కూడ ఇచ్చారు. హరిజనులకు బంజరు భూములను పంచడంలేదు.

రెండుప్లాన్లు అమలుజరిగినా ఇంతవరకు అభివృద్ధిజరగలేదు. ఇక మినిమమ్ వేజెస్ సమస్యవుంది. కమిటీలపైన కమిటీలు వేస్తున్నారు. ఆ కమిటీలిచ్చిన రిపోర్టులను అమలుజరిపే విధానము ఆలోచించడంలేదు. హరిజనులకు ఇళ్ళస్థలాల సమస్య వుంది. ప్రతి సంవత్సరం అసెంబ్లీలో వింటూనేవున్నాము. మనము కేటాయించిన డబ్బు అయినా ఖర్చుకాక lapse అవుతోందని వింటూనే ఉన్నాము. బడ్జెటు సందర్భములో ప్రతీవారు చెబుతున్నారు. కాని మార్పు రాలేదు. Land Acquisition Act అడ్డము వస్తోందని, సవరించడానికి ప్రయత్నం చేస్తున్నామని అంటున్నారు. కాని ఇంతవరకు జరగలేదు. సెంట్రల్ గవర్నమెంటువారు చేయడం లేదు. తెలంగాణాలో ఈ సమస్య ఒక చిక్కు సమస్యగా తయారైనది. ఆంధ్ర ఏరియాలో Social Welfare Officers కు Land Acquisition Rights ఇవ్వబడినవి. తెలంగాణాలో రెవెన్యూ డిపార్టుమెంటు వారే చేయాలి. ఈ పద్ధతులలో క్రిందవున్న అధికారులపైన పైవర్గాల ప్రాబల్యముతో ఆలస్యమునకు కారణమవుతుంది. ఒక ఉదాహరణ చెబుతాను. వరంగల్లు జిల్లా రామానుజపురం అనే గ్రామములో 100 హరిజన కుటుంబాలవారు, వారితోపాటు కొంతమంది non-harijans కలిసి ఒక colony గా పెట్టుకొంటామని అప్లికేషన్స్ పెట్టుకొన్నారు. జహీర్ అహమ్మద్ రెవెన్యూబోర్డు మెంబరుగా వుండేవారు. వారు అప్పుడు ఆ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు అది పూర్తికాలేదు. అది ఏమీ విలువైన భూమికాదు. చిన్న పల్లెలలో 10 గుడిసెలో, 15 గుడిసెలో వేసుకొని వారంతా వుంటున్నారు. వీరంతా ఒకచోటకు వచ్చినట్లయితే అక్కడున్న భూస్వామి ప్రాబల్యం ఆ ప్రజలపైన వుండదని ఆ భూస్వామి తన భూమిని వారికి ఇవ్వనంటున్నాడు. ఆయన అడ్డుపడుతున్నారు. రామప్ప చెరువుకు వరదలు వచ్చినపుడు, ఆ వరదలలో మునిగిపోతారని జిల్లా కలెక్టరు అక్కడి ప్రజలను తీసుకొని వచ్చారు. వారు కాల్వనుంచి నీరు తెచ్చుకోవాలంటే ఏ భూస్వామి అయితే అడ్డుపడుతున్నారో ఆ భూస్వామి భూమిలోనుంచి పోవాలి. ఆ భూమిలోనుంచి పోవడానికి వీలులేదని అడ్డము పెట్టారు. నేను వెడితే నన్ను కొట్టడానికి సిద్ధము అయినాడు. వారు వున్నచోట నీరు పడదు. దాదాపు 6 సంవత్సరాలనుంచి ఇది జరుగుతోంది. అరిపిరాల గ్రామము వుంది. ఇదివరకు అసెంబ్లీలో చర్చకు వచ్చింది. అక్కడ భూమి పట్టేదారు భూమిని ఇస్తామని అంటున్నారు. కాని అక్కడ బలవంతుడైన భూస్వామి కబ్జా పెట్టుకొని అక్రమముగా కూర్చొన్నాడు. ఆ భూమిని తీసుకోమని సోషల్ వెల్ఫేర్ ఆఫీసరుతో చెపితే "ఆ భూమి మీకు పనికిరాదయ్యా, ఇంకొక భూమి చూపిస్తే తీసుకొంటాను" అంటున్నారు. ఇప్పుడయినా ఈ land acquisition Act ను సవరించి తెలంగాణాలో కూడ Social Welfare Officer కు

acquisition right ను ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఇక వైద్య విద్యాసౌకర్యములవిషయం. కొండజాతులవారికి సంబంధించని ప్రదేశములో ఆసుపత్రులు పెడుతున్నారు. గూడూరు అనే ప్రదేశములో పెట్టారు. అది కొండజాతికి సంబంధించిన ప్రదేశము కాదు. అక్కడయినా డాక్టరు వుండడు. ఏటునాగారములోను, నర్సంపేటలోను టెంపొరరీ సెంటర్సు పెట్టారు. గూడూరులో Primary Health Centre కు బిల్డింగు కట్టించేంతవరకు టెంపొరరీగా అక్కడ పెట్టారు. అక్కడ జీపులు వుండవు. Emergency Medical aid అని touring units గా గ్రామాలకు పోయి medical aid ఇవ్వడానికి జీపులు వుంచారు ఏటునాగారంలో వున్న జీపు ఎప్పుడూ ములుగులో వుంటుంది. అక్కడున్న డాక్టరు ములుగు అక్కడకు ఇక్కడకు తిరిగివస్తూ వుంటాడు. చిరుతపులి కాట్లువేసిన జనం ఏమాత్రం medical aid వున్నా బతుకుతారు. వారు ములుగుకో, వరంగల్లుకో రావడము, ఆలోపలే వారు చనిపోవడం జరుతోంది.

అందుకని మెడికల్ ఎయిడ్ అనేది అడవిప్రాంతంలో వుండేవారికి లభించటంలేదు. దానికి వున్నడబ్బు ఖర్చు కావటంలేదు. దానికి అవసరమైనచర్యలు ప్రభుత్వం తీసుకొనటం లేదు. దానికి కారణం కొండజాతుల ప్రజలు మాటి మాటికి ప్రభుత్వంవద్దకు రాయబారం పంపటంగాని, యం. ఎల్. ఏ. ద్వారా కాని, లేదా మరెవ్వరిద్వారా కాని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాలేకపోవటమే నని అనుకొంటున్నాను. అందువల్ల మెడికల్ యూనిట్స్ సక్రమంగా పని చేసేట్లు, ఎక్కడెక్కడ వాటికి సంబంధంలేని ప్రాంతాలలో పెట్టారో వాటి నన్నింటిని అక్కడనుండి తీసివేసి కొండజాతుల ప్రజలకు సంబంధించిన ప్రదేశాలలో పెట్టి అదనమైన మెడికల్ సౌకర్యాలు కలుగచేయాలని కోరుతున్నాను.

ఇక, కొండజాతులువుండే ప్రాంతాలలో రోడ్లు వేయటం చాలఅవసరం. రోడ్లు సరిగా లేకపోతే డాక్టర్లు వెళ్ళరు. స్కూల్స్ వున్నప్పటికీ అక్కడకు టీచర్స్ పోరు. టీచర్స్‌ను పోస్ట్ చేసినట్లు కాగితాలలో వుంటుంది. కాని వారు వుండేదిమాత్రం తాలూకా హెడ్ క్వార్టర్స్‌లోనో లేక వారి ఇండ్ల వద్దను. కనుక రోడ్లవసతి కల్గించకపోతే విద్యపై ఖర్చుపెట్టే డబ్బు దండుగ అవుతుంది. అది సక్రమంగా అమలుజరుగదు. నర్సంపేట బ్లాకులో ఒకప్రధానమైన రోడ్డుకూడ వేయలేదు. మల్టిపర్పస్ బ్లాకు తయారై దాదాపు 5 సంవత్సరాలు అయింది. దానిక్రింద 4 లక్షలు వుంది. ప్రభుత్వం ఏటూరునాగారం-బూర్గుంపాడు రోడ్డును శాంక్షన్ చేసింది. అది 70 మైళ్ళ రోడ్డు. ఇంతవరకు 4, 5 మైళ్ళ తప్ప ఇంకా ఎక్కువచేయలేదు. దానిని త్వరగా పూర్తిచేయించాలని కోరుతున్నాను.

తెలంగాణాలో ఇదివరకు ఏజన్సీ రెగ్యులేషన్ అనేది ఒకటి వుండేది. 1949 లో అప్పటి నైజాం ప్రభుత్వం పేర రెగ్యులేషన్ అయి దానిక్రింద కొన్ని అధికారాలు కోర్టులకు సంబంధంలేకుండా రెవెన్యూ ఉద్యోగులే ఏజెంట్స్‌గా పనిచేస్తూ సివిల్ క్రిమినల్ కేసెస్ చూసుకోవచ్చు. ఫారెస్ట్ డిపార్టుమెంటు యొక్క సలహాను తీసుకొని ఫారెస్ట్ లైసెన్సును కొండజాతి ప్రజలకు వీలుగా చేయవచ్చు. కాని ఇప్పుడు ఆ ఏజన్సీ రెగ్యులేషన్ అమలు జరగటం లేదు. కాగితంమీద చూస్తే ఆ రూల్స్, ఆ పద్ధతి అమలులోవున్నట్లు ప్రకటించారు. ఆచరణలో మాత్రం అమలు జరగటంలేదు. ఎందుకు జరపటంలేదని నేను సోషల్ వెల్ ఫేర్ ఆఫీసర్‌ను అడిగితే వారు 'సోషల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ట్రైబల్ పీపుల్ యొక్క వెల్ ఫేర్‌గా ప్రారంభమైనది. రెండవ పంచవర్ష ప్రణాళిక వచ్చినతరువాత మా కేంద్రీకరణ అంతా హరిజన వెల్ ఫేర్ క్రిందకు వచ్చింది. ట్రైబల్ వ్యవహారం చూడటానికి మాకు టైమ్ లేదు. ఇతర ప్రదేశాల నుండి మాకు వత్తిడి వస్తున్నది. మేము ట్రైబల్ వెల్ ఫేర్ సమస్యను ఏ కొద్దో తప్ప ఇంకా ఏమీచూడటంలేదు.' అని చెప్పారు. అందువల్ల ట్రైబల్ వెల్ ఫేర్‌కు సంబంధించి ప్రత్యేకమైన ఆఫీసర్లను తెలంగాణా ప్రాంతానికి వేయాలని కోరుతున్నాను. ఆంధ్రలో వున్నారు. తెలంగాణాలో ఇదివరకు ఆ పద్ధతి వుండేది. ట్రైబల్ స్కీమ్స్ వున్నా, వాటిని అమలువర్పటానికి తగిన ఎడ్మినిస్ట్రేటివ్ మెషినిరి ఇప్పుడు తెలంగాణాలో లేదు. అందువల్ల తెలంగాణాలో వున్న కోయప్రజలు తమకు వున్న భూములను పోగొట్టుకోవటం, కోర్టుకు వెడితే 150 మైళ్లు వరంగల్ వరకు రావటానికి, పోవటానికి, కోర్టు ఫీజ్‌లకు వారు భయపడి అక్కడే లొంగిపోవటం జరుగుతున్నది. కనుక వెంటనే ఈ ఏజన్సీ రెగ్యులేషన్‌ను తెలంగాణా ప్రాంతంలో అమలుచేయటానికి ప్రభుత్వం ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

ట్రైబల్ ఏరియాస్‌లో కోపరేటివ్ సొసైటీలను పెట్టారు. మార్కెటింగ్ సొసైటీలు, ఇతర సొసైటీలు కూడ వున్నాయి, వారివారి జీవిత ఆధారాలలో ప్రధానమైనవి. వర్షాకాలంలో కాని కొన్ని గింజలు అక్కడ పండిస్తారు. మిగిలిన రోజులలో అడవిలో దొరికే వస్తువులను తాడు, చీపురుపుల్లలు మొదలైనవాటిని అమ్ముకొంటూ వుంటారు. వరంగల్ జిల్లాలో ఒక మార్కెటింగ్ సొసైటిని పెట్టారు కాని, అది కన్స్యూమర్ సొసైటీగా నూనె, చింతపండు వగైరా వాటిని అమ్మటం తప్ప కొండజాతులవారికి ధరలు వచ్చే వస్తువులను అమ్మటంలేదు. తక్కువ ధరలకు వారికి సంబంధించిన వస్తువులు కొని, ఎక్కువ ధరలకు అమ్మి, ఆ లాభాలను జతపరచి రిజర్వ్‌లోవున్న ధనాన్ని పెంచేపద్ధతిని

ఆలోచించాలని, ఆంధ్రలో ఆ పద్ధతి అమలుజరుగుతున్నదని కొందరు సభ్యులు చెప్పారు. మైనర్ ప్రొడ్యూస్‌ను మార్కెటింగ్ సొసైటీలు కొని, కొండజాతి ప్రజలకు ఎక్కువలాభం కలుగచేసి వారి జీవన ప్రమాణాన్ని పెంపుదలచేయాలి. ఏటూరు నాగారంలో ఒక సబ్ రిజిష్ట్రార్ వున్నాడు. ఆయన చేసే పని ఏమీ లేదు. వారికి పనులు కల్పించేవిధంగా సొసైటీలను ప్రభుత్వం పనిచేయించ టానికి పూనుకోవాలి.

ఇక భూసమస్య వుంది. అదేగాక అడవి ప్రాంతములలో వుండేవారికి ఇర్రిగేషన్ వసతులు కల్పించే విషయం వుంది. ఆ ప్రాంతాలలో వుండే చెరువు లను, కుంటలను బాగుచేయించే విషయం వుంది. వీటి విషయంలో ప్రభుత్వం సత్వరచర్యలు తీసికోవలసివుంది. అలాగే మెడికల్ విషయంలోను, ఎడ్యుకేషన్ విషయంలోను తగిన చర్యలు తీసికోవాలి. వాటికి సంబంధించి ప్రభుత్వం యొక్క ఎడ్మినిష్ట్రేటివ్ మెషినరి ఎక్కడ నుండి వత్తిడి వస్తుందో అక్కడే పనులుచేయటం జరుగుతున్నది. ఉదాహరణకు నర్సంపేట మల్టిపర్పస్ బ్లాకులో కొండజాతి ప్రజలు వున్నారు, మిగిలిన జనం కూడా వున్నారు. అక్కడ వున్న ఎడ్మినిష్ట్రేటివ్ మెషినరి ఇతర జాతులవారి ఒత్తిడికి లొంగి వారికే అప్పులు ఇవ్వటం, వారి ప్రాంతాలలో వుండే చెరువులను, కుంటలను బాగుచేయటం జరుగుతున్నది. ధనికవర్గాలవారికి 29 వేల రూపాయలు ఖర్చుచేస్తూ, కొండ జాతుల ప్రజలకు 18 వేల రూపాయలను ఖర్చుచేస్తున్నారు. కొండజాతులువుండే ప్రాంతాలలోకి ఎవరూ వెళ్లరు, అక్కడి అవసరాలను చూడరు. ఆ ప్రాంతాల లోనికి విలేజ్ లెవెల్ వర్కర్స్ వెళ్లరు. టెక్నికల్ పర్సనల్ వెళ్లరు. జీప్సను ఉపయోగించి అయినా ఆ ప్రాంతాలలోనికి వెళ్లరు. ఏ సమస్య అయినా, ఏ పని అయినా పై వర్గాలవారు వత్తిడి తీసుకువస్తే, అలా వత్తిడి తీసుకువచ్చిన ప్రాంతాలలో తప్ప ఈ కొండజాతులవారు వుండే ప్రాంతాలలో జరగటంలేదు.

చివరికి Block notification జరిగిన తరువాత మంత్రిగారి దగ్గరకు వస్తే, వారి వద్దనుంచి Stay order తెస్తారు. ఆ తరువాత అది రెండేళ్ళో, మూడేళ్ళో మూలపడి ఉంటుంది. అంతటితో అది ఆగిపోతుంది. కాబట్టి ప్రభుత్వము యొక్క administration లో భూస్వాముల వద్దనుంచి వస్తున్న వత్తిడికి తట్టుకోలేకపోతున్నారు. ఈ వసతు లన్నీ భూస్వాములు, ధనికవర్గం వారే ఎక్కువగ ఉపయోగించుకొంటున్నారు కాని, tribal people కు అంద నివ్వడములేదు. Harijan Welfare Department లో కూడ efficiency అనేది అడుగడుగున పడడము జరుగుతున్నది. Administrative machinery ఈ ధనవంతుల వత్తిడినుంచి, భూస్వాముల వత్తిడినుంచి బైటపడడానికి అవసర

మైన చర్యలు తీసుకోవాలని అంటున్నాను. అలాంటి చర్యలుతీసుకున్నప్పుడే... (Interruption)

శ్రీ పి. సూర్యనారాయణ (శ్రీకాకుళం) : ఈ Social Welfare Department కు సంబంధించిన మంత్రిగారికి తెలుగు రాదు. మరి దీని విషయమై సభ్యులు చెప్పే సూచనలకు notes ఎవరు తీసుకుంటున్నారో తెలియడం లేదు.

డిప్యూటీ స్పీకర్ : మంత్రిగారికి తెలుగు రాదుగదా, దీనిని గురించి notes ఎవరు తీసుకుంటున్నారని అడుగుతున్నారు.

శ్రీమతి మాసుమాబేగం : నేను notes తీసుకుంటున్నాను. డిపార్టుమెంటు వారుకూడ తీసుకుంటున్నారు.

శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ : కాబట్టి ఈ పరిస్థితుల దృష్ట్యా, ప్రభుత్వంలో administration machinery ని tone-up చేసి, కొంచెము చురుకుగా పని చేసేటట్లు చూడడము చాల ముఖ్యావసరము. డబ్బుకూడ చాల తక్కువగ కేటాయించారు. కాబట్టి మంత్రిగారు తగు శ్రద్ధ వహించి, పనులు కొంచెము చురుకుగా అమలుజరిగేటట్లు చేయాలని మంత్రిగారిని కోరుతూ ముగిస్తున్నాను.

**Sri M. Rajeswara Rao (Divi-Reserved)* : Madam Deputy Speaker, I rise to suppport the demand moved by the hon. Minister. While supporting, I would like to bring to the notice of the Government the fact that the budget provision made for the welfare of scheduled castes is diminishing year by year. With the increase of the population of scheduled castes every year and with the increase also of the problems of scheduled castes every year, the budget provision also should have been increased. To substantiate the decrease in the budget provision, I would like to quote certain figures : While the total expenditure during 1958-59 and 1959-60 was Rs. 1,50,00,000 the revised budget estimates for 1960-61 showed an amount of Rs. 1,41,00,000 and the budget provision for 1961-62 is only an amount Rs. 1,16,00,000.

The other day when I said that there was a decrease in the budget provision this year, it was stated by the hon. Finance Minister that the decrease was due to the fact that last year an additional amount of one crore of rupees was spent for the welfare of scheduled tribes. I am not disputing that fact. But my only grievance is that even if that one crore is deleted, still

the budget provision has gone down by about 7 lakhs of rupees. So I am only pointing out that although there is need for an increased budget provision year after year with the increase in the broblems of scheduled castes, the budget provision is being deliberately reduced, for which we take exception. I, therefore, appeal to the Government to reconsider this position and agree on principle to enhance the budget provision at least by ten per cent every year.

It has been pointed out that although the total demand shows Rs. 2,71,37,000, the amount that is spent exclusively on scheduled castes is only Rs. 37,50,000. This represents the amount that is being spent on educational facilities, Boarding grants and public health. These figures, in my opinion, are inflated and this fact has even been admitted, to a certain extent, by the Finance Secretary when we met the other day in the Chief Ministers's chamber.

Today, I would like to deal mainly with the representation of scheduled castes in services. I would like to quote the observations of the Special Committee appointed by the Government in 1956 which went into this question thoroughly. The Committee observed: "The net result of the policy of the Government in regard to reservation in services for scheduled castes is that though they constitute about 17 per cent of the total population of the State their representation in the various cadres of services at present is not even a fraction of a per cent." Thus, while the scheduled castes population represents 17 per cent of the total population, their representation in services is not even a fraction of a per cent. This observation of the Committee would clearly bring out the pitiable position indeed. I would like to draw the attention of the House to another observation of the said Committee: "The policy of the Andhra State with regard to services is not much helpful to scheduled castes, schedules tribes and backward classes in as much as the revervations made with one hand was taken away with the other under the cover of suitability". When a reserved vacancy is not filled in any particular year for want of a candidate, the scheduled castes lose that vacancy once for all. This is the position of the

scheduled castes in services as observed by the committee appointed by our Government itself.

I would also like to give certain figures, during 1957-58. Now today in the State there were about 2,66,766 Government personnel on which we are spending about Rs. 27,16,00,000. As observed by the Committee not even Rs. 27 lakhs are being spent on scheduled castes who are employed in services. That is to say while about 2 lakhs familes of Caste Hindus are enjoying about 20 crores of rupees, not even two thousand families of Harijans in services are enjoying this amount.

In 1957, the Public Service Commission has advertised for 1687 posts, out of which 186 were reserved for scheduled castes. But only 67 persons were appointed from scheduled castes. In 1958, 2349 vacancies were notified and filled; out of these vacancies, 296 were reserved for scheduled castes; but only 186 were selected and appointed. The question now is whether there are no harijan candidates available and suitable for these posts. If I can answer this question in the affirmative, then the blame is on the Government in not selecting scheduled castes candidates at least for reserved posts. In 1958, for these posts 2349, 1118 scheduled castes candidates applied. Out of these 643 persons were found to be qualified by the Public Service Commission. But the result is that only 186 or so were appointed, and not even the reserved quota is filled up by these scheduled castes candidates. This, I submit, is a very serious position and I request the Government to examine it carefully. That is why I have quoted extracts from the report of the Committee appointed by the Government to the effect that "The policy of the Andhra State with regard to services is not much helpful to scheduled castes, scheduled tribes and backward classes in as much as the reservations made with one hand were taken away with the other under the cover of suitability." I am repeating this observation of the Committee deliberately because it is a very serious position that although there are qualified candidates from amongst harijans they are not recruited for posts exclusively reserved for them. This is a serious position which the Government has to consider.

I would like to refer in this connection to the facilities provided for scheduled castes in other States. The Government of Orissa have decided to reserve 50 per cent of the vacancies in Class III and Class IV services for scheduled castes and tribes till the authorised quotas of 18 per cent and 20 per cent respectively for these communities are reached. I shall now refer to the State of Uttar Pradesh. The Government of Uttar Pradesh issued orders that scheduled castes alone should be recruited to future vacancies to complete their quota of 18 per cent. With regard to the Government of Madhya Pradesh they have dicided that 50 per cent of the posts falling vacant or to be newly created are to be filled by a scheduled castes and tribes' candidates so long as the prescribed percentage is not obtained. The erstwhile Government of Saurashtra have reserved 100 per cent vacancies for scheduled castes and tribes till they achieved their reservation quota in services. While all the other State Government have taken such honest measures to see that scheduled castes reach the proportion in services which is equal to their proportion to the total population, our Government is deliberately neglecting the case of scheduled castes, particularly in regard to services. This is a very serious position and the Government has to very carefully examine it. We naturally except the hon. Minister to make a categorical statement on the floor of the House whether it is the intension of the Governmet to see that the proportion of the scheduled castes in services is made equal to their proportion to the total population, or not. If that is not the policy of the Government, I am afraid, we have to reconsider the whole situation. We have to see the end of the matter and we have to deal with this very carefully. I am pointing out this to the Government because it is a very serious matter.

I would like to deal with one more point, i. e., the attitude taken towards scheduled castes in regard to Panchayat Samithies and Zilla Parishads. While the Local Government Demand was being discussed, some hon. members took an attitude which in a way appeared hostile to the attitude we have taken in regard to these Panchayat Samithis and Zilla Parishads. I therefore feel it is my bounden duty to explain our stand also.

Hon. Members should look at this problem from a dispassionate point of view. Today, we have 241 Panchayat Samithis and 20 Zilla Parishads. We do not have a single Harijan as the president of any Panchayat Samithi, not to speak of Zilla Parishads. While there is not complete representation for scheduled castes in services even with regard to reserved posts, the principle of the percentage of reservation was not conceded in regard to their representation on Zilla Parishads and Panchayat Samithis, although that principle was accepted in the erstwhile District Board administration. We therefore request that proportional representation should be given and that a number of scheduled caste candidates should be co-opted to these Panchayat Samithis and Zilla Parishads in proportion to their population, if not by direct election, by co-option. Apart from that, we have standing committees. Standing Committee IV deals with matters of social welfare. It has been the complaint of the all the Harijan M. L. As. in their representation to the Government that not even a single harijan was included in Committee IV, though they might have been included in other Committees. They may say that they have co-opted one member from scheduled castes. That may be the argument, and we know that. But the question then is, what sort of people are being co-opted. I am only asking them as to what are the reasons for not including any scheduled caste member in Committee IV which committee is intended to deal exclusively with social welfare. Not only this. With regard to acquisition of house-sites and also in dealing with several other matters relating to scheduled castes, all these factors have created an impression in the minds of scheduled castes M. L. As. and other Harijan leaders that we cannot any further repose much confidence in the panchayat samithis and Zilla Parishads headed by people in whom, we think, we cannot repose confidence. Of course, we are not completely associated with that feeling but there is such a feeling which we cannot dispute. We are trying to see how far we can co-operate and create an atmosphere in which both the scheduled castes and others can work. We are told, the Government, very soon, will be bringing a Bill in this regard. 23 Legislators have signed a memorandum and submitted to the Hon. Chief Minister and the Harijan

M, L. As'. Association also passed a unanimous resolution. In both these, they have resolved that the Harijan welfare or social welfare should be taken away from the Panchayat Samithis and Zilla Parishads and the same should be entrusted to the Department again. I do not know how far the Government is going to consider this, but this is a very serious position, There is another suggestion also. If Government want that we should believe or repose much confidence in these Panchayat Samithis and Zilla Parishads, they should do at least two things as a condition precedent to create such a feeling. The first thing is to give proportional representation to scheduled castes in the Panchayat Samithis and Zilla Parishads. I am not speaking of the Standing Committees. The second is that the principal Standing Committee IV should consist exclusively of Harijans besides the Collector and the Chairman, Zilla Parishad. If these two things can be considered by the Government, I think we can reconsider the position and come to a conclusion that our interests are quite safe. If, on the other hand, the Government are not prepared to accept these two suggestions, I think it should be impossible to repose any confidence in the Panchayat Samithis.

About one thing more I would like to say and that is with regard to land policy. The other day, the hon. Revenue Minister was replying that if we assign land to these people, it would be to their detriment only, as thereby we would be perpetrating the caste system This is a peculiar argument. I need not advance any further argument to rebut this, because our position has been made clear through our resolution passed by the Harijan M. L. As'. Assocation. There is unanimity of opinion among the members of the scheduled castes that Government has to revise their land distribution policy. whereby priority should be given to scheduled castes. This also is a very serious matter.

Hon. Revenue Minister was also saying "we are trying to eradicate this caste system by all means. This is one of the measures we have adopted to remove the caste system". My leader Babu Jagjivan Ram also said: "We shall begin to eradicate the caste system. But they say 'We want to be called Reddis, we want

to be called Naidus, we want to be called Menons, Mudaliars, Pillais etc.'. But still they speak in terms of abolition of caste. If anybody wants us to remove, we will ask them to remove theirs". This sort of argument of the hon. Revenue Minister cannot lead us anywhere. Let us all have a honest desire to eliminate the list of scheduled castes. The special safeguards would list for nine years and it has been laid down in our Constitution that we should have a casteless and classless society. How are we going to have that unless scheduled castes are uplifted economically? There is no question of creating such a society within a period of nine years.

I therefore hope that Government would consider all these things in earnestness and that a policy statement will be made on the floor of the House.

Thank you, Madam Deputy Speaker.

*శ్రీ కె. పున్నయ్య (చీపురుపల్లి-రిజర్వ్‌డ్): అధ్యక్షా, యీ రోజున జరుగుతున్న చర్చల సందర్భంలో ముఖ్యమంత్రిగారు కూడ ఉండడం నిజంగా సంతోషంగా ఉన్నది. ఈమధ్య వారు రాజకీయాలలో ఇరుక్కొనడంవలన యీ సమస్యపట్ల ప్రత్యేక శ్రద్ధవహించడానికి అవకాశం లేకపోయింది. అదృష్ట వశాత్తు ఆ దుమారమంతా పోయింది. ఇకమీదట ఎక్కువ శ్రద్ధ వహించుటకు అవకాశం కలుగుతుంది. సంజీవయ్యగారు వచ్చిన తరువాతకూడ హరిజన సంక్షేమం విషయంలో అభివృద్ధి కనబడుట లేదని అనుకునేవారము. దానికి కారణం వారికి యింతవరకు అవకాశం లేకపోవటమే. ఇకమీదట వారు ఎక్కువ శ్రద్ధ చూపుతారని ఆశిస్తున్నాము.

బంజరుభూముల పంపకం విషయంలో డిప్యూటీ చీఫ్ మినిష్టరుగారు తెలియజేసిన అభిప్రాయాలు ఎవరినీ సంతోషపరిచేవిగా లేవు. వారి వితండవాదముతో ఎవరమూ ఏకీభవించలేము. Caste system నిర్మూలనకు, భూములను హరిజనులకు మాత్రమే యివ్వకూడదు, తక్కినవారికికూడ యిస్తేనే కులతత్వం నిర్మూలనచేసే అవకాశం ఉంటుందని చెప్పారు. వారిఅభిప్రాయం ఎట్లాఉన్నా, యితరులకు భూములు యివ్వకూడదని మేము చెప్పటలేదు. Deserving landless poor కు యిచ్చవచ్చును. కాని హరిజనులకు preferential treatment యివ్వాలని చెప్పాము. ఇదివరకు కూర్మయ్యగారు మంత్రిగా ఉన్నప్పుడు బంజరు భూముల పంపకమునకు ఒక విధానం ఏర్పాటు చేశారు. వారితరువాత వచ్చిన మంత్రులు ఆ విధానాన్ని మార్చివేస్తూ, ఈ రోజున

హరిజనులకు బంజరు భూములు ఇవ్వనిస్థితికి తీసుకు వచ్చారు. వ్యవసాయ సంస్కరణలవల్ల పేదవారికి భూములు లభిస్తాయని ఆశించారు. చివరకు వ్యవసాయ సంస్కరణము ఫలితం ఎలా ఉన్నదో అందరికీ తెలిసినదే. కనీసం బంజరు భూములయినా హరిజనులకు లభించే పరిస్థితి కనపడుట లేదు. డిప్యూటీ చీఫ్ మినిస్టరుగారు శ్రీకాకుళం జిల్లాకు వచ్చారు. నేను వారికి చెప్పాను — అక్కడ అధికారులు హరిజనులకు అన్యాయం చేస్తున్నారు. హరిజనుల దరఖాస్తులు మంజూరు కావటంలేదు. ఇతర కులాలవారికి ఇవ్వటం జరుగుతోంది అని చెప్పాను. వారు కలెక్టరుకు చెప్పారు. Date of application కు preference ఇవ్వాలని, హరిజనులకు preference ఇవ్వాలని ఎక్కడా లేదని, ఆ పద్ధతి కొనసాగించమని డిప్యూటీ చీఫ్ మినిస్టరు గారు చెప్పారు. ఈ హౌసులో ప్రకటించారు. చీఫ్ మినిస్టరుగారుకూడ దీనికి మద్దతు ఇచ్చానని వారు చెప్పారు. మాకు చాల ఆశ్చర్యం వేసింది. చీఫ్ మినిస్టర్ గారుకూడ ఈ పాలసీ విషయంలో హరిజనులకు preferential treatment ఇవ్వకూడదని చెప్పివుంటారని అనుకోలేదు; దురదృష్టావశాత్తు చెప్పిఉంటే అది మంచి విధానంకాదు. ఇదివరకు బంజరు భూముల పంపకం విషయంలో హరిజనులకు చూపించే preference ఇప్పుడుకూడ చూపించాలని instructions పంపవలసినదిగా చీఫ్ మినిస్టరుగారిని కోరుతున్నాను. ఈమధ్య 23గ్గురు శాసనసభ్యులము మెమొరండంలో తెలియజేశాము. అది దర్యాప్తు చేయించారో లేదో తెలియదు. ఈ సందర్భంలో హరిజన సంక్షేమ చర్చలకు మంత్రి గారు సమాధానం చెప్పేముందు, చీఫ్ మినిస్టరుగారు ఒక విషయం గురించి చెప్పాలి—హరిజనులకు బంజరు భూముల విషయంలో preference ఇవ్వబోతున్నామని జి. ఒ. సవరించినట్లు ప్రకటించాలని కోరుతున్నాను—

ప్రతి సంవత్సరం హరిజన పద్దుకు కేటాయించే డబ్బు తగ్గిపోతుందని సభ్యులు చెప్పారు. మేము మెమోరండంకూడ ఇచ్చాము. తగ్గుదల వారు అంగీకరించినట్లు స్పష్టముగా కనపడుతోంది. దేనికి ఎంత డబ్బు తగ్గినదో దానిని తిరిగి ప్రత్యేకంగా ఏర్పాటుచేస్తే బాగుంటుంది.

Welfare Department, district staff కు గత సంవత్సరము రు. 3,43,800 allot చేస్తే, అది ఈ సంవత్సరం రు. 5,47,500 వరకు పెరిగింది. దీనికి కారణం ఏమిటి? అధికారులను పెంచుటయేనా ప్రభుత్వ విధానం? రెండు లక్షలు అదనంగా ఎందుకు ఖర్చుచేస్తున్నారో చెప్పాలి.

Central Sponsored Schemes అని ఇదివరకు ఉండేవి. 1951-60 లో ఉండేవి; 1960-61 లో లేవు; 1961-62 లో Nil గా చూపిస్తున్నారు.

Lumpsum contribution transferred to scheduled castes scholarship fund గతసంవత్సరము ఉన్నది. ఈ సంవత్సరము లేదు. రెండవ ప్రణాళిక స్కీమ్సు సందర్భంలో గత సంవత్సరం రు. 53,43,700 లు ఖర్చు జరిగితే యీ సంవత్సరం మూడవ ప్రణాళికలో ప్రవేశిస్తున్నా రు. 25,99,000 మాత్రమే allotment జరిగింది. Plan expenditure ఎక్కువగా జరగాలి, దానికిబదులు తక్కువ చేశారు. ఇంకా విద్యకు సంబంధించి scholarships, Scholarship Charges కు 1959-60 లో 3 లక్షలు allotment చూపించారు. ఈ సంవత్సరము 2 లక్షల 20 వేలు చూపించారు. ఒక లక్ష తగ్గించారు, ఇందులో అధికంగా ఉన్నది హరిజన క్రిస్టియన్సుకు రు. 5,29,000 చూపించారు. హరిజన క్రిస్టియన్సుకు స్కాలర్ షిప్సు యివ్వాలని, యితర సౌకర్యాలు కలుగజేయా అని మేము చెబుతూనే ఉన్నాము. కాని హరిజన సంక్షేమానికి సంబంధించిన ధనములో కాకుండ ప్రత్యేకంగా allotment యివ్వాలి. లేనిచో యీ హరిజన సంక్షేమముపట్ల divide and rule విధానం ఏర్పడుతుందని, అది కొనసాగించరాదని ప్రార్థిస్తున్నాను. Maintenance of Hostels కు 1959-60 లో రు. 4,30,298, గత సంవత్సరం nil, యీ సంవత్సరం nil చూపించారు. మొత్తంమీద యివన్నీ చూస్తుంటే ప్రతి సంవత్సరం హరిజనాభ్యుదయము అభివృద్ధి చెందుతోందా, లేక సన్నగిలి చివరకు జీరో క్రింద దిగిపోతోందా అనేది ఆలోచించాలి. Public Health విషయంలో, Construction and repairs of wells, pathways, burial grounds, 1959-60 లో 5 లక్షల 31 వేలు, యీ సంవత్సరం nil చూపించారు. Grants towards acquisition of House-sites కు రు. 7,17,000 allot చేస్తే ఈ సంవత్సరం nil చూపించారు. House-sites కు యికమీదట యివ్వరా? లేక మరొక పద్ధుకింద ఏర్పాటుచేస్తున్నారా? Grants in aid to Zilla Parishads అని రు. 9,32,700 allot చేశారు. ఈ మొత్తం సరిపోతుందా? ఆ విధముగా చూచినా గత సంవత్సరం 12 లక్షలు అయితే యీ సంవత్సరం 9 లక్షలే ఎందుకు యివ్వాలి? ఇదికూడ తగ్గిస్తున్నారని స్పష్టంగా కనపడుతోంది. ప్రతి సంవత్సరం, ఇళ్ళ స్థలాలకు, బావులకు ప్రజల డిమాండ్ విపరీతంగా పెరుగుతూంటే ప్రభుత్వం allotments తగ్గిస్తున్నారు. సక్రమమైన పద్ధతి విడిచిపెట్టి, కృత్రిమ ఏజన్సీస్ సృష్టించి గ్రామాలలో తగాదాలు పెంచబోతున్నారు. హరిజనులకు scholarships తగ్గిపోతున్నవి. హాస్టల్సుతగ్గిస్తున్నారు. ఈ హాస్టల్సులో సబ్సిడీ రు. 15 లు చాలదు, రు. 20 లకు పెంచమంటే శ్రద్ధ తీసుకొనుటలేదు. గవర్నమెంటు హాస్టల్సు విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకొంటున్నారు, తీసుకోవచ్చును. కాని ఆ హాస్టల్సులోని విద్యార్థుల results ఎలావున్నవి? ఈ ఉదయం Social welfare

Minister చదివినారు. S. S. L. C. ప్యాసయిన విద్యార్థుల సంఖ్య 1%, 2% కూడ లేకుండా ఉన్నది. కొన్ని హాస్టల్సులో 1% ఉన్నట్లు కనబడుతోంది. ప్రభుత్వం నడుపుతున్న హాస్టళ్లలో B. Ed., లేక B. Sc., ప్యాస్ అయినవారిని వార్డెన్సుగా వేస్తున్నారు. అయినప్పటికీ subsidised hostels లో ఉన్న అభివృద్ధికూడా గవర్నమెంటు హాస్టల్సులో లేకుండ ఉన్నది. సబ్సిడైజ్డ్ హాస్టల్సు కంటే గవర్నమెంటు హాస్టల్సులో ఎక్కువ అభివృద్ధి చూపించగలగాలి. ఏదో నడుపుతున్నాము అనేటట్లుగా కాకుండ ఎక్కువ శ్రద్ధ తీసుకొని విద్యాభివృద్ధి కొరకు ఎక్కువ కృషి చేయాలి.

హరిజనులకు ఇండ్లస్థలాలు యిస్తున్నారు. అంతమాత్రం చాలదు. ఇండ్ల స్థలాలు ఇవ్వటంమాత్రమే గాక అక్కడ ఇండ్లు కట్టుకొనేందుకుకూడ ఏర్పాట్లు చేయాలి. ఇండ్లకొరకు ప్రత్యేకంగా ఒక పథకం వేయాలి. తెలంగాణాలో ఇండ్ల రిపేర్సుకు, పడిపోయిన ఇండ్ల మరమ్మత్తుకు, huts కట్టించుకొనుటకు చిన్న పథకాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ పథకాన్ని ఆంధ్రప్రాంతానికి కూడ విస్తరింపచేయుటకు ఆలోచించాలి. ముఖ్యంగా ఆ స్కీమును శ్రీకాకుళం జిల్లాకు వెంటనే ఎక్స్టెండ్ చేస్తే, యీ రంగంలో కావలసిన అభివృద్ధి కనబడ టానికి అవకాశం ఉన్నది.

తెలంగాణాప్రాంతంలో vocational aid, medical aid, cottage industries aid, and legal aid అనేవి ఏర్పాటు చేశారు. తెలంగాణాలో Vocational aid 1959-60 లో ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం లేదు. Medical aid, cottage industries aid, legal aid యిస్తున్నామన్నారు. Legal-aid ముఖ్యంగా ఆంధ్రలో అవసరం. గ్రామాలలో హరిజనులస్థితి ఎంత దౌర్భాగ్యంగా ఉన్నదో అందరికీ తెలుసు. వారు ప్రతి రోజు ఎన్నో దౌర్జన్యాలకు గురిఅవుతున్నారు. వెట్టిచాకిరీలు చేయించుకొనుట, కూలీలు యివ్వకపోవటం, అడిగినప్పుడు కొట్టటం కూడ జరుగుతోంది. చీఫ్ మినిష్టరు గారికి రిప్రెజెన్టేషన్సుకూడ పంపుకొన్నాము. కాని హరిజనులకు రక్షణలేదు, harassment విపరీతంగా ఉన్నది. పోలీసువారుకూడ action తీసుకొనుటకు వీలులేకుండ ఉన్నది. కావాలంటే private గా complaint చేయవలెనని, Congnizable offence క్రిందకు రాదని అంటున్నారు. హరిజనులు ప్రైవేటు కంప్లైంట్ పెట్టుకునే స్థితిలో లేనందున యిబ్బందులు పడుతున్నారు, రక్షణ లేకుండా ఉన్నది. Harassment కు లొంగిపోవటం జరుగుతోంది. అందువల్ల legal aid రాష్ట్రం మొత్తానికి వ్యాప్తి అయ్యేట్లు చేయాలని కోరుతున్నాను.

అస్పృశ్యతా నివారణకు enforcement of the Act వల్ల లాభం లేదని వారి ఆర్థిక అవసరాలను తీర్చి అభివృద్ధిలోని తేవాలని అంటున్నారు. సంతోషమే. కాని ఆర్థికంగా అభివృద్ధి చేయాలంటే అందుకు తగిన ప్రత్యేక పథకం ఏమీ లేదు. Cottage industries ఏర్పాటు చేయాలనుకుంటే దానికి తగిన ప్రొవిజన్ లేదు. Tanning Industry ఏర్పాటు చేశా రన్నారు. ఒక్క Tannery యే చాలదు. తరువాత హరిజనులకు బంజరుభూముల పంపకం విషయం ఉన్నది. ఈ విషయమై మహారాష్ట్ర ప్రభుత్వంవారు ఎక్కువ శ్రద్ధ తీసుకొంటున్నారు. అక్కడ చీఫ్-మినిస్టరుగారు ఎక్కడకు వెళ్ళినా హరిజనులకు బంజరుభూములు పంచుతున్నారు. ఆయన హరిజనుడు కాకపోయినప్పటికీ, హరిజనులపట్ల ఎక్కువ శ్రద్ధ తీసుకొంటున్నారు. ఆ విధంగా కార్యక్రమం మన చీఫ్-మినిష్టరుగారు ఎందుకు చేయకూడదు ? Landless poor కు భూములు ఇవ్వటానికి మా అభ్యంతరం లేదు. కాని హరిజనులకు preference ఇవ్వాలని కోరుతున్నాను. హరిజన శాసనసభ్యులను ఎప్పటికప్పుడు సంప్రదించి రాష్ట్రం మొత్తంమీద హరిజనుల స్థితిగతులను తెలుసుకొంటూ వారి అభివృద్ధికి తగు కృషి చేయటానికి ప్రయత్నించాలి. వారి ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక పథకం వేసి, దానిని రాష్ట్రమంతటా అమలు జరపటానికి పూనుకోవాలి. ఇందుకు చీఫ్-మినిష్టరుగారు ఎక్కువ శ్రద్ధ తీసుకొని పనిచేయాలి. ఈ కార్యక్రమం సోషల్ వెల్ ఫేర్ మినిష్టరుగారికి వదిలివేస్తే లాభంలేదు. ఆమె శ్రద్ధ తీసుకొనుటలేదు. As a matter of fact ఆమెకు ఏమీ తెలియదు కూడ. ఇకముందు చీఫ్-మినిష్టరుగారే హరిజనాభ్యుదయ కార్యక్రమాలు స్వయంగా నడిపిస్తే, రాష్ట్రం మొత్తంమీద ఈ కార్యక్రమము ఇతోధికంగా ముందుకు వెళ్తుందని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను —

**Sri J. T. Fernandez (Nominated)* : Madam, Deputy Speaker, I wrote to you just now to be given a chance to speak on the cut motion which I have tabled. I received your reply stating 'no discussion on cut motions'. May I draw your attention to Rule 158 (3) (c) of the Andhra Pradesh Legislative Assembly Rules :

"A motion may be moved to reduce the amount of a demand in any of the following ways :

(c) "That the amount of the demand be reduced by Rs. 100" in order to ventilate a specific grievance, which is within the sphere of the responsibility of the State Government. Such a motion shall be known as 'Token Cut' and the discussion thereon shall be confined to the particular grievance specified in the motion.".

I have specified a particular grievance and I request your permission to speak.

The Deputy Speaker : You cannot have a separate time to discuss your cut motion.

Sri J. T. Fernandez : I have not understood you.

The Deputy Speaker : You can have a chance to discuss on the demand but you cannot have separate time to discuss your cut motion on this demand.

*శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం-జనరల్) : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, పున్నయ్యగారు మాట్లాడుతూ, మినిస్టరుగారికి ఏమీ తెలియదని, అందుచేత చీఫ్ మినిస్టర్‌గారు హెచ్చుశ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. అది చాలా తప్పు, కాబట్టి వారు ఆమాటను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. పున్నయ్య : హరిజనాభ్యుదయ కార్యక్రమాలు చాలా ముఖ్యమైనవి. అవి ఆషామాషీ వ్యవహారాలు కావు. వారికి ప్రత్యేకస్థానం ఉన్నది. కాన్‌స్టిట్యూషన్‌లో ప్రొవిజన్ ఉన్నది. అవి అమలు చేయాలంటే చాలా శ్రద్ధ తీసుకోవలసిఉన్నది. మేము మంత్రిగారివద్దకు ఎన్నిసార్లు రిప్రజెంటేషన్ చేసినా, తగినఫలితాలు లభించకుండా ఉన్నవి. మంత్రిగారు హెచ్చుశ్రద్ధ తీసుకోవలసి ఉన్నది. వారు కాకపోతే, చీఫ్‌మినిస్టరుగారైనా శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి సి. అమన్నరాజా : వారు కాకపోతే—అని అనకండి. చీఫ్ మినిస్టరుగారుకూడ శ్రద్ధ తీసుకోవాలని అనండి.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు : అధ్యక్షా, సోషల్ వెల్‌ఫేర్ డిమాండ్‌పై చర్చిస్తున్నాము. ఇంతకుముందు హరిజనవెల్‌ఫేర్ డిపార్టుమెంట్ వుండేది. ఇప్పుడు సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు అని మార్చుకొన్నాము. అది సంతోషకరమైన విషయము. ఈ డిపార్టుమెంట్ చాలా అభివృద్ధి కావలసిన అవసరము వున్నది. దీనిని ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో ఒక భాగంగా వుంచటం ఏమాత్రం సరికాదని నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను. సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు అని ప్రత్యేకంగావుంచేనే, దీనికి కావలసినటువంటిశక్తి, బలము, ప్రాధాన్యత వస్తుంది అని నేను అనుకొంటున్నాను. ఎందుకంటే, హరిజన వెల్‌ఫేర్, ట్రయిబల్ వెల్‌ఫేర్, బేక్‌వర్డు కమ్యూనిటీస్ వెల్‌ఫేర్ చాలా ప్రధానమైనవి. వాటితోపాటు, ముసలివాళ్ళ, వికలాంగుల, అనాధుల సంక్షేమాన్ని చూడటానికికూడ యీ సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు వుపయోగపడాలి.

ఆపద్ధతిలో ఆ డిపార్టుమెంటును రూపొందించటానికి ముఖ్యమంత్రిగారు పూనుకోవాలని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇతర దేశాలలో సోషల్ సెక్యూరిటీ ప్రోగ్రామ్స్ ఏర్పాటుచేసినారు. అనాధులుగా వున్నవారికి, ఆర్థికంగా సాంఘికంగా వెకకబడివున్నవారికి, వికలాంగులకు, గ్రుడ్డివారికి, ముసలివారికి సౌకర్యాలు కలుగ జేయాలి. సాంఘిక భద్రత చాలా అవసరమైనది. జర్మనీలో బిస్మార్క్ అనే డిక్టేటర్ క్రింద సోషల్ సెక్యూరిటీ మెజర్స్ అభివృద్ధి పొందుతూ వచ్చినవి. మనము మూడు ప్రణాళికలు ఏర్పాటు చేసుకొన్నాము. సోషలిస్టిక్ పేట్రన్ ఆఫ్ సొసైటీని ఏర్పాటుచేయబోతున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నది. నూట ఏభయి సంవత్సరాలకుముందు ఒక నియంతక్రింద ఏ సోషల్ సెక్యూరిటీ ప్రోగ్రామ్స్ ఎగ్జిక్యూట్ చేయబడినవో ఆ సోషల్ సెక్యూరిటీ ప్రొగ్రామ్స్‌లో ఒక్కటికూడ మన దేశంలో, ఈ ప్రజాస్వామికయుగంలో, మూడవప్రణాళికలోకూడ పొందుపర్చలేకపోవటం విచారకరము. సాంఘిక భద్రతా కార్యక్రమాలను యీ మూడవ ప్రణాళికలో ప్రభుత్వం తప్పనిసరిగా పొందుపర్చాలని నేను కోరుతున్నాను. ప్రపంచంలోని వివిధదేశాలలో ఇవ్వబడిన సోషల్ సెక్యూరిటీ ప్రోగ్రామ్స్—1958 వ సంవత్సరానికి సంబంధించిన వివరాలు ఇచ్చారు. అన్నింటికన్నా చిన్నదైన నెథర్లాండ్ దేశంలో "టడ్డేజ్ ఇన్ వేలిడిటీ" అని ఉన్నది. అక్కడ "హెల్త్ అండ్ మెటర్నిటీ ఇన్సూరెన్సు" ఉన్నది. అన్ ఎంప్లాయిమెంట్ ఇన్సూరెన్సు ఉన్నది. వర్క్ ఇంజ్యూరీస్ ఇన్సూరెన్సు ఉన్నది. న్యూజిలాండ్ నార్వేలాంటి చిన్నదేశాలలో ఇవన్నీ ఉన్నవి. ఇలాంటి చిన్నదేశాలలో ఇలాంటి సాంఘిక భద్రతా కార్యక్రమాలను అమలుపర్చినపుడు, ఎన్నో ప్రణాళికలు పథకాలు వేసుకొంటున్న మనం సోషల్ సెక్యూరిటీ ప్రోగ్రామ్స్‌కు సంబంధించిన ఒక అంశాన్నికూడ ప్రణాళికా కార్యక్రమంలో ఒక భాగంగా చేయకపోవటం దురదృష్టకరమైన విషయమని నేను చెప్పవలసి ఉన్నది. మన కాన్‌స్టిట్యూషన్ 43 వ సెక్షన్‌లో డైరెక్టివ్ ప్రిన్సిపుల్ ఆఫ్ స్టేట్ పాలసీ అనేదాంట్లో యీ విధంగా ఉంది—

"Directive Principles of State Policy: The State shall endeavour to secure by suitable legislation or by economic organisation in any other way to all workers, agricultural, industrial or otherwise, work, a living wage, conditions of work ensuring a decent standard of life and full enjoyment of leisure and social and cultural opportunities and in particular the States shall endeavour to promote cottage industries on an individual or co-operative basis in rural areas............"

హరిజనులలో, షెడ్యూల్డ్ కాస్టులు, షెడ్యూల్డ్ ట్రయిబ్స్‌లో, బేక్‌వర్డ్ క్లాసెస్ వారిలో నూటికి 99 మంది వ్యవసాయ కూలీలుగా ఉన్నారు. సామ్యవాద సమాజాన్ని సృష్టించటమే తమ లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేమాటలు నిజమైతే, డైరెక్టివ్ ప్రిన్సిపుల్‌లో ఎనెన్షియేట్ చేసిన మినిమమ్ వేజెస్‌ను ఎందుకు ఇంప్లిమెంట్ చేయటంలేదో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈ దేశంలో కోటానుకోట్లుగా ఉన్నటువంటి సామాన్య ప్రజానీకానికి, పేదలకు, షెడ్యూల్డ్ ట్రయిబ్స్, వెనకబడినజాతులవారికి సౌకర్యాలు కల్పించాలంటే మొట్టమొదట వారికి ఆర్థికంగా పురోభివృద్ధి కల్పించటానికి ప్రయత్నంచేయాలి. ఊరికే మాటలు చెప్పినందువల్ల ప్రయోజనంలేదు. మినిమమ్ వేజెస్ యాక్టు తప్పకుండా వెంటనే అమలుజరపాలి. మినిమమ్ వేజెస్ యాక్టు అమలుపర్చాలంటే పంటల కనీసధరలు స్థిరీకరింపబడాలి. కనీసధరలు నిర్ణయించినపుడే కనీసవేతనాలు నిర్ణయించాలి. కనీసధరలు నిర్ణయించటానికి యీ ప్రభుత్వము ఇంతవరకు పూనుకోవటంలేదు. మన ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వముపై వత్తిడితెచ్చి, కనీసధరలు నిర్ణయింపజేసి, కనీన వేతనాలు అమలుజరిపిస్తే తప్పనిసరిగా వ్యవసాయకూలీలు అభివృద్ధిచెందటానికి వీలుంటుందని నేను మనవిచేస్తున్నాను. హరిజన కుటుంబము నుండి వచ్చినవారు యీనాడు మనకు చీఫ్ మినిస్టర్‌గా ఉండటం చాల మంచిది. మన రాజ్యాంగాన్ని వ్రాసినవారు కూడ హరిజన కుటుంబానికి చెందినవారే. ఆ రాజ్యాంగాన్ని సక్రమంగా అమలుపర్చటానికి మన ముఖ్యమంత్రిగారు పూనుకోవాలని నేను కోరుతున్నాను. హరిజనాభ్యుదయం తప్పనిసరిగా చేయవలసిఉన్నది. "హరిజనులందరూ చాల భాగ్యవంతులైనారు; వారికి చదువువచ్చినది, ఉద్యోగాలు వచ్చినవి; ఇకముందు హరిజనాభ్యుదయం కోసం చేయవలసిన అవసరంలేదు" అని కొందరు అనుకొంటే, అది తప్పు అని తెలియజేస్తున్నాను. ఆనాడు గాంధీగారు, కొండా వెంకటప్పయ్యగారు, కల్లూరు సుబ్బారావు గారు హరిజన సంక్షేమం కొరకు ప్రయత్నం చేయకముందు ఉన్న హరిజనుల స్థితి కంటే, యీనాడు హరిజనుల స్థితి కొంత మెరుగై ఉండవచ్చును. జియ్యర్‌దాసు, కూర్మయ్యగారు, రాజేశ్వర రావుగారు, పున్నయ్యగార్లు ఇక్కడకు శాసనసభ్యులుగా వచ్చినంతమాత్రము చేత హరిజనాభివృద్ధి జరిగినట్లు అనుకొనటానికి వీలులేదు. వారు ఆర్థికంగా, సాంఘికంగా చాలా బలహీనంగా ఉన్నారు. వారికి అభివృద్ధి ఎంతో జరపవలసి ఉన్నది. అందుకు యీనాడు మనం పెట్టిన గ్రాంట్స్ చాల తక్కువగా ఉన్నవి. వారి కివ్వవలసిన డబ్బులో 9 లక్షల రూపాయలు తగ్గించటం ఆశ్చర్యంగా ఉన్నది. మన ప్రభుత్వం అనవసర అప్పులు చేసి, 40 కోట్ల రూపాయలు తృతీయ ప్రణాళికలో చెల్లిస్తున్నారు. అనవసరంగా అప్పులు చేయకుండా, సక్రమంగా

పనులు చేసుకుంటూ, యీ 40 కోట్ల రూపాయలలో కనీసం 30 కోట్ల రూపాయలు వారికి ఖర్చుపెడితే క్రమపద్ధతిలో వారిని అభివృద్ధిచేయటానికి వీలుంటుంది. వారికి ఉపయోగపడేటట్లు కుటీరపరిశ్రమలు అభివృద్ధిచేయాలని అనేకమంది గౌ. సభ్యులు చెప్పారు. కూర్మయ్యగారు మొట్టమొదటి నుండి దీనికొరకు ఆందోళన చేస్తున్నారు. వారి ఆందోళన అరణ్యరోదనంగానే కనబడుతున్నది. గ్రామాలలోని వ్యవసాయ కూలీలు, హరిజనులు, పేదవారు ఆర్థికాభివృద్ధిపొందేటట్లు ఒక ఇంటిగ్రేటెడ్ ప్లాన్, ఒక మాస్టర్ ప్లాన్ తయారు చేశారా అంటే లేదు. దుస్తులు కుట్టుకునేదానికి కొన్ని మిషన్స్ పెట్టినారు. నలుగురైదుగురుకు అప్పులు ఇస్తున్నారు. అందరూ అభివృద్ధిచెందటానికి అవసరమైన, సక్రమమైన పథకాలు వేస్తున్నారా అంటే లేదు.

Housing scheme యొక్క పరిస్థితి చూచినట్లయితే హరిజను లందరినీ ఇతరుల పాదాలక్రింద షుమారు 20 ఏండ్లకాలము దాసానుదాసులుగా చేసే పద్ధతిని ఈ ప్రభుత్వం అనుసరిస్తున్నదని చెప్పవలసివస్తున్నది. 250 రూపాయలు ఉచితంగాను, 500 రూపాయలు అప్పుగాను ఇస్తున్నది. 500 రూపాయల అప్పు కొరకు ఇతరుల దగ్గరనుండి హామీ తీసుకురావాలి. 20 ఏళ్ళవరకు హామీ ఉండాలి. 500 రూపాయల అప్పుకొరకు 20 ఏళ్ళవరకు హామీ తీసుకురావాలనేటట్లయితే వీ రందరు ఈ 20 ఏళ్ళు దాసోహం అని వారు ఎప్పుడు అవసరం అని పిలిస్తే అప్పుడు వెళ్ళాలి. వెళ్ళకపోయినట్లయితే మరల వారు నొక్కడానికి వీలువున్నది. 200 రూపాయలో, 300 రూపాయలో, 400 రూపాయలో **Housing** కొరకు వాళ్ళకు యిచ్చినట్లయితే స్వేచ్ఛగా వారు తమ గృహాన్ని నిర్మాణం చేసుకునేదానికి వీలు ఉండేది. పేదలుగా ఉండే హరిజనులు తమ గృహనిర్మాణం చేసుకునేదానికి వీలు లేకుండా ఎవరికో ఎవరికో లంకె పెట్టి ఈ డబ్బులు అన్నీ వారు తింటూవుంటే అడిగేదానికి వీలు లేకుండా ఉంటే **Housing scheme** ను ఎందుకు పెట్టాలి ? 250 రూపాయలు ఉచితంగా ఇచ్చినట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో ఎవరైన సరే ఇండ్లు కట్టుకొనేదానికి వీలు ఉన్నది. అలాగ చేయాలిగాని వారిని ఇతరుల పాదాలక్రింద పెట్టేటట్లుగా **Housing schemes** వేయకూడదని చెపుతున్నాను. తృతీయ పంచవర్షప్రణాళిక కాలంలో హరిజను లందరికీ యిండ్లు కట్టించేదానికి వీలు ఉన్నది. కాని ఈ ప్రభుత్వము చేయడంలేదు. అదేవిధంగా కార్మికుల గృహ నిర్మాణ సౌకర్యం ఉన్నది. ఈనాడు పట్టణాలలో, నేను వద్దని చెప్పను గాని, 1000 కోట్లరూపాయలు **urban housing schemes** కోసం పెట్టినారు. 200 కోట్లరూపాయలైన వ్యవసాయ కూలీలుగా ఉన్నటువంటి వారియొక్క, హరిజనులయొక్క వెనుక

బడిన వారియొక్క గిరిజనులయొక్క Housing scheme కోసం కేటాయించి ఉండినట్లైతే ఎంత బాగుండేదో ఆలోచించమని కోరుతున్నాను. ఇదేగాక ఈనాడు యింకో చిక్కు వచ్చినది. ఇళ్ళస్థలాలు యివ్వడంలోకూడ జిల్లా పరిషత్‌లకు వెళ్ళిన తరువాత చాల ఆలస్యం చేయబడుతున్నది. Land acquisition అనేదే చాల కష్టం. అలాగ ఉన్నప్పుడు Standing Committees లో వాళ్ళు నిర్ణయం తీసుకునేందుకే 2, 3 సంవత్సరాలు పడుతుంది. కొంతమంది హరిజన మిత్రులు సోషల్ వెల్‌ఫేర్, జిల్లాపరిషత్‌లకు యివ్వకూడదు అని అంటూవుంటే ఎందుకు యిలాగ అంటున్నారా అని అనుకునే వాళ్ళం. కాని అనుభవంమీద ఈ పనులన్నీ చాల ఆలస్యం చేయబడుతున్నాయనే విషయం సులభంగా తెలుస్తున్నది. హరిజనులందరినీ చేర్చి ఒక standing committee లో పెట్టినా ఆ standing committee నిర్ణయం చేసేదానికి కూడ కొంత time పడుతుంది యిళ్ళస్థలాల విషయంలో. అందుచేత దీనిని తప్పనిసరిగా పునః పరిశీలన చేయాలని కోరుతున్నాను. ఇక గవర్నమెంటు హాస్టల్స్ విషయం చూద్దాము. Nationalisation అనేది ఒక fad అయింది. ఈ fad అంతటా continue అవుతున్నది. Subsidised hostels ను తగ్గించాలని ప్రయత్నము చేస్తున్నారు. అది మంచిదికాదని చెపుతున్నాను. Subsidised hostels ఉండితీరాలి. అవి continue అయితీరాలి. ఒక్కొక్క కుఱ్ఱవాడికి 15 రూపాయలు ఇస్తున్నారు. 15 రూపాయలు చాల తక్కువ. ఇదేమి ఎంగిలిమెతుకులా వేసేదానికి ? మన బిడ్డలుగా ఉన్నటువంటి వారిని సంరక్షణ చేసేటప్పుడు అర్ధ కడుపు భోజనం పెడతారా? ఒక్క ముద్దపెట్టి చదువుకోమనేటట్లయితే బిడ్డలు ఎలాగ చదువుకుంటారు? వాళ్లు ఇతరులతో పోటీ చేయాలనేటట్లయితే ఎలాగ చేస్తారు ? వాళ్ళను చదివించదలచుకున్నట్లయితే తప్పనిసరిగా బాగుగా బువ్వ పెట్టండి. వాళ్ళందరు సంతోషంతో చదువుకునేటట్లు చేయండి. Training schools లో వాళ్ళకు 35 రూపాయలు stipend యిస్తున్నారు. ఈ పిల్లలకు 15 రూపాయలే యిస్తున్నారు. ఇది చాల అక్రమం. 25 రూపాయలైనా ఒక్కొక్క కుఱ్ఱవాడికి యివ్వాలని కోరుతున్నాను.

విముక్తజాతులకు సంబంధించి ఒక విషయం మనవి చేయాలి. వీళ్ళకు ఏవైన schemes ఉన్నట్లయితే అప్పటికప్పుడు పంచాయితీసమితులు, జిల్లా పరిషత్‌లు sanction చేయడానికి వీలులేదు. ఇవన్నీ కేంద్రప్రభుత్వానికి వెళ్ళాలి. బోయలకు ఒక బావి త్రవ్వాలనేటట్లయితే కేంద్రప్రభుత్వం sanction చేస్తేనేగాని బావి త్రవ్వుకొని నీళ్లుత్రాగేదానికి వీలులేకుండా ఉన్నది. వికేంద్రీకరణ అని ఒక ప్రక్కన చెపుతున్నారు. రెండో వైపున విముక్తజాతులకుగాని,

హరిజనులకుగాని ఏవైన స్కీములు sanction చేయాలంటే "అలవైకుంఠ పురంబులో, ఆమూలసౌధంబులో" అన్నట్లుగా అక్కడెక్కడో ఢిల్లీలో ఉన్న మంత్రిగారు signature పెడితేతప్ప యివి sanction కావు. ఈ పద్ధతి మంచిదికాదు. ఇది చాల తప్పు. పంచాయితీసమితులు, జిల్లాపరిషత్‌లు, వాటిని sanction చేసేందుకు వీలుకలిగించాలని కోరుతున్నాను. హరిజనులకు సంబంధించి ఏమి సౌకర్యం కలుగజేస్తున్నారో నేను ఒక లేఖ చదివి వినిపిస్తాను. ఇది fees exemption కు సంబంధించినది.

"నమస్కారములు,

ప్రస్తుతం నా భార్య S. S. L. C. పరీక్షకు కూర్చొనవలయునుగాని Director of Social Welfare Office నుండి exemption for fees రానందువలన 1961 మార్చికి కూర్చొనునట్లు చేయలేదు. Application for exemption from payment of examination fees for Harijans అనే form ఉన్నది. దానిని బడిద్వారా Director of Social Welfare కు సకాలంలో పూర్తిచేసి పంపినాము. కాని వారు ఈ తేదీ వరకు exemption పంపలేదు. ఈ department ఈ form లు పెట్టి ఎందుకుగాను హరిజన బాలబాలికలను మోసము చేయుచున్నది ? ఇటువంటి ఫారములను ఉపయోగించినందున ఏమి లాభం ఉన్నది ? Exemption యివ్వకపోవడంవల్ల ఆమె పరీక్షకు కూర్చొనుటకువీలులేకపోయినది. Commissioner of Government examinationsకు మరలచెప్పి ఆమెపరీక్షకు కూర్చునేటట్లుగా చేయ"మని జాబువ్రాశారు. Fees కు exemption ఇస్తామని ఒకప్రక్క చెపుతూ ఇంకొకప్రక్క ఫారాలు పంపించితే వాటిని sanction చేయకుండా ఉన్నట్లయితే పేదలుగా ఉన్నటువంటివారు ఎలాగ examination కు వెడతారో ఆలోచించమని అధ్యక్షులవారిని కోరుతున్నాను, మంత్రిగారినికూడా కోరుతున్నాను. మరొకటికూడ ఉన్నది. బాలకృష్ణ, B. A., B. L. బాగా చదువుకొన్నవారు. వకీలుగా నమోదు కావాలి. బోర్డు కట్టుకోవాలంటే 695 రూపాయలు కట్టవలసి ఉన్నది. 27-8-1960 తేదీన ఆయన examption కు వ్రాసుకున్నారు. Chief Minister కు 2 సార్లు వ్రాసుకున్నారు. Social welfare మంత్రిగారికి వ్రాసుకున్నారు. రెవెన్యూ మంత్రిగారికి వ్రాసుకున్నారు. అలాగ వ్రాసుకుంటే 28-2-1961 వ తేదీన మీరు పంపించిన పిటిషన్‌కు 2 రూపాయలు court fee వేసి ఇవ్వమని పంపినారు. రిమైండర్ పంపితే court fee కావాలి అన్నారు. అంతకుముందు పంపిన application కు court fee affix చేసివున్నది. దానికి reminder పంపిస్తే 10-8-1961 వ తేదీన, 8, 9, నెలల తరువాత court fee

వేయాలని త్రిప్పిపంపినారు. ఈ విధంగా చేసేటట్లయితే వాళ్ళకు exemption ఎలాగ వస్తుంది? ఇంత ఆలస్యం ఎందువల్ల చేయవలసివచ్చింది? Chief Minister కు 2, 3 సార్లు వ్రాసుకున్నప్పటికీ telegram ఇచ్చినప్పటికీ ఇంతవరకు దానిని గురించి ప్రయత్నం చేయలేదు. అంటే—grants పెట్టినా, వాళ్ళకు ఏవిధంగా సక్రమంగా అందకుండా పోతున్నాయో మీరే ఆలోచించాలని కోరుతున్నాను. ఏమైనప్పటికినీ ఒక్క విషయం మాత్రం జాగ్రత్తగా ఆలోచించాలి. హరిజనాభ్యుదయం కావాలని అనుకున్నామా sincere గా వారికి అభ్యుదయం కలిగేటట్లుగా సౌకర్యాలు కలిగించేందుకు ప్రయత్నం చేయాలి గాని హరిజనాభ్యుదయం అనే పేరుతో ఏవో కొన్ని డబ్బులు అక్కడ పెడితే మంచిది అని అనుకుంటే లాభం లేదు. హరిజనులకు, backward communities కు ఎక్కువ సౌకార్యాలు కలిగించుతాము, వారినికూడ అభివృద్ధిలోకి తెస్తాము అని Constitution లో చెప్పినా, ఈనాడు వారు ఎందరు ఉన్నారో లెక్కలు తీయడానికికూడ కేంద్రప్రభుత్వం ఒప్పుకోకపోవడం వల్ల వారికి తీరని నష్టం కలుగుతున్నది. కేంద్రప్రభుత్వం వారికి ఏ నిష్పత్తిలో scholarships ఇవ్వవలసి ఉన్నదో లెక్క పెట్టడానికికూడ వీలులేకుండా పోతున్నది. దీనివల్ల చాల చిక్కువస్తున్నది. వెనుకబడిన కులాలవారికి సౌకర్యం కలిగించే విషయంలో కేంద్రప్రభుత్వం తప్పుచేస్తున్నదనే అనవలసి ఉన్నది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు వారికి సౌకర్యం కలిగించినందుకు ముఖ్యమంత్రిగారిని తప్పని సరిగా అభినందించాలి. కేంద్రప్రభుత్వంమీద ఒత్తిడితెచ్చి వారికి ముందు ఉన్నటువంటి సౌకర్యాలు ఏ మాత్రం తగ్గకుండా, ఎక్కువ సౌకర్యాలు కలిగేటట్లు చేయాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని కోరుతున్నాను.

*శ్రీ నంబూరి శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం - రిజర్వుడు) : అధ్యక్షా, ఈ సోషల్ వెల్ఫేర్ డిమాండును బలపరుస్తూ నేను తమద్వారా కొన్ని విషయములు యీ సమయములో తెలియచేయ దలచుకున్నాను. హరిజన సమస్య రాగానే-జియ్యర్ దాసుగారి భుజభల కీవి; రాజేశ్వరరావుగారినడక; పున్నయ్యగారి భాషచూసి దేశమంతా యిదేవిధంగా వుందనుకోవడం చాల అన్యాయమైన విషయం. ఎప్పుడో—ప్రభుత్వదృష్టిలో లేనప్పుడు—కందుకూరి వీరేశలింగం పంతులుగారు, పీఠికాపురాధిపతులు, రఘుపతి వెంకటరత్నంనాయుడు గారు, గూడూరు రామచంద్రరావుగారు, వేమవరపు రామదాసు పంతులుగారు, యిటువంటి పెద్దలు దీనిని కోట్లాది ప్రజానీకానికి సంబంధించిన సాంఘిక సమస్యగా తీసుకుని దీని పరిష్కారానికి అనేక గ్రంథములు వ్రాసి, యితరవిధాలుగాను కృషిచేశారు. ఎక్కడో—ఒక్క దక్షిణాఫ్రికాలోతప్ప ఒక మానవుణ్ణి

కాన్ సెన్ట్రేషన్ కాంప్సుగా, ఊరికి దూరముగా తీసుకెళ్ళి, బాహ్యప్రపంచానికి ఏమీ సంబంధంలేకుండా పెట్టడం- అతను ఏమి నేరంచేశాడని యీ శిక్ష విధించడం ? ఖూనీ చేసినవానికైనా పరిమిత కాలము దాటినతరువాత రిలీజ్ చేయడం ఉంటున్నది. కాని, ఏమీ నేరంచేయని యితనికి ఎందుకింతశిక్ష ? దీనిపై అనేక గ్రంథములు రచింపబడినవి. ఉన్నవ లక్ష్మీనారాయణపంతులుగారి రచనలుగాని, మంగిపూడి వెంకటరత్నశర్మగారి రచనలుగాని చూస్తే వీరిసంస్థ ఎంత హృదయవిదారకంగా ఉన్నదో తెలుస్తుంది. ఒకప్రక్క స్త్రీలు, మరొక ప్రక్క హరిజనులు పరిస్థితి యిలాగేవుంది. స్త్రీలు, హరిజనులుకూడ అయిన మీకు నేను ప్రత్యేకంగా యీ విషయంగూర్చి తెలియజేయవలసిన అవసరం లేదు.

బ్రాహ్మణః క్షత్రియో
వైశ్యః త్రయోవర్ణః
ద్విజ్యాతయాః చతుర్థోయకశాతస్థు
శూద్రో నాస్తితుపంచమ—

అని గ్రంథప్రమాణములే వున్నవిగదా.

భారతవర్షమందు ఘనపండితుడై స్మృతికర్మ మండలిన్
పేరు వహించినట్టి ఆ మనువే ద్విజ, బాహుజ, వైశ్య శూద్ర
వారల జాతులేగలవు నాస్తితు పంచమయంచు మున్నే
నిర్ధారణ చేసి చెప్పెనుగదా—

అని మనుబ్రహ్మ నాలుగువర్ణాలు ఏర్పాటు చేసినప్పటికి—రెడ్లు అన్నిపనులు చేసుకుంటూ, కాఫీహోటళ్లు మొదలు చెప్పుల కొట్లుకూడ పెట్టుకుంటున్నారు. బ్రాహ్మణులు వేదములు వదిలిపెట్టి అన్ని ఉద్యోగాలలోను ప్రవేశిస్తున్నారు. హరిజనులుమాత్రం అటువంటి పనులేమీ చేయకూడదు. నా భార్య అందగత్తె అయినా, ఎంత శుచిగావున్నా చివరకు యిన్ని శనగలువండి, ఊళ్ళోకివెళ్ళి అమ్ముకొనడానికి వీల్లేదు. నువ్వెవరు అంటారు ? తక్కినవాళ్ళు ఎవరుచేసినా కొనడానికి అభ్యంతరముండదు. గులామ్‌జాం, లడ్లుచేయడం చేతకాకపోయినా, వేరుశెనగలువండి తీసుకెళ్ళితే ఎవరునువ్వు అనే స్థితిలో యింకా భారతదేశం ఉందంటే—హరిజనులు ఏవిధంగా బాగుపడినట్లు. ఎవరో? ఒకరు ముఖ్యమంత్రి అయితేను, ఒకరు డెప్యూటీ స్పీకర్ అయితేను వారిద్దరి కొలబద్దతో చూస్తే భారతదేశంలోని హరిజను లందరూ చాలా అభివృద్ధి చెందారని అనుకోవచ్చు. కాని, హరిజనుల వరిస్థితి నిజానికి ఆ విధముగాలేదని మీకు మనవిజేస్తున్నాను. ఈ సందర్భములో ఉదాహరణగా మరో రెండు విషయాలు నేను మనవిజేయ దలచుకున్నాను.

గాంధిమహాత్మునివలన, ఇతర కాంగ్రెసు కార్యకర్తలవలన, సాంఘిక సంక్షేమకార్యకర్తలవలన మనదేశంలో హరిజనులలో చదువుకున్నవారు కొంత మంది వచ్చారు. లెక్క చూస్తే 29 వేలమంది దేశం మొత్తంమీద హరిజను లున్నారు. ఉద్యోగార్హతలు కలిగిన వీ రందరూ ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్‌లలో రిజిష్టర్ చేసుకున్నారు. కాని వీరికిమాత్రం ఉద్యోగాలు రావడంలేదు. ఎందు కంటే ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్‌లో వేలమంది రిజిస్టర్ చేయిస్తుంటారు. వీరు మొన్నమొన్ననే పాస్ అయి వెళ్ళడంవలన సీనియారిటీ ఉండకపోవడం జరుగు తున్నది. మిగతావారితోబాటు అతన్నికూడ వరుసలో చూస్తే అతనేవిధంగా ముందుకు వస్తాడు? కనుక వారు వచ్చిన వారు వచ్చిన వెంటనే సీనియారిటీ అని చూడకుండా వెంటనే - ఒక పదిహేను రోజులలోగాని, నెలలోగాని - ఫస్టు లిస్టులోనే ఉద్యోగాలు కల్పించే ప్రయత్నము ప్రభుత్వం చేయవలసివుంది. మంత్రిగారు ఈ విషయాన్ని నోట్ చేసుకోవాలి. ఆ విధంగా చేస్తే కొంతవరకు వారి అభివృద్ధికి కృషిచేసిన ట్లవుతుందని మనవిజేస్తున్నాను.

ఇకపోతే డైరెక్టు రిక్రూట్‌మెంట్ విషయ మున్నది. మదరాసు ప్రభు త్వముతో కలిసి వుండగా ఎవరినైతే డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా నియ మించారో వారుమాత్రమే ఇప్పుడు ఉన్నారు. ఆ తరువాత డైరెక్టు రిక్రూట్ మెంట్ అనే మాటే ప్రభుత్వం అనలేదు. అయితే 18 శాతమును 20 శాతముకు పెంచా మంటారు. ఎగ్గొట్టేవారికి పత్ర మెందుకు? అన్నట్లు ఎంత పెంచినప్ప టికి లాభ మేముంది? పర్సనాలిటీ బాగోలేదు అంటారు. అధ్యక్షా, పర్సనాలిటీ ఎట్లా బాగుంటుంది? మిమ్మల్నిగాని, నన్నుగాని పెద్ద జాతులనుండి వచ్చిన వారితో పోల్చి చూస్తే ఎట్లా సరిపోతాము? అండర్ నరిష్‌మెంటులో పుట్టా మయ్యే, చిన్నప్పుడు సరిగా ఆముదం, పాలుకూడ లేకుండా దుర్గంధభరితమైన వాతావరణములో ఊరికి కొంత దూరమున, వల్లకాటికి చేరువ, జానెడు మంచములో-అదికూడ కుక్కిమంచం, నల్లుల మంచంలో పుట్టినవారు ఆరోగ్య కరముగా ఎలా వుంటారు? అందువలన పర్సనాలిటీ బాగోలేదు; పర్సనల్ ఫైల్ అంతకంటే బాగోలేదు అంటే, అందులో అర్థ మేమిటి? ఎందుకు పర్సనల్ ఫైల్ బాగుంటుంది? సబ్-యినస్పెక్టర్‌గారి వద్ద వుంటే హెడ్ కానిస్టేబుల్‌కు వారి పిల్లను ఎత్తుకోకపోతే వాడి పర్సనల్ ఫైల్ బాగుం డదు. ఇంటికి కూరగాయలు సక్రమంగా తీసుకొచ్చి యివ్వకపోతే, అమ్మగారి అంగవస్త్రాన్ని ఉతికి నిమ్మచెట్టుపై ఆరవేయకపోతే వాడి పర్సనల్ ఫైల్ బాగుండదు. అసలు ఎవరి పర్సనల్ ఫైల్ బాగుందని నేనడుగుతున్నాను. ఇతర వర్ణాలలో కమ్మ, రెడ్లుగా వున్నవారిలో పర్సనల్ ఫైల్ బాగోక

యింక రెండు, మూడు రోజులలో డిస్మిస్ అవుతారనుకున్న వారికి ప్రమోషన్ యిచ్చి తీసుకొచ్చి పెట్టారు. నేను ఋజువుచేస్తా నీ విషయాన్ని; నేను సవాల్ చేస్తున్నాను. మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను. ఒక విషయం గమనించండి. ఇంతమంది సభ్యు లుంటే, మంత్రులుగా అయిదారుగురు రెడ్లు వుండవచ్చును గాని, కాపులకు ఒకటి యిచ్చా రనుకోండి—హరిజనుల గిరిజనుల విషయం వచ్చేప్పటికి ఒకటి కూడా లేకపాయె. ఇదేమిటి? అంటే ముఖ్యమంత్రి హరిజనుడు గదా, ఇంకా హరిజన మంత్రి ఎందుకంటారు? అధ్యక్షా, ఒకరు కాదు, తొమ్మిదిమంది వుంటే గాంధీగారు సంతోషిస్తారు. తొమ్మిదిమంది స్వీకర్సు అయితే గాంధీగారికి అక్కడ రిజర్వుడ్ సీటు యిస్తారు. ఈ లోపల ఎంత సేపు ఉంటారులెండి- రెండు మూడు రోజులు. మొన్ననే నేను చెప్పాను.

'ఫ్రంటు బాక్ అవుతుంది
బాక్ ఫ్రంటవుతుంది
ఫ్రంటు బాకులు రెండు జంటగా పోతాయి
శివ గోవింద గోవింద......'

నిన్న కలిసిపోయారు. అయిపోయింది. విదేశాల నుంచి వచ్చి, మన మాలపల్లెలను చూసి, విశ్వశాంతిదూత శ్రీ నెహ్రూగారిని ఎన్నికోట్ల రూపాయలు ఎంత మంది హరిజనులకు అందినది? అని అడిగితే- తడుముకోవలసివచ్చింది; కాళ్లు గడగడ వణికినవి తప్ప అనేక సమస్యలపై చెప్పినట్లుగా దీనిపై చెప్పలేకపోవడం జరిగింది. ఆ విధంగా సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో పడ్డాము. ఎందుకంటే- కాంగ్రెస్ పెద్దలుగా నున్నవారు మొదట వారి భార్యలు, పిల్లలు, ఇంట్లో విధవావిడకూడ వంకాయలు జాడించి, పంచదార కూడ నీళ్లలో కడిగి ఇంట్లోకి తీసుకెళ్లే పరిస్థితిని త్యజించి, హరిజనులకు సేవచేశారు. అయితే వారి పర్సంటేజ్ తగ్గిపోయి, పార్టీప్రాబల్యం ఎక్కువైపోయినది. కాంగ్రెసువాదులు, సోషలిస్టు కాంగ్రెసువాదులు, కమ్యూనిజం, యింకా యిటువంటి ఇజాలతో ఒక కన్ఫ్యూజన్ బయలుదేరినది యీనాడు. వీరికి ప్రిఫరెన్సు యివ్వాలని, నిజంగా సహాయంచేయాలనే భావం పోయి, రాజకీయాలు ప్రతివిషయంలోను ప్రవేశించి, మా ప్రభుత్వం వస్తే అన్నం వండుకోనవసరంలేదు, గుడ్లు పైకొచ్చేవరకు గులాబ్ జామ్ తినవచ్చు, ఆయాసం వచ్చేంతవరకు పాయసం తినవచ్చు అని ఒక పార్టీ చెబుతుంది. హరిజనులు మాకు వోట్లు వెయ్యలేదు, విభాగింపబడింది అనేవారు మరొకరు. అంతా ఒకరికి ఎవరు వేశారు? రెడ్లు వేశారా? రెడ్లు విభాగింపబడలేదా? కాపులు విభాగింపబడలేదా? చివరకు స్త్రీలలో సైతం విభాగింపబడలేదా? కొంతమంది ఫ్రంటు అయితే, కొంతమంది బాక్ అయారు.

అటువంటి చిన్న కారణాలు తీసుకుని హరిజనులకు ఏమీ చేయగూడదనుకొనడం అన్యాయం, అధర్మం అని మనవిచేస్తున్నాను. మీది మాతృ హృదయం ; మా హృదయావేదనను అర్థం చేసుకొనగలరు. మీరు డెప్యూటీ స్పీకర్ కావడం హరిజనుల అదృష్టం, ఆనందదాయకమైన విషయం. దేశంలోని అందరూ మీ లెవెల్‌కు రావాలంటే ఎంత ప్రిఫరెన్సు, స్థానం యివ్వడం ఎంత అవసరమో ఆలోచించాలి.

సమయదానం చేయాలని రాత్రే ఒక సర్క్యులరు వచ్చింది, అధ్యక్షా. మీరు చూసుకోకుండా వచ్చారేమో ! నేను దిక్కుమాలిన హరిజనుణ్ణి. 30 సంవత్సరాలనుంచి యావద్భారతదేశంలో తిరిగి కష్టించి పనిచేసిన వారికి మీరు సమయదానం చేయకపోతే—హరిజనుడికి హరిజనులైన వారే సమయ దానం చేయకపోతే ఎవరు హర్షిస్తారు, అధ్యక్షా ? అదే నేను అడుగుతున్నాను. హాయంల్లే మాట్లాడతాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : రాత్రి సర్క్యులర్ ఏమిటి, అధ్యక్షా.

శ్రీ నంబూరి శ్రీనివాసరావు : మగవారికి హాస్టల్సు ఎక్కువ పెట్టారు. దానికి ప్రపోర్షనేట్‌గా స్త్రీలకు హాస్టల్సు లేవు. ప్రతి మగవాడు ఏదో ఒక వయస్సులో వివాహం చేసుకోవాలికదా ! ఇపుడు హరిజనులలో హరిజనులు చదువుకున్నవారు లేక మతాంతరులై పోతున్నారు. ఈ విషయం సీరియస్‌గా తీసుకోవాలని అంటున్నాను. ఏడుకోట్లమంది హరిజనులు ఇతర మతాలలోనికి పోకూడదనే భావంతోనే పూనా పాక్టు సందర్భంలో గాంధీమహాత్ముడు తన ప్రాణాన్నికూడ సమర్పించడానికి సిద్ధమైనాడు. అందుచేత ప్రతిచోట ప్రపోర్ష నేట్‌గా వెయ్యి గ్రాంట్లు మగవాళ్ళకు ఇస్తే వెయ్యి గ్రాంట్లు ఆడవాళ్ళకు ఇస్తేనే వివాహం జరుగుతుంది. లేదా, inter-caste మారేజిని చేసుకుంటే— హరిజన స్త్రీని చేసుకుంటే ఈ 5 ఎకరాలు పొందడానికి అర్హుడు, లేదా ఫలానా ఉద్యోగాలకు వేరే అర్హతలను పాటించ నక్కర లేకుండా అర్హుడవుతాడు అనే రీతిగా ఏమైనా అంటే, హరిజన అమ్మాయి బాగుంటే, చదువు వుంటే, ప్రిఫరెన్సు కూడ వస్తుంది. కాబట్టి ఇందులో ఏముంది, మనలో మనకేమి అని చేసేసుకుంటారు. తద్వారా కొంతవరకు అంతర్వర్ణ వివాహాలు జరుగుతాయి. ఉద్యోగాల విషయంలో చూస్తే పరిస్థితి చాల ఘోరంగా చాల భారంగా ఉంది. మీకుకూడ తెలిసిన విషయమే. మీరుకూడ పైరవీలు చేసే ఉన్నారు అనేకచోట్ల. మేముకూడ పైరవీలు చేస్తూనే ఉన్నాము. ఏ పైరవీలు చేసినా మిసిల్ కనబడ లేదనో miss అయినదనో తఖ్వీ చేయలేదనో ఏం, జర్రా ఇపుడే వచ్చినావ్, నిన్న రాకూడదా అనో చెబుతున్నారు. కాని సరియైన పద్ధతిలో హరిజనులు

వచ్చినారు, వారికి ఏదైనా సహాయం చేయాలనే సత్సంకల్పం ఎందుచేతనో ఉద్యోగబృందంలో కనిపించడంలేదు. వీరందరూ గాంధేయులు కారు; మార్క్సిస్టులు కారు; సోషలిస్టులు కారు; స్వతంత్రేయులు కారు; వీరంతా ఆ బ్రిటిషు రిజీమ్ లైములో ఆ లై కట్టుకొని, ఆ పోజ్, ఆ కళ్ళజోడు, ఆ కీవి, ఆ తాకు, ఈ కీకు నేర్చుకున్నారే కాని అయ్యో, ప్రజాసేవకులము, ప్రజల ధనంతో టి. ఏలు, డి. ఏలు తీసుకుంటున్నాను, మన భార్య కట్టుకునే చీని చీనాంబరాలు ప్రజల చెమటబొట్లు, వారికి ఏదైనా సేవ చేయాలనే సంకల్పం కలిగి ఉద్యోగ బృందంలో మార్పు రాకపోతే, వారికి అన్నింటికి అనుమానమే వస్తే అన్నింటికి గుండెదడ వస్తే, 10 రూపాయల బిల్లు ఛెక్ చేయడానికే ఆయాసను, గుండె దడ, నిస్పత్తువ వస్తే ఎట్లా? ధైర్యంగా, చూచిన రూల్సు మేరకు, వెళ్లగానే ప్రతివారికి ఇచ్చే పరిస్థితిలో వారు ఉండాలి కాని అంతా అనుమానమేనా? థామస్ అని ఏసుక్రీస్తుకు ఒక శిష్యుడు ఉండేవాడు. ఆ రంధ్రంలో వ్రేలుపెట్టి చూస్తే కాని చస్తే నేను ఒప్పుకోను అన్నాడు. ఆ స్థితిలో ఉండిపోయింది మన staff అంతా. I am very sorry, అధ్యక్షా, Clear cut instructions ప్రభుత్వంనుంచి వెళ్ళవలె; clear గా అర్థంచేసుకోవలె. వారు చాల prompt గా ఉండాలి. వెళ్లినపుడు ఇవ్వగలిగింది, లేనిది చెప్పాలి. శ్రీకాకుళం నుంచి రెండు గ్రాంట్లకోసం హరిజనుడు చద్దన్నం మూటకట్టుకుని ఇక్కడకొస్తే రూల్సు కోసమో, రిగ్యులేషన్సు కోసమో అవునో, కాదో చెప్పకుండా మార్చి 31 వరకు చెట్లక్రింద పడి, మరల తిరిగి ఇంటికి వెళ్ళేటప్పటికి ఇంట్లో కూటికి లేదు, ఇరువురికి మాటలు లేవు ; తిరుగుబాటే కాని, జరుగుబాటు లేని స్థితిలో మొగుడూ పెళ్ళాలు తన్నుకునే స్థితి తెస్తోంది ప్రభుత్వం. ఇది చాల విచారకరమైనది. ఇవ్వగలిగిన గ్రాంట్లు ఏమిటో, అడిషనల్ గ్రాంట్లు ఏమిటో, పర్మనెంట్ ఏమిటో ముందుగానే యిచ్చి, వాటిని పర్మనెంట్ చేసి, వారిని సస్పెన్సులో పెట్టకుండా dispose of చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, స్త్రీలలో బుట్టలు అల్లేవారున్నారు. లేసు కుట్టేవారున్నారు. వ్యవసాయ కూలీ స్త్రీలకు సంవత్సరం మొత్తంమీద మూడు మాసాలకంటే ఉద్యోగంలేదు. అధ్యక్షా, ఏదైనా పావలా, అర్ధా తెస్తే అందులో మగవాడు ఎక్కువ పరసెంటేజి కొట్టేస్తాడు, అనేక కారణాలవల్ల, తమకు తెలుసు. అధ్యక్షా, వారికై బుట్టలు అల్లే కో-ఆపరేటివ్ సొసైటీలు, లేసులు అల్లే సొసైటీలు, తంగేడు చెక్క కొట్టే సొసైటీలు, తాటిపీచు సొసైటీలు, ముష్టిగింజలు తెచ్చే సొసైటీలు, పందులను పెంచే సొసైటీలు, కోళ్ళను పెంచే సొసైటీలు పెట్టించి హరిజన స్త్రీలకు ఆధారం కలుగచేయాలి. హరిజన స్త్రీలు ధైర్యంగా ఉంటే, బలంగా ఉంటే వారికి పుట్టే బిడ్డలు కల్లూరి సుబ్బారావుగారి వంటివారు

పుడతారు. లేకపోతే వాబోటి అర టికెట్టుగాళ్ళు పుడతారు. నూటికి సగం మంది స్త్రీలుంటే, అందులో నాలుగవ వంతు అయినా హరిజన స్త్రీలు నశించి పోతే వ్యవసాయం నశిస్తుంది. ఊడ్పులు ఊడ్చేవారు, పంటలు పండించేవారు, ఏతాము త్రొక్కేవారు ఉండరు. ఈ హరిజనులు పోయినపుడు ఈ సృష్టియే లేకుండా నిర్మానుష్య మయిపోయే ప్రమాదము ఉందనే విషయంగా నేను మాట్లాడుతున్నాను. కేవలం నా జాతికోసమే నేను మాట్లాడ్డం లేదు. ఈనాడు పంచవర్ష ప్రణాళికలను అమలు చేయాలని డబ్బు అప్పు తెస్తున్నాం. అయ్యో ఇరవై లక్షలే అంటే ఎట్లా? లక్ష అంటే ఏమిటి - రెండక్షరాలు, రామదాసు గారు పన్నుకు కట్టిన డబ్బును తీసుకుని బందిఖానాకు వెళ్ళారు.

సీతమ్మకు చేయిస్తి చింతాకు పతకాము రామచంద్రా!
ఆ పతకంలో కొడితీని పదివేలు కమిషాను రామచంద్రా!
అయ్యోయ్యో, అంతా నేనే కొట్టినాము అనుకున్నావా—
అందులో కంసాలి అర్ధభాగము కొట్టే రామచంద్రా!
అందుకే నేనిప్డు బందిఖానలో ఉంటి, రామచంద్రా!

ఈ విధంగా ఆయన repentence కూడ ఒప్పుకున్నాడు ఆ రోజుల్లో. తృతీయ ప్రణాళికకు అని ఇతర దేశాలనుంచి డబ్బు అప్పుతెచ్చి హరిజనులకు ఖర్చుచేస్తే తీర్చుకునేవారెవరు — హరిజనులే! వారు పనిచేస్తేనే ప్రొడక్షన్ రంగంలో వృద్ధి కనిపించేది. ఆ అప్పు అంతా తీర్చేది సంజీవయ్యగారు కాని, ఆర్థికమంత్రి గారు కాని, నేనుకాని కాదు. చంద్రమౌళిగారు అంతకంటె కాదు. ఆ టైమ్‌కు రిటైర్‌మెంట్ తీసుకుని చంద్రమౌళిగారు రామాయణము చెబుతూంటారు. నేను శిష్యా అంటూ హరికథలు, సిరికథలు చెప్పుకుంటూ ఉంటాను. భావి జాతికి 10 కోట్ల రూపాయలు తెచ్చి ఖర్చుపెట్టండి, వాడే తీర్చుకొంటాడు. తిందాం, తిందాం అని ఈ వ్రేలు అందట; ఎక్కడ తెచ్చుకుని తిందామని ఈ వ్రేలు అందట; అప్పుతెచ్చుకుని తిందామని ఈ వ్రేలు అందట; ఎట్లా తీరుద్దామని ఈ వ్రేలు అందట; ఎగగొడదామని ఈ వ్రేలు అందట. ఎగగొట్టే జాతి మాత్రం హరిజనులుకాదు. (నవ్వులు) అక్కయ్యగారు నవ్వుతున్నారు. రూపాయిలు మూటలు ఇచ్చి పంపిస్తారు ట్రెజరీలో కట్టాలని. ఎంతోమంది కరణములు misappropriate చేసినారు కాని ఈ రూపాయల మూటలు తీసుకువెళ్ళి ఇచ్చినవారిలో ఫలానా హరిజనుడు ఇన్ని రూపాయలు ట్రెజరీలో కట్టకుండా తిన్నాడు. వాడికి శిక్షపడింది అని చెప్పగలుగుతామా, అక్కగారూ, నేను surrender అయిపోతాను; నా కూతురిని కట్నం లేకుండా ఆమె కొడుక్కు ఇస్తాను అని చెబుతున్నాను! (నవ్వులు). బస్సురూట్ల పర్మిట్లు, ఎక్స్‌పోర్టు పర్మిట్లు ఇస్తున్నారు. 1951 వ సంవత్సరంలో ఎవరు వర్తకం చేశారో, అపుడు మూడు

బస్సులను ఎవరు కలిగివున్నారో వారే బస్సులు నడపడానికి అర్హులు అంటే— 1951 వ సంవత్సరానికి మా తాత కుందేళ్ల అమావాస్యకు గెడ్డం గొరుక్కుంటే మరల నేరెళ్ల అమావాస్యకు గెడ్డం గొరుక్కునేవాడు — అరుమాసాలకు! ఆ రూల్సు తెచ్చి ఇప్పుడు పెడితే ఎట్లా? నేను ఎవరిదగ్గరకైనా పోయి పది వేలు తెచ్చి వర్తకం చేయాలంటే ఈ రూలు అడ్డం వస్తుంది. లారీలలో iron ore కు 50% రిజర్వ్ చేసినట్లే 5% కాని 10% కాని బస్సు పర్మిట్లలో ఈ దీన జాతికి రిజర్వ్ చేయడం విధికాదా! కనీసం మీరు ఉండగా, అక్కడ సంజీవయ్య గారు ఉండగా ఈపని చేయించ లేరా? ఎవరయినా అడ్డుపడతారా; కమ్యూనిస్టులు అడ్డుపడరు—నాకు తెలుసు. స్వతంత్ర పార్టీవారు అసలే అడ్డుపడరు—నాకు తెలుసు. కాంగ్రెసువారే అడ్డు పడతారంటే, నిజమైన కాంగ్రెసువారు అడ్డు పడరు. అడ్డుపడేవా రెవరైనా వుంటే వారిని ఏ కాతాలో జమకట్టాలో కట్టివేయండి. ఆఖరుగా సమయం ఇచ్చినందుకు మీకు నమస్కరించి మనవి చేయునది ఏమన సంతకాలు పెట్టిన 80 మంది హరిజన శాసనసభ్యులు, మిత్రులు రాజేశ్వరరావుగారు చెప్పిన విషయాలలో 'A' నుండి 'Z' వరకు బలపరుస్తూ మీకు నమస్కారాలు ఇస్తూ ఎప్పుడైనా ఇట్లాగే కాస్త భవిష్యత్తులో కనికరిస్తూ వుండవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ కె. సుదర్శనరావు (పాల్వంచ) : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన సోషల్ వెల్ఫేర్ డిమాండును బలపరస్తూ, కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. సాంఘిక సంక్షేమ శాఖ అనే పేరు యతిప్రాసలు కలిసేటట్లు బాగానే ఉంది. అంతవరకు బాగానే కనబడుతుంది కూడా. ఇన్నికోట్ల రూపాయిలు హరిజనుల మేలు కొరకై, వెనుకబడినవారి మేలు కొరకై ఖర్చుపెడుతున్నాము కదా! ఈ నంబూరి శ్రీనివాసరావు, రాజేశ్వరరావు, సుదర్శన్ ఇట్లా అంటారేమి, ఇంత ఖర్చు అవుతున్నదికదా అని కొందరికి అనిపించవచ్చు. ఏదైనా అడిగినపుడు 5 కోట్ల రూపాయిలు అలాట్‌చేసాము, 10 కోట్ల రూపాయిలు అలాట్‌చేసామని సంఖ్యా మాన్ని రూపాయిలు, నయాపైసలలో కొలవడం కంటె ప్రథమ ప్రణాళికలో కాని, ద్వితీయ ప్రణాళికలో కాని మనం ఆమోదించిన డబ్బు ఖర్చుఅయిన తరువాత హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన జాతులకు ఎంతవరకు ఉపయోగించింది, ఎంతవరకు వారు ముందుకు వచ్చారు అనేది పరిశీలిస్తే ఈ డబ్బు ఎంతమాత్రం సరిపోదని స్పష్టంగా తెలుస్తుంది.

మంత్రిగారు తాము యిచ్చిన నోట్‌లో తెలియజేశారు. ద్వితీయ ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రాంతానికికంటె తెలంగాణాకు కేటాయించిన

మొత్తంలో చాల తేడా ఉందని వారన్నారు. ద్వితీయ ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రాంతంలో కొంత డబ్బు కేటాయించబడినది. తెలంగాణా ప్రాంతంలో కొంత డబ్బు కేటాయించబడినది. అక్కడ హరిజనులకు ఆ డబ్బుతో లాభం కలిగినందుకు సంతోషమే. తెలంగాణాలో కేటాయించబడిన డబ్బు చాలా తక్కువ. కనీసం మూడవ పంచవర్ష ప్రణాళికలోనైనా ఆ లోటును తీర్చడానికి ఏమాత్రం ప్రయత్నం కనబడుతోంది. అందుచేత ముఖ్యమంత్రిగారు పరిశీలించి, తెలంగాణాలోని హరిజనుల సంక్షేమానికి ఎక్కువ డబ్బు కేటాయించి, తేడాలను రూపుమాపాలని కోరుతున్నాను. గిరిజనుల అభివృద్ధికి డబ్బు కేటాయించి, పని చేస్తున్నారని రిపోర్టులో తెలియజేశారు. పాలవంచ, ఎల్లందు, బూర్గుంపాడు గిరిజనుల అభివృద్ధి కోసం కొంత కార్యక్రమం జరుగుతున్నమాట నిజమే. కాని కార్యక్రమాలు కాగితాల మీద ఎక్కువ ఉంటుందేమోనని నాకు అనుమానం. గిరిజనులలో కొంతమంది బాగుపడితే బాగుపడినారేమో. మన ప్రణాళికలలో చదువుకొనడం, మంచి బట్టలు కట్టుకోవడం అనే సిద్ధాంతంతో పనిచేస్తున్నాం. వారు మంచినీళ్లకు ఎనిమిది మైళ్ళు పోయి తెచ్చుకోవలసిన పరిస్థితి, తినడానికి తిండి లేక గడ్డలు, కాయలు తింటున్న పరిస్థితి తొలగించి, ఆహారము, నీరు వారికి సరఫరా చేసినతరువాతనే వారు చదువుకోమంటే చదువుకుంటారు. కాని కేవలం బడులు పెడతాం, మా ప్లానులో కాగితంమీద ఫలానా కోయగూడెంలో స్కూలుఉన్నట్లు చెప్పుకోడానికివీలుగామాత్రమే ప్రయత్నిస్తే చాలదు. వ్యవసాయమునకు తోడ్పడి, మంచినీటి వసతి కల్పించి, ఇళ్ల వసతులు కలిగించిన తరువాతనే వారిని ఎక్కువ చైతన్యవంతులు చేయడానికి చదువు నేర్పడానికి పూనుకుంటే బాగుంటుంది. ఇళ్ళవసతులు విషయంలో కష్టాలున్నాయని మిత్రులు చెప్పారు. వాటిని దూరంచేయడానికి యింతవరకు ప్రయత్నం జరగలేదు. వీవర్సు కాలనీలు అక్కడక్కడ పెట్టడం జరిగింది. హరిజనులకు కూడ అట్టిసౌకర్యం కలిగించడం అవసరం. హాస్టల్సుగురించి ఒక ప్రత్యేకమైన పరిస్థితిఉంది. హాస్టల్సులో 3, 4 తరగతులు చదివే పిల్లలను మూడుమైళ్ళ ప్రాంతంలోవున్న పిల్లలను చేర్చుకోలేదని అంటున్నారు. అంత చిన్నపిల్లలు మూడు అయిదుమైళ్ళ దూరం నడిచిరాగలరని అనుకోడం పొరపాటు. అది చాల కష్టమైనది. సోషల్ అడ్వయిజరీ బోర్డువారు పరిశీలించడం జరిగింది. దూరాన్ని తగ్గిస్తే బాగుంటుందని ప్రార్థిస్తున్నాను. చాలహాస్టల్సు చెడిపోయిన బిల్డింగులలో పెడుతున్నారు. అవి కూలి పిల్లలు చనిపోతారని భయంగాఉంది. అందుచేత వాటికొరకు గ్రాంటులుఇచ్చి బిల్డింగులు కట్టించడానికి పూనుకోవాలని కోరుతున్నాను. స్కాలర్ షిప్పు నిజముగా సమస్య అయిపోయింది. హరిజనులై పుట్టినందుకు బాధపడేస్థితి వచ్చింది. 55% మార్కులు ఉన్న వెనుకబడిన

తరగతుల విద్యార్థులు స్కాలర్‌షిప్పులు దొరకనివారు ఉన్నారు. Do you belong to backward class ? అంటే "yes" అని వ్రాసినట్లయితే వందల కొలది దరఖాస్తు లుండడంవల్ల స్కాలర్‌షిప్పు దొరకడంలేదు. అందుచేత ఇంకా ఎక్కువడబ్బు కేటాయించవలసిన అవసరముంది. ప్రతిహైస్కూలు ఉన్నచోట హాస్టల్సు పెట్టలేకపోవచ్చు. తాలూకా హెడ్‌క్వార్టర్సులో వెనుక బడిన తరగతులకు ప్రభుత్వమే హాస్టల్సు ఏర్పాటుచేయాలి. మగపిల్లల హాస్టల్సు, ఆడపిల్లల హాస్టల్సు విడివిడిగా కట్టించాలి. తెలంగాణాలో ఆడపిల్లల హాస్టల్సు లేవు. ఆడపిల్లల హాస్టల్సుకు ఎక్కువ ప్రోత్సాహం యిచ్చి యీ విషయంలో ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ఎక్కువ శ్రద్ధతీసుకుంటారని ఆశిస్తూ శలవు తీసుకుంటాను.

*శ్రీ కె. నరసయ్య (సిర్సిల్లా) : అధ్యక్షా, నూటికి 50 మందిగా ఉన్న పేద హరిజన, గిరిజన వ్యవసాయకూలీలు అష్టకష్టాలకు గురి అవుతున్న విషయం సభవారి సమక్షంలో చర్చించడం జరిగింది. అయితే మన ప్రభుత్వం తీసుకున్న వైఖరివల్ల హరిజనుల అవసరాలు తీరడానికి ఏమీ తోడుపడదని దాని ప్రయోజనం నెరవేరదని స్పష్టమవుతున్నది. మనకు స్వాతంత్ర్యం వచ్చి 13 సంవత్సరాలైనప్పటికీ హరిజనుల స్థితిగతులు యేమైనా బాగుపడినవా అంటే బాగుపడ లేదని చెప్పవలసి ఉంటుంది. ఈనాడు మొదటి రెండు పంచవర్షప్రణాళికలు పూర్తిచేసుకుని మూడవపంచవర్షప్రణాళికను ప్రవేశపెడుతున్నాం. ఈ సమయంలో హరిజనులు విద్యలోగాని, ఆర్థికంగాగాని బాగుపడినారా అంటే లేదని చెప్పవలసి ఉంది. కాంగ్రెసు అధికారంలోకి రాకముందునుంచీ లావానీ భూములను హరిజనులకు యిస్తామని చెబుతూనే ఉన్నారు. స్వతంత్రంవచ్చి 13 సంవత్సరాలైన తరువాతకూడా ఆ సమస్య పరిష్కారం కాలేదు. హరిజనులు ఆఫీసులచుట్టూ తిరిగి ఆ స్థలాలను కొనుక్కునే అంతడబ్బు తిరగడానికే ఖర్చుపెట్టి బాధపడుతున్నారని మన అందరికీ తెలిసినదే.

అయినా అది పరిష్కారముకావడం లేదు. దీనికి ఒక శాఖను ఏర్పాటు చేసి సంవత్సరములోపల పరిష్కరించాలని చెపుతూ అనేక ఆటంకాలు, ఇబ్బందులు కలుగజేయడం జరుగుతోంది. ఖారిజ్ ఖాతా భూములు పేదవారికి దొరకకుండా భూస్వాములే కబ్జాకల్గినచోట్లు అనేకగ్రామాలలో వున్నవి. వారిని బేదఖలుచేసి పేదవారికి ఇస్తామని చెపుతున్నారేకాని ఇంతవరకు ఇవ్వలేదు. హరిజనులు మానవులై పుట్టి పశువులకంటెకూడ అధ్వాన్నముగా వారి ఇండ్లలో నివసించడం జరుగుతోంది. తాటికమ్మలతో గుడిసెలు వేసుకొని, పందిళ్ళకు తడికలు కట్టుకొని బార్యభర్తలుగాకూడ వారు మాట్లాడుకోడానికి అవకాశము

లేకుండా ఇబ్బందులపాలవుతున్నారు. అనేకసార్లు అసెంబ్లీలో చెప్పినప్పటికి దీని మీద చర్య తీసుకోవడం లేదు. ఇళ్ళస్థలాలకొరకు మా సిరిసిల్లలో అనేక సంవత్సరాలనుంచి దరఖాస్తులు పెట్టుకొన్నప్పటికి ఇంతవరకు వారికి స్థలాలు ఇవ్వలేదు. తాలూకా ఆఫీసులచుట్టూ తిరగడమే జరుగుతోంది. కాని ఫలితం ఏమీ వుండటము లేదు. "హరిజనుడే ముఖ్యమంత్రి అయినాడు మీకేమి. అంతా బాగా వుంటుంది" అని కొంతమంది అంటున్నారు. సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత వారు చేయవలసినదికూడ చేయలేకపోతున్నారు. హరిజనుల సంక్షేమముకొరకు పాటుపడతానని వారు చెప్పడము లేదు. హరిజనులకు వున్న సమస్యలను ఏమాత్రము తీర్చడంలేదు. హరిజన విద్యార్థులకు scholarships ఇస్తున్నామని చెపుతున్నారు. ఈ scholarships ను సంవత్సరాంతమున ఇవ్వడమువల్ల మొదట fees కట్టుకోలేక, పుస్తకాలు కొనుక్కోలేక ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి కిస్తీంపైన చెల్లిస్తే విద్యార్థులు చదువుకోడానికి, పుస్తకాలు కొనుక్కోడానికి అవకాశముంటుంది. సుదర్శనంగారు చెప్పినట్లు హరిజన హాస్టల్సు జిల్లాకేంద్రాలలోనే కాకుండా తాలూకా కేంద్రాలలో కూడ ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. త్రాగడానికి మంచినీటి బావులు సరిగా లేవు. మంచినీటి బావులకోసము దరఖాస్తులు పెట్టడము కొంతకాలము తిరగడం, ఆపైన ఖర్చుపెట్టుకొని తిరగలేక మానుకొంటున్నారు. దీని విషయములో ప్రభుత్వము శ్రద్ధతీసుకోవడం లేదు. సంజీవయ్యగారి మంత్రివర్గము వుండగా కొంత అయినా శ్రద్ధ తీసుకొని ఈ సమస్యలన్నీ పరిష్కారము చేస్తారని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ అరిగ రామస్వామి (వికారాబాద్-రిజర్వుడ్) : అధ్యక్షా, ఈ ఉపన్యాసములు వింటూ వుంటే ఏమి మాట్లాడాలో నాకు తోచడంలేదు. బడ్జెటులో హరిజనులకు తక్కువ కేటాయించారని అంటున్నారు. గత సంవత్సరంకూడ నేను మనవిచేసుకొన్నాను. హరిజనుల సమస్య ఎవ్వరికి సంబంధించినదా అని అనుమానముగా వుంది. హరిజనులు అంతా అభివృద్ధిలోకి రావడం దేశానికి కళ్యాణమా దేశానికి నష్టమా అనే దానిపైన దృష్టిని ప్రసరించినట్లయితే దీనిపైన ఇంత చర్చ ఎందుకు, ఇంత మొత్తమును ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఏమి పడుతుంది? ఈ సమస్య హరిజనులకే సంబంధించినదా ? లేక దేశానికి సంబంధించినదా ? ఈ ప్రశ్న వెనుకకు పడిపోయింది. ఆ కారణము చేత ఈనాడు అల్లకల్లోలము జరుగుతోంది. గట్టున మొరిగిన గ్రామసింహం మొర అది తనకు తనకే వినబడె అన్నట్లు తనకు తానే చెప్పుకోవాలి. ఈ దేశ చరిత్రనుచూసినట్లయితే ఈనాడు హరిజనులకు విరుద్ధముగా వున్న దెవరు ?

రాజకీయవేత్త లెవ్వరూ హరిజనులకు వ్యతిరేకముగా లేరే. వారందరు హరిజన క్షేమము కోరేవారే! శాస్త్రులకు లోబడివున్నవారు తప్ప రాజకీయవేత్త లందరు హరిజనుల క్షేమమే కోరుతున్నారు. అట్లా కోరేటప్పుడు దీనికొరకు సోషల్ సర్వీసు డిపార్టుమెంటు అని, ఇంత డబ్బు అని ఎందుకు పెట్టాలో నాకు అర్థము కావడములేదు. ఇతర అభివృద్ధి విషయాలకు ఖర్చుపెట్టకూడదా ? ఈ డబ్బును ఎందుకు వృథా చేయడము అని అడుగుతున్నాను; ఇంత తక్కువ ఇచ్చారని అనుకోవడం నిష్ప్రయోజనమని నా భావం. ఒకనాడు శ్రీరామానుజుల వారు హరిజనుల ఉద్ధరణ సమస్య - దేశ క్షేమమే అనుకొన్నారు. Fail అయి పోయినారు. ఏమీ చేయలేక పోయినారు. బుద్ధుడుకూడ హరిజన ఉద్ధరణ సమస్య దేశ క్షేమమే అనుకొన్నాడు. Fail అయిపోయినాడు. మహమ్మదీయ సోదరులు వారి మతమే సర్వజనుల మతమని ఈ దేశానికి వచ్చారు. వారు పాకిస్థానును ఏర్పాటు చేసుకొని చల్లపడ్డారు.

తరువాత ఆర్యసమాజమువారు వచ్చారు. వీరుకూడ కొంతకాలము తరువాత మానుకున్నారు. ఈ దేశానికి కళ్యాణము తెచ్చేవారు ఎవరు? మానవులేనా? కాకపోతే వైకుంఠంనుంచి, కైలాసంనుంచి దేవతలు ఎవరైనా దిగి వస్తారా? ఈ దేశము ఎప్పుడు బాగుపడుతుంది? ఎట్లా అయితే బాగుపడుతుంది? ఎట్లాగైతే ఈ హరిజనులకు అంటరానితనము నశించిపోతుంది? ఈ దేశానికి మానవత్వం ఎప్పుడు వస్తుంది? మంత్రులుగాని, ఇంకా ఎవరైనా అధికార్లుగాని దీనినిగురించి ఆలోచిస్తున్నారా? నిజంగా ఆలోచిస్తే ఈ సమస్యను పరిష్కారము చేయలేనప్పుడు దీనికి డిమాండు ఎందుకు? డబ్బును కేటాయించడము ఎందుకు? ఈ విషయము అవలీలగా తేలిపోతుందిగదా? ఈ దేశములో ఈ పని చేయగలిగినవారు లేరు అనే నాకు తోస్తున్నది. శైవమతస్థులైనవారు, వీర శైవులు అని పేరు పెట్టుకుంటే దీనిని తీసివేయగల మనుకున్నారు. వారు ప్రయత్నము చేశారు కాని వారు fail అయిపోయినారు. ఆఖరుకు కాంగ్రెసు కార్యకర్తలకు మూలపురుషులైన గాంధీ మహాత్ముడు కూడ గుండు దెబ్బలకు గురిఅయినాడు. భక్తులు, రాజులు అందరుకూడ నశించిపోయారు. అందరు ప్రయత్నముచేసి fail అయినారు. ఇంక మిగిలినది కాంగ్రెసు. దీనికిమాత్రము ఆ పేరు దక్కుతుందా ? కాంగ్రెసుమాత్రము ఈ సమస్యను పరిష్కారము చేస్తారని, పరదేశీయులను తొలగించినట్లు, దీనిని తొలగించగలరా అని మనస్సులో బాధ కలుగుతున్నది. ఇది ఒక్క హరిజనుల సమస్యేకాదు. ఇది దేశ సమస్య. ఇది మా హృదయములలో ఇమిడిపోయింది అని దయను కురిపిస్తున్నారు. ఇంతకంటే తప్పు ఏదైనావున్నదా? ఇంతకంటే ఘోరపాపము ఏదైనావున్నదా?

ఈ రాజ్యము పరాధీనమై, వేలసంవత్సరములుగా బ్రతుకుతున్నది. అందులో మన నాయకులు అనుకునేది అంతా చూస్తే, ఏది ఎట్లాపోతేనేమి ? మా చేతులలో రాజ్యము ఉన్నది. అధికారాలు ఉన్నవి. మా కాలము మేము గడుపుకుని పోతాము అని అనుకుంటున్నారు. సత్యం అడిగితే ఎవరికి సహించదు. నేను బ్రాహ్మణోత్తముల చేతులక్రిందనే బ్రతికినాను. వారే నన్ను పైకి తెచ్చారు. వారే నన్ను నశింపజేశారు. వారు నేర్పిందే నేను మొదలుపెట్టినాను, వారు నన్ను బ్రహ్మద్వేషిని అని అన్నారు. ఈ విధముగ ఈ దేశములో జరుగుతున్న అపారమైన పాపము ఇంత అని చెప్పటానికి వీలుకాదు. ఈ సమస్యను తేల్చటానికి జగజీవన్‌రామ్‌గారు అల్లాడుతున్నారు. **R. Srinivasan, M. T. Raju** వగైరా వారందరు, నాయకులుగా ఉండి అట్లాగే పోయారు. ఏమిటి? హరిజనులకు నాయకులముగ పుట్టి, అరణ్యరోదనము చేస్తే కూడ ఈ దేశానికి వచ్చే ముక్తి ఏమిటి? ఈ వ్యక్తులకు వచ్చే ముక్తి నాకేమి కన్పించడం లేదు. గత సంవత్సరము నేను ఒక పెద్ద ఉపన్యాసము ఇస్తే, మా హరిజన మంత్రిగారు, రామస్వామిగారు పెద్ద ఉపన్యాసము చేశారేగాని, ఈ డిమాండును గురించి ఏమికోరలేదే అని అన్నారు. అడిగిన వారందరికీ ఏమి ఇచ్చారో, నాకుకూడ అదే ఇవ్వబోతారు. అడిగినది ఇస్తే అది దేశకళ్యాణమని అనుకుంటే హరిజనులకు అన్ని facilities దక్కిపోతున్నవని దౌర్భల్యమైన ప్రచారము దేశములో ప్రాకిపోయింది. అన్ని హక్కులు వారికే దొరకుతున్నవనే దృష్టి ప్రజలలో ప్రాకిపోయింది. అయితే హరిజనులు ఎవరు? వీరికోసం వారు పుట్టారా ? లేక వారికోసం వీరు పుట్టారా ? దేనికోసము ఈ సమస్య అప్పుడప్పుడు వస్తున్నది అనేది తెలుసుకోరాదా ?

దేశాభివృద్ధి జనముల ఘోషాభివృద్ధి
జ్ఞానకుశలత జెరిచే భాషమతకులము
లైక్యత నాశన మొనరించు భావనడినుడినారి
భారతీయుల యొక్క బాంధవులా అని
దేశఐక్యత పరదేశీయులు గని సెబాసు అని యుప్పొంగరే.

ఇదే మీరు చేయవలసినదని అంటున్నాను. ఇది ఎన్నడు చేయగలరు? హరిజనుల సమస్య అనగానే **Backward Clases** సమస్య అని పుట్టింది. అందులో **Minority Community** సమస్య పుట్టింది. ఇన్ని పుట్టితే, ఇది ఎప్పుడు చేయగలుగుతారు? ఇందులో దీనిని చేయగలుగుతారు? దేశాన్నా? ఏమి చేస్తారు? ఎందుకు ఈ డిమాండు? దీనిక్రింద డబ్బు కేటాయించడము ఎందుకు? ఎవరైనా కొంతమంది బ్రతకటానికా? దేనిని భక్షిస్తూ ఆనందించటానికా? అడిగితే, మేము రాజ్యాంగతంత్రము నడుపుతున్నాము. హరిజనులకోసము మహాత్మాగాంధీ

ఎందుకు sacrifice చేశారు ? మహాత్మాగాంధీ ఈ సమస్యనుగురించి వత్తిడి చేయకపోతే, ఇది బైటికి వచ్చేదేనా ? వారు తలంచకపోతే ఇది బైటికి రాకపోవును. పూర్తిచేద్దామని అనుకొన్న గాంధీమహాత్ముడే దీనిని పూర్తిచేయలేకపోయాడు. మరల యిప్పుడు ఎవరు పుట్టాలి? తుకారాం పుట్టాలనా ? గాంధీజీ పుట్టాలనా ? లేకపోతే చనిపోయిన నాయకులందరిలోనుంచి బుద్ధుడు పుట్టాలనా ? ఈ సమస్య ఎప్పుడు తీరుతుంది? ఈ సమస్య నాది, యీ దేశము నాది అనే భావము పుట్టేపర్యంతం ఈసమస్య పరిష్కారముకాదు. ఈ దేశము పరాధీనపు బ్రతుకు బ్రతుకుటకు తయారైంది. ప్లాట్ ఫారముమీద చెప్పే మాటలకును, ఇక్కడకు వచ్చి చేసేపనులకును ఎంత భేదము ఉన్నదో మంత్రులైనవారు తమ హృదయాలమీద చేయి వుంచుకొని ఆలోచించుకోమని అంటున్నాను. Socialistic pattern of Society కావాలని అనుకునే మహనీయులందరూ, దేశకల్యాణం కావాలనే మహనీయు లందరూ ఇక్కడ ఏమి చెబుతున్నారు ? ఇంటికి పోయి ఏమి చేస్తున్నారు ? నాబోటి సామాన్యుడికి ఈ పిచ్చి భావమును బ్రహ్మణోత్తములే నేర్పి నన్ను తయారుచేశారు. Social welfare కావాలని అంటే, అదికాదు అంతర్జాతీయ వివాహాలు కావాలన్నారు. ఆ విధంగా చెప్పినప్పుడు ఇక మనకు కావలసిన దేముంది అందరూ కలసిపోదా మనుకున్నాను. ఇప్పటికి 27 సంవత్సరములనుంచి నేను ఈ ఉద్యమమును అంటిపెట్టుకొని కృషి చేశాను. నేను సన్యాసినై పోయాను. నాకు ఇల్లుకూడ గతిలేదు అంటే ఎవరూ నమ్మరు. నేను ఇప్పటికిని కిరాయి యింట్లోనే ఉంటున్నాను. ప్రభుత్వం యిచ్చే ఈ పై 150 రూపాయలు allowance పోయిందంటే, రేపు నాకు ఉన్న ఒక కొడుక్కి తిండికి గతిలేదు. నేను గ్రూపు marriages చేస్తున్నాను. ఈ సంగతి అధ్యక్షులవార్లకు తెలుసు. హిందుమతస్థులచేత గురువు అని పిలిపించుకోగలుగుతున్నాను. కాంగ్రెసు అనే సాకుమీద మతములు వదలిపెట్టాలనే భావమును నిల్పటానికి పౌరాణిక సిద్ధాంతుల నందరిని ప్రోగుచేసి భోజనం పెట్టించే ఏర్పాటు చేస్తున్నాను. ఒక లక్ష రూపాయల ఆస్తి నాకు ఉండేది. వచ్చిన లాభాల నంతా దీనికే ఖర్చుపెట్టుతూ వచ్చాను. నాకు ఉండిన కార్లన్నీ పోయినవి. ఆస్తి పోయింది. దీనితోనే నాశనమయిపోయాను. ఇక నాకు మిగిలిన దేమున్నది ? Social welfare విషయంలో పనిచేస్తానంటే నా సంగతే మంత్రులు పట్టించుకోలేదు. అప్పటి మంత్రివర్గములో సహచరుడు శంకరదేవు మంత్రి అయినాడు. నేనుమాత్రము ఏమి లేకుండా పోయినాను. దీనికి కారణమేమిటి ?

"సత్యమాడిన జనులు చాలు గొట్టవచ్చేరు
సత్యమడంచి నా సరసులై రి
మిత్రత్వ మెందరు మిగిలిరో చూడరా
పరమ భక్తికామ అరగిరామ !" అనుకున్నాను.

Department వారు removal of untouchability కోసం 20 లక్షలు sacrifice చేస్తే నేను యీ social welfare కోసం నా డబ్బంతా కోల్పోయాను. నిజంగా నాకు తిండికి గతిలేదు. ప్రభుత్వము నాకు తోడ్పడితే స్టేటంతా తిరిగి వర్కుచేస్తాను. లెక్కలు పంపిస్తాను. Audit చేయుంచి లెక్కలు పంపుతాను అని ప్రభుత్వాన్ని అడిగితే ప్రభుత్వము మాట్లాడలేదు. కోడి విరియాని చేసుకొని తినేవారికి sanctions దొరుకుతున్నాయి. నాబోటి సామాన్యుడికి దొరకటంలేదు. నామీద అధికారము పెట్టండి పనిచేస్తాను అని అడిగితే, మీ Association register కాలేదు అని reply వచ్చింది. అయితే ఇంతవరకు యిచ్చిన వారందరివి register అయినవా ? ఈ విధంగా వున్నప్పుడు యిది నిజంగా హరిజన సేవయేనా అని అనుకుంటున్నాను. నేను దేశంకోసం హరిజనులకోసం కృషిచేస్తున్నాను. హరిజనులు అనగానే backward classes అన్నారు. Backward classes హరిజనులు మొత్తం కలిసే దేశం అవుతుంది. Backward classes లేస్తే రెడ్లకు దెబ్బతగుల్తుందో, బ్రాహ్మణులకు దెబ్బ తగుల్తుందో, కమ్మవారికి దెబ్బతగుల్తుందో అని ప్రభుత్వము ఆలోచిస్తూవుంటే దేశాన్ని ఎప్పుడు అభివృద్ది చేయగలుగుతారు? Socialistic Pattern of Society ని నిర్మించగలుగుతారా ? ఈ దేశముయొక్క పూర్వపు చరిత్ర ఒక సారి జ్ఞాపకము చేసుకొండి. ఎందువల్ల మరచిపోయినారో మీరే ఆలోచించు కోండి.

జనముల ఘోషాభివృద్ధి కులమతము లున్నంత
వరకు ఇక బలపడ మెన్నటికినైన
భారతమంతట కలహములకు మూలమౌనె
కులతత్వ-మతాలు కూలద్రోసి కుడువరోయి.

ముందు ఇవిఅన్నీ చేసిననాడే విదేశాలవారు మన దేశముపైన చూడవలసిన అవసరముండదు. మనదేశములోనున్న 33 కోట్ల దేవతలను అయిదులక్షలమంది వచ్చి భారతభూమిని పంచుకుని పోయినారు. ఈసంగతి మీకు జ్ఞాపకములేదా? బ్రిటిషువారిని పంపించి స్వరాజ్యము తెచ్చుకున్నాము. పదునెనిమిది గొంగళ్ళు కప్పుకుని నాలుగుగోడలమధ్య నిద్రించుచున్నారు. పదునెనిమిది పురాణములు అనే గొంగళ్ళు, నాలుగుగోడలు అనే వేదములుఉంటే వీటిమధ్య వారి ప్రవం

చముకాదా ? తలయెత్తి చూడండి. అట్టి పరిస్థితులలో ఈ హరిజనసమస్య, అంటరానితనము నివారణ, ఎట్లు పరిష్కారము చేయాలని అనుకుంటున్నారు?

మాల మాదిగ తురక మౌళిసాయబులై
ఏఢేడ్ చమార్ అంటు తిట్టుచుండు,
దేశ మతముల దిక్కు ఢేడ్ చమారేగదా !

దశరథుడు మన దేశమును పాలించునప్పుడు, ఆకాలములో కులములు లేవు. 700 సంవత్సరములుగా ఆయన చక్రవర్తి అయినప్పుడు మరల దేడ్ చమార్ అని పేరుపెట్టారు. వారు దగ్గరకు రానివ్వలేదు. దగ్గరకురానిస్తే వీరందరు మారిపోతారూ ? మేము బాగుపడతాము అనుకున్నారు. అట్లాగే కాపాడారు. తరువాత బ్రిటిషువారు వచ్చారు. వారు వచ్చే రావడముతోటే మీమతముల విషయములో మేము interfere కాము అన్నారు. అనుభవము గడించిన పెద్దలు అందరు పోయినారు. చెట్లకు విరిచి కట్టికొట్టనుండిన వారందరు కాంగ్రెసుపేరిట ఈనాడు ఈసభలో కూర్చున్నారు. నేను పతనమైన జాతిలో పుట్టినవాడిని అయినప్పటికినీ, నేను మాట్లాడేమాటలు పొడిమాటలు కావు. మన దేశముమీద నాకు అత్యంతఅభిమానము కలవాడిని. ఈ దేశము ఎట్లా బాగు పడుతుందా అని విచారపడుతూ ఉంటాను. దయచేసి ఇది మనదేశము అని దేశ భక్తిని ప్రకటించండి. అనాడే ఈ హరిజనసమస్య తీరిపోతుంది. ఈపని రష్యా చేసింది. వారు చేసినపని మనము చేద్దాము. ఆపనిలోకి దిగండి. మన దేశము కోసము మానవత్వం తీసుకునిరండి. ఆరుగంటలకంటే ఎక్కువసేపు పనిచేయ మంటే, labour leaders గాని, ఇతర leaders గాని మంత్రులమీదికి ఎగబడుతారు.

ఒక గౌ. సభ్యుడు : ఆరుగంటలు అంటున్నారు. (Interruption)

శ్రీ అరిగె రామస్వామి : విదేశాలలో జరుగుతున్నట్లు, ఆరుగంటలుకాదు. 12 గంటలు అయినా 16 గంటలు చేయవచ్చు. మన దేశముకొరకు అదేమాదిరి చేయమని కోరవచ్చు.

ఒక గౌ. సభ్యుడు : 16 గంటలు అనేది ఏ దేశములో జరుగుతున్నది ?

శ్రీ అరిగె రామస్వామి : నేను అధికారపూర్వకముగానే మాట్లాడు తున్నాను. పుస్తకములలో వ్రాసినదే నేను చెబుతున్నాను. మనదేశముమీద అభిమానము ఉంటే, ఎన్నిగంటలైనా చేయవచ్చు. కోరవచ్చు. అధ్యక్షులవారు నాకు టైము అయిపోయినదని అంటున్నారు. గనుక ఇంతటితో సెలవు తీసు కుంటున్నాను.

*శ్రీ వి. కూర్మయ్య (గుడివాడ - రిజర్వుడు) : అధ్యక్షా, ఈ డిమాండు మీద ముఖ్యులైన హరిజన M L A. లు అందరు మాట్లాడారు. నేనుకూడ ఒకటిరెండు విషయములు మాట్లాడక తప్పడము లేదు. హరిజనసమస్యను గురించి, అంటరానితనమునుగురించి గురువుగారైన శ్రీ అరిగె రామస్వామి గారుకూడ మాట్లాడారు. దేశమే ప్రజలు, ప్రజలేదేశముగ భావించాలని అన్నారు. మనకు స్వరాజ్యము ఏర్పడిన తరువాత, కాంగ్రెసు ప్రభుత్వము గాంధీగారి నాయకత్వము క్రింద బైటికి తెచ్చిన ఈ హరిజనసమస్యను ఎంత వరకు సాధించగలిగారు అని ఆలోచిస్తే, ఇంతవరకు ఏమీ సాధించలేక పోయారు అని చెప్పవలసి వస్తున్నది. కాంగ్రెసు ప్రభుత్వాలు గాంధీగారి సిద్ధాంతాలను ఖూనీ చేస్తున్నారు. వారు తన వారసుడుగా జవహర్‌లాల్ నెహ్రూగారిని ఏర్పాటుచేసి వెళ్ళిపోయారు. నెహ్రూగారు మనదేశములో కుల మత తత్వాలను తీసివేయాలని చెప్పారు. ఈ విషయములో ఎంతమంది కాంగ్రెసు M.L.A. లు పాటుపడుతున్నారు? ఈనాడు ఎక్కడకు పోయినా కులతత్వము తప్ప మరేమి కన్పించదు. మంత్రులవద్దకు పోతే, అక్కడకూడ ఈ కులతత్వము ఎక్కువగ ఉన్నది. డిపార్టుమెంట్లలో చూస్తే. అక్కడ ఇంకా ఎక్కువ గనే ఉన్నది. ఈ దేశమునాది. దేశములో నివసించే ప్రజలందరు మావాళ్ళు అనే భావమే కనిపించడము లేదు. కాంగ్రెసు ప్రభుత్వము దేశములో ఉన్న పేదహరి జనులకందరికీ తిండికి జరిగేటట్లు చేస్తుందని ఆశపడ్డాము. ఆమాట అనుకునేవారు ఎవ్వరు లేరు. రామానుజాచార్యులు, శంకరాచార్యులు, రామకృష్ణపరమహంస వగైరాలందరు వారి సిద్ధాంతాలను అమలుపరచలేక పోయారు. ఐతే గాంధీగారు మాత్రము కొంతవరకు ప్రయత్నము చేశారు. వారు ఉన్నంతవరకు సాంఘికాన్ని తీసుకునివచ్చి, రాజకీయాలతో ముడిపెట్టారు. స్వరాజ్యము వచ్చిందిగదా, ఇక పరవాలేదు, హరిజన సమస్య తీరిపోతుంది. అంటరానితనము పోతుందని అను కున్నాము. కాని అదేమి వీసపాలైనను పోలేదు. దేశములో కులమతతత్వాలు నశించిపోతేనే గాని, ఈ అంటరానితనము పోయేటట్లు కనబడదు. అంటరాని తనము, **Harijan uplift** అనే పేరుతో బ్రిటిషువారిని వెళ్లగొట్టాము. అందుకు ప్రజలందరు ముఖ్యంగా హరిజనులు తోడ్పడినారన్న సంగతి మరవరాని విషయము. దీనికి ఎవరు కాదనలేరు. గాంధీగారు వెళ్లిపోయిన తరువాత డాక్టరు అంబేడ్కరుగారు వగైరా నాయకులు గాంధీగారి ప్రాణాలను కాపాడారు. ఒకానొకప్పుడు గాంధీగారు పంజాబులో పర్యటిస్తూండగా, ఆయనను ఎవరో చంప ప్రయత్నించినప్పుడు అక్కడ హరిజనుడే వారి ప్రాణా లను కాపాడారు. నిజమైన దేశసేవ చేసింది హరిజనులలే చెప్పాలి. డాక్టరు అంబేడ్కరుగారు హరిజనులకు ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని అన్నారు.

గాంధీగారు Second Round Table Conference లో "I will resist at the risk of my life" అని చెప్పారు. కాంగ్రెసు ప్రభుత్వము Poona Pact లో జరిగిన తీర్మానమును ఎంతవరకు అమలుపరచారని అడుగుతున్నాను. Poona Pact మదన్ మోహన్ మాలవ్యా అధ్యక్షతన జరిగింది. మనము ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో ఉండగా హరిజనుల సమస్య మీద చట్టములు చేశారు. అవి ఎంతవరకు ఈ ప్రభుత్వము అమలుపరచగలిగింది ? అది జరిగి ఇప్పటికి దాదాపు 11 సంవత్సరములు కావచ్చింది. గాంధీగారు చనిపోయి నప్పుడు మన రాష్ట్రములో గ్రామగ్రామాలలో హరిజనోత్సవములు జరుపుతామని అన్నారు కాని, జిల్లాలో ఏ 10 గ్రామాలలోనో జరుపుతున్నారు. మిగిలిన అన్నిచోట్లలో జరపడములేదు. ఎందువల్ల జరపడములేదని ఈ ప్రభుత్వము ఎప్పుడైనా అడగగలిగిందా ? ఈనాడు మనకు ముఖ్యమంత్రిగాఉన్న సంజీవయ్యగారు హరిజనజాతికి చెందినను, ఏమి చెబుతున్నారంటే- ఈ అంటరానితనము పోకూడదు, గ్రామాలలో ఉన్న మాలమాదిగలు ఇంకా తిండిలేకుండా గుడిశెల లోనే ఉండాలి, అవిధముగ ఉంటేనే మేము ఇంకా కొంతకాలము రాజ్యము చేయగలుగుతాము అని భావిస్తున్నట్లుగా వ్యక్తమగుచున్నది.

అందుచేతనే ఈ కాంగ్రెసు ప్రభుత్వం హరిజనులను నాశనం చేస్తోందని చెబితే చంద్రమౌళిగారు prove చేయమన్నారు. తప్పకుండా prove చేస్తాను. ఈ 11 సంవత్సరాలనుంచి ప్రభుత్వం ఏమి చేసింది ? రెండు పర్యాయాలు ఎన్నికలు వచ్చాయి. మేము అనుకొన్నాము, నిజంగా మూడవ ఎన్నికలు వచ్చేటప్పటికి దేశంలో వారణాశిరాజ్యం స్థాపిద్దామనుకున్నాం. అది జరుగుతుం దనుకున్నాము. అయితే మూడో ఎసంబ్లీ ఎన్నికలు 5 సంవత్సరముల కొకసారి వచ్చినపుడు జిల్లాబోర్డు ఎన్నికలు 5 వ ఎన్నికలు వస్తాయి. పంచాయితీబోర్డు ఎన్నికలు అయిదో ఎన్నికలు వస్తాయి. ఈ విధంగా అయితే ఒక్కొక్క voter వాడికి చదువు ఉన్నా లేకపోయినా 15 సార్లు voting లో పాల్గొంటే ఆ పార్టీ సరయిన పార్టీ అయితే దానిద్వారా వారికి political consciousness వస్తుందని అనుకున్నాం. అయితే కాంగ్రెసువారు జిల్లాబోర్డును abolish చేసిన తరువాత పరిషత్తులని తీసుకొచ్చి Ex-officio గా M. L A లను, M. L. C. లను ఉంచుకుని పరిపాలన చేస్తున్నారు. తరువాత సమితులను తీసుకొచ్చారు. ఈ సమితులు ఏమి చేశాయి. ఆ జిల్లా constitution ప్రకారంగా, హరిజనుల జనసంఖ్య ప్రకారంగా memberships ఉండాలి. అయితే ఇచ్చారా ? పోట్లాడితే విధిలేక, సంజీవరెడ్డిగారు చెబితే అపుడు ప్లానింగుమంత్రిగా ఉండిన బ్రహ్మానందరెడ్డిగారు ఆడవాళ్ళలోను, మగవాళ్ళలోను ఒక రెండు ఇచ్చారు. ఇది

మోసం కాదా అని అడుగుతున్నాను. నిజంగా 15 సంవత్సరాలలో 17 సార్లు voter ఎన్నికలలో పాల్గొనేట్లయితే ఆ voter ఏ పార్టీకి vote చేయాలి, ఏ వ్యక్తికి vote చేయాలి. ఈ రాజ్యం మన చేతుల్లో పెట్టుకోవాలి, మనం ఏ విధంగా స్వాధీనం చేసుకోవాలనే వాటికి political consciousness వచ్చేది. అందుచేత ఆ విధంగా కాంగ్రెసు ప్రభుత్వం మోసం చేసిందని చెబుతున్నారు. కాంగ్రెసు principle పోయింది, గాంధీగారు పోయారు. ఇప్పుడు ఉన్నాయే advanced communities a few communities. ఏ 30% ఏ 25% ఉన్న వారు రాజ్యం చేయడానికి ఈ backward classes గా ఉన్న హరిజనులను అమాయకులుగాను, చదువులేనివారుగాను చేసి, వారికి political consciousness రాకుండా చేసి ఎక్కువకాలం రాజ్యం చేయడానికి ఇటువంటి చట్టాలు చేస్తున్నారు. ఇప్పుడు నాయకుడు అరిగ రామస్వామిగారు చెప్పారు. ఇది దేశం అనుకుంటే హరిజనులకు 10 లక్షలు ఇచ్చాము, 20 లక్షలు ఇచ్చాము అని చెప్పుకోదు అన్నారు. దేశాన్ని పోషించేది హరిజనులు; ఈ దేశాన్ని ఊడ్చి ఊడ్చి తిండి పెట్టేది హరిజనులు అని పది సంవత్సరాలక్రితం మాకు Tamilnad హరిజన సేవాసంఘ అధ్యక్షుడగు కీర్తిశేషులు వైద్యనాథం అయ్యంగార్ గారు చెప్పారు. అందుచేత ఈ హరిజన Backward classes లేకపోతే దేశం నాశనం అయిపోతుంది. కుర్చీలలోను, fan ల క్రింద కూర్చునే అవకాశం ఉండదు. అందుచేత ఈ హరిజనుల విషయంలో గాని, గిరిజనుల విషయంలో గాని, Backward classes విషయంలో గాని వారు ఏమి అడిగితే అది ఇవ్వాలి.

ఇంక బడ్జెట్‌కు వస్తాను. ఈ సంవత్సరం 1959 కి 1961-62 బడ్జెటులో 88 లక్షల రూపాయలు తీసేశారు. అపుడు నేను శాసనసభలో కూడ ముఖ్యమంత్రిగారితోటి, finance మంత్రిగారితోటి మూడు, నాలుగుసార్లు కలుసుకున్నాను. వారు Finance Secretary గారినుంచి సమాచారం తెప్పించి తప్పు జరిగిందని ఒప్పుకున్నప్పటికి కూడా ఇంతవరకు హరిజనులకు తక్కువ చేసిన డబ్బు ఇవ్వలేదంటున్నాను. ముఖ్యమంత్రిగారు హరిజనుడే. అయినప్పటికీ అన్ని demands వచ్చినపుడు హరిజనులకు కావాలని అడగలేరు. అడగడానికి ధైర్యంలేదు. సంజీవయ్యగారు హరిజనులకోసం పోట్లాడితే ఈ పది సంవత్సరాలు మంత్రిగా ఉండేవాడుకాదు. యస్‌మన్‌గా ఎవరైతే ఉంటారో, హరిజనుడు కాని, Backward Class వాడుగాని వాడే పదిసంవత్సరాలు మంత్రిగా ఉంటాడు, ధైర్యంగా పోట్లాడేవారిని మంత్రివర్గంలో ఉంచరు. అధ్యక్షా, నాకు ఇంకా ఎక్కువ టైము ఇవ్వాలి. ఎందుకంటె హరిజనుడు ఎప్పుడుకూడ న్యాయస్థుడు. గ్రామాలకు వెళ్లి చూచినట్లయితే వారిలో

న్యాయం తప్ప అన్యాయాలు, అబద్దాలు ఉండవు. అగ్రజాతులలో అన్యాయాలు, అబద్ధాలు ఎక్కువ. ఈ చదువుకున్న వారిలోను, నాగరికత Communities లోను అవి లేవని మాకు తెలుసు. ఒక 25 లక్షలరూపాయిలు ఇమ్మంటే ముఖ్యమంత్రిగారు, ఆర్థికమంత్రిగారు ఏదో మీకు scholarships కి వాటికి 8 లక్షలు ఇస్తాం అన్నారు. అది Policy అని చెబుతున్నారు, అయితే ఏమి Policy ? Education Demand లో విద్యామంత్రిగారు ఇదివరకు training చదివే వారికి ఉండే stipend, 12 రూపాయలు, 18 రూపాయిలును ఇపుడు 36 రూపాయిలకు పెంచారు. 36 రూపాయిలు చేయడం policy కాదా ?

ఒక గౌరవసభ్యుడు : Point of Order, Sir, ఇపుడు కూర్మయ్యగారు ముఖ్యమంత్రిగారు "yesman" అని శలవిచ్చారు. ముఖ్యమంత్రిగారు ఎవరికి "yesman"గా పనిచేస్తున్నారో సెలవిస్తారా ?

*శ్రీ వి. కూర్మయ్య : అధ్యక్షా, ఆయనకంటె నేను ఎక్కువగా సమర్థించగలను ఈ విషయంలో. యస్ మన్ అంటే పోట్లాడకపోవడమే యస్ మన్, మాకు ఇన్ని లక్షలు పోతే ఈ హరిజనులు మాట్లాడకుండా ఊరుకున్నారు. మంత్రిగారితో చెప్పాం. Social Welfare మంత్రిగా రున్నారు. ఆమెకు అసలు interest లేదు. 20 లక్షల రూపాయిలు మాకు గత సంవత్సరంకంటె ఎందుకు తగ్గాలి? కాబట్టి ఎప్పుడూకూడ fighter గా ఉండాలి. ఆ fighter గా ఎవ రుంటారు ? కాంగ్రెస్ లోను, కమ్యూనిస్టులోను యుద్ధంచేసి ఆ యుద్ధంలో గెలుచుకుని రాజ్యాన్ని పరిపాలించేవారు fighter గా ఉండకూడదు. కాంగ్రెస్ వారిలో హరిజన interest పోతే నేనుమాత్రం సహించలేను అధ్యక్షా. ఎందుకంటే 25 లక్షలు అడిగితే ఆర్థికమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు జూలై లో ఇస్తాం. ఇపుడు తృప్తిపడండి అని చెప్పారు. తృప్తిపడక చేసేదిలేదు. మేము యుద్ధం చేయలేము. అడుగుతున్నాం. కనుక వారు పెట్టాలి. లేదంటారా ఒకసారే department ని ఎత్తిపారెయ్యమంటాను. ఈ department ఎత్తి పారేస్తే revolution వస్తుంది అధ్యక్షా. ఒక 36 లక్షల రూపాయలు మేము ముష్టి అడుగుతున్నాం. ఒకప్పుడు డా. అంబేత్కర్ గారు మొట్టమొదటగా ఇండియాగవర్నమెంటులో 3 లక్షలు తీసుకొచ్చారు. అపుడే M. C. రాజాగారు, ప్రకాశంపంతులుగారు బ్రిటిషువారిని కోటిరూపాయలు కావాలని అడిగితే పార్లమెంటులో కోటిరూపాయలు ఒకజాతికి ఖర్చుచేయము అన్నారు. అదే సిద్ధాంతాన్ని తీసుకొచ్చి ప్రకాశంపంతులుగారిని నేను మంత్రిగా ఉన్నప్పుడు అక్కడ అసంబ్లీలో తీర్మానము పెట్టారు. ఒకసారి కోటి రూపాయలు యిమ్మని

అడిగాను నేను. మూడు కోట్ల రూపాయలు యిస్తాను తీసుకోరా! అన్నారు. అలా ఉండాలి అధ్యక్షా, హరిజనుల ప్రశ్న అంటే దేశప్రశ్న. రూపాయిలవల్ల లాభంలేదు. నేను 3 లక్షలు తెచ్చాను. డా. అంబేడ్కర్ గారు అన్నారు వెధవ మూడు లక్షలు తెచ్చావు, మనకు ప్రకాశంగారు కోటిరూపాయలు ఇచ్చారు అన్నారు. General Budget లో 90 లక్షల రూపాయిలు హరిజనులకు మద్రాస్ గవర్నమెంటు ఖర్చు పెడుతోంది. అందుచేత నేను కోరేది హరిజనులకు విద్యా విషయంలో ప్రతివారికి scholarships ఇవ్వాలి. 15 రూపాయిల నుంచి 20 రూపాయిలకు పెంచమంటున్నాము. ఎందుకంటే ప్రతిసారి సోషల్ సర్వీస్ అని అడుగుతున్నాను. 40 రూపాయిలు per head కి ఖర్చుచేస్తున్నారు. Village Level Worker కి 50 రూపాయిలు stipend ఇస్తున్నారు అవతల గవర్నమెంటువారు condensed courses పెట్టి, దుర్గాబాయిగారి కమిటీ క్రింద అనేకచోట్ల హాస్టల్సు పెట్టారు. వారికి 15 రూపాయిలతో బువ్వ పెట్టమంటే ఎట్లా పెడతారు? దానికి రూల్సు పెట్టారు. ఒకరోజు absent అయితే, 0-8-0 తగ్గించమన్నారు. ఎందుకు తగ్గించమంటారో నాకు తెలియడంలేదు. ఈ 70 hostels లో ఏవిధంగా పరిపాలన జరుగుతోంది? వాటిలో నెలకి 30 రూపాయిలు ఖర్చుచేస్తున్నారు. భోజనానికి కాదు, భోజనానికి ఉద్యోగస్తుల జీతం క్రింద, servants జీతం క్రింద నెలకి 30 రూపాయిలకు తక్కువ ఖర్చుచేయడం లేదు. 30రూపాయిలు ఖర్చుచేస్తున్నప్పుడు ఏమి పెడుతున్నారో చూడాలి. వారికి మజ్జిగ ఒకపూట పోస్తారు, రెండవపూట లేదు. మూడవపూట అన్నంలేదు. తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి, social welfare మంత్రిగారిని, ఇపుడు ఇక్కడున్న Director గారిని ఎప్పుడైనా ఈ ప్రభుత్వ hostels చూచారా అని అడుగుతున్నాను. అయితే సంవత్సరంలో ఎన్ని చూచారు? ఈ ప్రభుత్వ hostels warden కి నెలకి 120 రూపాయల జీతం ఇస్తున్నారు. వారు servants. అక్కడ ఉన్న provisions అన్నీ తీసుకుపోయి పిల్లలకి అన్నం పెట్టడంలేదు. అందుచేత private management subsidised hostels లో వారే స్వంతంగా peon పనిదగ్గర నుంచి వంటపని వరకు Secretary పని వరకు Manager పని వరకు వారే చూచుకుని ఈ 15 రూపాయలలో అద్దె ఇచ్చుకుంటూ, matron కి ఇచ్చుకుంటూ cook కి ఇచ్చుకుంటూ తిండి పెడుతున్నారు. 30 రూపాయలు ఖర్చుచేసే Service Homes లో తిండి సరిగా పెట్టరు. ఎపుడయినా మంత్రులు అక్కడకు వెళ్ళి అక్కడ జరిగే mischief చూచారా అని అడుగుతున్నాను. చాల బాధగాఉంది. అయినా చెప్పినాకూడ లాభంలేదు.

తరువాత land policy విషయం. నిన్న రెవిన్యూమంత్రిగారు అక్కడ మాట్లాడిన మాటలు, సమాధానం చూస్తే కడుపులో మంట లేస్తోంది. ఈ

Revolutionists అందరినీ shoot చేయాలనే భావన కలుగుతుంది. ముసలి వాడికైనా ఆ భావనలు వస్తాయి. ఎందుకు వస్తున్నాయంటే కాంగ్రెస్ పేరుతో ఎటువంటి అక్రమాలుజరుగకూడదు. కాంగ్రెస్ ప్రభుత్వం పేరుతో ఎటువంటిఅక్రమాలు చేయకూడదు. ఎప్పటినుంచో బ్రిటిషువారి పరిపాలననుంచీ హారిజనులకు preference ఇస్తూ భూములు వారికిఇస్తూవస్తూంటే ఇపుడు వారికి preference ఇవ్వము అని చెబుతున్నారు. ఎపుడో బ్రిటిషువారి పరిపాలనలో 900 field labour co operative societies తెరిస్తే ఇప్పటివరకూ ఒక సొసైటీకి కూడ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఎకరంకూడ ఉంచలేదు. ఆరోజులలో రెవిన్యూమంత్రిగా ఉన్న కళా వెంకట్రావుగారు, చంద్రమౌళిగారు వారికిచ్చే భూములుకూడ తీసి పారేసి వేలాంవేసి రైతులకు వ్యవసాయానికి ఇచ్చారు. అధ్యక్షా ! భూములను వేలాంవేసి అగ్రజాతులకు ఇవ్వాలనే ఉద్దేశంతో అగ్రజాతిమంత్రి అయినందువల్ల మనం ఈ హరిజనులను మోసంచేస్తే ఇది మోసంకాదా అంటాను. అంతే కాకుండా భూములన్నీ political sufferers కి ఇద్దా మనుకున్నారు. భూములలో 15 సంవత్సరాలనుంచి ఉన్నవారిని లేవగొట్టి—ఒక ఉదాహరణ చెబుతాను. దెందులూరులో 15 సంవత్సరాలనుంచి వారు రాజ్యపాలనచేస్తే సంజీవ రెడ్డిగారికి మేము appeal చేసుకుంటే ఆయన ఒక కమిటీవేస్తే ఆ కమిటీచేసిన నిర్ణయాన్ని మళ్ళీ తిరిగి రెవిన్యూమంత్రిగారు, P. W. D. మంత్రిగారు వారిద్దరూకూడ దాన్ని cancel చేసి పారేశారు.

రెవెన్యూ మంత్రిగారు తప్పుడుసాక్షం ఇచ్చారు. దానిమీద privilege motion కూడ తీసుకుని వస్తున్నామని చెప్పారు. Housing scheme లో రెండు లక్షల ముప్పైఅయిదు వేలు ఇస్తే, ఎన్ని houses కట్టగలిగారు! ముఖ్యంగా ఈ welfare department ను తీసుకువెళ్ళి సమితులకు, జిల్లా పరిషత్తులకు అప్పజెప్పారు. దానివల్ల హారిజనులకు ఏమీ ఉపయోగంలేదు. ఈ విషయంలో M. L. A. లు కలిసి తీర్మానం చేశాము. దీనిని అవతల సమితులకు అప్పచెప్పడం అంటే నాకేమీ అర్థం కావడంలేదు. మా యొక్క interest మాకు తెలుసును, ఇతరులకు ఏమి తెలుసును ? చెప్పులో గుచ్చుకొన్న రాయినొప్పి గుచ్చుకొన్నవానికి తెలుసును. ఇతరులకు ఏమి తెలుస్తుంది ? కనుక మా కష్టాలు గవర్నమెంటుకు ఏమి తెలుస్తాయి ? జిల్లాలలో మా scholarships ఇంతవరకు sanction కాలేదు. Boarding Homes కు first and second instalment కూడ రాలేదు. ఎవరు చెప్పినా ప్రభుత్వ ఉద్యోగస్థులమీద action తీసుకోవడంలేదు. నేను చాలా సార్లు చెప్పుతున్నాను. ప్రభుత్వానికి శక్తిలేదు, డైరెక్టరుగారికి శక్తిలేదు, వారిపైన action తీసుకోడానికి. ఇదివరకు జిల్లాకలెక్టరు క్రింద వుండేది. ఇప్పుడు సమి

తులకు, జిల్లాపరిషత్తులకు అప్పజెప్పారు. ఈ జిల్లాపరిషత్తులు అంతా. రాజకీయాలతో కూడినటువంటివి. కనుక పిల్లు అసలే action తీసుకోరు. వారుఎవరి మీద వ్రాయడంలేదు. మనం దీనికి ఏదో 4, 5 లక్షలు ఇస్తే, ఆ డబ్బు కూడ యిదివరకు ఖర్చుపెట్టడంలేదు. హరిజనులకు అన్యాయం తప్ప న్యాయం ఎక్కడా జరగడంలేదు. ఒకటే విషయం యీ House కు తెలియజేస్తున్నాను. హరిజనులను బాగుపరిస్తేగాని లాభములేదు. కాంగ్రెసు ప్రభుత్వానికి గాని మరి ఏ ప్రభుత్వానికిగాని లాభంలేదు. హరిజన M L.A. లకు శక్తిరావాలి, వస్తుంది. హరిజనసంఘాలకు శక్తి రావాలి. ఎప్పుడైతే హరిజన M. L. A. లు శక్తివంతులవుతారో అప్పుడు ప్రభుత్వానికి కూడా శక్తి వస్తుంది. క్రైస్తవులతో కూడా చేర్చి, వీరు 25 per cent ఉన్నారు. ఈ 25 per cent కు వ్యతిరేకంగా ఏ ప్రభుత్వం కూడా, ఏ పార్టీకూడా రాజ్యం చేయలేదని మీ ద్వారా తెలియజేస్తున్నాను. 25 percent గల వాళ్ళకు తిండి లేదు, అధికారము లేదు. గుంటూరుజిల్లాలో వారు 6 లక్షలమంది ఉంటే, అక్కడ ఒక ప్రతినిధి లేడు. ఒక Chairman, M. L. A. అయినా ఉన్నాడా అంటే లేడు. ఎప్పుడైతే వాళ్ళకు reservation చేశారో అప్పుడే అదిపోయింది. హరిజనులకు కూడా తీసివేస్తామని అన్నారు. తీసివేయడానికి పదిసంవత్సరములు గడవాలి. ఈ పది సంవత్సరాలు హరిజన M. L. A. లు అంతా ఒకేతాడుగా ఉండి సంఘాన్ని orgnnise చేసి, backward classes, హరిజనులు వీళ్ళందరుకూడా రాజ్యాంగాన్ని organise చేసేందుకు ప్రయత్నంచేయాలి. అందుచేతనే All Backward Classes Organisation కూడా చేశాము. మేము కాంగ్రెసువాళ్ళమే ఆ కాంగ్రెసుకు మహత్తరమైన శక్తి ఇవ్వడానికి మేము ప్రయత్నంచేస్తున్నాం. ముఖ్యంగా మీరు కొంచెం realise చేయండని నేను ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. కొంచెం కన్నులు తెరవండని ప్రార్థిస్తున్నాను. వాళ్ళంతా కూడా మనుష్యులు ఐపోయినారు, చదువుకొన్నారు. వాళ్లంతాకూడా M. L. A. లు ఐపోయినారు, మంత్రులు అయినారు, తప్పుడుపరిపాలన చేయకూడదు, మనం వాళ్లమనస్సులు నొప్పించకూడదు, అనేటటువంటి realisation మీలో ఉన్నదా? ఆ realisation లేకుండా, మరీ ఇదే పద్ధతి మొదలు పెట్టారా, యింకొక election లో వస్తేరావచ్చు, కాని ఆతరువాత ఏమవుతారో మీరే చూస్తారు అగ్నిపర్వతంమాదిరి ఈప్రభుత్వం కూలిపోతుంది. మహాచక్రవర్తులు పోయినారు, మహారాజులు పోయినారు, ఈలాంటి ప్రభుత్వాలు, పార్టీలుకూడ ఎంతోకాలం ఉండవు. Justice Party వారు 17 సంవత్సరాలు పరిపాలన చేశారు. అది ఇపుడు ఎక్కడపోయిందో ఏమో, దాని అంతుకూడ లేదు. అందుకే కాంగ్రెసు వాళ్ళకు చెప్పుతున్నాను. ఇప్పుడైనా కన్నులు తెరుచుకోండి. గాంధిగారు

చెప్పినటువంటి philosophy కొంత చెప్పకోండి. మహాత్మగాంధిగారు చెప్పినటువంటి మహత్తరమైన ఆశయం మరచిపోకండి. వారి సిద్ధాంతాలను మనం అమలు పరచుకొన్నట్లయితే, కాంగ్రెసు దిగ్విజయంగా శాశ్వతంగా ఉంటుంది. ప్రతివారు కాంగ్రెసులో పూర్తిగా విలీనమైపోతారు. ఈ హరిజనులకు ఇచ్చినటువంటి తక్కువ మొత్తం 20 లక్షలు తప్పకుండా ఈ బడ్జెట్‌లో ఈ సంవత్సరానికే provide చేయాలని తమకు మనవి చేస్తున్నాను. మన ప్రభుత్వము ఒక సక్రమమైన decision చేసింది. హరిజనులకు plan డబ్బులోనుంచి వాళ్ళ జనసంఖ్య ఎంత ఉన్నదో అంతఖర్చు పెడుతున్నారు. వీళ్ల జనసంఖ్య 17 percent ఉన్నది. క్రైస్తవులుకూడ మాలపల్లెలలో ఉన్నారు. వాళ్లలోకూడ 25 percent అవుతారు. కనుక అంత percentage plan డబ్బులోనుంచి మాలపల్లెలకు, మాదిగపల్లెలకు ఖర్చుపెట్టాలి. ప్రభుత్వము ఏమో ఆవిధంగా decision చేశారు. కాని ఉద్యోగస్తులు దానిని సక్రమంగా అమలుపెట్టడం లేదు. ఈ 25 percent క్రైస్తవ హరిజనులకు, హరిజనులకు బావులకుగాను జిల్లాపరిషత్తులకు యిచ్చినటువంటి రెండు లక్షలు, మూడు లక్షలతో బావులు కావు. దేశం మొత్తం మీద ప్రతిజిల్లాకు కొన్ని లక్షల రూపాయలు ఆ డబ్బులోనుంచి మాలపల్లెలకు మాదిగపల్లెలకు బావులు త్రవ్వించుటకు గాను ఖర్చుపెట్టాలి. ఎందుచేతనంటే, ప్రతి ఊరిలోను, 4, 5 బావులు అందరికి త్రవ్వించినారు గాని, మాదిగపల్లెలలో మాలపల్లెలలో అసలు బావులులేని గ్రామాలు చాలా ఉన్నాయి. ఇతర కులాలలో పెద్దవాళ్ళు, కలిగినవారు ఉంటారు. కనుక వాళ్ళు స్వంతముగాకూడా త్రవ్వించుకోగలరు. నేను మంత్రిగావున్నప్పుడు చూచాను. ఒక గ్రామంలో 4, 5 బావులు ఉంటే, మాదిగపల్లెలో ఒకటికూడా లేక పోతే, అప్పుడు కలెక్టరును పిలిచి అడిగేవాడిని, ఈమాదిరి ఊరిలో 4, 5బావులు ఉంటే, మాదిగ పల్లెలో ఒకటికూడ లేదు, నీవు ఎటువంటి కలెక్టరువు, ఏమి చేస్తున్నావని అడిగేవాడిని. ఈవిధంగా వారికి గట్టిగా instructions ఇస్తేగాని వారు ఆవిధంగా చేయరు. కనుక గవర్నమెంటు decision తీసుకొన్న ప్రకారంగా ఈ plan డబ్బులోనుంచి 17 percent హరిజనులకుగాను, 8 percent Christians కు గాను ఇస్తూ, ఈ మాదిగ పల్లెలలో, మాలపల్లెలలో బావులు త్రవ్వించాలి. ఆ డబ్బు ఒక వేళ చాలకపోతే, ఈ department house sites కు గాను ఇచ్చేటటువంటి డబ్బుకూడా తీసుకొని ఖర్చుపెట్టాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. తరువాత Central Government వారు 11 సంవత్సరముల క్రితం, Minimum Wages Act చేసి, రాష్ట్రప్రభుత్వాలుకూడా దీనిని అనుసరించవలసిందిగా చెప్పారు. ఈ Minimum Wages Act అన్నిటికి అమలులోకి వచ్చింది గాని, agriculture లో మాత్రం ఇది

వరకు రాలేదు. ఇది తప్పకుండా వెంటనే జరగాలి. హరిజనులకు బంజరు భూములు ఇస్తామన్నారు. సీలింగుపెట్టి ఏదో పంచిపెడతామని అన్నారు. కో-ఆపరేటివ్ సొసైటీలు పెడతామని అన్నారు. కాని ఏదీ వారికి జరగలేదు. బంజరుభూములు అగ్రజాతులకే పోయినాయి గాని, హరిజనులకు మాత్రం ఇవ్వరు. కనుక ఈ Minimum Wages Act అయినా వాళ్ళకు వర్తింపజేసి వారికి ఆ ప్రకారంగా ఇవ్వకుండా దీంట్లో భూస్వాములు ఉద్యోగస్తులు, ఏకమై పోయినారు. Labour representatives చెప్పింది వాళ్ళు ఒప్పుకోరు. అందు చేత ప్రభుత్వము ఈ agriculture విషయంలోకూడ ఈ Minimum Wages Act ను వెంటనే తీసుకువచ్చి సక్రమంగా దానిని అమలు జరపాలని కోరుతూ తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు వందనములు అర్పిస్తూ సెలవు తీసు కొంటున్నాను.

*శ్రీ టి. జియ్యర్‌దాస్ (ఒంగోలు - రిజర్వుడు) : అధ్యక్షా, ముందుగా అసలు ఈ బడ్జెట్‌ను రచించినటువంటి బ్రహ్మానందరెడ్డిగారిని అభినందించాలి. దీంట్లో ఒక లోటుమాత్రం ఉన్నది. 2, 3 కోట్లకు ఇంకొక ప్రత్యేకపద్దు ఉండ వలసినది. ఇందాక మన మిత్రులు రాజేశ్వరరావుగారు services లో హరిజను లకు అన్యాయం జరిగిందని అన్నారు. అంటే ఎవరో అడ్డువచ్చి దానిని కొట్టుకు పోతున్నారన్నమాట. అది వాస్తవమే. ఎందువల్లనంటే, nepotism అని ఏదో వారి బంధువులకు, కావలసినవారికి ఇచ్చుకొంటున్నారు. కనుక ఒక ప్రత్యేక పద్దు ఏర్పరచి, దాని క్రింద 2, 3 కోట్ల రూపాయల కేటాయించి, ఆ డబ్బును ఆ ఉన్న పెత్తందార్లకు, మాకు అడ్డంవచ్చే వారందరికి కూడ అది పంపకం చేసి, ఈ services విషయంలో మాత్రం మాకు యథాతథంగా న్యాయంగా, ధర్మ బద్ధంగా వచ్చేటట్లు చూస్తే ఈ బడ్జెటు చాలా సర్వాంగసుందరంగా ఉండేది. అయితే యీ బడ్జెటు ఆఖరుది. ఈ డిమాండుమీద హరిజనసభ్యులు మాట్లాడటం యిది ఆఖరుసారి. ముందు రాబోయే బడ్జెటు యీ రూపములో ఉండదని మనవిచేస్తున్నాను. ద్విసభ్యనియోజకవర్గాలు రద్దు అయిపోతున్నవి. రద్దుచేసిన పెద్దలకు నమోవాకాలు చెల్లిస్తున్నాను. ఇకముందు వచ్చే సభ్యులు 'yes' men కారు 'yes' men అనేదానికి కూర్మయ్యగారు చక్కగా నిర్వచించారు. వారు చెప్పినది యిది : 'బ్రహ్మానందరెడ్డిగారు 24 లక్షలు మృగ్యంచేశారు; అందుకొరకు మూడునాలుగు తడవలు వారితో భేటీలు వేశాం. ఇవాళ మధ్యాహ్నంకూడ కూర్చుంటే యిప్పుడు కాదు, జులై నెలలో యిస్తామన్నారు. మరి ఏమిచేస్తాం, ఒప్పుకొన్నాం — అని కూర్మయ్యగారు అన్నారు. అదే 'yes'men అంటే అర్థం. ఇక రాబోయే ఎలెక్షన్ను తరువాత యీ 'yes' men ఉండరు. అప్పుడు మంత్రు

లను అడగటంలేదు. ప్రత్యేకంగా మాకు బడ్జెటు ప్రసాదించటం అవసరంలేదు. We want to snatch away the right. ఇకనుంచి మేము independent members ము. మీ (ప్రభుత్వం) యొక్క ఆదరణగాని, వాత్సల్యంగాని, support గాని మాకు అవసరంలేదు. ఎట్లాగో అట్లా వస్తాము. ఒక్కరు వచ్చినా సరే; 'కులము చెరపంగ నూరుగురు కొడుకులేల, ఒక్కరుండు చాలడే మావంటి ఒక్కరుండు' ఒక్కరం వచ్చినా మీ (ప్రభుత్వం) వద్ద ఉండేహక్కులను snatch చేసేస్తాం. ఈ బడ్జెటు విధానంలో ఒక చక్కని సదుపాయం హరిజనులకు కలుగ జేశారు.అది segregation. ఈ శాసనసభలో యిది అయిదు లేక ఆరవ బడ్జెటు. ఇవన్నీ stereotyped గా ఉంటున్నవి. హరిజనులకు సంబంధించిన శాఖకు బ్రిటిష్ వారు1929 లో లేబర్ డిపార్టుమెంటు అని పేరుపెట్టారు. అది కాంగ్రెసు ప్రభుత్వ ములో (మద్రాసులో) హరిజన డిపార్టుమెంటు అని పేరు మార్చారు. ఆంధ్ర ఏర్పడినతరువాత Social Welfare Department అనుందేది. ఇప్పుడు విస్తృత ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతరువాత అది Social Ill-affair Department అనే దానిలోకి మారింది. పదాలు మారటం తప్పితే యిది stereotyped గా ఉన్నది. ఉదాహరణకు చెబుతాను. Harijan Animal Husbandry, Harijan wells, Harijan Hostels- యీవిధంగా విద్య కాని, ఏదైనాగాని యీ సెగ్రిగేషన్ విధానం శాశ్వతంగా, సనాతనంగా, స్థిరంగా చేశారు. ఎన్నో తడవలు మనవి చేశాను. ఒక్కరైనా సరే గాంధీజీ సూత్రాలను ఆచరణలోనికి తేగలిగినవారు, వారి వారసత్వంగా బ్రతుకుతున్నవారు కావాలి. డిప్యూటీ చీఫ్ మినిస్టరుగారు చెప్పినట్లు గాంధీగారి ఐడియాస్ను మాత్రం మనస్సులో పెట్టుకొన్నాను అనే మోస్తరుగా కాకుండ వారి సూత్రాలను ఆచరణలోకి తేగలిగినవారు ఉంటే కనీసం acquisition of house-sites, hearts of the villages లో చేస్తారా అని అడుగుతున్నాను. పూర్వం సంజీవయ్యగారు ఆ portfolio ను నిర్వహిస్తున్నప్పుడు ఎక్కడైనా సరే జియ్యర్ దాసుగారి వంటివారు స్థలం చూపిస్తే acquire చేయటానికి అభ్యంతరం లేదని చెప్పారు. కాని ప్రభుత్వానికి ఒకరు చెప్పనవసరంలేదు. Compulsory Acquisition Act తీసుకువచ్చి చేయవచ్చును. కృష్ణా, గోదావరి, గుంటూరు జిల్లాలలో విస్తృతమైన దొడ్లు ఉన్నవి. అక్కడ acquire చేయండి. ఇంకొకటి ముఖ్యంగా environment create చేయాలి. ఏ environment create చేస్తే మేము మీవారం అవుతామో చూడాలి. మమ్ములను గుణవంతులుగా చేయాలంటే అటువంటి వాతావరణం కల్పించండి; దోషులనుగా చేయాలనుకుంటే దోషపూరితమైన వాతావరణం కలుగజేయండి. Environmet has got greatest influence over the mind. దీనికి ఏమయినా చేస్తారా అని అర్థించాము—ఎవరూ

దొరకలేదు. ఇందులో ఒక విషయం ఎందువల్లనో slip అయిపోయింది. రాజగోపాలాచారిగారి టైములో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. హరిజనుల బాగోగులను విచారించి ఒక రిపోర్టు యివ్వమన్నారు. కూర్మయ్యగారు, రాజేశ్వర రావుగారు మొదలయిన పెద్దలను ఆ కమిటీలో వేశారు. ఆ రిపోర్టులో హరిజనులలో రెండు శాఖలు మాల, మాదిగ—అని ఉన్నవని, Madigas are again Harijans among Harijans అని వారు ఒక రిపోర్టు పంపించారు. హరిజనులలో హరిజనులు అనేవారు మాదిగలు. వారికోసం ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటుచేసి దానికి హైపవర్ కమిటీ అని పేరుపెట్టి వారుచేసే వృత్తులకు ముందు ఒక కోటిరూపాయలు యిస్తామని, తరువాత వారికి కావలసిన పథకాలు ఏర్పాటు చేసుకోవలెనని చెప్పారు. ఈ విధంగా డబ్బు యివ్వటంలో అక్షరలక్ష అని పూర్వకాలంలో భోజరాజు తరువాత యీ రోజులలో సంజీవయ్యగారు కనిపించారు. ప్రకాశంగారు ఉన్నప్పుడు 1 కోటి రూపాయలు హరిజనులకు యిస్తామన్నారు. ఇప్పుడు యిస్తామన్న కోటిరూపాయలగురించి అయినా యిందులో వ్రాయలేదు. ఆ కోటి రూపాయలు యివ్వనందువల్ల, నిరుద్యోగసమస్యను పరిష్కారం చేస్తామన్నారు. 25 లక్షలమంది మాదిగలు నిరుద్యోగులుగా ఉన్నారు. వీరిని absorb చేయటానికి ఏదో స్కీము వేశామని దానిని Master Five year Plan అని అన్నారు. ఆ ప్లానునుగురించి దీనిలో ఏమీ చెప్పలేదు. మొన్న 6వ తేదీన హుమాయూన్ కబీర్ గారు యిక్కడికి వచ్చారు. సంజీవయ్యగారు ఎంతో జ్ఞాపకం ఉంచుకొని వారికి ఒక విషయం చెప్పారు. మద్రాసులో సెంట్రల్ గవర్న మెంటువారు ఏర్పాటుచేసిన Central Leather Research Instiute అని ఉన్నది. దక్షిణ భారతదేశంలో ఇది చాలపెద్దది. దానికి ఎక్స్టెన్షన్ సర్వీసుశాఖగా ఒక శాఖను హైదరాబాదులో పెట్టించాలని చెబితే తక్షణమే అంగీకరించి దానికి కావలసిన ప్రాతిపదికలు, పథకాలు వేయాలని అంగీకరించి, దానినే consent గా తీసు కోవాలని హుమయూన్ కబీర్ గారు చెప్పివెళ్ళారు. మేము చర్మోద్యోగమునకు పెద్ద ఆశాపూరితమైన మాస్టర్ ప్లాన్ వేశాము. దానికి శిల్పులు (technicians) కావాలి. అందుకొరకు ఒక Training School on regional basis, అది కూడ సౌత్ ఇండియాలో పెట్టవలెనని హుమయూన్ కబీర్ గారికి చెప్పినప్పుడు దానినికూడ అంగీకరించారు. ఈ చర్మోద్యోగమునకు సంబంధించి ఇండియాలో 5 గురు technicians ఉన్నారు. వారిలో ఆంధ్రుడు వై. నాయుడమ్మగారు ఒకరు. వారిని పిలిపించారు. పూర్వపు ప్రభుత్వము యిక్కడ Hyderabad Tanneries అనేదానికి 10 లక్షలు ఖర్చుపెట్టారు. ఆ Tanneries ను పునరుద్ధ రించాలని ఒక పథకం వేయమన్నారు. ఆయన అందులో ప్రావీణ్యం కలిగిన

వారు. ఆయన మైసూరు రాష్ట్రములోకూడ ఉండి అటువంటి సంస్థలను పునరుద్ధరించి ప్రణాళికలు వేశారు. అయితే మనప్రభుత్వం యిటీవల ఆ పథకాన్ని విఠల్ రావు అనేవారికి పరిశీలించమని యిచ్చారట. ఆయన ఎవరో తెలియదు. **We cannot draw a line of comparison with Dr. Nayudamma.** ఇది కాలయాపన చేయటానికి జరుగుతోంది. పెద్ద international fame కలిగిన ఒక పెద్దమనిషి పథకం వేసియిస్తే ఒక సామాన్యుడు, ఏమీ చదువుకోని వానిచేత పరిశీలింపజేయుట కొంచెం సిగ్గుచేటేమో ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

ఇండియాలో ఎక్కడా లేనటువంటి యీ లెదర్ బోర్డును నేను మన రాష్ట్రంలో పెట్టిస్తాను. అని సంజీవయ్య గవర్నమెంట్ సగర్వంగా చెప్పటం జరిగింది. మనూభాయ్‌షాగారు జాయింట్ కమిటీ ఏర్పాటుచేసి బొంబాయిలో ఒక కాన్ఫరెన్సు పెట్టారు. వారు ఇండియాలోని పరిశ్రమలకు అధినేత. "మేము- ఇండియా గవర్నమెంట్ పెట్టలేనిది, మీ రెట్లా స్థాపిస్తారయ్యా ? సెపరేట్ బోర్డు మీరు పెట్టలేరు. మీరు అవహేళనపా లవుతారు" అని వారు అన్నారు. "మా గవర్నమెంట్ పెట్టితీరుతారు ; మాకు లక్ష్మీప్రసన్నం తర్వాతనే సరస్వతీ ప్రసన్నం. ముందు డబ్బు ఇచ్చారు. తర్వాత మమ్మల్ని ప్లాను ఇమ్మనమన్నారు. మేము ప్లానువేసి తెచ్చాము" అని చెప్పి, మన ప్లాను ఆ మీటింగ్‌లో వారికి అప్పగిస్తే వారు మన గవర్నమెంట్‌ను అభినందిస్తూ "ముందుగా ఈ ప్రయత్నం చేసిన స్టేటు మీది" అని మన ప్రభుత్వాన్ని కొనియాడారు. మనకు ప్రత్యేకమైన బోర్డు ముందుగా రావటం, ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణము. మన గవర్నమెంట్ చాలా విషయాలలో ముందంజ వేసిందని చెప్పక తప్పదు. ప్రభుత్వం యిచ్చిన అంకెలలో "వన్ క్రోర్ ఆఫ్ రూపీస్ ఫర్ థర్డ్ ఫైవ్ ఇయర్ ప్లాన్" అన్నారు. అది ఈ సంవత్సరానికి స్ప్లిటవ్ చేసినపుడు- 61-62 కు 16 లక్షల రూపాయలు ఖర్చుపెట్టాలని అన్నారు బడ్జెటులో చూస్తే 2 లక్షల ఫిగరే ఉన్నది. చుట్టూతా శ్రీవైష్ణవులే ; మరి నా కోళ్ళు ఎక్కడకు పోయాయి ? అని ఒకరు ఏడ్చారట. అట్లాగే ఇక్కడ అంతా పెద్దలు ఉన్నారు. మన ముఖ్యమంత్రిగారు ఉన్నారు. బ్రహ్మానందరెడ్డిగారు ఉన్నారు. ఈ డబ్బు ఎక్కడకు పోయిందో వారు వెతికి పట్టుకోవాలి. బడ్జెటులో ఆ 16 లక్షలు కేటాయించాలి. నేను ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్ వద్దకు వెళ్ళి మన గవర్నమెంట్ చేస్తున్న ఉత్కృష్టమైన కార్యములు చెబితే, వారు సంతోషించి, ఈ సంవత్సరము 20 లక్షలు ఖర్చుపెట్టమని ఇచ్చారు. కాబట్టి ఆ 16 లక్షలు వస్తే, ఈ 20 లక్షలు వస్తాయని మనవి చేస్తున్నాను. "అండర్ ది కాన్‌స్టిట్యూషన్ ది అన్‌టచ్‌బిలిటీ హేజ్

టీన్ ఎబాలిషడ్" అని వ్రాశారు. అంటే అన్‌టచ్‌బులిటీ కేవలము కాగితము మీద మాత్రమే ఎబాలిష్ అయినది అన్నమాట. "ది హోల్ ప్రాబ్‌లెమ్ నీడ్స్ ఎ కేర్‌ఫుల్ అండ్ రియలిస్టిక్ ఎప్రోచ్ (the whole problem needs a careful and realistic approach)" అన్నారు అంటే ఇప్పుడు నడుస్తున్నది అంతా అన్‌రియలిస్టిక్ ఎప్రోచ్ అన్నమాట. కాబట్టి, దీనిని గురించి నేను వేరే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. హిందూదేశానికి, హిందూమతానికి, హిందువులకు కళంకప్రాయమైనది యీ అస్పృశ్యత. "అంగవ్రాతములో చికిత్సకుడు దుష్టాంగంబు ఖండించి, శేషాంగశ్రేణికి రక్ష సేయు క్రియ" అన్నట్లు, మిమ్మల్ని ఏదైనా కత్తిరింపజేసి, అవతల పారేసి అయినా మీకు మిగతా శరీరాన్ని బాగు చేసుకోండి, లేదూ, యీ కేన్సర్‌ను మీరు ఎంతకాలమైతే ఉంచుకొంటారో, అది మీ మరణానికి తీసుకువెడుతుందిగాని, మిమ్మల్ని స్వర్గానికి తీసుకువెళ్ళదని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ మహమ్మద్ తహశీల్ : అధ్యక్షా, ఇప్పుడు హరిజన గిరిజన పద్దును గురించి చాలామంది గౌరవసభ్యులు మాట్లాడారు. కాంగ్రెస్ పక్షంవారుకూడ యీ విషయంలో ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించటం జరిగింది. ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, ఆచరణలో జరుగుతున్నదానికి చాలా తేడా ఉంటున్నది. ఒక సంవత్సరంలో హరిజనులకు బంజరుభూములు పంచుతామని ప్రభుత్వము ప్రకటించి, అందుకు ఒక జి. ఒ చేసి, తిరిగి ఆ జి. ఒ ను మార్చటం జరిగింది. ప్రభుత్వం తిరిగి జి. ఒ ను ఎందుకు మార్చవలసివచ్చిందో తెలియదు. దానిని గురించి ఇక్కడ ప్రశ్న వేసినపుడు బాధ్యతగలిగిన ఉపముఖ్యమంత్రిగారు "బంజరుభూమి కేవలం హరిజనులకు మాత్రమే కాదు; వెనుకబడిన కులాల వారికి, పేదవారికి, మా ఇష్టంవచ్చినవారికి ఇవ్వటానికి హక్కు కలిగి ఉన్నాము" అని చెప్పటం జరిగింది. 20, 30 సంవత్సరాలనుండి సాగుచేసుకొంటున్న హరిజనులకు భూములు ఇవ్వకుండా, తమ అనుయాయులకు, తమ చెప్పుచేతలలో ఉన్నవారికి, ఇతరవర్గాలవారికి భూమి అంటగట్టే విధానాన్ని ప్రవేశపెట్టటం ఏమాత్రం సబబైన విషయంకాదు. కులసమస్యను పరిష్కారం చెయ్యవలసింది ఆ విధంగా కాదు. మనలో మనం కులతత్వాలను పెంచుకొంటూ, గ్రూపులను సృష్టించుకొంటూ, తగవులాడుకొంటుంటే, గ్రామాలలో కులతత్వాలు, అస్పృశ్యత లేకుండాచేయడం అసాధ్యమైనపని. ముందు మనలో మార్పువస్తే గ్రామాలలో అస్పృశ్యత తొలగటానికి అవకాశం ఉంటుంది. కాబట్టి హరిజనులకు బంజరుభూములు ఇవ్వవలసి ఉన్నది. వారికి బంజరుభూములు ఇవ్వటానికి గట్టిగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఏజన్సీ ప్రాంతాలనుగురించి, గిరిజనులను గురించి బడ్జెటులో చాలావరకు ఉన్నది. భద్రాచలములో బీడీల పరిశ్రమపెట్టు

టకు మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరములో 27 వేల రూ.లు కేటాయించినట్లు బడ్జెటులో ఉన్నది. ఆ పరిశ్రమ భద్రాచలములో పెట్టటము సమంజసమైనదికాదు. గిరిజనులకు కేటాయించిన డబ్బు మిగతా ప్రజలకు ఉపయోగపడే ప్రాంతాలలో ఖర్చుపెట్టటం సరైనదికాదు. కాబట్టి, ఇంటీరియర్ ప్రదేశాలలో, గిరిజనులు అధికంగా ఉన్న ప్రాంతాలలో ఇటువంటి పరిశ్రమలు పెట్టి, చేతివృత్తులు కల్పించి, వారికి జీవనోపాధి కల్పించవలసిన అవసరము ఉన్నది. అక్కడ అగ్గిపెట్టెల పరిశ్రమ పెట్టాలని నేను అనేకపర్యాయాలు యీ శాసనసభలో చెప్పటం జరిగింది. అగ్గిపెట్టెలకు ఉపయోగపడే కలప విస్తారంగా, చౌకగా దొరికే ప్రదేశంలో ఆ పరిశ్రమ పెడితే అధికంగా లాభాలు రావటానికి ఉపయోగంగా ఉంటుంది. కాబట్టి ఆ ప్రాంతంలో అగ్గిపెట్టెల పరిశ్రమను ఏర్పాటుచేయాలని నేను కోరుతున్నాను. గిరిజనులకు స్కూల్స్ యీ సంవత్సరం చాలాప్రాంతాలలో విరివిగా ఓపెన్ చేశారు. కాని అధికసంఖ్యలో పిల్లలు చదువుకోటానికి రావటంలేదు. గిరిజనుల పిల్లలు, తమతమ పనులు వదలిపెట్టి చదువుకొనే పరిస్థితులు అక్కడలేవు. కనుక అక్కడవారికి హాస్టల్స్ ఏర్పాటు చేయవలసినఅవసరం ఉన్నది. ఇప్పుడున్న హాస్టల్స్‌లో స్ట్రెంగ్త్ పెంచుకొంటూ పోతున్నారు. అందువల్ల అవి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండటంలేదు. ఇప్పుడున్న హాస్టల్స్‌లో స్ట్రెంగ్త్ పెంచకుండా, ఇంటీరియర్ గ్రామాలలో కొత్తగా హాస్టల్స్ పెడితే, గిరిజనులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కూనవరం, చెర్ల, వెంకటాపురం ప్రాంతాల్లో ఉన్నటువంటి హాస్టల్స్‌లో గిరిజనులు ఎందరున్నారు, గిరిజనులు కానివారు ఎందరున్నారని నేను ప్రశ్న వేసినపుడు అక్కడ గిరిజనులు కానివారే ఎక్కువమంది ఉన్నట్లు మంత్రిగారు సమాధానం చెప్పటం జరిగింది. ఫస్ట్‌ఫారమ్‌లోకి వచ్చిన వారికి ఉండటానికి హాస్టల్స్ ఉన్నవి గాని, ఆ క్రింది తరగతులలో చదువుకొనే వారికి హాస్టల్స్ లేవు. కాబట్టి వారికి కూడ హాస్టల్స్ ఏర్పాటుచేసి, భోజన వసతులు కల్పించి చదువు నేర్పితే, వారు పై చదువులకు వెళ్లటానికి అవకాశం ఉంటుంది. కాబట్టి గ్రామాలలో హాస్టల్స్ విరివిగా పెట్టవలసిన అవసరంఉన్నది. కోయ గ్రామాలలో కోయవాళ్లకు అనేకరకాల జబ్బులు వస్తున్నాయి. వారికి సరైనే రక్షణలేకుండాపోయి, చనిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నవి. వారు తినే గడ్డల వల్ల, గోతులలో కాల్వలలో పనికిమాలిన నీరు త్రాగటం వల్ల వారు అనేకమైన అంటువ్యాధులకు గురౌతున్నారు. వారు మిగతా ప్రాంతాలకు వచ్చి వైద్యం చేయించుకోవటం చాల కష్టతరమైన విషయము. అక్కడ ఉన్నటువంటి డిస్పెన్సరీలలో ఆరు మాసాల నుండి డాక్టర్ లేనటువంటి పరిస్థితి ఉన్నది. అక్కడకు డాక్టర్స్‌ను పంపటానికి ప్రయత్నంచేయాలి. అక్కడకు వచ్చిన డాక్టర్ మేము ఉండలేకుండా ఉన్నాము అంటే, ఆ డాక్టరును వెంటనే

ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు గాని, మళ్లీ అక్కడ ఇంకో డాక్టర్‌ను వేయటం లేదు. ఏజన్సీ ప్రాంతాలకు వచ్చి బాధపడుతున్నామని వచ్చిన డాక్టర్స్ అంటున్నారు కాబట్టి అటువంటి ఏజన్సీ ప్రాంతాలకు, ఇంటీరియర్ ప్రదేశాలకు వచ్చే డాక్టర్స్‌కు అదనంగా అలవెన్సులు ఇచ్చి, అక్కడకు పంపవలసిన అవసరం ఉన్నదని నేను మనవి చేస్తున్నాను.

అక్కడకు డాక్టర్స్‌ను కూడ పంపించవలసిన అవసరం ఉన్నది. కోయ గ్రామాలలో క్షయరోగం కూడ చాల విపరీతంగా వస్తున్నది. క్షయ వచ్చిన వాళ్ళు అక్కడ వైద్యం చేసుకునేందుకు అవకాశం లేదు ఇక్కడికివస్తే admit చేసుకోరు. క్షయవచ్చిన ఒక కోయ ఎన్నో తిప్పలుపడి 10 రూపాయలు సంపాదించుకుని యిక్కడికి వచ్చి T. B. hospital లో చేరాలని ప్రయత్నంచేస్తే అతనికి సీటు దొరకలేదు. ఒక కమిటీ ఉన్నదని అన్నారు. ఆ కమిటీ వాళ్ళు చెప్పినది ఏమిటంటే—నీకు జబ్బు ఎక్కువ అయింది. కనీసం 2 సంవత్సరాలు treatment చేస్తేనే జబ్బు తగ్గుతుంది. ఈలోగా తక్కువజబ్బు ఉన్నవాళ్ళను 60 మందిని బ్రతికించవచ్చు గదా! కనుక నీవు యింటికి వెళ్ళమని చెప్పారు. Serious గా ఉంటే అతను చావడమే మంచిదని లేతరూపంలో ఉన్నప్పుడు మాత్రమే బాగుచేస్తాము అనే విధానం సరైనది కాదు. ఎక్కడో agency ప్రాంతంనుంచి 20, 30 రూపాయలు ఖర్చుచేసుకొని యిక్కడకు అయ్యా, బాబు అని కాళ్ళుపట్టుకుంటున్న పరిస్థితులలో వాళ్ళకు రక్షణ కల్పించకుండా పోవడం అన్యాయం. జబ్బు వచ్చినప్పుడు X-ray ఖర్చు తీయించుకోవాలంటే X-ray ఖర్చు 15 రూపాయలు అయితే రానుపోను travelling expenses 20, 30 రూపాయలు అవుతున్నాయి. భద్రాచలంలో ఒక hospital ఉన్నది. Eye hospital ఒకటి కడుతున్నారు. Current ఉన్నది. కాబట్టి భద్రాచలం లాంటిచోట ఒక X-ray plant పెడితే చాల బాగుంటుందని, దానిని దృష్టిలో ఉంచుకోవాలని మనవిచేస్తున్నాను. Maternity centres యొక్క ఆవశ్యకత ఎంతైన ఉన్నది. గ్రామాలలో maternity centres ఎక్కడా లేకపోవడం మూలంగా ఎక్కడికో దూర ప్రాంతాలకు పోవాలంటే చాల కష్టంగా ఉన్నది. ఇప్పుడు పెట్టే maternity centres కూడ వెల్లడి ప్రాంతాలలో పెడుతున్నారు. వాటివల్ల ఉపయోగం ఉండడంలేదు. అటువంటి ప్రదేశాలలోనే మరీ మరీ తీసుకువచ్చి పెట్టడం చాల అన్యాయం. వాటిని interior ప్రదేశాలలో పెట్టి, ఏ డబ్బు ఎవరికోసం spend చేయాలని వ్రాస్తున్నామో వారికోసం actual గా ఖర్చుచేసినట్లయితే ఉపయోగంగా ఉంటుంది. ఆ విధానం అనుసరించక పోవడం వల్లనే ప్రభుత్వం విమర్శలకు గురి అవుతోంది అని మనవి చేస్తున్నాను.

స్త్రీ జనాభ్యుదయశాఖ అని sub-centre ఒకటి భద్రాచలంలో పెట్టారు. ఆ director ను వాళ్ళను అడిగితే మేము వచ్చిపోయే దానికోసం Convenient గా ఉండాలికదా, ఎక్కడో interior villages లో పెడితే మేము ఏమి చేయాలి మాకు కష్టంగదా అంటారు. వాళ్ళయొక్క ఉపయోగార్థం, వాళ్ళు వచ్చిపోయేదానికి వీలుగా ఉండేదానికోసం అక్కడ ఏర్పాటు చేయడం పొరపాటు. భద్రాచలలాంటి చోట చీరలు కట్టుకోవడం రాకుండా ఉండేవాళ్లు ఎవరూలేరు. Face powders రాసుకోగలరు. పూరీలు, ఉప్మాలు చేసుకోగల పరిస్థితిలో ఉన్నారు. ఇవన్నీ బోధించాలి, వాళ్ళను సరైనమార్గంలో పెట్టాలి, సాంఘికంగా అభివృద్ధిలోకి తీసుకురావాలి అనుకున్నప్పుడు, సాంఘికంగా ఎవరు దూరంగా ఉన్నారో, అనారోగ్యంగా ఉంటున్నారో వారికి ఉపయోగపడేటట్లుగా వారు ఉండే ప్రదేశాలలో పెడితే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఇక ఉద్యోగాల విషయం. ఉద్యోగాలలో చాల అన్యాయం జరుగుతున్నది. కొండకాపు అని certificate తీసుకువస్తే recommendation ఉంటే అతని body సరిగా లేకపోయినా, suit కాకపోయినా, ఏమి లేకపోయినప్పటికీ అతనికి ఉద్యోగం దొరుకుతుంది. School final వరకు గిరిజనులు నానా బాధలు పడి, చదువుకొని వాళ్ళు ఉద్యోగంకోసం ప్రయత్నం చేస్తే "నువ్వు సరిగా లేవని, లేకపోతే మళ్ళీదఫా వచ్చే ప్రయత్నము చేస్తామని చెప్పి ఈ విధంగా - వాళ్ళకు ఉద్యోగం దొరకకుండా పోయేపరిస్థితి కల్పిస్తున్నారు. ఆ విధంగా చేయడంమూలంగా ఆ గ్రామాలలో వారికి సందేహం వస్తున్నది. ఫలానా గ్రామములో ఫలానా కుఱ్ఱవాడు చదువుకొని మంచి ఉద్యోగము చేస్తున్నాడు, లాభసాటిగా ఉన్నదన్నప్పుడు మిగతా పిల్లల తల్లితండ్రులు తమ పిల్లలనుకూడ చదివించడానికి ప్రయత్నం చేస్తారు. వాళ్లు ఇక్కడ వ్యవసాయం చేయక గడ్డలు, అడవిదుంపలు తినే పరిస్థితి దాటిపోయి మంచి తిండి తినేందుకు అలవాటుపడినవాళ్ళు ఉద్యోగం లేకుండా మళ్ళీ ఇంటికివస్తే వాళ్ళకు పోషణ కల్పించాలి. ఈ విధంగా తెనిపోని యాతనపడే పరిస్థితిమాత్రం కల్పించవద్దు. ఆ విధంగా కల్పించడంమూలంగా చాల అన్యాయం జరుగుతుంది. వాళ్ళకు సరైన ఉద్యోగాలు దొరకకుండా పోయేపరిస్థితి ఈనాడు గ్రామాలలో ఉన్నది. ఎవరైతే applications పెట్టుకుంటారో వాళ్ళకు వెంటనే ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రయత్నం చేయాలి. ఆ విధంగా చేయవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం - రిజర్వుడు): అధ్యక్షా, హరిజనుల విషయంలో ఈ budget చాల తక్కువగా ఉన్నది. పూజ్యులు బ్రహ్మానందరెడ్డి

గారు లక్షల సంఖ్యలో యిస్తున్నాం అన్న విషయాలే ఎక్కడచూసినా అవు పిస్తున్నాయి. మామూలు budget కాకుండా ప్రతిసంవత్సరం హరిజనుల ప్రత్యేక అవసరాలు తీర్చడానికి కోటిరూపాయలు కేటాయిస్తేగాని పూర్తిగా కాకపోయినా 100 కి 25 వంతులు అయినా హరిజనుల కష్టాలు గట్టెక్కవని నేను చెపుతున్నాను. 10 సంవత్సరాలనుంచీ నేను శాసనసభ్యుడుగా ఉండి హరిజనులయొక్క కష్టసుఖాలను చూస్తున్నాను. 1952 April budget ఎలా చూశామో యిప్పటికీకూడ అలాగే ఉన్నది. హరిజనులయొక్క సమస్య ఆవిధంగానే వున్నది. చదువుకొన్నవాళ్ళ విషయం చూస్తే ఈ దినమే సోషల్ వెల్ ఫేర్ మంత్రిగారు నా ప్రశ్నకు సమాధానం చెప్పారు. S. S. L. C. చదువుకున్నవాళ్ళు శ్రీకాకుళం జిల్లాలో అసలు లేనేలేరు. అయిదు hostels ఉన్నాయి. హరిజనుల క్షేమానికి ప్రభుత్వం ఏమిచేస్తున్నదో చూడండి. B. A., B. Ed చదువుకొన్న వాళ్ళను వార్డన్‌లుగా వేస్తున్నారు. అర్ధ రూపాయి బియ్యం తెస్తే గవర్నమెంటుకు రూపాయి లెక్కచెప్పి అర్ధ రూపాయి లాభం తీస్తున్నారు. ఒక hostel లో నేను ఒక warden ను పట్టుకొన్నాను. అతనిని dismiss కాదు prosecute చేయవలసి ఉంటే అలాంటివాడికి కూడ ఈ గవర్నమెంటు promotion యిచ్చింది. ఇలాంటప్పుడు హరిజన గవర్నమెంటు హాస్టల్స్ ఏవిధంగా బాగుపడతాయి? పురుగులు ఒకప్రక్క, తిండిలేక బాధపడుతున్నవాళ్ళు ఒకప్రక్క. కలెక్టరుగారికి స్వయంగా చూపించినప్పటికికూడ వారు శ్రద్ధతీసుకోలేదు. హరిజనులు చదువుకున్నట్లయితే పెద్ద ఉద్యోగాలు సంపాదించుకొని వాళ్ళకు కావలసిన పని చేస్తారేమోననే బాధ ప్రభుత్వానికి ఉన్నదేమో ననుకుంటాను. పూజ్యులు ప్రకాశంగారు మద్రాసులో ఉండేటప్పుడు కోటిరూపాయలు యిచ్చారు. ఆ కోటిరూపాయలు ఖర్చు అయినాయో లేదోగాని ఆ ప్రభుత్వానికి ఎంతో పేరువచ్చినది. హరిజనుడు ముఖ్యమంత్రిగా ఉన్నాడు, దేశంలో హరిజనులంతా బంగారాలు అయిపోతున్నారు అంటున్నారు. హరిజనుడు ముఖ్యమంత్రి అయినదగ్గరనుంచి హరిజనుల పని ఏమీ జరగలేదని చెప్పక తప్పదు. ఒక చిన్న దృష్టాంతం చెపుతున్నాను. వీరఘట్టం అనే హరిజనస్థలాలు ఉన్నాయి. ఒక రైతుకు 70 ఎకరాల భూమి ఉన్నది. 5 ఎకరాల భూమి హరిజనులు 10 ఏళ్ళనుంచి అడుగుతున్నారు. ఆ స్థలం తప్ప యింకో స్థలం ఏమీ లేదు అని జిల్లాకలెక్టరు వ్రాస్తే "ఇతడు పేదరైతు, ఇతనిదగ్గర ఆ భూమి తీసుకోకూడదు యింకో స్థలం యిస్తా"మని మా హరిజన మంత్రిగారు order వేశారు. ఇద్దరు ఎమ్. ఎల్. ఏ. లము చెప్పాము. దీనిని బట్టి సోషల్ వెల్ ఫేర్ మంత్రిగారు హరిజనులయొక్క కష్టాలు ఎంత చూస్తున్నారో తమరే ఆలోచించండి అధ్యక్షా.

నిజానికి హరిజనుల సమస్యలు తీరాలంటే హరిజనులకు ప్రత్యేకంగా ఇద్దరు మంత్రులయినా ఉండాలి. వారు హరిజనులయొక్క కష్టసుఖాలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి ప్రయత్నించడానికి అవకాశముంటుంది.

బంజరు భూముల సమస్య అలాగే ఉంది. వేలకొలది బంజరుభూమి ఉంది. హరిజనులకు పది, పదిహేను సెంట్లకంటే ఎక్కువ యివ్వడంలేదు. వందలకొలది ఎకరాలున్నవారు ఎక్కువ సంపాదించుకొనడం జరుగుతున్నది. బొబ్బిలి తాలూకా సీతయ్యపేట గ్రామంలో వందలకొలది ఎకరాలున్నవారు తమ చుట్టాలో ఎవరో నలుగురికి 40 ఎకరాల చొప్పున భూమిని పట్టా చేశారు. ఇది ప్రభుత్వం పరిశీలన చేయిస్తానన్నది. వారు ఆ వూరి గ్రామస్థులుకూడా కాదు. ఏలూరువాళ్ళో, బెజవాడవాళ్ళో. ఎవరిపేరనో పెట్టేశారన్నమాట. ఇక, అక్కడి ఆఫీసర్సు తీసుకునేడబ్బు గురించి చెప్పలేము. అయిదారువేల రూపాయల వరకు వారావిధంగా తిని వారికి పట్టాలకు యిచ్చేయడం జరుగుతున్నది. హరిజనులకుమాత్రం రావడంలేదు. ఇదేమిటని కలెక్టరుగారిని అడిగితే దరఖాస్తులు రాలేదు అంటారు. ఇప్పటికైనా యీ విషయాన్ని పరిశీలన చేయించాలని నేను ప్రత్యేకంగ ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. కుమ్మరి కుండలు చేసుకుని బ్రతుకుతాడు. చేనేతవారు బట్టలు నేసుకుని బ్రతుకుతారు, జాలర్లకు చేపలుపట్టే వృత్తి వుండనేఉంది. హరిజనులకుమాత్రం వ్యవసాయం తప్ప యింకో బ్రతుకుతెరువు లేదు. కాని, తహసిల్దారు, రెవిన్యూ ఇనస్పెక్టర్సు దరఖాస్తులు సృష్టించి, పది, యిరవై రూపాయిల చొప్పున తీసుకొనడం జరుగుతున్నది. సింగిడి అనే గ్రామంలో 50 మందికి పదిసెంట్లు చొప్పున యిచ్చి యిరవై రూపాయలు తీసుకొనడం జరిగింది. దుక్కి అనే గ్రామంలో కూడ అలాగే జరిగింది. యాభై యిరవైలు ఎంతో ఆలోచించండి. ఈ సి. ఐ. డీలు ఏమి చేస్తున్నారో తెలియదు. ఎంతసేపూ మా చుట్టూ తిరుగుతున్నారు తప్ప అక్కడ ఏం జరుగుతున్నదో వారు చూడడంలేదు. డిప్యూటి తహశీల్దార్లుగా వున్నవారు కుర్రవాళ్ళు. తహసిల్దారు ఎంక్వయిరీ చేయిస్తే యీ విధంగా తీసుకున్నట్లు తెలిసింది. ఆ తహసిల్దారు ఫిబ్రవరి 24 వ తేదీన రిటైర్ అయి పోయినాడు. ఆఖరికి ఏమీ చర్య తీసుకొనడం జరగలేదు. గజాలపురమనే గ్రామంలో కొండవాళ్ళు యిరవైమందికి పట్టాలు యిప్పించి మూడువేల రూపాయలు తీసుకున్నారు. కనివిని ఎరుగనటువంటి విషయాలు యీవిధంగా పబ్లిక్‌గా జరుగుతున్నాయి. వారు అన్నీ అమ్ముకోవలసి వచ్చింది.

డిప్యూటీ స్పీకర్ : మూడువేలు తెచ్చారా హరిజనులు ?

శ్రీ పి. గున్నయ్య : హరిజనులు కాదు. వాళ్ళు కొండవాళ్ళు. ప్రభుత్వాన్ని ఎంక్వయిరీ చేయించమనండి. ఎవరి దగ్గర ఎంతెంత తీసుకున్నారో తెలుసుకోండి. ఇందులో యింకొక విషయంకూడ ఉంది. ఆ విధంగా పట్టాలు ఇవ్వడంలో వారి భూమిని వీరికి, వీరి భూమిని వారికి యిచ్చేశారట. అందుకు వారు వకీలు వద్దకు వెళ్ళవలసివచ్చింది. ఏ యాభై రూపాయిలతో పోయేదైనా ఆయన 400 రూపాయిలు తీసుకున్నారు. కామాడ సూర్యనారాయణగారు వకీలు. తహసిల్‌దారు అంత తీసుకున్నారు గనుక నేను ఎందుకు తీసుకోకూడదని కాబోలు ఆయన అంత తీసుకున్నారు. ఇంకా అక్కడ వారు దొంకలు తియ్యలేదు. రైతులు కొడతాం అంటున్నారు. సబ్-ఇనస్పెక్టర్ వద్దకు వెడితే ఆయన వారికి కబురుపెట్టారు. ప్రపంచాని కంతటికీ తెలుసు—ఆ పార్వతీపురం సబ్-ఇనస్పెక్టర్‌గారు లంచాలు బాగా తీసుకుంటారని. ఆయనకూడ రిటైర్ అవబోతున్నారు. ప్రభుత్వం యిప్పటికైనా, శాసనసభ్యులు యీ విధంగా గోల పెడుతున్నారు, ఈ విషయంలో ఎంతవరకు నిజం ఉంది అని కలెక్టరుకు తెలియబరచి ఎంక్వయిరీ చేయించండి. ఆ విధంగా హరిజనులకు సవ్యమయిన మార్గములో భూములు వచ్చేట్లు చేయవలసిందిగా నేను మరొకసారి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నివేశన స్థలాల విషయం ఉంది. దరఖాస్తులు పెట్టి అయిదేళ్ళయింది మా జిల్లాలో. ఎందుకు పనికిరానివాడిని జిల్లా వెల్‌ఫేర్ ఆఫీసర్‌గా వేశారు. ఆయనను మరొక పనికి వేయకూడదా? ఆయన ఇదివరకు ఎస్టేట్ మానేజర్‌గా ఉండేవారు. 60 సెంట్ల భూమితీసుకోడానికి రెండువేల రూపాయిలు ఖర్చు అయింది. ప్రతిరోజు రావడం, ఏదో ఒకటి చెప్పడం, చేయకపోవడం జరుగుతున్నది. పేదవారికి యివ్వవద్దని మేము చెప్పడంలేదు. దీనికొక కమిటీని నియమించి, అందులో కలెక్టరు, సబ్-కలెక్టరు మొదలగువారినుంచి ఈ సమస్యను, పరిష్కరించడానికి ప్రయత్నించవలసిందిగా ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

ఈనాడు గవర్నమెంటు హాస్టల్సు చాల అధ్వాన్నమైన పరిస్థితిలో నున్నవి. ఈ అన్యాయాన్ని అరికట్టడానికి హరిజనులలోనుండి యస్. యస్. యల్.సి. చదువుకున్నవారిని అక్కడ వార్డెన్స్‌గా నియమించినట్లయితే కొంత వరకు పరిస్థితి మెరుగుపడడానికి అవకాశముంది. శ్రీకాకుళం జిల్లాలో హరిజన హాస్టల్సు చాల తక్కువగా వున్నవి. హెడ్‌క్వార్టర్సు అయిన సాలూరు, బొబ్బిలి మొదలగుచోట్ల గవర్నమెంటు హాస్టల్సు నెలకొల్పమంటే పిల్లలు లేరని వ్రాస్తున్నారని త్రోసిపారవేస్తున్నారు, కాని మంత్రిగారుగాని, డైరెక్టర్‌గారుగాని అక్కడ యం. ఎల్. ఏ. లను పిలిచి ఒక్కసారి అయినా అడిగినపాపానపోలేదు.

ఆ విధంగా పిల్లలు లేరని హాస్టల్సు కాన్సిల్ చేస్తున్నారు. విస్తళ్ళ దగ్గరనుండి వెల్ ఫేర్ ఆఫీసర్ ఇంటికి నడిచివస్తుంటాయి. ఒక్కసారికూడ యం.ఎల్.ఏ.లతో సంప్రదించరు. ఎందుకు మేము అక్కడ వుండి? పిల్లలు లేకపోవడం ఎక్కడా లేదు. 50 మంది పార్వతీపురంలో వున్నారు. 70 మంది చెక్కలిలోవున్నారు. మంత్రిగారు హారిజనులకు సేవచేశారు. ఒప్పుకుంటాను. కాని, వారు పనిచేయ లేరు కాబట్టి బ్రహ్మానంద రెడ్డిగారితో, రంగా రెడ్డిగారిని తీసుకుని చేయవలసిందిగా కోరుతున్నాను. పదేళ్లుగా నేను యం.ఎల్.ఎ.గా వుంటున్నాను. ఇంతవరకూ ఒక్క పనికూడ జరగలేదు. ఈ అయిదారు నెలలో అయినా మేము చెప్పుకొన డానికి కొంత పని అయినా చేయవలసిందిగా కోరుతున్నాను. కనుక దీనిని ఫైనాన్సు డిపార్టుమెంటో, మరొక డిపార్టుమెంటో తీసుకుని హారిజనులను రక్షింపవలసిందిగా ప్రభుత్వమును కోరుతూ, నాకీ అవకాశం యిచ్చినందుకు తమకు హృదయపూర్వకమయిన నమస్కారములు తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను.

*شری پی. مہندر ناتھہ(نا گر کرنول۔محفوظ)۔ جناب صدر ۔ چونکه منسٹر صاحب اردو سے واقف هیں اس لئیے مین اردو میں بات کرنے کی کوشش کر رها هوں ۔

همارے دستور هند میں پست کردہ آقوام کی بہبودی کے لئے ده ساله مدت تك تحفظات کی گنجائش رکھی گئی ھے۔ ان تحفظات کی گنجائش پیدا کرنے میں جو مقاصد مضمر هیں اوس میں اهم ترین دو چیزیں همارے پیش نظر آتی هیں۔ وہ یہه که هریجن رعایا سماجی عدم مساوات اور اقتصادی پستی کا پشت ها پشت سے شکار هوتی رهی هے اس لئے اونکی اس سماجی عدم مساوات اور اقتصادی پستی کو اس مدت میں دور کر کے سماج کے دیگر طبقات کے دوش بدوش اون کو لانے کی گنجائش پیدا کیگئی ھے۔ اس لئیے دستور هند نے اس ترجیح کو منظور کیا ھے۔ لیکن همارے معزز ڈپٹی چیف منسٹر صاحب نے اس هاوز میں یہه فرمایا تها که اگر هریجنوں کو سرکاری آراضیات تقسیم کرنے مین ترجیح دیجائے تو شائد دیگر تمام طبقات هریجن بن جائینگے۔ میں ڈپٹی چیف منسٹر صاحب سے کیا یہه سوال کر سکتا هوں که اگر رنگا ریڈی صاحب کو ڈپٹی چیف منسٹر بنانے پر ترجیح دیجائے تو کیا اون کے طبقے کے تمام افراد ڈپٹی چیف منسٹر بن جائینگے۔ اصولی طور پر، عقلی طور پر اور دلیلی طور پر ڈپٹی چیف منسٹر صاحب کا یہه استدلال ٹهیك نہیں معلوم هوتا۔ اس لئے اس هاوز کے ذریعه مین اون سے مودبانه گذارش کرونگا که وہ موجودہ تقسیم آراضیات سرکاری کی پالسی میں اس طرز عمل کو بدل دیں۔ ورنه هم یہه کہنے پر مجبور هو جائینگے که موجودہ حکومت کا برتاو هریجنوں کے ساتهه ایسا هی هے جیسا یتیم بچے کے ساتهه اوسکی سوتیلی ماں

کا ہوا کرتا ہے۔ ان چند الفاظ کے بعد مین موجودہ موقع سے فائدہ اٹھا کر چند اہم امور حکومت کی توجہ میں لانا چاہتا ہوں۔

سوشل ویلفیر ہو یا کوئی اور ویلفیر یہہ تمام چیزیں محض حکومت کے رحم و کرم پر اور وقتاً فوقتاً اجراء کئے جانے والے گشتیات پر منحصر ہے۔ یہہ امر ٹھیک نہیں معلوم ہوتا۔ اگر حقیقت مین ہریجنوں اور گریجنوں کی بہبودی حکومت کے پیش نظر ہے تو مین حکومت سے استدعاء کرتا ہوں کہ وہ ان تحفظات کو قانون کی شکل میں ایک بل کی شکل میں ہمارے سامنے لائے۔ اور اوس میں یہہ تحدید عائد کی جائے کہ اس قدر مدت میں اون کی بہبودی کے لئے ہم یہہ کام کرینگے۔ جب جاگیرداروں کے معاوضہ کی ادائی کی مدت ختم ہوگئی تو اون کے افراد خاندان کے لئے وظائف دینے یا دیگر طور پر اون کو مالی امداد دینے کے بل لانے کے لئے ڈپٹی چیف منسٹر صاحب آگے بڑھتے ہیں ایسی صورت مین کیا اون کے پاس اسکی گنجائش نہیں کہ ہریجنوں یا گریجنوں کی بہبودی کے لئے کوئی بل اسمبلی کے سامنے لایا جائے۔ مین اس موقع پر مکرر یہہ چیز اون کی توجہہ میں لانا چاہتا ہوں کہ اگر حقیقت میں حکومت آندھرا پردیش اون کی بہبودی چاہتی ہے تو کم از کم اس دہ سالہ مدت میں اونکی بہبودی کے لئے کیا کیا کام کئے جانے والے ہیں اون کو ایک قانون کی شکل میں ہمارے سامنے لایا جائے۔ اس کے بعد مین یہہ عرض کرونگا کہ ہریجن ویلفیر کے تعلق سے حال میں ضلع پریشد کی تشکیل پائی ہے اور اون کو کچھہ اختیارات دئے گئے ہیں اسی طرح سے تعلقہ لیول پر سمیتیوں کو کچھہ اختیارات دئے گئے ہین لیکن حیرت کا مقام ہے کہ اضلاع میں سوشل ویلفر آفسرس یحمس ہوگئے ہیں۔ سوشل ویلفیر کے مد کے تحت مختلف رقومات سمیتیوں کو اور ضلع پریشدوں کو تقسیم کی جاتی ہیں لیکن ان کو ورک آوٹ کرنے کے لئے وہاں کوئی آفسر نہیں ہے اس لئے مین گذارش کرونگا کہ ہریجن ویلفیر اور گریجن ویلفیر کے کاروبار انجام دینے کے لئے سمیتی لیول پر ایک اکسٹنشن آفیسر کا انتظام کیا جائے۔ دوسری چیز یہہ ہے کہ متعلقہ منسٹر صاحب کے ذریعہ سنا گیا کہ ضلع پریشد ایکٹ میں ایک ترمیم لانے کی امید ہے۔ اسکے تحت ایک اسٹینڈنگ کمیٹی تشکیل دی جانے والی ہے جس میں ہریجن ارکان کی اکثریت کی گنجایش رکھی جائےگی۔ لیکن مین اس موقع پر یہہ گذارش کرونگا کہ اوس اسٹینڈنگ کمیٹی کی اسطرح تشکیل دیجائے جسمیں ہریجن اور گریجن ارکان مقننہ اکس آفیشیو ممبر کی حیثیت سے رہیں اور دیگر ہریجن اور گریجن آرگنائزیشنس کے نمائندے بھی اس اسٹینڈنگ کمیٹی میں رہیں۔ اس طرح کی گنجائش آنے والی ترمیم میں پیدا کرنے کیلئے مین حکومت سے اپیل کرتا ہوں۔

حصول آراضیات کی ضرورت اس قدر شدت کے ساتھہ مواضعات میں موجود ہے جس قدر کہ لینڈ اسائنمنٹ میں ہے ۔ لیکن یہہ کام نہایت تعویق کے ساتھہ ہو رہا ہے ۔ جس سے خاطر خواہ فائدہ نہیں ہو رہا ہے ۔ اس لئے مین حکومت سے معروضہ کرونگا کہ حال ہی میں تقسیم آراضیات کے تعلق سے ایك خصوصی عملہ کا تقرر عمل میں لایا گیا ہے اس عملہ سے عطائے پٹہ کا کام لینے کے ساتھہ ساتھہ حصول آراضی کا بھی کام لیا جائے اور یہہ دونوں کام ایك ساتھہ پورے دیہات میں کئے جائیں تو مناسب ہے ۔ ورنہ ایسی صورت پیدا ہو جائیگی کہ آراضی کی تقسیم کے بعد بھی حصول آراضی کا مسلہ روز اول کی طرح رہیگا ۔ اور آئندہ چل کر پریشان کن ہو جائیگا ۔ مین ایك اور چیز سوشل ویلفیر کام کے تعلق سے عرض کرونگا ۔ ہریجن اور گریجن طلباء کو وظائف بروقت تقسیم نہیں ہو رہے ہیں ۔ اس کی وجہہ سے اونکی تعلیمی حالت بگڑ وہی ہے ۔ آج مارچ کی ۱۴ تاریخ ہم پوری کر رہے ہین ۔ لیکن یہہ سن کر افسوس ہوگا کہ بعض تعلقہ جات میں آج تك بھی طلباء کے وظائف اور کتابوں کے اخراجات وغیرہ نہیں ملے ہیں ۔ اگر حکومت کا یہی رویہ رہا تو اس مد سے جو ہریجنوں کی بہبودی سے وابستہ کیا گیا ہے خاطر خواہ نتائج برآمد نہیں ہو سکیں گے ۔ اس لئے مین متعلقہ منسٹر صاحب سے یہہ استدعاء کرونگا کہ سال آئندہ بروقت ان وظائف کی تقسیم کا انتظام کیا جائے ۔ اس کے علاوہ ایك چیز منسٹر صاحبہ نے اپنے پالسی نوٹ میں ظاہر فرمائی ہے ۔ اس میں یہہ ظاہر کیا گیا ہے کہ ضلع محبوب نگر میں ٹرائبل ویلفیر کے تحت ایك وٹرنری اسسٹنٹ کچھہ کام کر رہے ہیں ۔ اور انیمل ہسبنڈری کا ایك فارم بھی ہے ۔ مین سمجھتا ہوں کہ اس کا ٹرائبل ویلفیر سے کوئی تعلق نہیں ہے ۔ اونکے نوٹ مین بھی کہا گیا ہے کہ یہہ وٹرنری اسسٹنٹ وقتاً فوقتاً پہاڑی علاقوں میں دورہ کرکے ان ٹرائبل عوام کے فائدہ کا کام کر رہے ہیں ۔ یا فوری ٹریٹمنٹ دیتے رہتے ہیں ۔ یہہ بالکل صحیح نہیں ہے ۔ وٹرنری اسسٹنٹ یا انیمل ہسبنڈری کے لوگوں کے خواب میں بھی وہ حالات نہیں آسکتے جن میں ٹرائبل لوگ زندگی بسر کر رہے ہین ۔ وہ کن حالات سے گذر رہے ہین کس قسم کی تکالیف سے دوچار ہو رہے ہیں اونکو انھوں نے نہیں دیکھا ہے اس کے باوجود منسٹر صاحبہ نے ان کو ٹرائبل ویلفیر ہونے کا جو ذکر کیا ہے اوسکا مجھے افسوس ہے ۔۔۔۔

شریمتی معصومہ بیگم ــ مین خود اون کا کام دیکھہ کر آئی ہوں ۔ اس میں مبالغہ نہیں ہے ۔ آپ نے شائد نہیں دیکھا ہوگا ــ

شری پی ۔ سہندر ناتھہ ــ اس کے لئے آپ کا شکریہ کہ اس قدر ہمدردی سے آپ نے اون کے کام کو دیکھنے کی کوشش کی ہے ۔ لیکن مین وہاں کا متوطن

ہوں وہاں کا باشندہ ہوں۔ چوبیس گھنٹے وہاں کے حالات سے واقف رہتا ہوں اس لئے مین یہہ کہنے کی جرات کر سکتا ہوں کہ ممکن ہے منسٹر صاحبہ نے اون کو اپنے آنے کی اطلاع دی ہوگی اور اپنا پروگرام بھیجا ہوگا اس لئے منسٹر صاحبہ کو اپنی کار گذاری کا تختہ بتلانے کے لئے وٹرنری اسسٹنٹ یا انیمل ھسبنڈری کے لوگ وہاں موجود رہے ہونگے۔ اس لئے اونکو غلط فہمی ہوئی ہے۔ حالانکہ ایسا نہیں ہے۔ پھر بھی اگر اونکی وجہہ سے ملك کا کچھہ کام ہو سکتا ہے تو اون کی تنخواہیں وغیرہ کی گنجائش دوسرے مد سے فراہم کی جائے۔ ٹرائبل ویلفیر سے اون کو وابستہ کرنا درست نہیں ہے۔ اس کے بعد مین ایك اور چیز عرض کرونگا۔ عطائے آراضیات سرکاری عطائے وظائف یا ھاسٹل وغیرہ کا قیام یہہ جو ہریجن اور گریجن بہبودی کے کام ہیں اونکا دائرہ عمل گشتیات تك محدود کرنے کی بجائے ان کاموں کو ایك بل کی شکل میں اسمبلی کے سامنے لایا جائے کہ اس مدت کے اندر ہریجنوں کی بہبودی کیلئے یہہ یہہ کام کئے جائینگے۔ اگر ایسا نہ کیا گیا تو پھر سو سال تك بھی ہریجن ویلفیر محض نام کی حد تك رہیگا کام کچھہ بھی نہ ہوگا۔ شری جیارداس اور دیگر دوستوں نے ابھی حکومت کی توجہہ میں یہہ چیز لائی ہے کہ ٹیانرس اور چرم سازوں کی بہبودی کے لیے ایك ماسٹر پلان ترتیب دیا گیا ہے لیکن اسکے بارے میں حکومت نے کوئی توجہہ آج تك نہیں دی۔ مین حکومت سے گذارش کرونگا کہ اس کام کے لئے قدم اٹھایا جائے۔ ہریجنوں میں ایك طبقہ ایسا بھی ہے جو پارچہ بافی کا کام کرتا ہے۔ اون کی بہبودی کے لئے بھی سوشل ویلفیر کے تحت کام کیا جانا چاہئے۔ ویورس کواپریٹیو سوسائیٹیز جو تشکیل دی گئی ہیں اون میں ہریجن پارچہ بافوں کو نمائندگی نہیں دیگئی جسکی وجہہ سے اون کو خاطر خواہ فائدہ نہیں مل رہا ہے۔ اس لئے مین حکومت کی توجہہ اس جانب مبذول کراونگا کہ موجودہ سوشل ویلفیر مد کے تحت ہریجن پارچہ بافوں کے لئے بھی کوئی نہ کوئی گنجائش فراہم کیجائے۔

శ్రీ జి. రామలింగం (జనగాం-రిజర్వుడ్) : అధ్యక్షా, ఈ డిమాండుమీద యం. రాజేశ్వరరావుగారు, పున్నయ్యగారు, అరిగె రామస్వామిగారు తదితర మిత్రులు మాట్లాడారు. వారు తుణ్ణంగా ఎన్ని అవకతవకలు జరుగుతున్నాయో, యేమిచేస్తే బాగుంటుందో ప్రతివారు గవర్నమెంటుకి సలహాలు యిచ్చారు. అదేవిధముగా నేనుకూడ సలహాలు యివ్వడమేగాని యేమీ చేయలేని స్థితిలో ఉన్నాను. ఇప్పుడేకాదు. పది సంవత్సరాలనుంచి సలహాలు యిస్తూనే వచ్చాం. ఎంతవరకు యివి అమలులోకి వస్తాయనే ఆశ మాకు లేదు. అయినప్పటికి మేము చేసేది సలహాలు యివ్వడమే. అయితే ప్రభుత్వం ఇంతో అంతో చేస్తూనే

ఉందయ్యా, మీరు తిడుతూనే ఉన్నారు, యేమి చేయవలసినదని కొంతమంది అడుగుతూ ఉంటారు. అయితే హరిజనులు దేశంలో చాల వెనుకబడి తరతరాల నుంచి తిండికిలేక గుడ్డకులేక నానా బాధలుపడుతూ శ్రమకోర్చి కష్టపడి పశువు కన్నా హీనంగా బ్రతుకుతూ ఉంటే వాడికి తినడానికి తిండైనా లేకుండా కట్టుకోడానికి బట్టయినా లేకుండా ఉండడానికి గుడిసె లేకుండా ఉంటే యెంత వరకు చూడగలుగుతాం. సమాజంలో మార్పు రావాలని దేశదేశాలకు మన ఖ్యాతి చెప్పుకుంటూ మన దేశంలో కష్టాలుంటే దానిని చూచి సిగ్గుపడాలని మనవిచేస్తున్నాను. దీనికి కావలసిన డబ్బులేదు మేము యేమి చేస్తామని చెబుతున్నారు. తెలంగాణాలో యిప్పటికీ సంవత్సరానికి 10 కోట్ల రూపాయలు మావారు త్రాగి "మీకు" డబ్బు యిస్తున్నారు. ఆ డబ్బును "మీరు" యేమి చేస్తున్నారు? ఎవరికైనా గాని ఒక హరిజనుడికి పదిలక్షలు యిస్తే యేమి పోతుంది అంటున్నారు. ప్రొహిబిషను చేయకుండా వచ్చిన పదికోట్లరూపాయలు మావి. వాటిని మీరు యేమి చేస్తున్నారు? రోడ్లకు, వాటికీ వీటికి ఖర్చుపెడుతున్నారు. పోలీసు డిపార్టుమెంటుకి మూడుకోట్లు, నాలుగుకోట్లు ఖర్చుపెడుతున్నారు. ఎందుకయ్యా మీకు పోలీసు? మాకు ఆస్తా, పాస్తా! గుడిసెలలో ఉన్నవారం. రస్తాలు మాకెందుకు? మంచి కార్లు ఉన్నవారికేగాని మాకు అది లాభపడడం లేదు. మీరుకూడ రోడ్లమీద తిరగడంలేదా అనవచ్చు. రామలింగం కావచ్చు, తదితర కొంతమంది మిత్రులు కావచ్చు. మా దగ్గర ఇవ్వాళ 3,79,77,998 జనాభా ఉన్నట్లు లెక్కలున్నాయి. దానిలో హరిజనులు కనీసం 50 లక్షలమంది ఉండవచ్చు. 50 లక్షల మందిలో 10 లక్షల కుటుంబాలు ఉండవచ్చు. కుటుంబానికి ఒక వ్యక్తికైనా చదువు చెప్పించగలుగుతున్నారా సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటువారు? ఏ 50 వేలమందికో స్కాలర్షిప్పులు యిస్తోంది. మనిషికి రెండు రూపాయలు యిస్తోంది. ఇవన్నీ లెక్కలు చూస్తే హరిజనులు ఏదో బాగుపడిపోయారనేది సరికాదు. దానివల్ల హరిజనులకు లాభం కలగడంలేదు, గ్రామాలలో పటేలు పట్వారీలు ఎంత అవస్థపడుతున్నారు మేము చెప్పడానికి వీలులేదు. వీరంతా ఎవరు? సవర్ణులని చెప్పడానికి వీలులేదు. అయినప్పటికీ చెప్పవలసి వస్తోంది. వతందారీ పూర్తిగా తీసివేయాలనే డెసిషన్ సుప్రీంకోర్టువారు యిచ్చారు. ఇంతవరకు వతన్‌దారీ తీసివేయలేదు. మా ముఖ్యమంత్రిగారున్నారు. వ్రాశారు, చేశారు యేమిటో నని అడిగితే నేను వ్రాశానయ్యా implement చేయడంలేదు, ఏమి చేయాలంటున్నారు. దళారీల సిస్టంను పూర్తిగా తీసివేస్తేనే హరిజనులు బాగుపడతారు. గ్రామాలలో పటేలు పట్వారీలు హరిజనులచేత వెట్టి చేయించుకుంటున్నారు. వెట్టి చేయకపోతే కక్ష తీసుకునే ప్రయత్నాలు జరుగు

తున్నాయి. అంసచేత దశారిపద్ధతి తీసివేస్తే సేగాని హరిజనులకు మోక్షంలేదు. భూముల విషయంలో ఉప ముఖ్యమంత్రిగారు 52 నుంచి 54 వరకు 14 సర్క్యులర్లు జారీచేశారు. "హరిజనులకు భూమి యివ్వాలి, హరిజనులకు భూమి ఇవ్వాలి హరిజనులకు భూమి యివ్వాలి" అని వాటి సారాంశం. నా నియోజక వర్గంలో ఒక బహదూర్ ఉండేవాడు, వారు వచ్చి అందర్నీ తురకల్ని చేసి పోయారు. రామకృష్ణరావుగారు వచ్చి మీరంతా వాపసు రండయ్యా మీకు భూములు యిస్తాం పట్టాలు యిస్తాం అన్నారు. తరువాత పట్టాలు అసలు కాలేదు. అవస్థపడుతున్నారు. ఇవన్నీ సమాజంలో మార్పు తీసుకురావాలంటే ఎంత కష్టం అవుతుందో దయచేసి చూడండి. అదేవిధముగా లావునీ రూల్సు ఉన్నాయి. 54 లో సర్క్యులరు జారీ అయినది. 10% కంటె తక్కువ ఉన్నప్పటికి ఆ భూమిని హరిజనులు దున్నుకుంటూ ఉంటే దున్నుకోవచ్చునని సర్క్యులరు వ్రాసి పంపారు. 54 నాడు అంతకుముందు భూమిని దున్నుకుంటూ ఉంటే ఆ భూమిమీద ఉండగా పటేలు పట్వారీలు యేమీ వ్రాయలేదు. చప్పుడు చేయకుండా డబ్బు వసూలుచేసి జేబులో వేసుకున్నారు.

శివాయి జమాబందీలో వ్రాయలేదు కాబట్టి వారికి యివ్వడానికి వీలు లేదని అంటారు. Grow More Food Campaign క్రింద 1943లో ఈభూములను ఆక్రమించుకొని బాగుచేసుకొన్నారు. ఏకు కాస్తుచేయడానికి permission ఇచ్చారు. దానితో హరిజనులు బ్రతికారు. ఈనాడు గ్రామాలలోని హరిజనులకు తిండిలేదు పనిలేదు. మా నియోజకవర్గానికి నేను మొన్న వెడితే మేమంతా ఎలా బ్రతకాలి మాకు పనిలేదు. అని కళ్ళనుంచి వారంతా నీరు తెచ్చుకొన్నారు. ఈమధ్య మా తాలూకాలో 8 అంగుళాల వర్షము పడింది బావుల నుంచి నీరు చేదుకొని మొక్కజొన్న వేసుకొన్నారు, Hail storm వచ్చి దానినికూడ తుడిచిపెట్టి వేసింది. తహశీలుదారు దగ్గరకుపోయి అడిగితే "నేను ఏమి చెయ్యను. గవర్నమెంటువారు sanction ఇవ్వరు." అని అంటారు. Social Service Department కొంత grant-in-aid ఈ సందర్భములో ఇచ్చినట్లయితే ఏదో కలో గంజో త్రాగి బ్రతకడానికి అవకాశ ముంటుంది. Land acquisition proceedings చాల కష్టముగా వున్నవి. ఒక గ్రామానికి land acquisition proceedings చేయించిన తరువాత, డబ్బుఇచ్చిన తరువాత ఆ గ్రామము వారంతా ఒకరాత్రిపోయి ఇది తోటక్రిందవస్తుంది. దీనిలో తోట వేశాము. దీనిని ఇవ్వటానికి వీలులేదని అన్నారు. ప్రక్కభూమి ఇచ్చారు. కొంతమంది హరిజనులు ఆనాటిన మొక్కలను తీసివేశారు. ఆ తీసివేసిన 10 మందిని తీసుకొనిపోయి జైళ్ళలో పెట్టించారు. ఇటువంటి పరిస్థితులున్నవి.

మాదగ్గర 8 కేసులున్నవి. అవి ఇంతవరకు implement కాలేదు. ఆ డబ్బు ఇవ్వలేదు. హరిజనులకు 2, 3 కులవృత్తు లున్నవి. ఒకటి చర్మ పారిశ్రామికము. దీని విషయము అనేకసార్లు చెప్పుకొన్నాము. కోటి రూపాయలు తీసుకొన్నాము అన్నారు. హరిజనులు ప్రొద్దుటినుంచి సాయంత్రం వరకు తంగేడు చెక్కను కొట్టి, మధ్యఉన్న దళారులకు అమ్మితే ఏ నాలుగణాలో, ఆరు అణాలో ఇస్తారు. మా తాలూకా మొత్తానికి గవర్నమెంటుకు 5 వేలో, 6 వేలో వస్తుంది. దానివల్ల అబ్బివారికి 50 వేలో, 60 వేలో లాభం వస్తుంది. హరిజనుల దగ్గర దళారితనము వుండి 5 వేలు రూపాయలు చేసే దాన్ని 50 వేల రూపాయలకు అమ్ముకొంటున్నారు. ప్రభుత్వం దీనిని గుర్తించి తంగేడుచెక్కను కొట్టుకొని లాభపడే ఏర్పాటు హరిజనులకే కలుగచేస్తే మంచిదని మనవిచేస్తున్నాను. నల్గొండజిల్లాలో దాదాపు 5, 6 వేల హరిజన వీవర్సు కుటుంబాలవారు ఉన్నారు. లక్ష్మణ్ బాపూజీగారు నియమించిన కమిటీలో నేనుకూడ సభ్యునిగా ఉన్నాను. వారికి నా వల్ల కలిగిన మేలు ఏమీ లేదు. చెరుకుపల్లి గ్రామములో 100, 150 మగ్గాలు ఇప్పించాను. అంతకంటె ఎక్కువ ఏమీ చెయ్యలేకపోయాను. బట్టలు నేసే నేతవారందరికి మంచి training ఇచ్చినట్లయితే సున్నితమైన బట్టను నేయగలుగుతారు. మాలనేత, సాలెనేత అన్నారు. మాలనేతవంటి గట్టినేత ఎక్కడా లేదు. అటువంటిది ఇవాళ ఎవ్వరూ చేయలేకపోతున్నారు. వారికి ప్రోత్సాహము లేకుండా పోతోంది. Social Service Department అయినా ఒక training centre ను పెట్టి హరిజనులందరను train చేయించాలని మనవిచేస్తున్నాను. Fallow lands ఉన్నవి. Fallow అంటే సికింతాలార్ చెరువు మునిగేదాక నీరు ఉంటుంది. చెరువులో వృథాగా 20, 30 ఎకరాల భూమి పడివుంటుంది. హరిజనులు మిగతా భూమిని దున్నుకొంటూ వుండేలాగున రూల్సుప్రకారము హరిజనులను బేదఖలు చేసి హింస పెడుతున్నారు. గవర్నమెంటు శ్రద్ధ తీసుకొని ఎవరయితే భూమిమీద వున్నారో వారికే ఆ భూమిని ఇచ్చేటట్లు చేస్తే బాగుంటుంది. సికింతాలాలు వేలకువేలు పట్టాలు చేసుకొన్నవా రున్నారు. ఒక్క హరిజనుడు దున్నుకుంటే మాత్రము ఏమి ఇబ్బంది వస్తుంది. కనుక ఈ భూములను హరిజనులకు యివ్వడానికి ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ యస్. రాజేశ్వరరావు (ములుగ్) : అధ్యక్షా, సంజీవయ్యగారు ముఖ్యమంత్రి అయినప్పటినుంచి హరిజనులకు, గిరిజనులకు కనీసం వారి స్వాధీనంలో వున్న భూముల కయినా పట్టాలు దొరుకుతాయని భూస్వాముల దౌర్జన్యాలు, దోపిడినుంచి రక్షించబడతాయని ఆశించాము. కాని ఆశలు నిరాశలయిపోయి

వారు వేసుకొన్న సౌధాలన్నీ కూలిపోయినవి. వరంగల్లుజిల్లా నరసంపేట తాలూకా పాపేపల్లి గ్రామములో హరిజనులు, లంబాడీలు, ఇతర వెనుక పడిన కులాలవారు మొత్తము 60 కుటుంబాలవారు 18 సంవత్సరాలనుంచి ప్రభుత్వ భూమిని చెట్లు పోడుకొట్టి సేద్యము చేసుకొంటున్నారు. అందులో 18 బావులు త్రవ్వుకొని సేద్యము చేసుకొంటున్నారు. అక్కడ ఒక పెద్ద జమీందారుడు వున్నాడు. Reserve Forest లోని ఆయన పట్టా భూమిని ప్రభుత్వమువారు తీసుకొన్నారట, ఈ హరిజనులు చేసుకొంటున్న భూమిని ఇప్పించమని ప్రభుత్వాన్ని కోరాడు. అప్పుడు ఈ రంగారెడ్డిగారు కాంగ్రెసు అధ్యక్షులుగా వుండిరి. వీరిదగ్గరకు హరిజనులంతా వచ్చి చెప్పుకొంటే రంగా రెడ్డిగారు గవర్నమెంటుకు వ్రాశారు. "ఇది చాల అన్యాయము, ఇది వీరికే వుండాలి, ఆ జమీందారుకు ఇంకోచోట ఇవ్వవచ్చును" అని వ్రాశారు. ఆ రంగా రెడ్డిగారే ఇప్పుడు తన కలముతో ఆ మొత్తము హరిజన కుటుంబాలవారిని బేదఖలుచేసి జమీందారుకు భూమిని ఇచ్చేటట్లు వ్రాశారు. అసెంబ్లీలో షార్టు నోటీసు క్వశ్చన్‌ను తీసుకొనివచ్చి అయ్యా, కాంగ్రెసు అధ్యక్షులుగా వున్నపుడు ఆవిధముగా వ్రాశారు, ఇప్పుడు ఇలా చేశారు ఏమిటిఅంటే కాంగ్రెసు అధ్యక్షులుగా వున్నపుడు నా హృదయము ఒకతీరుగా వుంది. నేను మంత్రి అయినప్పటినుంచి నా హృదయము ఇంకోతీరుగా మారింది అని అన్నారు. హృదయము మారేవారిని, మాట నిలకడలేనివారిని అబద్ధాలు అనవచ్చునో, అనరాదో కాని cabinet లోకి తీసుకొని పరిపాలన నడుపుతున్నారు. హరిజనులకు, గిరిజనులకు వున్న హక్కులనుకూడ నాశనము చేయడానికి ప్రయత్నము జరుగుతోంది.

ఇటువంటి ఉదాహరణలు ఎన్నో వున్నాయి. ఇక సోషల్ వెల్‌ఫేర్ మినిష్టరుగారికి సంబంధించిన విషయం ఒకటి చెబుతాను; వారు హైదరాబాదులో వుండేవారు కనుక వారికి హరిజనులు, గిరిజనుల గురించి తెలియదు. అటువంటివారిని తీసుకువచ్చి ఈ స్థానంలో వుంచారు. ములుగు తాలూకాలో 1952 లో ఒక కమ్యూనిటీ ప్రాజెక్టును ప్రారంభించారు. అప్పుడు 200 మంది హరిజనులు, నాన్ హరిజనులు కలసి సమిష్టిగా కాలనీ కట్టుకొంటామని కోరినా అస్పృశ్యతా నివారణకు ప్రాధాన్యం ఇచ్చే ఈ ప్రభుత్వం వారి కేలాటి సహాయము చేయలేదు. వారుండే ప్రదేశం ఒక వాగు ఒడ్డున ఉంది. వాగు వచ్చినప్పుడల్లా వారి ప్రాంతంలోకి నీరు రావటంవల్ల వారు రోగాలతో బాధ పడుతున్నారు. వారు మాకు కనీసం హౌస్ సైట్స్ చూపించండి అని కోరితే ప్రభుత్వోద్యోగులు ఒక ప్రదేశాన్ని చూపి కట్టుకోమని చెప్పారు, వారా

20 ఎకరాలను కొట్టుకొంటూ వుండగా అక్కడి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మీకు చక్కటి ప్లాన్ వేసి ఇస్తాను, మీరు 70 ఎకరాలను కొట్టుకోండి అని చెప్పగా వారు 6, 7 మాసాలు కష్టపడి ఎంతో డబ్బు ఖర్చు చేసుకుని కొట్టారు. కాని అలా కొట్టుకొన్న తరువాత దానిని వారికి ఇవ్వకుండా దీనిని లీగల్ డిపార్టుమెంటుకు పంపించిగాని మీకు ఇవ్వడానికి వీలులేదని చెప్పారు. అప్పుడు ఈ సోషల్ వెల్ఫేర్ మినిష్టరుగారు లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్సు వెంటనే పంపించమని చెప్పారు. ఈ ఎసంబ్లీలో ఒక షార్టు నోటీస్ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఈ భూములను కాలనీ కట్టుకొనటానికి ఇస్తున్నామని చెప్పారు. ఇంతలో మంత్రిగారికి ఎవరో దరఖాస్తు ఇవ్వగానే స్టే ఆర్డరు ఇచ్చారు. ఒకసారి ఇండ్లలోకి పూర్తిగా నీరు వచ్చినప్పుడు కలెక్టరుగారు ప్రభుత్వ రిజర్వు ఫారెస్టులో ఒక గడ్డ చూపించి తాత్కాలికంగా ఎక్వైర్ అయ్యేవరకు ఇక్కడ ఇండ్లు కట్టుకోండి అని చెప్పారు. వారు ఇండ్లు కట్టుకున్నారు. 1959 నుండి ఎక్విజిషన్ జరుగుతున్నది. అక్కడవున్న భూస్వామి నీరు తెచ్చుకొనడానికి హరిజనులను వెళ్ళనీయకుండా అరికట్టుతున్నాడు. పోలీసులు అక్కడే వుంటున్నారు. ఎవరైనా నీరు తెచ్చుకొంటుంటే వారిమీద కేసులు పెడుతున్నారు. అక్కడ వున్న వారి హక్కులను భగ్నం చేయటానికి కాబినెట్కూడా ప్రయత్నం చేస్తున్నది. ఈ విషయాలన్నీ మంత్రిగారు గమనించి తగు శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ సమయం లేదు కనుక ఇంతటితో ముగిస్తున్నాను.

శ్రీ ఎమ్. మత్స్యరాజు (గూడెం): అధ్యక్షా, ఈ సోషల్ వెల్ఫేర్ డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. దీనికొరకుబడ్జెటులో రు. 2,70,89,800 లు చూపించారు. సోషల్ వెల్ఫేర్ అనేది ప్రైవేటుగా చేయవలసినపని, హిల్ ట్రైబ్స్కు కావలసిన విషయాలు దీనిలో వున్నాయి హిల్ట్రైబ్స్ చాల బీదవారు. అనేకమంది సోదర సభ్యులు చెప్పినట్లు వారు దుంపలు, తేగలు, మామిడి టెంకలు ఊరబెట్టుకొని తినే పరిస్థితిలో వున్నారు. అటువంటి బాక్వర్డ్ ఏరియాలలో వున్నవారికి ఋణాలు ఇప్పించి ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతున్నాను. లోన్స్ ఇచ్చే విషయములో మునసబులు జామీను లేదని కొందరికి ఇవ్వకుండా వారి ఇష్టానుసారం మసిలే మనుష్యులకు ఇస్తున్నారు. భూములు వున్నవారికి ఎరువులు లేవు. ఎరువులు దొరికే వారికి భూములు లేవు కనుక భూములు వున్నవారికి సబ్సిడీ ఇచ్చి ఎరువులు కొనుక్కొనే అవకాశం కల్గించాలి. ఆ ప్రాంతాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్కో తహసిల్దారుకో ఎలాట్ చేస్తే మంచిది. పోడ్ కల్టివేషన్ను చేయకూడదు అని కాచ్మెంట్ ఏరియాను డిక్లేర్ చేశారు. ఆ కాచ్ మెంట్ ఏరియాలో స్థిరనివాసం

ఏర్పాటు చేస్తామని డబ్బు కేటాయిస్తున్నారు. అక్కడక్కడ కాలనైజేషన్ స్కీములను పెడుతున్నారు. ఆ స్కీమువున్న ప్రాంతంలో భూమివుంటే నీరు లేదు. నీరువుంటే భూమిలేదు. కాలనైజేషన్ స్కీములో ప్రభుత్వం 250 ఇండ్లను నిర్మించింది. అక్కడ వున్నవారు మెట్ట భూములలో ఏవో పండించుకొని బాధపడుతున్నారు. ఒక ఇంజనీరు 5 లక్షలు ఖర్చు అవుతుందంటే మరో ఇంజనీరు 10 లక్షలు అవుతుందని చెప్పడంవల్ల కాలయాపన అవుతున్నది. కనుక వారికి కావలసిన సదుపాయములు వెంటనే కలుగచేయాలని మనవిచేస్తున్నాను. కాలనైజేషన్ స్కీములో ఒకచోట 200 రూపాయలు మరొకచోట 300 రూపాయలు సబ్సిడి ఇస్తున్నారు. ఎద్దులు కొనుక్కోటానికి రు. 300 లు ఇండ్లు కట్టుకోటానికి రు 400 లు ఇస్తున్నారు. ఈ స్కీముకు సంబంధించి అందరకూ ఒకే రకంగా ఇవ్వాలని మనవిచేస్తున్నాను. మాచ్‌ఖండ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ఏరియాలో కాచ్‌మెంట్ ఏరియాను నిర్ణయించారు. ఆ ప్రాంతంలోని ఫారెస్ట్ గార్డ్‌కు ఫుల్ పవర్స్ వున్నాయి. బీద, సాద, మంచిచెడు అనే విచక్షణాజ్ఞానం లేదు. వారు అమాయకులు వారిని దోచుకుతిందాం అనేభావం ఈ డిపార్టుమెంటుకు వున్నట్లు కన్పిస్తున్నది. కాని వారికి సేవచేద్దాం అనే ఉద్దేశమే వున్నట్లు కనిపించటం లేదు. వేసిన రోడ్లకు 2, 3 సంవత్సరములనుండి కట్లు లేవు. వాటిని ఇప్పటికైనా వేయించాలని కోరుతున్నాను. చింతపల్లె ఏరియాలో పట్టు పరిశ్రమ వుంది. ఆ పరిశ్రమకు ఈ సంవత్సరం 70 వేలు కేటాయించారు. గత ఏప్రిల్ నుండి సంకాడ, రెంబాడ, లోతుగడ్డ మొదలైన గ్రామాలలో ఈ పరిశ్రమను ప్రారంభించారు. దానిని అభివృద్ధి చేయిస్తే ఆ పరిశ్రమదారులకు లాభదాయకంగా వుంటుంది. బోర్డింగ్ హౌసెస్ పూరిపాకలలో వుంటున్నాయి. కావలసిన పరికరాలు వుండవు. వాటికి చక్కని బిల్డింగులు కట్టాలని కోరుతున్నాను. స్కూల్ మాష్టర్సుకు ఇళ్ళు, వాకిళ్ళు లేవు. వారొకచోటా, వారి ఫామిలి మరొకచోటా వుంటున్నారు. మీ పోస్టులు కన్‌ఫరమ్ కాలేదని ఇంక్రిమెంట్లు డ్రా చేయడం లేదు. వారి జీతాలు కూడ ఏ నెల కానెల రాకపోవడంవల్ల నాలుగైదు నెలలు ఆలస్యం కావటంవల్ల వారు చాల బాధపడుతున్నారు.

ఏజన్సీఏరియాలో ట్రైబల్ వెల్‌ఫేర్‌ను, గిరిజన వెల్‌ఫేర్‌ను, హరిజన వెల్‌ఫేర్‌ను సెపరేట్‌చేసి జిల్లా పరిషత్తులకు ఎట్టాచ్ చేయకుండా ప్రభుత్వమే అక్కడి పనులు చేయించాలి. జిల్లాపరిషత్తుల చేతుల్లో వుంటే కుక్క దొరికితే రాయి దొరకదు, రాయి దొరికితే కుక్క దొరకదు అనే పద్ధతిలో వారి పరిస్థితులు వుంటున్నాయి. కనుక ప్రభుత్వమే దీనిని టేకప్‌చేసి వారి కష్టాలను

నివృత్తి చేయటానికి ప్రయత్నించాలి. తహసిల్దార్లు, ఎసిస్టెంట్ డైరెక్టర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఆ ప్రాంతాలకు వెళ్ళి వారి కష్టాలను పరిశీలించి వారికి కావలసిన సదుపాయాలు కలుగచేయాలి. తాబేలుగడ్డ విషయం ప్రభుత్వానికి మనవిచేసి మూడు సంవత్సరాలు అయినది. దీనివర 500, 600 పల్లంగా కట్టుకోవచ్చునన్నారు. ఆ గడ్డగురించి వ్రాస్తే అది ఎక్కడవుంది ? బందబీడ అనే గ్రామం ఎక్కడవుంది ? అని పి. డబ్లియు. డి. నుండి అడుగుతున్నారు అక్కడ ఎనిమిదో మైలువరకు జీప్ వెడుతుంది. అక్కడవరకు మీరువస్తే నేను చూపిస్తాను అని నేను 3 సంవత్సరాలనుండి చెబుతున్నా, ఆ విషయంలో ఇంతవరకు అతీ లేదు, గతీలేదు. ఈ పద్దుక్రింద ఎన్నికోట్లు ఖర్చుపెడుతున్నా ఒక్క రూపాయి కూడా బీదప్రజానీకానికి ముట్టటంలేదని చెబుతున్నాను. అచ్చటివారికి స్టైపండ్ అని రు. 30, 40 లు ఇస్తున్నా అవి వారికి ఏనెలకానెల సక్రమంగా ముట్టటం లేదు. బోర్డింగ్ హౌసెస్‌లో వున్నవారికి పుస్తకాలు మొదలైనవి సప్లయి చేయించాలి. ఏజన్సి ఏరియాలో హిల్‌ట్రైబ్స్ కార్పొరేషన్ అను ఒకదానిని ఏర్పాటుచేశారు. అక్కడ చింతపండు, కరక్కాయ, సీకాయ, తేనె మొదలైన మైనర్ ప్రొడ్యూస్‌కు సంబంధించి మొనోపలి సిస్టమ్ పెట్టారు. అది తీసివేసి ఓపెన్‌మార్కెట్ సిస్టమ్ పెట్టాలి. అక్కడకు రెవిన్యూబోర్డు మెంబర్ వచ్చినప్పుడు ఆయనకు చెప్పాము. వారికి అప్పు 5 రూపాయలు ఇస్తున్నారు, అది చాలటంలేదు. రు. 30, 40 లు శాంక్షన్ చేయించండి, వారికి తగిన ఋణాలు ఇప్పించి తగు సహాయం చేయండి అని మేము చెప్పాము. వాటిని త్వరగా అమలు చేయించి మొనోపలి సిస్టమ్‌ను తీసేసి బీదప్రజానీకానికి అందుబాటులో వుండే విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రార్థిస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

డిప్యూటీ స్పీకర్ : ఈ సభ ఇంతటితో వాయిదా వేయటమైనది. తిరిగి రేపు అనగా 15-3-61 ఉదయం ఎనిమిదిన్నర గంటలకు సమావేశమవుతుంది.

(The House then adjourned till Half Past Eight of the Clock on Wednesday, 15th March, 1961.)

APPENDIX

DEMAND No. XXV1

(Demand for 1961-62)	(R. E. for 1960-61)
Rs. 2,71,39,800	Rs. 3,87,78,500

Minister for Social Welfare (Smt. Masooma Begum) : Sir,

I rise to present to this House the Policy Note of the Government in regard to the activities during the current year, as far as the welfare of the Scheduled Tribes, Scheduled Castes, Vimukhtajathies and other Backward Classes are concerned.

The Social Welfare Department continued to be in the overall charge of the Director of Social Welfare, excepting certain subjects which have now been transferred to the Zilla Parishads and Panchayat Samithis.

SCHEDULED TRIBES

The programme for the welfare of Scheduled Tribes and the development of scheduled areas covers the fields of Education, Agriculture, Public Health, Medical, Communications, Veterinary etc.

In the Second Five Year Plan, an amount of Rs. 210.06 lakhs has been provided for the welfare of these Tribes. (Rs. 191.05 lakhs for Andhra and Rs. 19.01 lakhs for Telangana). Out of this, the provision made for the current year i. e. 1960-61, was Rs. 49.06 lakhs. (43.90 lakhs for Andhra and Rs. 5.16 lakhs for Telangana). Apart from this, an additional allotment of Rs. 37.10 lakhs was also made for the current year which has been spent on the existing schemes. About 129 schemes in Andhra Region and 19 schemes in Telangana Region have been implemented in this year.

A sum of Rs. 304.61 lakhs has been provided in the Third Plan for the welfare of Scheduled Tribes. (Rs. 208.53 lakhs for Andhra and Rs. 96.08 lakhs for Telangana). In the Second Plan there was a large disparity in the amounts provided for Andhra and Telangana. This has been removed in the Third Plan,

Some of the important schemes under implementation for the welfare of these tribes are as follows :

1. *Education:* A sum of Rs. 6.48 lakhs was provided in the annual plan for 1960-61, of which Rs. 3.32 lakhs have been spent till the end of December, 1960.

HOSTELS: Two hostels in Adilabad District and one in Yellandu taluk are run for the benefit of tribal students.

2. *Agriculture:* An amount of Rs. 6.58 lakhs was provided in the annual plan for 1960-61 of which Rs. 2.60 lakhs have been spent upto the end of December, 1960.

For 1961-62 an amount of Rs. 3.17 lakhs has been provided under this item.

3. *Public Health:* An amount of Rs. 5.80 lakhs was provided in the annual plan for 1960-61, of which Rs. 3.321 lakhs have been spent till the end of December, 1960.

In Telangana 4 mobile medical units with staff to tour the tribal areas are functioning in Mannanoor, Warangal, Yellandu and Burgumphad to adopt preventive measures against epidemics and other diseases.

For 1961-62, an amount of Rs. 2.40 lakhs has been provided for this purpose.

4. *Communications:* Schemes costing Rs. 36.18 lakhs including village roads were sanctioned for 1960-61, out of which Rs. 24.49 lakhs have been spent till December, 1960.

For 1961-62 an amount of Rs. 15.63 lakhs has been provided under this item.

5. *Animal Husbandry:* An amount of Rs. 2.60 lakhs was provided in the annual plan for 1960–61 of which Rs. 1.39 lakhs have been spent till the end of December, 1960.

One veterinary unit is functioning in Mahboobnagar District with veterinary Assistant who tours the Tribal areas for giving free treatment to the Scheduled Tribes people. One Auimal Husbandry Farm is also established in Mahboobnagar District for producing pedigree animals.

For 1961-62 an amount of Rs. 6.4 lakhs has been allotted under this item.

6. *Welfare of Chenchus :* An amount of Rs. 0.55 lakhs was provided for 1960-61, for the welfare of chenchus, of which Rs. 0.31 lakhs have been spent till the end of December, 1960.

For 1961-62 an amount of Rs. 0.55 lakhs has been provided for the purpose.

Medical : An amount of Rs. 0.96 lakhs was provided for this, of which Rs. 0.28 lakhs have been spent during 1960-61.

Two mobile medical units one at Warangal and the other at Yellandu are functioning in the Tribal areas for rendering medical assistance to tribal people. A similar Ayurvedic unit is also functioning in Adilabad District.

For 1961-62 an amount of Rs. 5.36 lakhs has been provided under this item.

8. The Andhra Scheduled Tribes Cooperative Finance and Development Corporation, Visakhapatnam.

During 1960-61, the activities of the Corporation have been extended to the rest of the Scheduled areas in the Andhra region. At present eight primary societies are functioning at various centres, under the control of this Corporation. In order to improve the working of the Corporation, a sum of Rs. 10.00 lakhs has been sanctioned to the Corporation by the Government of India as an out right grant towards capital expenditure.

To improve the efficiency of this organisation Sri K. N. Anantaraman, I. C. S., Member, Board of Revenue was deputed by the Government to submit his suggestions for an all round improvement in the efficiency and utility of the Corporation. The Board member has submitted his report with some useful suggestions which are being examined.

Besides the schemes in the State Plan, there are also schemes sponsored by the Government of India on full grant basis. During the current year the Government of India have originally approved schemes costing

Rs. 42.41 lakhs for the welfare of Scheduled Tribes out of which a sum of Rs. 18.00 lakhs is towards Multi-purpose, Tribal Blocks and Rs. 9.50 lakhs towards construction of Bridge across Godavari at Bhadrachelam. Subsequently, they have approved additional schemes costing Rs. 14.00 lakhs. Thus the total amount allotted by the centre towards Tribal schemes is Rs. 66.41 lakhs. The important schemes under Centarlly sponsored programme are (1) shifting cultivation (i. e.) rehabilitation of the scheduled tribes who are engaged in Podu cultivation. (2) Housing scheme for Yerukula-s, Yenadis and Sugalis.

The Government of India have also approved the following schemes on full grant basis:

	Rs.
(1) Coffee cultivation in the Agency	8.00 lakhs.
(2) Schemes for the welfare of scheduled tribes in Sriharikota Island in Nellore District.	6.00 lakhs.

SCHEDULED CASTES

Apart from the work being done for the welfare of the Scheduled Tribes, the following ameliorative measures have been adopted by the Social Welfare Department for the uplift of the Scheduled Castes and other weaker sections of the community.

Eradication of untouchability: Under the Constitution, Untouchability has been abolished. The practice however, still persists in some form or other in several districts Although the practice of untouchability is made a cognizable offence, the whole problem needs a careful and realistic approach.

The Third Five Year Plan for Backward Classes i.e. of Scheduled Castes, Vimukthajathis and Other Backward Classes is a continuation of the effort and content of the first two plans. Against the outlay of Rs. 194.97 lakhs (Rs. 147.52 lakhs for Andhra and Rs. 47.45 lakhs for Telangana) in the Second Five Year Plan for Scheduled Castes, Vimukthajathis and others. A provision in Third Plan is Rs. 232.30 lakhs(Rs. 150.80 lakhs for Andhra and Rs. 81.50 lakhs for Telangana).

EDUCATIONAL FACILITIES TO SCHEDULED CASTES AND OTHER BACKWARD CLASSES

Social Welfare Hostels

(a) *Government Hostels* : Government are maintaining separate hostels for the benefit of Harijan students. At present there are 78 Government Social Welfare Hostels in the State (50 in the Andhra area and 28 in the Telangana area). In each of these hostels 10% of the seats are reserved for Other Backward Classes. There is a provision of Rs. 15.00 lakhs in the Third Five Year Plan for starting new Government Hostels.

A provision of Rs. 5 lakhs has been made for the grant of scholarships for 1961-62. An equal amount has also been provided for this purpose in the normal budget of 1961-62.

(b) *Government of India Scholarships* : For the year 1960-61, the Government of India have sanctioned Rs. 20.94 lakhs for awarding scholarships to Scheduled Castes, Scheduled Tribes and Other Backward Classes through the State agency.

It is expected that the Government of India will at least sanction an equal amount for 1961-62.

Other amenities have been provided to Harijans by way of sinking water wells for drinking, construction of pathways, latrines etc. at a cost of Rs. 5.70 lakhs for Andhra and Rs. 1.95 lakhs for Telangana region in 1960-61. During 1961-62 it is proposed to spend Rs. 5.50 lakhs on these amenities in Andhra Pradesh.

Land is being acquired for providing house sites to deserving poor Harijans free of cost. During the year 1960-61 a sum of Rs. 3.33 lakhs has been spent against the provision of Rs. 10.386 lakhs. Besides providing house sites, housing colonies are also being set up for Harijans and aid for housing is given to them. Under this head an amount of Rs. 0.92 lakhs has been spent so far during 1960-61.

Economic Uplift

Government do not also under-estimate the necessity for the economic uplift of Backword Classes. During 1960-61 an amount of Rs. 0.47 lakhs was allotted for this purpose. For 1961-62 it has been increased to Rs. 2.50 lakhs.

In Telangana, legal aid is also given to Scheduled Castes in deserving cases. Similarly medical aid is also paovided to such Harijans who suffer from dangerous diseases like Tuberculosis etc. An amount of Rs. 0.11 lakhs has so far been spent on this.

Vimukthajathies

Government continue to take ameliorative measures for improving the conditions of De-notified Tribes, who are now called Vimukthajathies in the Andhra region. During 1960-61 an amount of 0.04 lakhs has been spent for their benefit in Andhra area and Rs. 0-05 lakhs in the Telangana region. Other ameliorative measures like construction of new houses, repairs to old ones, provision of drinking water wells, etc. are also being continued.

Under the Centrally sponsored schemes, the Government of India had also set apart an amount of Rs. 47.18 lakhs in the Second Five Year Plan for the welfare of Scheduled Castes. The following schemes are being implemented for the benefit of these communities from this amount.

Housing Schemes

During 1960-61, 250 houses have been constructed for Scheduled Castes at a cost of Rs. 2.38 lakhs. For 1961-62 necessary provision will be made after an allotment is made by the Government of India.

According to the approved pattern out of the estimated cost of Rs. 1,000 for each house Rs. 750 is subsidized by the Government and the remaining amount is contributed by the beneficiaries by way of labour, materials, etc. In addition to the above, an amount of Rs 250 per house is made available, for providing necessary amenities to these houses.

Economic Aid

During the year 1960-61, in Andhra area 4 Centres in Carpentry, 2 Centres in Basket Making and 11 Centres in Dress Making are being continued. The trainees are given stipends and also substantial amounts to purchase tools and implements etc. after their training is over.

In Telangana region, during 1960-61, subsidies amounting to Rs. 0.30 laks for the construction of

30 houses and Rs. 0.10 lakhs for the purchase of Agricultural implements and bullocks at Rs. 300 per family has been spent Candidates belonging to Scheduled Castes are also being given training in Cottage Industries like Tanning, Weaving and Shoe-making under the Centrally sponsored schemes.

Vimukthajathies

During 1960-61, Rs. 0.61 lakhs has been provided for the construction of houses for Vimukthajathies in Telangana region. A provision of Rs. 1.07 lakhs was made for colonising 50 families in Andhra area. Other amenities like drinking water wells, roads etc. are also being provided to these people.

SOCIAL AND MORAL HYGIENE AND AFTER-CARE PROGRAMME

As desired by the Government of India, this Government is participating in the above schemes since 1957. The expenditure on these is shared generally both by the State and the Central Government. Out of 5 state homes and 20 District Shelters sanctioned to be opened in the Second Plan period, 5 State Homes (3 for women and 2 for men) and 10 District Shelters (4 for women and 6 for men) have been opened. One more State Home for women and 4 more District Shelters for men are proposed to be opened in 1961-62. The Homes and Shelters for men are under the control of the Director of Social Welfare while those for women are under the control of the Director of Women Welfare.

Aims and Objects

The primary aim of the Social Welfare Department is to secure social and economic handicaps in the past. The brief review of the activities of the Department which have been generally attempted earlier, will show that the Government of Andhra Pradesh in pursuance of the objects laid down in the Indian Constitution and of the policy pursued by the Government of India, have been tackling this problem with determination and energy. We are determined to assure every citizen of India equal opportunities in the social and economic life of the country irrespective of caste, creed or colour.

The most important evil inherent in Indian Society which, I am glad to say, has been very much overcome through the joint efforts of the Government and the public, is untouchability. This evil is gradually disappearing and the ideal of a casteless society is coming into the offing, clearer and brighter. It is my earnest hope that during the next 10 years, for which period the special privileges in the Indian Constitution have been extended, this curse of untouchability will be wiped out completely and all citizens will move hand in hand to the goal of a casteless, classless and egaliterian society which is the main content of a Welfare State.

Jai Hind.

అనుబంధం

26 వ. డిమాండు

(1961 - 62 డిమాండు)
రూ. 2,71,39,800

(1960 - 61 తుది అంచనా)
రూ. 3,87,78,500

షెడ్యూల్డు తెగలు, కులాలు, విముక్తజాతులు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి సంబంధించి ఈ సంవత్సరంలో కార్యకలాపాల విషయంలో ప్రభుత్వ విధానం ఏమిటో సభకు సమర్పిస్తున్నాను.

జిల్లాపరిషత్తులకు, పంచాయతీ సమితులకు అప్పగించిన కొన్ని కార్యకలాపాలు తప్పించి, సాంఘిక సంక్షేమశాఖ పూర్తిగా సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు అజమాయిషీలోనే పనిచేస్తూ ఉన్నది.

షెడ్యూల్డు తెగలు

షెడ్యూల్డు తెగల సంక్షేమం, షెడ్యూల్డు ప్రాంతాల అభివృద్ధికై రూపొందించిన కార్యక్రమంలో విద్య, వ్యవసాయం, ప్రజారోగ్యం, వైద్యం, వార్తా సౌకర్యాలు, పశువైద్యం మొదలైన రంగాలు చేరి ఉన్నాయి.

ఈ తెగలవారి సంక్షేమంకోసమై ద్వితీయప్రణాళికలో ఆంధ్రప్రాంతంలో రు. 191.05 లక్షలు, తెలంగాణాలో రు. 19.01 లక్షలు మొత్తం రు. 210.06 లక్షలు కేటాయించినది.

ఇందులో 1960-61 కి కేటాయించినది రు. 49.06 లక్షలు. ఆంధ్రకు రు. 43.90 లక్షలు. తెలంగాణాకు రు. 5.16 లక్షలు. ఇదిగాక, అదనంగా కేటాయించిన రు. 37.10 లక్షలు ప్రస్తుతం అమల్లో వున్న పథకాలపై వెచ్చించబడింది. ఈ సంవత్సరంలో ఆంధ్రప్రాంతంలో 129 పథకాలు, తెలంగాణా ప్రాంతంలో 19 పథకాలు అమలుపరచారు.

షెడ్యూల్డు తెగల సంక్షేమార్థం తృతీయ ప్రణాళికలో రు. 304.61 లక్షలు కేటాయించాం. ఇందులో ఆంధ్రప్రాంతానికి రు. 208.53 లక్షలు, తెలంగాణా ప్రాంతానికి రు. 96.08 లక్షలు. ద్వితీయ ప్రణాళికలో ఆంధ్రకు, తెలంగాణాకు కేటాయించిన మొత్తాలలో చాల తేడా ఉన్నది. తృతీయ ప్రణాళికలో ఆ అసమానత్వం తొలగించబడింది.

ఈ తెగల సంక్షేమానికై అమల్లో వున్న కొన్ని ముఖ్యమైన పథకాలు ఇవి —

1. విద్య : 1960-61 సంవత్సరానికి రు. 6.48 లక్షలు కేటాయించగా, 1960 డిశంబరు మాసాంతానికి రు 3.32 లక్షలు ఖర్చయ్యాయి.

వసతి గృహాలు : ఈ తెగలకు చెందిన విద్యార్థుల నిమిత్తం ఆదిలాబాదు జిల్లాలో రెండు, ఎల్లందు తాలూకాలో ఒకటి నడపబడినాయి.

2. వ్యవసాయం : 1960-61 కి కేటాయించిన మొత్తం రు. 6.58 లక్షలు. 1960 డిశంబరు నెలాఖరుకు రు. 2.60 లక్షలు వ్యయపరచటం జరిగింది.

1961-62 సంవత్సరానికి ఈ పద్దుక్రింద రు. 3.17 లక్షలు కేటాయించాం.

3. ప్రజారోగ్యం : 1960-61 కి రు. 5.80 లక్షలు కేటాయించబడగా, 1960 డిశంబరు చివరకు ఖర్చుచేసింది రు. 3.21 లక్షలు.

తెలంగాణాలోని గిరిజనప్రాంతాల్లో పర్యటించి అంటువ్యాధులు, ఇతర రోగాలు నివారించడానికి తగిన చర్యలను తీసుకునేందుకై నాలుగు సంచార దళాలు మన్ననూరు, వరంగల్లు, ఎల్లందు, బూర్గుంపాడులలో పనిచేస్తున్నవి.

ఇందుకుగాను 1961-62 లో రు. 2.40 లక్షలు కేటాయించాం.

4. వార్తా సౌకర్యాలు : గ్రామరోడ్లతో సహా రు. 36.18 లక్షలు ఖర్చయ్యే పథకాలు 1960-61 సంవత్సరానికి మంజూరు చేయబడినవి. 1960 డిసెంబరు మాసాంతానికి రు. 24.49 లక్షలు ఖర్చు అయినవి.

ఈ సౌకర్యాలకు 1961-62 సంవత్సరానికి కేటాయించిన మొత్తం రు. 15.63 లక్షలు.

5. పశుగణాభివృద్ధి : 1960-61 కేటాయించిన రు. 2.60 లక్షలకు 1960 డిసెంబరు చివరికి రు. 1.39 లక్షలు వ్యయమయ్యాయి.

పశువైద్య చికిత్సా కేంద్రం ఒకటి మహబూబునగరం జిల్లాలో నడుప బడుతోంది. ఈ కేంద్రంలో ఒక వెటరినరీ అసిస్టెంటు పనిచేస్తున్నారు. ఈయన గిరిజన ప్రాంతాలలో తిరిగి అక్కడి ప్రజల పశువులకు ఉచితంగా చికిత్సచేస్తారు. ఈ జిల్లాలోనే మేలుజాతిపశువుల ఉత్పత్తికై ఒక పశుగణాభివృద్ధి క్షేత్రం స్థాపించబడింది.

ఈ పద్దుక్రింద 1961-62 సంవత్సరానికి రు. 6.4 లక్షలు కేటాయించాం.

6. చెంచుల సంక్షేమం : 1960-61 సంవత్సరానికి రు. 0.55 లక్షలు కేటాయించగా 1960 డిసెంబరు ఆఖరుకు రు. 0.31 లక్షలు ఖర్చు అయినవి.

1961-62 కు రు. 0.55 లక్షలు కేటాయించాం.

7. వైద్యం : మొత్తం 0.96 లక్షలు కేటాయించితే, 1960-61 లో వెచ్చించగలిగింది రు. 0.28 లక్షలు.

గిరిజనులకు వైద్య సహాయాన్ని అందివ్వడానికిగాను వరంగల్లులో ఒకటి, ఎల్లందులో ఒకటి మొత్తం రెండు సంచార వైద్యదళాలు పనిచేస్తు

న్నాయి. ఇలాంటిదే ఆయుర్వేద వైద్యదళం ఒకటి ఆదిలాబాదుజిల్లాలో పనిచేస్తున్నది.

1961-62 లో వైద్యసహాయానికి రు. 5.36 లక్షలు కేటాయించబడ్డాయి.

8. ఆంధ్ర షెడ్యూల్డు తెగల సహకార ఆర్థిక, అభివృద్ధి కార్పొరేషన్, విశాఖపట్నం :

1960-61 లో యీ కార్పొరేషను కార్యకలాపాలను ఆంధ్రప్రాంతంలోని మిగతా షెడ్యూల్డు ప్రాంతాలకుకూడా విస్తరింపచేయటం జరిగింది. కార్పొరేషను అజమాయిషీలో వివిధకేంద్రాలలో ప్రస్తుతం 8 ప్రాథమిక సంఘాలు పనిచేస్తూ వున్నాయ్. కార్పొరేషను కార్యకలాపాలను విస్తృత పరచేందుకై కేంద్రం గ్రాంటుగా రు. 10 లక్షలు కార్పొరేషనుకు మంజూరు చేసింది.

ఈ సంస్థ పనిచేసే విధానాన్ని పరిశీలించి, వృద్ధిపరచడానికి తగిన సూచనలివ్వవలసిందిగా రెవిన్యూబోర్డు సభ్యుడయిన శ్రీ కె. ఎన్. అనంతరామన్, ఐ. సి. ఎస్ ; ను ప్రభుత్వం కోరింది. కొన్ని సూచనలతో ఆయన ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించారు. ప్రభుత్వం సూచనలను పరిశీలిస్తున్నది.

రాష్ట్ర ప్రణాళికలోని పథకాలుగాక, సంపూర్ణగ్రాంటుపద్ధతిమీద కేంద్రప్రభుత్వం ప్రారంభించిన పథకాలుకూడా ఉన్నయ్. ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి మొదట రు. 42.41 లక్షలు ఖర్చయ్యే పథకాలను ఆమోదించింది. అందులో రు. 18 లక్షలు బహుళార్థసాధక, గిరిజన బ్లాకులకు, రు. 9.50 లక్షలు భద్రాచలం దగ్గర గోదావరిపై వంతెన నిర్మించడానికిన్నీ. తరువాత రు. 14 లక్షలు వ్యయమయ్యే మరికొన్ని పథకాలను కేంద్రం ఆమోదించింది. దీనితో గిరిజన సంక్షేమ పథకాలకు కేంద్రం మంజూరు చేసిన మొత్తం 66.41 లక్షల రూపాయలయింది. కేంద్రం ప్రారంభించిన కార్యక్రమంలో ముఖ్యమైన పథకాలు.

1. పోడు సాగుచేసుకుంటున్న షెడ్యూల్డు తెగలవారికి పునరావాసం కల్పించటం.

2. ఎరుకలు, ఏనాదులు, సుగాలీలకు గృహనిర్మాణ పథకము.

సంపూర్ణ గ్రాంటు పద్ధతిమీద కేంద్రప్రభుత్వం యీ క్రింద పేర్కొన్న పథకాలనుకూడా ఆమోదించింది.

1. ఏజన్సీ ప్రాంతంలో కాఫీసాగు రు. 8 లక్షలు.

2. నెల్లూరుజిల్లా శ్రీహరికోట ద్వీపంలోని షెడ్యూల్డు తెగల సంక్షేమానికి పథకాలు రు. 6 లక్షలు.

షెడ్యూల్డు కులాలు

షెడ్యూల్డు తెగల సంక్షేమంనిమిత్తం జరుగుతూన్న కృషికాక షెడ్యూల్డు తెగల, సమాజంలోని ఇతర బలహీన వర్గాలవారి అభివృద్ధికోసం కోసం సాంఘిక సంక్షేమ శాఖవారిచే ఈక్రింది చర్యలు తీసుకోబడినాయి.

అస్పృశ్యతా నివారణ

సంవిధానం క్రింద అస్పృశ్యత రద్దుచేయబడింది. అయితే ఈ ఆచారం మాత్రం ఏదో ఒక రూపంలో ఇంకా అనేక జిల్లాలలో అలాగేఉంది. అస్పృశ్యతను పాటించడాన్ని విచారణీయ నేరంగా చేయబడినప్పటికినీ, ఈ సమస్య అంతటిని అతిజాగ్రత్తతోను, వాస్తవిక దృక్పథంతోను పరిశీలించడం అవసరం.

వెనుకబడిన తరగతుల అంటే షెడ్యూల్డు కులాలు, విముక్త జాతులు, ఇతర వెనుకబడ్డ వర్గాలకు సంబంధించిన మూడవ పంచవర్ష ప్రణాళిక మొదటి రెండు ప్రణాళికలలో జరిపిన కృషిని కొనసాగిస్తూ జరిపే కార్యక్రమమే. షెడ్యూల్డు కులాలకు, విముక్త జాతులకు తదితర వెనుకబడినవారికి రెండవ పంచవర్షప్రణాళికలో రూ. 194.97 లక్షల మొత్తం (ఆంధ్రకు రు. 147.52 లక్షలు, తెలంగాణాకు రు. 47.45 లక్షలు) కేటాయించబడగా మూడవ ప్రణాళికలో రు. 282.30 లక్షల మొత్తం (ఆంధ్ర ప్రాంతానికి రు. 150.80 లక్షలు, తెలంగాణా ప్రాంతానికి రు. 10.50 లక్షలు) కేటాయించబడింది.

షెడ్యూల్డు కులాలవారికి, ఇతర వెనుకబడిన తరగతులవారికి విద్యా సౌకర్యాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు

(ఎ) ప్రభుత్వ వసతి గృహాలు: ప్రభుత్వం వారు హరిజన విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేకంగా వసతి గృహాలను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం రాజ్యంలో 78 ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయి. (ఆంధ్ర ప్రాంతంలో 50, తెలంగాణా ప్రాంతంలో 28) ఈ వసతి గృహాల్లో ప్రతి దానిలోను నూటికి 10 స్థానాలు ఇతర వెనుకబడిన తరగతులవారికి ప్రత్యేకించబడ్డాయి. క్రొత్తగా ప్రభుత్వ వసతిగృహాలను ప్రారంభించడానికి మూడవ పంచవర్ష ప్రణాళికలో 15 లక్షలు కేటాయించబడ్డాయి. 1961-62 లో మరొక 26 ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ప్రారంభించడానికి ఉద్దేశించబడింది. వీటిలో 16 ఆంధ్రప్రాంతంలో రు. 2.50 లక్షల వ్యయంతోను, 10, తెలంగాణా ప్రాంతంలోను రు. 1.50 లక్షలు వ్యయంతోను నెలకొల్పడానికి ఉద్దేశించబడింది.

(బి) ద్రవ్య సహాయంపొందే వసతి గృహాలు: ఈ వసతి గృహాలను ప్రయివేటు వ్యక్తులు హరిజన సేవక సంఘంవంటి రిజిష్టరు సంస్థలచేత నడప

బడుతున్నాయి. వీరు ఈ వసతి గృహాలను ప్రజలనుండి సేకరించిన విరాళాలతోను, ఒక్కొక్క విద్యార్థికి (1 సంవత్సరంలో 10 మాసాలకు) నెలకు 15 రూపాయల చొప్పున ప్రభుత్వంవారు ఇచ్చే ద్రవ్య సహాయంతోను నడుపుతున్నారు. రాజ్యంలో ఇటువంటి వసతిగృహాలు మొత్తం 445 వున్నాయి. ప్రభుత్వంవారు 1960-61 లో ఈ వసతిగృహాలకు రు. 5.52 లక్షలు మొత్తాన్ని ద్రవ్యసహాయంగా ఇచ్చారు. 1961-62 లో ఇందుకోసం రు. 3.89 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఈ వసతిగృహాలకు బోర్డింగు గ్రాంటు నియమాలు వర్తిస్తాయి.

మధ్యాహ్నపు భోజనాలు

1960-61 లో మధ్యాహ్నం భోజనాల కోసం రు. 29 వేల మొత్తం ఖర్చుపెట్టబడింది. 1961-62 లో ఇందుకోసం రు. 1 లక్షల మొత్తం కేటాయించ బడింది.

స్కాలర్ షిప్పులు

(ఎ) రాజ్య ప్రభుత్వ స్కాలర్ షిప్పులు : ఆర్థికంగాను, సాంఘికంగాను వెనుకబడినవున్న వర్గాలవారికి స్కాలర్ షిప్పులను మంజూరు చేయడం, రాజ్య ప్రభుత్వంవారు చేపట్టిన సంక్షేమ చర్యల్లో ముఖ్యమయిన చర్య. ప్రస్తుతం యీ పథకం షెడ్యూల్డు కులాలవారికి, విముక్త జాతులవారికి, అన్యమతం స్వీకరించిన హరిజనులకు, ఇతర వెనుకబడిన తరగతులవారికి విస్తరింపచేయ బడింది. ప్రత్యేకంగా ఈ సౌకర్యం ఈ జాతులవారు విద్య నేర్చుకోవడానికి ప్రోత్సాహాన్ని కలుగజేసింది. దీనివల్ల కల్గిన ఫలితాలు చాల ప్రోత్సాహకరంగా వున్నాయి.

1961-62 లో స్కాలర్ షిప్పులు మంజూరు చేయటంకోసం రు. 5 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందుకుగాను 1961-62 సాధారణ బడ్జెట్టులో కూడ అంతే మొత్తం కేటాయించబడింది.

(బి) భారత ప్రభుత్వ స్కాలర్ షిప్పులు : రాజ్య ప్రభుత్వం ద్వారా షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డు తెగలు, ఇతర వెనుకబడిన తరగతులవారికి స్కాలర్ షిప్పులు ఇవ్వటంకోసం 1960-61 సంవత్సరానికి భారత ప్రభుత్వం వారు రు. 20.94 లక్షల మొత్తం మంజూరుచేశారు.

కనీసం అంతే మొత్తాన్ని భారతప్రభుత్వంవారు 1960-61 సంవత్సరానికి కూడ మంజూరు చేస్తారని ఆశించబడుతున్నది.

మంచినీటిబావులు త్రవ్వటం, కాలిబాటలు, మరుగుదొడ్లు మొదలైన వాటిని నిర్మించటంవంటి ఇతర సౌకర్యాలుకూడ హరిజనులకు 1960-61 లో

కలిగించబడినాయి. ఇందుకుగాను ఆంధ్ర ప్రాంతానికి రు. 5.70 లక్షలు తెలంగాణా ప్రాంతానికి రు. 1.95 లక్షలు ఖర్చు పెట్టబడినాయి. 1961-62లో యీ సౌకర్యాలకోసం ఆంధ్రప్రదేశ్ లో రు. 5.50 లక్షల మొత్తం ఖర్చుపెట్టడానికి ప్రదిపాదించ బడింది.

అర్హులైన బీద హరిజనులకు యిళ్ళ స్థలాలను ఉచితంగా యివ్వటం కోసం భూమి సేకరించ బడుతున్నది. 1960-61 సంవత్సరానికి కేటాయించ బడిన రు. 10.386 లక్షల మొత్తానికిగాను రు. 3.33 లక్షల మొత్తం మాత్రమే ఖర్చు పెట్టబడింది. ఇళ్ళస్థలాలు యివ్వటమే కాక హరిజనులకు యిళ్ళ కాలనీలు కూడ ఏర్పాటు చేయబడుతున్నాయి. గృహాలు నిర్మించుకొనేందుకు సహాయం కూడ చేయబడుతున్నది. ఈ పద్దుక్రింద 1960-61 లో యింతవరకు రు. 0.95 లక్ష ఖర్చు పెట్టబడింది.

ఆర్థికాభివృద్ధి

వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి ఆవశ్యకతనుకూడ ప్రభుత్వంవారు తక్కువ అంచనా వేయటంలేదు, ఇందుకుగాను 1960-61 లో రు. 0.47 లక్షల మొత్తం కేటాయించబడింది. 1961-62 సంవత్సరానికి యిది రు 2.50 లక్షలకు పెంచబడింది.

తెలంగాణాలో అర్హమని తోచిన సందర్భాల్లో షెడ్యూల్డు కులాలవారికి న్యాయ విషయాలలో కూడ సహాయం యివ్వబడుతున్నది. అదే మాదిరిగా క్షయ మొదలైన ప్రమాద భరిత వ్యాధులలో బాధపడే హరిజనులకు వైద్య సహాయంకూడ చేయబడుతున్నది. ఇంతవరకు రు. 0.11 లక్షల మొత్తం యిందుకు సంబంధించి ఖర్చు పెట్టబడింది.

విముక్త జాతులు

ఆంధ్ర ప్రాంతంలో విముక్త జాతులవారని యిప్పుడు పిలువబడుతున్న మాజీ నేరస్థ జాతులవారి పరిస్థితులను అభివృద్ధి పరచేటందుకు అవసరమైన సహాయక చర్యలను ప్రభుత్వంవారు యిప్పటికి తీసికొంటున్నారు. 1960-61లో యీ జాతులవారి శ్రేయస్సుకోసం ఆంధ్రప్రాంతంలో రు. 0.04 లక్షల మొత్తం తెలంగాణా ప్రాంతంలో రు. 0.05 లక్షల మొత్తం ఖర్చుపెట్టబడింది. క్రొత్త యిళ్ళను నిర్మించటం, పాతవాటికి మరమ్మత్తులు చేయటం, మంచినీటి బావులను త్రవ్వించటం మొదలైనటువంటి యితర సంక్షేమ చర్యలుకూడ కొనసాగించ బడుతున్నాయి.

షెడ్యూల్డు కులాలవారి సంక్షేమంకోసం రెండవ పంచవర్ష ప్రణాళికలో కేంద్ర ప్రతిపాదిత పథకాలక్రింద రు. 47.18 లక్షల మొత్తాన్ని భారత

ప్రభుత్వంవారు కేటాయించారు. ఇందులోనుండి ఈ కులాలవారి శ్రేయస్సు నిమిత్తంక్రింద పేర్కొన్న పథకాలు అమలు పరచబడుతున్నాయి.

గృహనిర్మాణ పథకం

1960-61 లో మెడర్యాల్లు కులాలవారికోసం రు. 2.35 లక్షలవ్యయంతో 250 యిళ్ళు నిర్మించబడినాయి. భారతప్రభుత్వం వారిచే కేటాయింపు చేయబడిన మీదట 1961-62 సంవత్సరానికి అవసరమైనడబ్బు కేటాయింపు చేయబడుతుంది.

ఆమోదించబడిన పద్ధతిప్రకారం, ఒక్కొక్క యింటికి అంచనా వేయబడిన ఖర్చు రు. 1,000 లలో రు. 750 లు ప్రభుత్వంవారు సబ్సిడీగా యిస్తారు. మిగత మొత్తాన్ని యీ యిళ్ళవల్ల లాభంపొందేవారు లేబరు, సామగ్రి మొదలైన వాటిరూపంలో భరిస్తారు. పై మొత్తానికి అదనంగా ఒక్కొక్కయింటికి రు. 250 లు చొప్పున, యీ యిళ్ళకు అవసరమయిన సదుపాయాలను కలిగించటంకోసం యివ్వబడతాయి.

ఆర్థికసహాయం

ఆంధ్రప్రాంతములో ఏర్పాటు చేయబడిన 4 వడ్రంగం కేంద్రాలు, 2 బుట్టల అల్లకం కేంద్రాలు, 11 దుస్తులతయారీ కేంద్రాలు 1960-61 సంవత్సరములో కొనసాగించబడుతున్నాయి. శిక్షణ పొందేవారికి స్టయిఫండ్లు యివ్వబడుతున్నాయి. వారు శిక్షణ పొందుట పూర్తయిన తరువాత పరికరాలు, పనిముట్లు, మొదలయిన వాటిని కొనుక్కొనేటందుకు కావలసిన డబ్బుకూడ యివ్వబడుతున్నది. 1960-61 లో తెలంగాణా ప్రాంతంలో 80 ఇండ్లు నిర్మించుటకు రు. 80 లక్షల మొత్తం, వ్యవసాయ పనిముట్లు, ఎద్దులను కొనడానికి రు. 10 లక్షల మొత్తం ఒక్కొక్క కుటుంబానికి రు. 800 ల చొప్పున సబ్సిడీల క్రింద ఖర్చుచేయబడింది. మెడర్యాల్లుకులాలకు చెందిన విద్యార్థులకుకూడ తోళ్లు పదును చేయడం, గుడ్డలు నేయడం, పాదరక్షలు తయారుచేయడంవంటి కుటీర పరిశ్రమల్లో కేంద్ర ప్రతిపాదిత పథకాలక్రింద శిక్షణ ఇవ్వబడుతోంది.

విముక్త జాతులు

1960-61 లో తెలంగాణా ప్రాంతంలో విముక్తజాతులకోసం ఇండ్లు కట్టడానికై రు. 0.61 లక్షల మొత్తం కేటాయించబడింది. ఆంధ్రప్రాంతంలో 50 కుటుంబాలకు కాలనీ ఏర్పాటు చేయడానికిగాను రు. 1.07 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ ప్రజలకు మంచినీటి బావులు, రోడ్లు మున్నగు సదుపాయాలు కూడ కలుగజేయబడుతున్నాయి.

సాంఘిక, నైతిక పునరుద్ధరణ, సంరక్షణ కార్యక్రమం

భారతప్రభుత్వంవారిచే కోరబడిన రీతిగా ఈ ప్రభుత్వంకారు 1957 నుండి పై పథకాల్లో పాల్గొంటున్నారు. ఈ పథకాలకు అయ్యే ఖర్చు సాధారణంగా

రాజ్య, కేంద్ర ప్రభుత్వాలు రెండూ కలిసి భరిస్తాయి. రెండవ ప్రణాళికా కాలంలో తెరవడానికై మంజూరు చేయబడిన 5 రాజ్య నిలయాలు, 10 జిల్లా నిలయాలకుగాను 5 రాజ్యనిలయాలు (3 స్త్రీలకు, 2 పురుషులకు) మరియు 10 జిల్లా నిలయాలు (4 స్త్రీలకు, 6 పురుషులకు) తెరువబడ్డాయి. 1961-62 లో స్త్రీలకొరకు ఇంకో రాజ్యనిలయం, పురుషులకొరకు మరో 4 జిల్లానిలయాలు తెరువడానికి ఉద్దేశింపబడింది. పురుషుల కొరకు ఉద్దేశింపబడిన నిలయాలు సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు నియంత్రణక్రింద ఉన్నాయి. స్త్రీలకొరకు ఉద్దేశింపబడిన నిలయాలు స్త్రీ సంక్షేమశాఖ డైరెక్టరు నియంత్రణకింద ఉన్నాయి.

లక్ష్యం, ఉద్దేశాలు

గతంలో సాంఘిక, ఆర్థిక లోపాలకు గురైన వ్యక్తులందరికి సాంఘిక న్యాయం చేకూరునట్లు చూడడమే సాంఘిక సంక్షేమ శాఖయొక్క ముఖ్య లక్ష్యం. భారత సంవిధానంలో పొందుపరచబడిన లక్ష్యాలను భారతప్రభుత్వం వారు అనుసరిస్తున్న విధానమునూ పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఈ సమస్యను కృతనిశ్చయంతో పరిష్కరిస్తున్నారన్న విషయం ఇంతకు ముందు ఈ శాఖ నిర్వహించిన కార్యకలాపాల సంగ్రహ సమీక్షవల్ల విదితం అవుతుంది. భారతదేశముయొక్క ప్రతి పౌరునికి కుల, మత, విచక్షణ లేకుండ దేశపు సాంఘిక, ఆర్థికజీవనంలో సమాన అవకాశములు ఉండునట్లు చూడడానికి మనం కంకణం కట్టాం.

భారత సమాజంలో అంతర్గతమై యున్న ముఖ్య కళంకం అస్పృశ్యత. దానిని ప్రభుత్వము, ప్రజలు కలసి కృషి చేయడంద్వారా చాలవరకు నిర్మూలించడం జరిగిందని చెప్పుటకు సంతోషిస్తున్నాను. ఈ కళంకం క్రమంగా తొలగిపోతున్నది. వర్ణరహిత సమాజం ఏర్పడుతున్నది. భారత సంవిధానంలో పొందుపరచబడిన ప్రత్యేక హక్కులు మరో 10 సంవత్సరాలకు విస్తరింప చేయబడినవి. రాబోయే 10 సంవత్సరాల్లో, అస్పృశ్యత పూర్తిగా నిర్మూలించబడుతుందనీ, సంక్షేమ రాజ్యములో ముఖ్యాంశమైన వర్ణరహిత, వర్గరహిత సమాజమును నిర్మించే లక్ష్యంవైపు పౌరులంతా కలిసి పురోగమిస్తారనీ నేను ఆశిస్తున్నాను.

జైహింద్